విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | దేవుని వాక్యము వినలేకపోవుట | |
| 2 | పలుకబడిన మాట : స్వతస్సిద్ధతకు అనుగుణంగా మలచుకొనుట | |
| 3 | ప్రశాంతపరచుకొనుట : మన ఆలోచనలను, భావోద్రేకాలను నిమ్మళపరచుకొనుట | |
| 4 | దేవుని స్వప్నాలను దర్శనాలను ఆత్మలో చూడడం | |
| 5 | జర్నలింగ్ - దేవునితో మన సంభాషణను వ్రాసుకొనుట | |
| 6 | దేవుని చేరడానికి లేఖన సాదృశ్యాలు | |
| 7 | దేవుని స్వరాన్ని నేను ఎలా దృఢపరచుకోగలను? | |
| 8 | ప్రార్థనపై మరికొన్ని ఆలోచనలు | |
| 9 | ప్రభువు ఉత్తరమిస్తున్నాడు | |
| 10 | యాదా - ప్రేమను పంచడం | |
| | | |
| A | గ్రీకు క్రొత్త నిబంధనలో లోగోస్ మరియు రేమా | |
| B | క్రొత్త నిబంధనలో రేమాను గూర్చి డెబ్బయి సార్లు ప్రస్తావించబడింది | |
| C | 'పలుకబడిన మాట' రేమా యొక్క శక్తిని అర్థము చేసుకొనుట | |
| D | ప్రత్యక్షత అనుభవాలను వివరించే గ్రీకు క్రొత్త నిబంధన పదాలు | |
| E | దేవుడు దర్శనాన్ని మరియు రూపాన్ని ఎలా ఉపయోగిస్తాడు | |
| F | సంఘ చరిత్రలో స్వప్నాలు మరియు దర్శనాలు | |

# పరిచయము

ఇది దేవుని స్వరాన్ని వినాలనే నా అన్వేషను గూర్చిన కథ. నా మొదటి 10 సంవత్సరాల క్రైస్తవ జీవితాన్ని తార్కిక దృక్పథంలో నిర్మించాలనుకున్నాను. క్రైస్తవ జయ జీవితాన్ని జీవించడానికి లేఖనాలను బాగుగా ధ్యానించి వాటి నియమాలను అనుసరించాలని భావించేవాడిని. నా ప్రార్థనలు ఏకపక్షంగాను మూసపోసినట్లుగాను ఉండేవి.

క్రైస్తవులు దేవుని స్వరాన్ని వినగలరని నేనెల్లప్పుడు విశ్వసించేవాడిని. ఆయన తన మెల్లనైన స్వరంతో మనలను నడిపించగోరేవాడని నమ్మేవాడిని. నా గొర్రెలు నా స్వరమును వినును అని యేసు స్పష్టముగా చెప్పాడు. అయితే నేనెంతగా ప్రయత్నించినా దేవుని స్వరాన్ని వినలేకపోయేవాడిని. అందుకోసం అనేక పుస్తకాలు చదివేవాడిని, అనేక సదస్సులకు హాజరయ్యేవాడిని, శ్రద్ధగా వాక్యం చదివేవాడిని. ప్రభువు స్వరాన్ని వినగలిగే వారిని ప్రశ్నించేవాడిని. అయితే నా అన్వేషణ అంతా వృధా అయ్యేది. అయితే తమలో దేవుని స్వరాన్ని వినగలిగే వారికి అది సహజంగా, అలవోకగా వస్తుంది. సహజంగా పొందగలిగే ఆ నైపుణ్యం నాకెందుకు కష్టసాధ్యంగా ఉందో వారికి అర్థం కాలేదు. నాకెలా సహాయపడాలో వారికి అర్థం కాలేదు.

అయితే దేవుడు, అనేకమార్లు నేను నిరాశకు వైఫల్యాలకు గురైనా, మళ్ళీ మళ్ళీ ప్రయత్నించే నా హృదయవాంఛను చూచాడు. ఆ నైపుణ్యతను నేను సంతరించుకునేలా ఆయన నన్ను సరైన దిశగా నడిపించాడు. దానికి అవసరమైనవి : అంతరంగ ప్రశాంతత, స్వతస్సిద్ధత, దర్శనము, జర్నలింగ్. వీటన్నిటిని సమన్వయపరచినప్పుడు నేననుకున్నదానికంటె ఎక్కువగానే పొందానని గ్రహించాను. నేనొక స్వరం కోసం కనిపెట్టాను గాని ఒక వ్యక్తిని కనుగొన్నాను. నడిపింపు కొరకు కనిపెట్టాను గాని ఒక కాపరిని కనుగొన్నాను. దేవుని చిత్తము కొరకు కనిపెట్టాను గాని దేవుని కుమారునితో సహవాసాన్ని కనుగొన్నాను.

నా హృదయంలో దేవుని స్వరాన్ని వివేచించగలగడం ద్వారా యేసుతో మధురమైన సహవాసాన్ని పొందగలిగాను. ఆయన ప్రేమలో పరిపాలించబడుతున్నాను. గనుక నేను ఇక ఎంతమాత్రము ధర్మశాస్త్రము క్రింద ఉండను. నియమాలు నన్ను సహవాసములోనికి నడిపించాయి. అనుదినము ప్రభువుతో నేను సంబంధము కలిగియుండుట వలన నా జీవితము సంపూర్ణంగా మార్చబడింది. నా వ్యక్తిత్వము నా కుటుంబము, నా పరిచర్య అంతా నాకు లభించే ప్రభువు జ్ఞానానికి, ఆయన కనికరానికి అనుగుణంగా సరిచేయబడుతున్నాయి. నా హృదయము దేవుని ప్రేమచేత నింపబడుతోంది గనుక నేనిక మునుపటివలె ఉండను.

దేవుడు తన పిల్లపట్ల చూపిన ప్రేమ, ప్రతి ఒక్కరితో ఆయన సంభాషించగోరే ఆయన వాంఛ, నేను నేర్చుకున్న నైపుణ్యతను గూర్చి వ్రాయడానికి నన్ను పురికొల్పింది. నేను పొందిన ఆశీర్వాదకరమైన సహవాసాన్ని, ప్రతి క్రైస్తవుడు పొందాలనే ప్రభువు భారాన్ని నేను ఆయనతో పంచుకున్నాను. దేవ్ని స్వరాన్ని ఎలా వినాలి, ఆయనతో ముఖాముఖిగా ఎలా సంభాషించాలి అని నేను గ్రహించాను. అనేకులు ఈ నూతన జీవన మార్గంలోనికి సంతోషంగా ప్రవేశించాను.

సంఘము దేవుని స్వరాన్ని వినడం ఆయన దర్శనాన్ని చూడడం ప్రారంభించింది. దుఃఖసమయాలు గతించాయి. సమస్తము పునరుద్ధరించబడింది. ప్రవక్తలు మారుమనస్సు విషయమై పిలుపిచ్చారు. సంఘము తన పాపము విషయమై మేలుకొని రాజ్యాధికారమును గూర్చిన తన బాధ్యతలను చేపట్టింది. లోకరాజ్యం మన ప్రభువుది, ఆయన క్రీస్తుది అవుతుంది. భూమిమీద ప్రతి దిశలోను ఆయన మన ద్వారా రాజ్యపాలన చేస్తాడు.

ప్రజలు ఈ పుస్తకాన్ని ఉపయోగించి నావలె క్రైస్తవ్యంలో నూతన దృక్పథాన్ని, దేవునితో ఇరువైపుల సంభాషణ కలిగియుండులాగున అభిషేకించాలని నా ప్రార్థన. ప్రభువునుండి నీవు పొందే ప్రేమ, అంగీకారము నిన్ను అన్ని భయాలనుండి, లోపాలనుండి, సరిచేసి నీ జీవితాన్ని మార్చివేయాలని నేను ప్రార్థిస్తున్నాను. దేవుని రాజ్యములో నీ స్థానాన్ని నీవు గుర్తించునట్లు దైవదర్శనము నీ హృదయంలో జనించాలని నా ప్రార్థన. ఒక వ్యక్తి తన స్నేహితునితో మాట్లాడినట్లుగా నీవు దేవుని ముఖాముఖిగా మాట్లాడునపుడు జీవమును కనుగొనాలని నా ప్రార్థన.

# 1

# దేవుని వాక్యము వినలేకపోవుట

## దైవనియామకం

"మార్కూ! లే!"

ఒక ఆజ్ఞాపూర్వకమైన స్వరము గాఢనిద్రలోనున్న నన్ను లేపి మంచం మీద కూర్చోబెట్టింది. అలాంటి స్వరాన్ని నేనెప్పుడూ వినకపోయినా, ఆ స్వరము దేవుని నుండి వచ్చింది అని నేను వెంటనే గ్రహించాను.

"ఏమిటి? ఏమిటి?" అని నేను అయోమయంగా అడిగాను.

"లే! నా స్వరాన్ని ఎలా వినాలో నేను నీకు బోధిస్తాను!" నేను ఆశ్చర్యంతో "సరే, కానివ్వు!" అన్నాను.

"లేచి నీ ఆఫీసుకు వెళ్ళు. ఈ రోజు రాత్రి నా స్వరాన్ని నీవు ఎలా వినాలో నీకు బోధిస్తాను!"

ఆ స్వరము యొక్క ప్రత్యేకతను గ్రహించిన నేను వెంటనే లోబడ్డాను. ఆ రోజు రాత్రి నేను మా గ్రామంలో ఉన్న ప్రభువు సంఘంలో ఆయన సన్నిధిలో మోకరించి, నేను ఎంతో కాలంగా వేచిచూస్తున్న వరాన్ని పరిశుద్ధాత్ముడు నాకు ఇచ్చాడు. అది నా జీవితంలో నాకు ఎంతో ఉపయోగపడగలదని నేను ఆశించిన గొప్ప వరము. ఒక సంవత్సరకాలంగా నేను ఎంతో కష్టపడి ప్రార్థన అనే అంశం ద్వారా దేవుని స్వరాన్ని వినడానికి కనిపెట్టాను. ఆ దశలో ఆయన తన స్వరాన్ని వినే విధానాన్ని నాకు నాలుగు సూత్రాల రూపంలో తెలియజేశాడు. ఈ విధానం హబక్కూకు 2 : 1, 2 లో వ్రాయబడినట్లు మనం చూడగలం.

నేను ఇక్కడికి ఎలా వచ్చాను?

నా పదిహేనేళ్ళ ప్రాయంలో నేను ప్రభువును అంగీకరించినప్పుడు, నేను దేవుని వాక్యాన్ని నేర్చుకొని దానిని నా జీవితంలో అవలంభించి, లేఖనానుసారమైన వ్యక్తిగా జీవించాలనే భావించేవాణ్ణి. ఈ కోరిక నాలో ఎంతో తీవ్రంగా ఉండేది. మూడు సంవత్సరాల తరువాత నేను ఎంతో ఆసక్తితో రాబర్ట్స్ వెస్లీయన్ బైబిల్ కాలేజిలో మతము, తత్వశాస్త్రాలలో డిగ్రీ కోర్సులో చేరాను.

కాలేజి జీవితము నాకు ఎంతో ఉత్తేజకరముగా అనిపించేది. ఎందుకంటే లేఖనాన్ని నేను క్రమంగా నేర్చుకోగలుగుతున్నాను. లేఖనానుసారమైన వ్యక్తిగా ఎదగాలనే నా కోరిక సంతృప్తికరంగా ఉంది. నేను క్రమక్రమంగా నేర్చుకుంటూ అనేక అంశాలను, ఆయా పుస్తకాలను సంక్షిప్తంగా వ్రాసుకుంటూ, ఒక యవ్వన కాపరిగా వారం వారం వాటిని బోధిస్తూ వచ్చాను. అప్పట్లో ఆడియో బైబిల్ లేక పోవడంతో, పాట్టి క్రొత్త నిబంధన చదివి రికార్డు చేయడంతో వాటిని వింటూ నా పని చేసుకుంటూ ఉండేవాడిని.

ఆచరణ, లేఖనానుసారం, తార్కికం - ఈ మాటలు నన్నెంతో ఆకట్టుకొనేవి. ఒక సామాన్య గ్రామీణ ప్రాంతములో పాడిపంటలు సమృద్ధిగా లభించే చోటనుండి వచ్చిన నేను లేఖనానుసారమైన, వాస్తవ జీవితమును జీవించడానికి ప్రయత్నించేవాడిని. నేను మొదట యేసును అంగీకరించినప్పుడు ఒక సాంప్రదాయక బాప్టిస్టు సంఘములో సభ్యత్వము తీసుకున్నాను. అప్పుడే నేను ఒక కాపరి గా పనిచేయాలని నాలో కోరిక కలిగింది. అప్పటి వరకు నాకు ఒక రైతుగా జీవించాలని ఉండేది.

కాబట్టి లేఖనానుసారమైన, వాస్తవ జీవితమును జీవించడం నాకెంతో ప్రీతికరంగా ఉండేది. లేఖనాలను చదివేకొద్దీ, నేర్చుకొనే కొద్దీ దేవుని స్వరాన్ని వినాలని, ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథమువరకు అనేక మంది ప్రవక్తలు "ప్రభువు వాక్కు" అని బోధించిన, అనేక స్త్రీ పురుషులు వినినట్లు నేను కూడా ఆయన స్వరాన్ని వినడం ఎలా అని నాలో ఆసక్తి కలిగింది. కాని ఆత్మద్వారా దేవుని స్వరాన్ని వినగలిగినప్పుడే నేను ఆత్మసంబంధమైన వ్యక్తిగా ఎదగగలనని గ్రహించినప్పుడు ఆయన స్వరాన్ని వినడానికి నాకు మరెంతో ఆసక్తి కలిగింది.

కాబట్టి నా హృదయంలో దేవుని స్వరాన్ని వినడానికి కనిపెట్టుకున్నాను. "ఇదిగో మార్కు! నేను దేవుడను" అని దేవుడు పలికే స్వరము కోసం నేను వేచి ఉన్నాను. దేవుని స్వరం మంద్రస్థాయిలో ఉంటుందని, ఆయన మాట్లాడినప్పుడు ఆకాశంలో మెరుపు మెరుస్తుందని, పెద్దగాలి వీస్తుందని, కిటికి తలుపులు కొట్టుకుంటాయని అప్పుడు నేను ఆయన నాకు సెలవిచ్చే మాటలకు లోబడాలని భావించేవాడిని.

కాని అలాంటిది ఏదీ సంభవించలేదు. ఆయన స్వరాన్ని వినాలి వినాలి అని వేచిచూశాను కాని దేవుని స్వరాన్ని నేను గ్రహించలేదు. నాలో గమ్యం లేని ఎన్నో ఆలోచనలు రేకెత్తుతూ, నన్నెంతో అయోమయానికి గురిచేసేవి. ఇలా దేవుని స్వరాన్ని వినాలనే ఆలోచనలతో పగటి కలలుగా కంటూ నిద్రలోకి జారుకునేవాడిని.

ఇటువంటి పరిస్థితి నన్నెంతో చికాకు పరచేది. ప్రార్థన నాకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదు, ఎందుకో నాకు అర్థం కాలేదు. బహుశా మరి ఎక్కువగా లేఖనాలను చదివితే అర్థమవుతుందేమో అనిపించింది. అప్పుడు నేను దేవుని స్వరాన్ని వినగలనేమో అని అనుకున్నాను. కాబట్టి దేవుని వాక్యాన్ని పుస్తకాలుగా ఒక్కసారిగా చదివి ముగించడం ప్రారంభించాను. కాని అంతరంగ స్వరం వినడం గ్రహించడం అనేది నాకు సాధ్యపడలేదు.

మనము ఉపవాసముండి ఆత్మతో ఎలుగెత్తి ప్రార్థిస్తే దేవుడు మనకు జవాబిస్తాడని నేను యెషయా 58 లో చదువుకున్నాను. "అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును" (యెషయా 58 : 9). ఉపవాసము ద్వారా నీ ఆత్మ శక్తి, అధికారము హెచ్చింపబడుతుందని ప్రభువైన యేసు కూడా బోధించారు. అప్పుడు నేను ఉపవాసముంటే ఆత్మను గ్రహించే శక్తి అలవడుతుందని భావించి ఉపవాసముండడం ప్రారంభించాను. అనేక రోజులు, ఇంకా వారాలు ఉన్నప్పటికీ నా హృదయంలో ఎటువంటి స్వరాన్ని నేను వినలేకపోయాను.

ఒకవేళ నా బైబిల్ కాలేజిలో కోర్సు పూర్తయి, డిప్లొమా నా చేతికి వచ్చేసరికి ఆత్మ ద్వారా దేవుని స్వరాన్ని గ్రహించగల స్థాయి నాకు కలుగుతుందని భావించాను. డిగ్రీ నా చేతికి వచ్చింది గాని నాలో అటుఇటు కొట్టుమిట్టాడే ఆలోచనలే తప్ప దేవుని స్వరాన్ని వినలేకపోయాను. నాలో అంతర్గత స్వరము ఏదీ వినబడలేదు. సేవకులు ఏమి చెప్పినా, వాక్యము ఏమి బోధించినా, నేను మాత్రం ఏ

స్వరాన్ని వినలేక పోయాను.

ఇక కాపరిగా నా పరిచర్యను ప్రారంభించినప్పుడు, నా ఆర్డినేషన్ తో పాటు దేవుని స్వరాన్ని పొందుకుంటానని ఆశించి ప్రార్థించాను. నా ఉద్దేశంలో, దేవుని స్వరాన్ని వినకుండా ఒకడు కాపరిగా ఎలా పనిచెయ్యగలడు? సంపూర్ణ సౌవార్తిక సహవాసములో ఈ పరిస్థితి నాకెంతో ఇబ్బందిగా పరిణమించింది. ఒకవేళ ఎవరైనా భాషలతో మాట్లాడుతూ సందేశం ఇచ్చినప్పుడు, అక్కడ అర్థము చెప్పువారు లేనట్లయితే నేను ఆ బాధ్యతను స్వీకరించి అర్థము చేప్పగలగాలి. అయితే నేను దేవుని స్వరాన్ని వినలేనప్పుడు వారికి అర్థము ఎలా చెప్పగలను? అప్పుడు నా సంఘము నన్నొక అబద్ధ బోధకునిగా పరిగణిస్తుంది. నేను పతనమవుతాను. దేవుడు ఇట్టి పరిస్థితి నాకు సంభవించాలని కోరుకోడు. కాబట్టి దేవుడు తప్పనిసరిగా నేను ఆర్డినేషన్ పొందే సమయానికి తన మౌనాన్ని వీడి నాకు తన స్వరాన్ని అనుగ్రహిస్తాడు అని భావించాను. నా ఆర్డినేషన్ కార్యక్రమం పూర్తయ్యింది, కాని ఎలాంటి స్వరము వినపడలేదు. నేనెంతో నిరుత్సాహానికి గురయ్యాను. నా తెలిసిన ప్రయత్నాలన్నీ చేసాను, కాని ఫలితం శూన్యం.

మరలా నేను లేఖనాలను పరిశీలించి చూస్తే, దేవుని ప్రజలు అనేక సందర్భాలలో ఆయన స్వరాన్ని వినడం స్పష్టమవుతుంది. దేవుడు ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు రెండు నిబంధనలోను తన బిడ్డలతో మాట్లాడడం స్పష్టంగా వ్రాయబడి ఉంది. వందలాది సందర్భాలలో ఆయన తన స్వరాన్ని వినిపించాడు. వాటిలో కొన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

ఆది 3 : 8; ఆది 12 : 1; నిర్గమ 4 : 21; ద్వితి 28 : 1; యెహోషువ 1 : 1; యెషయా 8 : 1;

యిర్మీయా 7 : 1 - యెహోవా యొద్దనుండి యిర్మీయాకు ప్రత్యక్షమైన వాక్కు నీవు యెహోవా మందిర ద్వారమున నిలువ బడి ఈ మాట అచ్చటనే ప్రకటింపుము - యెహోవాకు నమస్కారము చేయుటకై యీ ద్వారములలోబడి ప్రవేశించు యూదావారలారా, యెహోవా మాట వినుడి.

యెహెజ్కేలు 1 : 3 - నెలలో అయిదవ దినమున కల్దీయుల దేశమందున్న కెబారు నది ప్రదేశమున యెహోవా వాక్కు ??బూజీ కుమారుడును యాజకుడునగు యెహెజ్కేలునకు ప్రత్యక్షముకాగా అక్కడనే యెహోవా హస్తము అతని మీదికి వచ్చెను.

యోహాను 5 : 30 - నా అంతట నేనే ఏమియు చేయలేను, నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్టప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది.

అపొ. కా. 11 : 12 - అప్పుడు ఆత్మ - నీవు భేదమేమియు చేయక వారితో కూడ వెళ్లుమని నాకు సెలవిచ్చెను ఈ ఆరుగురు సహోదరులు నాతో కూడ వచ్చిరి, మేము కొర్నేలి యింట ప్రవేశించితిమి.

అపొ. కా. 16 : 6 - ఆసియలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారి నాటంకపరచినందున, వారు ఫ్రుగియ గలతీయ ప్రదేశముల ద్వారా వెళ్లిరి. మూసియ దగ్గరకు వచ్చి బితూనియకు వెళ్లుటకు ప్రయత్నము చేసిరి గాని . . .

ప్రకటన 1 : 10, 11 - ప్రభువు దినమందు ఆత్మవశుడనైయుండగా బూరధ్వని వంటి గొప్ప స్వరము - నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నా వెనుక వింటిని.

హెబ్రీ 12 : 22, 24, 25 - ఇప్పుడైతే సీయోననను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసు నొద్దకును, హేబేలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చి యున్నారు.

మీకు బుద్ధిచెప్పుచున్న వానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనక పోయిన యెడల, పరలోకమునుండి బుద్ధిచెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనక పోవుట మరి నిశ్చయముగదా.

ఈ కృప కాలం దేవుడు మాట్లాడటం లేదు అనే భావనను నేను అంగీకరించలేక పోతున్నాను. నా హృదయంలో దేవుని స్వరాన్ని వినాలని ఎంతో పరితపిస్తున్నాను.

ఆ సమయంలో, మా స్థానిక సంఘంలో దేవుని స్వరాన్ని విని, ప్రవచనాలను పలికే మా సంఘపెద్దను నా జీవితంలోనికి ప్రవేశపెట్టాడు. ప్రభువు మాటను తు.చ. తప్పక, ఖచ్చితత్వముతో పలికే విధానాన్ని బట్టి నేనెంతో ఆశ్చర్యపడుతుండేవాడిని. కనుక అతడెలా దేవుని స్వరాన్ని వినగలిగే వాడో అతన్ని అడిగి తెలుసుకోవాలనుకున్నాను. అతడైతే నాకు పరస్పర సంభాషణపూర్వకమైన ప్రార్థన చేయగలిగే కొన్ని చిట్కాలు చెప్పగలడు అని భావించేవాడిని.

దేవుని స్వరాన్ని వినడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాను. ఆ సమయంలో మా సంఘపెద్ద ఎంతో ఓపికగా తన అనుభవాలను నాకు వివరించేవాడు. అయినా అవి నాకు ఏ మాత్రం ఉపయోగపడలేదు. ఎట్టకేలకు దేవుని స్వరాన్ని వినడం అతనికి సహజంగా అలవడింది అని నేను గ్రహించాను. నాలో కూడ ఆత్మ ప్రభావం అలా ప్రవహించాలని కోరుకునేవాణ్ణి. ఎన్నో సాధ్యాసాధ్యాలను పరిశీలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో చివరికి నాలో అంతులేని నిరాశ చోటుచేసుకుంది.

అలా నిరాశలో కృంగిపోయినప్పుడు, అసలు నేను నిజంగా రక్షించబడ్డానా అనే ప్రశ్న నాలో తలెత్తింది. నేను యథార్థహృదయంతో నా పాపాలు ఒప్పుకొని క్రీస్తును నా ప్రభువుగాను రక్షకునిగాను నా జీవితంలోనికి ఆహ్వానించాను. నేను నీటి బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మను పొందునట్లుగా పెద్దలు నా తలమీద చేతులుంచి ప్రార్థించారు. లేఖనాల్లో ఎలాంటి పొరబాట్లకు తావు లేదని, ఉన్నది ఉన్నట్లుగా జరుగుతుందని నమ్ముతూ వచ్చాను.

కనుక, నిశ్చయముగా నేను రక్షింపబడ్డాను. అయితే నా సమస్య ఏమిటి? ఈ విషయంలో నేను కాస్త కఠినంగా ఉండటం, లేక వాస్తవిక దృక్పథం కలిగి ఉండటమేమో. క్రైస్తవ్యాన్ని గూర్చి నేను ఎక్కువగా తలస్తున్నానేమో. ఇతర క్రైస్తవులవలె నాకు కలిగియున్న ఆత్మ స్థితిని బట్టి సంతోషంగా ఉండలేకపోతున్నానేమో. నావద్ద బైబిలు ఉన్నది, బహుశా నాకు దేవుని స్వరము అవసరము లేదేమో. నాకు తెలిసిన ప్రయత్నాలన్నీ చేశాను. కాని ఏవీ నాలో పనిచేయలేదు. నాకు ఆ వరములేదు కనుక లేని వరాన్ని ఉన్నట్లుగా భావించుకొని నన్ను నేను వంచించుకోలేను. అది నాలో లేనట్లయితే, లేనట్లుగాను ఉంటాను.

కొంతసేపటి తరువాత దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన బైబిల్ టీచర్ మా సంఘంలో మాట్లాడబోతున్నాడు. నేను కొన్ని ప్రశ్నలు సంధించాను. “మీరెలా దేవుని స్వరాన్ని విన్నారు?” ఆయన జవాబు నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. “దేవుని స్వరము అని జనులు పిలిచేది కేవలం మన మనస్సులో కలిగే గుసగుసలాడే ఒక ధ్వని మాత్రమే.”

ఆయన చెప్పిన మాటను మా సంఘ పెద్దతో పోల్చిచూశాను. అతడు ఎంతో మంది దేవుని స్వరాన్ని ప్రవచించినప్పుడు అతడు విశదీకరించేవాడు. దేవుని స్వరాన్ని విని ఆయనతో సంభాషించాలన్న నా దాహం తీరలేదు.

దేవుని తన హస్తముతో మనలను నడిపిస్తున్నాడనే అవగాహన మనకు లేకపోయినప్పటికీ ఆయన మనలను నడిపిస్తుండడాన్ని బట్టి నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. నా ప్రయత్నం, ప్రయాస వ్యర్థము కాకుండు నిమిత్తము ఆయన ఒక్కొక్క మెట్టుగా నన్ను నడిపిస్తున్నాడు.

ఆయన నడిపింపును నేను అనేక సందర్భాలలో గ్రహించడం లేదు. కాని దేవుడు నన్ను ఎలా నడిపిస్తున్నాడో ఈ రోజు నేను చూడగలిగాను. నాలో వైఫల్యాలు, నిరాశ నిస్పృహలు, అయోమయం చోటుచేసుకున్నప్పటికీ ఆయన సమస్తాన్ని నా మేలు కొరకు జరిగిస్తున్నాడు.

## నాలుగు సూత్రాలు

దేవుని ప్రత్యక్షత నాలో నెమ్మదిగా ప్రారంభమయ్యింది. నా భార్య పాట్టి, నేను సమీపంలోని ఒక గ్రామానికి మీటింగ్స్ నిమిత్తమై వెళ్ళినప్పుడు అక్కడ కొన్ని పుస్తకాలను విక్రయిస్తున్నారు. వాటిలో ఒకటి మైఖేల్ స్కాన్లన్ రచించిన 'అంతరంగ స్వస్థత' నన్ను ఆకట్టుకొంది. అప్పటికి పరిచర్య క్రొత్త కాబట్టి నాకు దాని గురించి పెద్దగా తెలియలేదు.

నేను పుస్తకాన్ని కొని చదవడం ప్రారంభించినప్పుడు అది నాకు దీవెనకరంగా పరిణమించింది. ఎన్నో సమస్యలతో బాధపడి చివరికి కౌన్సలింగ్ కూడ ఎటువంటి మేలు చేకూర్చలేని వారికి ఈ పుస్తకం ఒక చక్కని జవాబు ఇస్తుందని నేను భావించాను. కొద్దికాలం తరువాత నేను పాట్టి అంతరంగ స్వస్థత అనే ఒక రిట్రీట్ లో పాల్గొనడానికి వెళ్ళినప్పుడు అక్కడ ఫాదర్స్ డెన్నిస్, మాథ్యూ లిన్ అనే వారిని కలుసుకోవడం జరిగింది. లేఖనసంబంధమైన ఎన్నో ప్రశ్నలు మా మధ్య చోటుచేసుకున్నప్పటికీ, క్రైస్తవ జీవితంలో దేవుని స్వరం, దర్శనము ఎంతో ప్రాముఖ్యత కలిగినవి అనే సంగతి దృఢపడింది.

ఆ తరువాత కొన్ని మాసాలపాటు నేను ప్రార్థనలో గడిపాను. ఆ సందర్భముగా నేను సుమారు ప్రార్థనను గురించిన **25** పుస్తకాలను చదివాను. అనేక విధాలైన ప్రార్థనలతో నేను ప్రయోగాలు చేశాను. దాదాపు ఆ సంవత్సరాంతములో, ఒక రోజు దేవుడు నన్ను నిద్రనుండి లేపి తన స్వరాన్ని నాకు వినిపించాడు. ఆ రాత్రి దేవుడు నాకు హబక్కూకు **2 : 1, 2** వచ్నాలను చూపి, అక్కడ ప్రవక్త దేవుని స్వరాన్ని వినడానికి ఎలా కనిపెట్టుకున్నాడో, అందులో దాగియున్న సూత్రాలను నాకు బయలు పరచాడు. వాటిని గూర్చి మునుపు ఎన్నడు వినలేదు. వాటిని గూర్చి మీకు ఇప్పుడు క్లుప్తంగా వివరిస్తాను. ఆ సూత్రాలు మీ ప్రార్థనా జీవితాలలో ఎలా పెంపొందించుకోవచ్చో రాబోయే అధ్యాయాలలో మరింత విపులంగా విశదీకరిస్తాను.

హబక్కూకు తన హృదయంలో దేవుని స్వరాన్ని గుర్తించాడు. "ప్రభువు సెలవిచ్చాడు" అని అతడు అంటున్నాడు. తన పుస్తకమంతటిలో హబక్కూకు దేవుడు తనతో మాట్లాడాడు అని వ్రాశాడు. కనుక అతడు దేవుని స్వరాన్ని గ్రహించాడు.

దేవుని స్వరాన్ని వినడానికి మొదటి సూత్రము, దేవుడు మనలో ఆలోచనల రేకెత్తించడం ద్వారా మాట్లాడుతాడు. అవి సహజ భావనలుగా మనలో ప్రవహిస్తాయి. కాని నేను ప్రభువు దమస్కు మార్గం లో పౌలుతో మాట్లాడిన రీతిగా నాతో మాట్లాడాలని తీవ్రతగల భావంతో నేను ఆలోచించడం వలన దేవునితో సంభాషించాలనే నా అభిప్రాయం నెరవేరలేదు.

అయితే అవసరమైతే దేవుడు కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఆ విధంగా చేయగలడు. అయితే దేవుడు ఎల్లప్పుడు తన ప్రజలతో తన ఆలోచనలను మనలో రేకెత్తించుట ద్వారా మాట్లాడుతునే ఉన్నాడు. దీనిని గూర్చి మరొక అధ్యాయములో నేను వివరిస్తాను. దీనికి తగిన వాక్యాధారములతో నా అనుభవాలతో సత్యప్రమాణముతో మీతో చర్చిస్తాను.

రెండవ సూత్రము 'గోపురముపై' అని వ్రాయబడిన మాటలో మనము గమనించగలం. తనలో సహజసిద్ధంగా ప్రవహించే దేవుని ఆలోచలను వినడానికి తన మనస్సును నిమ్మళపరచుకోవాలని ఒక ప్రశాంతమైన స్థలానికి వెళ్ళాలని హబక్కూకు గ్రహించాడు. మనలో చాలామంది ప్రశాంతమైన మనస్సు కలిగియుండాలని వాంఛిస్తుంటాం కాని అలా ఉండలేకపోతుంటాం. దేవుని సన్నిధిలో మన మనస్సులను ప్రశాంతపరచుకొని ఆయన ఆత్మ ప్రవాహాన్ని గ్రహించడానికి అవసరమైన అసంఖ్యాకమైన లేఖన పరికరాలను తరువాత మీకందిస్తాను.

ఇక మూడవ సూత్రం 'కనిపెట్టుకొనియుందును' అని వ్రాయబడిన మాటలో మనము గమనించగలం. ఆయన ఎందుకు ఆ మాట చెప్పాడు అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. 'దేవుని మాటలను వింటాను' అని కాక 'కనిపెట్టుకుంటాను' అని ఎందుకు అన్నాడు. ఈ ప్రశ్న నాలో అనేక భావాలను కలిగించింది. అనేకులు దేవుని స్వరాన్ని చూడడానికి కాక వినటానికి సిద్ధముగా ఉంటారు.

ఈ ప్రశ్నకు దేవుడు ఒక నూతన ప్రత్యక్షతను నాకు చూపాడు. దేవుని స్వప్నములను దర్శనములను ప్రార్థనలట పొందడానికి మనము ఏర్పరచుకునే స్థలము ప్రాముఖ్యత వహిస్తుందని దేవుడు నాకు చూపాడు. అంతకు మునుపు వరకు దేవుడు దేవుడు నా తన దర్శనములతో స్వప్నములతో నా కన్నులను నింపడానికి నా కన్నులను ఆయనకు అప్పగించాలని నేను గ్రహించలేదు. స్వప్నములు, దర్శనములు ప్రవక్తల ప్రార్థనా జీవితములలో ఒక భాగమని నేను భావిస్తూ ఉండేవాడను. ప్రార్థనా జీవితంలో స్వప్నాలు దర్శనాలు ఎలా పనిచేస్తాయో లేఖనాల ఆధారంగా నేను మీకు తరువాత వివరిస్తాను.

చివరిగా, నాలుగవ సూత్రం హబక్కూకు 2 : 'దర్శన విషయమును వ్రాసికొనుము' అను మాటలో దృఢపరచబడింది. దేవునితో సంభాషణను వ్రాసికొనుట అనేది ఎంత గొప్ప ఆలోచన! హబక్కూకు పుస్తకమంతటిలోను ఒక వ్యక్తి దేవునికి చేసిన ప్రార్థనలు, వాటిద్వారా అతడు పొందిన జవాబులను గూర్చి వ్రాయబడింది. వాటిని అలా వ్రాసుకొనుమని చెప్పినవాడు దేవుడే.

దేవునితో సంభాషణను వ్రాసుకోవచ్చుననే ఒక్క సందేశాన్ని నా జీవితంలో నేను వినలేదు. మన ప్రార్థనలను, వాటికి దేవుడు అనుగ్రహించే జవాబులను వ్రాసుకొనవచ్చుననే ఆలోచన నాకు ఎన్నడు తట్టలేదు. ఇలా వ్రాసుకొనే ప్రక్రియను నేను ''జర్నలింగ్'' అంటున్నాను. జర్నలింగ్/ను గూర్చి ఏదో ఒకటి రెండు వచనాలు మాత్రమే కాదు కొన్ని వందల అధ్యాయాలు ఈ విధానాన్ని దృఢపరుస్తున్నాయి. కీర్తనలు, ప్రవక్తల పుస్తకాలు, ప్రకటన గ్రంథమంతటిలోను ఎన్నో ఉదాహరణలను మనము చూడగలం.

నేడు సంఘము అనేక వాక్యభాగాలను గూర్చి అనేక సిద్ధాంతాలను చర్చిస్తోందే గాని ఎన్నో వాక్యభాగాలలో వ్రాయబడిన జర్నలింగ్/ను గూర్చి ఏమాత్రం గ్రహించలేకపోతోంది. జర్నలింగ్ వాక్యానుసారమైనదేనని, దేవుని స్వరాన్ని వినడానికి సహాయపడే ప్రక్రియను గూర్చి వివరించడానికి నేను ఒక అధ్యాయాన్ని కేటాయించాను. అది ఆచరణలో ఎలా పనిచేస్తుందో అందులో వివరించబడింది.

## కవచాలు (Safeguards)

మనం దీనిని గూర్చి మరింత చర్చించుకొనే ముందు ఆత్మ ప్రపంచానికి సంబంధించిన కొన్ని కవచాలను గూర్చి తెలుసుకొందాం.

సర్వశక్తిగల దేవుని స్వరాన్ని వినే ప్రక్రియలో కొన్నిసార్లు సాతాను స్వరాన్ని, లేక తమ స్వంత కోరికలను గూర్చిన ఆలోచనలతో పొరబడతాం అని కొందరు భయపడతారు. ఒకవేళ అలా జరిగితే తమ ఆత్మీయజీవితం నాశనం అవుతుందని వారు భయపడతారు. కనుక దీనికి పరిష్కారంగా వారు అసలు ఆత్మీయ జీవితంలో క్రమంగా జీవించాలంటే కేవలం లేఖనాలను అనుసరించి నడచుకొంటే చాలు అని భావిస్తారు. దేవుని స్వరాన్ని తమ జీవితాలలో వినడాన్ని పట్టించుకోరు.

అనేకమంది ఈ విధానాన్నే అనుసరిస్తుంటారు, కాని యేసు ప్రభువు మనకు వాగ్దానం చేసిన సమృద్ధికరమైన జీవాన్ని పొందుకోవాలంటే దానికి మనం అనుసరించాల్సిన పద్ధతి ఇది కాదు. అలాంటి పొరబాటు జరగకుండా లేఖనాల్లోనే అనేక కవచాలు దేవుడు అనుగ్రహించాడు. మనము వాటిని అనుసరించినట్లయితే మనము కూడ యేసు వలె, దేవుని భద్రతలో ఆత్మ, భౌతిక ప్రపంచాలలో కాపాడబడుతూ ఆయన వలె జీవించగలుగుతాం.

## లేఖనాలు (The Scriptures)

ఆత్మ సంబంధమైన ప్రయాణంలో మనకు కాపుదల నిచ్చేవి లేఖనాలే. లేఖనాల పట్ల తగిన జ్ఞానం కలిగి ఉన్నప్పుడు పొరబాట్లకు తావులేకుండా మనం జాగ్రత్తపడగలం. దేవుని స్వరాన్ని వినడానికి లేఖనాల పట్ల తగిన జ్ఞానం కలిగి ఉండటం ఎంతో అవసరం. నేను ఇతర సంఘాల్లో బోధించేటప్పుడు వారు కనీసం నూతన నిబంధనను గూర్చిన జ్ఞానం కలిగియుండాలని దానితోపాటు పాతనిబంధన కూడ క్రమముగా చదవాలని హెచ్చరిస్తుంటాను.

అంటే దేవుడు తన వాక్యాన్ని ఇంకా చదవని నూతన క్రైస్తవులతో మాట్లాడడని కాదు. కాని వారు తమ సమయాన్ని ప్రార్థనలతోను, వాక్యధ్యానముతోను గడపలేకపోయినట్లయితే వారు త్వరలో ఆత్మనడిపింపునివ్వగల సహాయాన్ని కోల్పోయే ప్రమాదంలో పడతారు.

మనలను కాపాడడానికి లేఖనాల్లో రెండు ప్రాథమిక మార్గాలున్నాయి. మొదట, మనము పొందే ప్రతి ప్రత్యక్షత కూడ దేవుని వాక్య వెలుగులో పరిశీలించబడాలి. ఒకవేళ మన ప్రత్యక్షత దేవుని వాక్య సత్యముతో పొసగనట్లయితే వెంటనే దానిని తృణీకరించాలి. దేవుని వాక్యము నిత్యము నిలుస్తుంది.

దేవుని స్వరాన్ని దేవుని వాక్యముతో పరీక్షించడమే కాక, మనము పొందే ప్రతి ప్రత్యక్షత కూడ లేఖనాలపై కట్టబడాలి. ప్రభువు యెహోషువతో లేఖనాలను దివారాత్రము ధ్యానించి అంగీకరించి దానిననుసరించి నడచుకోవాలి హెచ్చరించాడు. నేను దేవుని వాక్యముతో నా మనస్సును, హృదయమును నింపుకొన్నప్పుడు ఆయా సందర్భాలలో పరిశుద్ధాత్ముడు నాకు వాటిని జ్ఞాపకమునకు తెచ్చి నన్ను నడిపిస్తాడు. నేను దేవునిపై ఆధారపడినప్పుడు ఆత్మ ప్రవాహము నా మనోనేత్రాలను వెలిగించి నన్ను నింపుతుంది.

## క్రీస్తు శరీరము (The Body of Christ)

ఆత్మసంబంధమైన పొరబాట్ల నుండి మనలను కాపాడే రెండవ ఆత్మీయ కవచము దీనమనస్సు. చాలామంది దేవుని స్వరాన్ని విన్నామని చెప్పుకునే కొందరు అతిశయము, స్వనీతిని కలిగియుంటారు. వారి మాటలు ఎలా ఉంటాయంటే, "దేవుడు నాకు చెప్పాడు ఇది ఇంతే." అయితే దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహిస్తాడు. అలాంటి అహంకారపూరితమైన మనస్సు కలవారు చివరిలో మోసములో పడిపోతారు. ప్రతి ప్రత్యక్షతను పరీక్షించాలి. మనము ఎవరిపైనను ప్రభువులముగా ఉండాలని దేవుడు కోరడం లేదు గాని, ఇతరుల పట్ల దీనమనస్సు కలిగియుండాలని ఆయన కోరుతున్నాడు.

మనము క్రీస్తు శరీరములో ఒక భాగముగా ఉన్నాము. యేసు ప్రభువు ఏ ఒక్కరికి సంపూర్ణ ప్రత్యక్షతను అనుగ్రహించలేదు. మనమందరము కూడ స్థానిక సంఘానికి బద్ధులమై యున్నాం. ఎవరైనా ఆత్మీయ జీవితాన్ని కలిగియుండగోరినట్లయితే అతడు ఆత్మసంబంధమైన ఆలోచనకర్తతో తన సహవాసాన్ని కలిగియుండాలని ఆయన కోరుతున్నాడు.

మనము ఒంటరిగా నడవాలనుకొంటే స్థిరులముగా ఉండలేము. నీవు ఎవరిపట్ల ఉత్తరవాదముతో కూడిన సహవాసాన్ని కలిగియుండాలో నీవు కోరినట్లయితే దేవుడు నీకు తెలియపరుస్తాడు. ఇది నీ జీవితానికి శక్తివంతమైన కాపుదలనిస్తుంది. "ఆలోచనకర్తలు అనేకులుండుట రక్షణకరము" (సామెతలు 11 : 14). ఈ అంశాలను గూర్చి తరువాత పాఠాలలో విపులంగా చర్చిస్తాను.

## దీనమనస్సు (Humulity)

మరికొన్ని కవచాలు కూడ ఉన్నాయి. దేవుడు నీకు ఏయే అంశాల్లో అధికారాన్ని బాధ్యతను అప్పగిస్తాడో ఆయా అంశాల్లోనే ప్రత్యక్షతను కూడ అనుగ్రహిస్తాడు. ఒక స్త్రీ తన కుటుంబాన్ని గూర్చి, తన వృత్తిని గూర్చి ప్రత్యక్షతను పొందుతుంది. ఒక పురుషుడు తన కుటుంబాన్ని గూర్చి, తన వ్యాపారాన్ని గూర్చి ప్రత్యక్షతను పొందుతాడు. ఒక కాపరి తన సంఘాన్ని గూర్చి, దేవుడు అతనికి ఏ బాధ్యతను అప్పగిస్తాడో దానిని గూర్చిన ప్రత్యక్షతను పొందుతాడు.

దేవుడు అనుగ్రహించిన ప్రత్యక్షతను ఆయన అనుగ్రహించిన అధికార పరిధిలోనే మనము చూడగలము. దేవుడు నీకు ఏ అంశాలలో బాధ్యతను అప్పగించాడో ఆయా అంశాలలో మాత్రమే ప్రత్యక్షను పొందుకొనగలం. నీకు చెందని అంశాలలో ప్రత్యక్షత కలుగుతుందని ఎదురుచూడకు. దేశ అధ్యక్షుని కొరకో లేక ప్రపంచ నాయకుల కొరకో లేక నీ యజమాని, సంఘకాపరి ఇలా నీకు దేవుడు అప్పగించని వారి పట్ల సన్నిహిత స్నేహితునిగాను, లేక ఆలోచనకర్త గాను బాధ్యత స్వీకరించకు. దేవుడు ఏయే అంశాలను నీకు ఇస్తాడో వాటియందే నీకు అధికారమును కూడ అప్పగిస్తాడు.

## పరీక్షించుట (Testing)

అంతేగాక మనము పొందే ప్రత్యక్షతలన్ని కూడ దేవుని సంపూర్ణతను, దేవుని ప్రేమను ఇతరులతో పంచుకోవడానికి నడిపిస్తాయి. ఎప్పుడైనా మన ప్రత్యక్షతలు నాశనకరముగా ఉన్నట్లయితే వెంటనే మనము దానిని ఆపివేసి మన ఆత్మీయ ఆలోచనకర్త సహాయాన్ని తీసుకోవాలి.

ఇలా హెచ్చరిస్తుందుకు నీవు భయముతో వెనుకంజవేయటమో లేక ఆత్మప్రపంచాన్ని పూర్తిగా చూచిచూడనట్లుగా విడిచిపెట్టడమో చేయవద్దు. నీవు ఇంతవరకు చర్చించిన విధంగా కవచాలను నీవు అన్వయించుకున్నట్లయితే దేవుని స్వరాన్ని నీవు చక్కగా విని ఆత్మీయ జీవితములో నిబ్బరము కలిగి జీవించగలవు.

ఈ పుస్తకాన్ని చదివేముందు నీ జీవితంలో ఈ ఆసరాలు కాపుగా ఉన్నాయా అని పరిశీలించుకోవాలని నేను నిన్ను కోరుతున్నాను. ఒకవేళ అవి నీలో లేనట్లయితే దయచేసి ఈ పుస్తకాన్ని ప్రక్కనపెట్టి అవి నీ జీవితంలో స్థిరపడునట్లు జాగ్రత్త తీసుకో. అప్పుడు మరల ఈ పుస్తకంలో వ్రాసినవాటి ప్రకారము చేయమొదలుపెట్టు.

ప్రభువు నాకు అనుగ్రహించిన ప్రత్యక్షతలు దేవుని యెదుట నీతిగలిగి నడచుకొనేవారికి గొప్ప ఆశీర్వాదకరమైనవి కాని మూర్ఖులైనవారికి అవి సాతాను తంత్రములుగా పరిణమిస్తాయి. దేవుని కవచాలను తన చుట్టు ఏర్పాటుచేసుకున్న క్రైస్తవుడు ఎప్పుడూ వంచింపబడడు. అయినప్పటికీ, "గర్జించు సింహమువలె ఎవనిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగు సాతాను" విషయమై ప్రతి ఒక్కరు జాగరూకతతో ఉండాలి. (1 పేతురు 5 : 8).

ఏడాది పాటు దేవుని స్వరాన్ని వినడానికి నేన పడిన ప్రయాస నాకు సత్ఫలితాలనిచ్చింది. నా మనస్సును ప్రశాంతపరచుకొని, నాలో ప్రవహించే దేవుని అంతర్ ప్రవాహాన్ని వినడానికి నేను నేర్చుకున్నాను. నా హృదయాన్ని తెరచి దేవుడు అనుగ్రహించు స్వప్నాలను, దర్శనాలను నేను చూడడం నేర్చుకున్నాను. అన్నిటికిపైగా జర్నల్ ద్వారా సర్వశక్తిగల దేవునితో నా సంభాషణను వ్రాసుకోవడం నేర్చుకున్నాను.

మొదట నా చుట్టూ కవచాలు ధరించి ఉండునట్లు జాగ్రత్త పడ్డాను. బైబిల్‌లోని అక్షరమునకు, ఆత్మకు విధేయుడనవడానికి సిద్ధపడ్డాను. క్రీస్తు శరీరముతోను, దేవుని ఆలోచనకర్తలతోను సహవాసము కలిగియుండడానికి ఇష్టపడ్డాన. దేవుని ప్రత్యక్షతలు ఆయన ప్రేమను, పరిపూర్ణతను ఇతరుల పట్ల విస్తరింపజేయడానికి నిశ్చయించుకున్నాను. అప్పుడు నా జీవితంలో గొప్ప కార్యములు చేయడానికి నాకు సిద్ధపాటు లభించింది.

### దేవుని హృదయ వాంఛ

దేవుడు నన్ను ఎందుకు విడనాడలేదు? ఆయన స్వరాన్ని వినడానికి దేవుడు నన్ను ఎందుకు నడిపించాడు? దేవుని స్వరాన్ని వినడానికి నేను ఎందుకు అంత ఆసక్తి చూపించాను? నాలాగే అనేకమంది క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా, అనేక యుగాలుగా దేవుని స్వరాన్ని వినడానికి ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారు? దేవుని స్వరాన్ని వినగోరే క్రమంలో అనేకమంది స్త్రీ, పురుషులు తమ జీవితాలలో ఎన్నో సౌఖ్యాలను విడనాడారు. దేవునికి తమకు మధ్య అడ్డుగా నిలిచే ప్రాపంచిక అంశాలను విడిచి, సామాన్య జీవితాన్ని వారు జీవించారు. దేవుని స్వరాన్ని మాత్రమే వినునట్లు వారు మౌనాన్ని ఆశ్రయించారు. దైవభక్తిగల స్త్రీ, పురుషులు ఎందుకు ఇంతగా తమ్మును తాము దహించుకున్నారు? నన్ను నేను ఎందుకు దహించుకున్నాను?

ఎందుకంటే దేవుడు తన పిల్లలతో సంభాషించాలని ఎల్లప్పుడూ వాంఛిస్తున్నాడు. కాలారంభమునుండి ఆయన కోరిక ఇదే. ఆయన మనలను సాత్వికంతోను అదే సమయంలో పట్టుదలతోను పిలుస్తున్నాడు. ఆయన మన జీవితంలో లేనట్లయితే మనకు కలిగే అసంతృప్తిని మనం చవిచూడాలని కూడా ఆయన కోరుతున్నాడు. మన ఆత్మలు గందరగోళానికి గురైనప్పటికీ, మన మనస్సులు అయోమయానికి గురైనప్పటికీ, మన హృదయాలు సంతృప్తి చెందే ప్రత్యేక ప్రేమ,

ప్రత్యేకమైన సహవాసాల ఆనందాన్ని మనం హృదయాంతరాళంలో కలిగియుంటాం.

ఏదేను వనములో

"ఆదామా! ఆదామా! నీవెక్కడ ఉన్నావు?"

ఈ మాటలను మనం విన్నప్పుడు దేవునితో మానవ సహవాసము తెగిపోయిన విచారగ్రస్తమైన దినము మన స్మరణకు వస్తుంది. కాని అంతకు ముందు దినం వరకు ఏమి జరిగి ఉంటుందో ఒక్కసారి ఊహించండి. దేవుడు ఎన్నిమార్లు చల్లపూటను ఆదాము హవ్వలతో సంభాషించడానికి, వారితో కలిసి ఆ వనంలో సంచరించడానికి వచ్చి ఉంటాడు? ఆయన ఎన్నిసార్లు "ఆదామా! ఆదామా!" అని పిలిచి ఉంటాడు? ఎన్నిసార్లు ఆదాము "చిత్తం ప్రభువా! నేనిక్కడ ఉన్నాను" అని స్పందించి ఉంటాడు?

ఈ ముగ్గురూ బహుశా చేతులు పట్టుకొని ఏపుగా ఎదిగిన పుష్పాల మధ్య పచార్లు చేయడం, రమ్యమైన వృక్షఫలాలను కోయడానికి నిలబడడం వంటివి చూడగలవా? ఆదాము తాను ఆ రోజు చేసిన పనులను ఆయనతో ఏకరువు పెట్టి ఉండొచ్చు. తాను ఎలా ఆకులు కత్తిరించింది, తాను నాటిన స్ట్రాబెర్రీ విత్తనాలు ఎలా ఫలించింది వంటివన్నీ ఆ తండ్రితో ఒక చిన్న పిల్లాడివలె కళ్ళల్లో మెరుపులతో చెప్పి ఉండొచ్చు.

హవ్వ తన చుట్టూ తిరుగాడే జంతువులను గూర్చి మాట్లాడి ఉండొచ్చు : కోతులు ఎలా చిలిపి చేష్టలు చేశాయో, వాటిని ఉడుతలు ఎలా కోపంతో గద్దించాయో చెప్పి ఉండొచ్చు. ఆమె చెప్పిన విధానాన్ని బట్టి వారందరూ నవ్వుకొని ఉండొచ్చు. సాయం సంధ్యవేళలో సూర్యాస్తమయ ఆకాశవర్ణాలను మౌనంగా చూస్తూ పరవశించి పోయి ఉండొచ్చు.

సహవాసమంటే ఇదే. ఈ ప్రేమను పంచుకోవడానికే మనం సృజించబడ్డాం. మన సంతోషాలతో, విజయాలతో ఆయనను చేరాలనే దేవుడు మనలను కోరుతున్నాడు. మన ఆనందాన్ని, ఆయన సృష్టి ద్వారా మనం పొందే ఉల్లాసాన్ని, మనతో పంచుకోవాలని ఆయన కోరుతున్నాడు. ఆయన ఆప్తమిత్రుడుగా, మన సహచరుడుగా, మన ప్రియుడుగా ఉండగోరుతున్నాడు.

మనం రోజంతా పడిన శ్రమనుండి కొంత విశ్రాంతి తీసుకొని ఆయనతో సంభాషించినప్పుడు ఆయన హృదయం ఎంత ఉప్పొంగుతుంది. ఇందునిమిత్తమే ఆయన మనలను సృజించుకున్నాడు. ఆయన తన ప్రేమను పంచుకొనగోరే వారికొరకు ఎదురుచూస్తున్నాడు. దేవుడు ప్రేమాస్వరూపి, ఒక పాటలో చెప్పబడినట్లు, "నీవు ఇచ్చే వరకు ప్రేమ అనేది ప్రేమ కాదు." దేవుడు తన ప్రేమను పొందునట్లుగా తన యొద్దకు వచ్చేవారికొరకు కనిపెడుతున్నాడు.

ఉద్యానవనంలో చల్లపూటను తీరికగా పచార్లు చేయడం అనేది వ్యర్థకాలయాపన అని అనేక దినాలు నేను భావించాను. నేను ఏదో ఒకటి చేయాలి గాని వ్యర్థంగా సమయాన్ని గడపకూడదని నేను భావించేవాడిని. అయితే తీరికగా పచార్లు చేయడం లేక ఇతరులతో ప్రేమను పంచుకోవడం అనేవి సమయాన్ని వ్యర్థంగా గడపడం కాదని, మనమావిధంగా ఉల్లాసంగా ఉండాలనే తాను కోరుతున్నానని ఆయన నాకు ప్రేమతో బోధించారు. అందునిమిత్తమే ఆయన మనలను సృజించి జీవాన్నిచ్చారని నేను గ్రహించాను.

తనతో ప్రేమను పంచుకోవాలనే ముఖ్యోద్దేశంతోనే దేవుడు మనలను సృజించాడు. ఆ ప్రేమను మరల మనమాయనపట్ల కనుపరచే సామర్థ్యాన్ని కూడా మనకు ఇచ్చాడు. అయితే జీవనపోరాటంలో

నేను ఈ సత్యాన్ని మరచిపోయాను. ప్రేమను పెంపొందించడం కంటే వస్తూత్పత్తి చేయడమే ప్రాముఖ్యమని నేను భావించాను. దేవుడు తన సృష్టిని గూర్చి నాకు జ్ఞప్తికి తెచ్చినప్పుడు, పనియే దైవమని భావించినందుకు నేను సంతాపము చెంది, నా జీవితంలో ప్రేమయే ముఖ్యమైనదని తెలుసుకున్నాను. ఆయన మాటను విని, ఆలకించి, మారుమనస్సు పొంది నేను పునరుజ్జీవముతో నింపబడ్డాను.

## ఆయన ఎన్నుకొన్న ప్రజలు

ఏదేను వనములో ఆదాము హవ్వలతో దేవుడు కలిగియున్న సహవాసాన్ని దేవుడు మరల పునరుద్ధరించగోరుతున్నాడు. ఆయన ఇశ్రాయేలు ప్రజలతో ఒక నిబంధన చేసి, తాను వారి దేవుడుగాను వారు తన ప్రజలుగా ఉంటారనే వాగ్దానాన్ని వారికి దయచేశాడు. దేవుని పర్వతమునొద్ద వారికి తన స్వరాన్ని వినిపించాడు. దేవుడు తన పిల్లలతో మాట్లాడాలని వాంఛిస్తున్నాడు. వారితో సహవాసము కలిగియుండే నిమిత్తమే దేవుడు వారిని సృజించాడు.

ద్వితీ 5 : 22-31 లో మోషే జరిగిన సంఘటనలను మరల వారికి వినిపిస్తున్నాడు. దేవుడు తన స్వరాన్ని వినడానికి వారిని లేఖనాలలో పవిత్రతకు, శుద్ధీకరణకు సూచనగా నున్న అగ్నితో రమ్మని చెప్పాడు. అయితే దేవుడు చాపిన ప్రేమ హస్తాన్ని, సహవాసాన్ని అందుకోవడానికి బదులుగా వారు ప్రత్యామ్నాయ పరిష్కారంతో ముందుకు వచ్చారు. మోషేతో ఇశ్రాయేలీయులు, "నీవు సమీపించి మన దేవుడైన యెహోవా చెప్పునది యావత్తు వినుము. అప్పుడు మన దేవుడైన యెహోవా నీతో చెప్పినది యావత్తు నీవే మాతో చెప్పినయెడల మేము విని దాని గైకొందుము" అని చెప్పారు (ద్వితీ 5 : 27). వారు మోషేవలె దేవునితో ముఖాముఖి సహవాసాన్ని కలిగియుండే ఆనందం విడిచిపెట్టి, ధర్మశాస్త్రాన్ని అనుసరించి జీవించడానికి సిద్ధపడ్డారు (ద్వితీ 5 : 31).

నేను లేఖనాలను అనుసరించి జీవించాలా లేక ఆయనతో సహవాసము కలిగి జీవించాలా అనే సందిగ్ధంలో ఉన్న నేను అప్పటినుండి ఆయన సహవాసాన్నే కోరుకున్నాను. నేను అప్పటికే క్రొత్త నిబంధన నియమాలను అనుసరించి జీవించాలని ప్రయత్నించాను. ధర్మశాస్త్రము యొక్క అంతము మరణమే. నియమాలు ఎంత మంచివైనప్పటికీ, వాటి ఫలితము అపరాధభావన, తీర్పు, నిశ్పృహ, హృదయభారము మాత్రమే.

చివరికి నేను ఆత్మతో నడిపించబడినయెడల ధర్మశాస్త్రానికి లోనైయుండను అని గ్రహించాను. సర్వశక్తిగల దేవుని సహవాసంలో నేను నడుస్తూ స్వతస్సిద్ధమైన జీవితాన్ని నేను కనుగొన్నాను. నా జీవితం ఇప్పుడు ఎంతో తేలికగా ఉంది. మీరు ఈ మాటలు గ్రహిస్తున్నారా? అనేక నియమాల భారము మనపై ఇక లేదు. మనమిక క్రీస్తు అను వ్యక్తిని అనుసరించి జీవిస్తాం.

నేను ఇప్పుడు తండ్రి చిత్తాన్ని నాలో గ్రహించగల స్థాయికి చేరుకున్నాను. ధర్మశాస్త్ర నియమాలనుండి నిరంతరం కొనసాగే, వెనువెంట అనుగ్రహించబడే కృపవైపు నేను మళ్ళించబడ్డాను.

## దావీదు

దేవుడు తన ప్రజలతో సహవాసము చేయాలని ఎల్లప్పుడూ కోరుతుండగా వారు ఆయనను నిరాకరించడం ద్వారా హృదయాన్ని గాయపరచి ధర్మశాస్త్రము క్రింద జీవించగోరుతున్నారు. అయితే పాతనిబంధన చరిత్రలో నియమావళిని కాదని దేవుని సహవాసాన్నే కోరుకున్న ఒక వ్యక్తిని మనం చూడగలం.

పాతనిబంధన అంతటిలో దేవునితో సహవాసాన్ని అత్యున్నత స్థాయిలో కొనసాగించిన వ్యక్తి బహుశా దావీదే కావచ్చు. అతడు తన ఆలోచనలను, భావాలను దాచుకోలేదు. గొల్యాతు దేవునిని, ఇశ్రాయేలు సైన్యాన్ని సవాలు చేసినప్పుడు, తన ఆలోచనలను బట్టి ఇతరులు ఏమనుకుంటారనో, లేక వాటి ఫలితమేమవుతుందో అని భయపడలేదు. నిబంధన మందసము యెరూషలేమునకు మరల తేబడినప్పుడు, దావీదు తన సంతోషాన్ని ఆనందాన్ని అణచుకోలేదు. తన భార్యకు ఇబ్బందిగా పరిణమించినప్పటికీ అతడు నాట్యమాడుతూ గంతులు వేశాడు.

అదే పట్టుదలతో దావీదు దేవునితో తన సహవాసాన్ని కొనసాగించాడు. తనలో ఎటువంటి భావము కలిగినప్పటికీ, దానిని నేరుగా ప్రభువు సన్నిధిలో వ్యక్తపరచేవాడు. అతని పాపభారం మోయలేనిదిగా ఉన్నప్పుడు కూడా, దావీదు తన హృదయాన్ని దేవుని సన్నిధిలో తెరచియుంచాడు :

> *"నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము. నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి. నా పాపమెల్లప్పుడు నాయెదుట నున్నది. నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను. నీ దృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను. కావున ఆజ్ఞ ఇచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా అగపడుదువు. తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగపడుదువు. నా పాపములకు విముఖుడవు కమ్ము. నా దోషములన్నిటిని తుడిచివేయుము. దేవా నా రక్షణకర్తయగు దేవా రక్తాపరాధమునుండి నన్ను విడిపింపుము. అప్పుడు నా నాలుక నీ నీతిని గూర్చి ఉత్సాహగానము చేయును."* (కీర్తనలు 51 : 2-4, 9, 14).

అపాయకరమైన పరిస్థితులు, భయము కమ్ముకున్నప్పుడు దావీదు తన విమోచకునికి మొఱ్ఱపెట్టాడు.

> *"నేను ఎలుగెత్తి యెహోవాకు మొరలిడుచున్నాను. ఎలుగెత్తి యెహోవాను బతిమాలుకొనుచున్నాను. బహు వినయముగా ఆయన సన్నిధిని నేను మొఱ్ఱపెట్టుచున్నాను. నాకు కలిగిన బాధ ఆయన సన్నిధిని తెలియజెప్పుకొనుచున్నాను. యెహోవా, నీకే నేను మొఱ్ఱపెట్టుచున్నాను. నా ఆశ్రయదుర్గము నీవే. సజీవులున్న భూమిమీద నా స్వాస్థ్యము నీవే అని నేననుకొంటిని. నేను చాలా క్రుంగియున్నాను, నా మొఱ్ఱకు చెవియొగ్గుము. నన్ను తరుమువారు నాకంటె బలిష్ఠులు వారి చేతిలో నుండి నన్ను విడిపింపుము."* (కీర్తనలు 142 : 1, 2, 5, 6).

తన శత్రువులు చేసిన అన్యాయము భరించలేనప్పుడు దావీదు న్యాయము తీర్చుమని న్యాయాధిపతిని ఎలుగెత్తి వేడుకొన్నాడు.

> *"నా స్తుతికి కారణభూతుడగు దేవా, మౌనముగా ఉండకుము. నన్ను చెరపవలెనని భక్తిహీనులు తమ నోరు కపటముగల తమ నోరు తెరచియున్నారు. వారు నామీద అబద్ధములు చెప్పుకొనుచున్నారు. వానిమీద భక్తిహీనుని అధికారిగా నుంచుము. అపవాది వాని కుడిప్రక్కను నిలుచును గాక. వాడు విమర్శలోనికి తేబడునప్పుడు దోషియని తీర్పునొందును గాక. వాని ప్రార్థన పాపమగును గాక. వాని జీవితదినములు కొద్దివగును గాక. వాని ఉద్యోగము వేరొకడు తీసికొనును గాక. వాని బిడ్డలు తండ్రిలేనివారవుదురు గాక. వాని భార్య విధవరాలగును గాక."* (కీర్తనలు 109 : 1, 2, 6-9).

దావీదు ఆత్మలో సంతోష సమాధానాలు వెల్లువెత్తినప్పుడు, అతడు మహోత్సాహముతో దేవుని స్తుతించాడు. (కీర్తనలు 150 : 1, 2, 6)

ఇలాంటి సహవాసాన్ని గూర్చి మన తండ్రి ఏలాంటి భావం కలిగియున్నాడు. ఇది అపొ. కా. 13 : 22 లో స్పష్టం చేయబడింది. ఈ మాటను బట్టి దేవుడు దావీదును బట్టి ఆనందిస్తున్నాడని అర్థమవుతోంది. ఈ సహవాసాన్ని బట్టి దావీదు ఉల్లసించినట్లుగానే దేవుడు కూడా ఎంతో ఆనందిస్తున్నాడు. ఇలాంటి సహవాసాన్నే దేవుడు మనందరితో కలిగియుండాలని వాంఛిస్తున్నాడు. మన సంతోషము, దుఃఖము, విజయాలు, వైఫల్యాలు, ఎత్తుపల్లాలన్నిటిలో మనము దేవునితోనే ఉండాలని ఆయన కోరుతున్నాడు.

దావీదు దేవునితో కలిగియున్న సహవాసంలో నేను గమనించిందేమిటంటే, మన భావాలన్నిటిని అణిచిపెట్టుకొని ఎల్లప్పుడు "దేవునికి స్తోత్రము" అని చెప్పాల్సిన అవసరం లేదు అని. దేవునితో మన సహవాసము యథార్థముగాను, వాస్తవముగాను ఉండాలి. మన భావాలన్నిటిని, మన భయాలు, కోపాలు, బాధలు అన్నిటిలో దేవునికి స్థానమిచ్చి ఆయన మనకు బోధించే మాటలను స్వీకరించాలి.

అలా నేను దేవునితో నా భావాలన్నిటినీ స్వేచ్ఛగా వ్యక్తపరచడం, ఆయన సన్నిధిలో ప్రశాంతపరచుకోవడం, ఆయన చెప్పిన మాటలను వ్రాసుకోవడం నేర్చుకున్నాను. అప్పుడు ఆయన నా కోపాన్ని ప్రేమతోను, నా నిరాశను ఆనందంతోను, నా మరణాన్ని జీవంతోను నింపాడు. ఆయన మాటలు వినే కొద్దీ ఆయన జీవముగల మాటలను నేను కనుగొనగలిగాను.

<u>యేసు</u>

యేసు, దేవునితో తన సహవాసం ఎలాంటిదో మనకు తెలియజేశాడు. యేసు తన తండ్రికి చేసిన ప్రార్థనలో తానును తన తండ్రియు ఒక్కటే అని ప్రార్థించాడు. ఆయన తనంతట తాను ఏదియు బోధించక, తండ్రి చెప్పిన మాటలను చెబుతున్నానని, ఆయన ఆజ్ఞలనే పాటిస్తున్నానని ప్రకటించాడు (యోహాను 14 : 10). నిజానికి, యేసు తనంతట తాను ఏదియు చేయలేదని చెప్పాడు కూడా (యోహాను 8 : 28). యేసు తన తండ్రితో కలిగియున్న ఏకత్వము, సహవాసము ఎంతో గొప్పవి గనుక ఆయన తనతో చెప్పిన ప్రకారము నడచుకున్నాడు. ఆయన తన తండ్రి చిత్తము ఎరిగి ఎల్లప్పుడు ఆయన మాటకు విధేయుడయ్యాడు. వారిరివురు ఏకమైయున్నారు.

మనము కూడా దేవునితో ఏకమైయుండాలని, మనం కూడా ఆయన మాటలను విని ఆయనకు విధేయులమై యుండాలని, "మనంతట మనం ఏమి చేయడం లేదని, ఆయన మాట్లాడుతున్న ప్రకారం మాట్లాడాలని, ఆయన చిత్తాన్ని నెరవేరుస్తున్నామని" సాక్ష్యమివ్వాలని ప్రభువు కోరుతున్నాడు.

ఎంత గొప్ప జీవితం ఇది. ఆయన చిత్తప్రకారము తప్ప మనంతట మనం ఏమీ చేయకపోవడం, - అసలు ఇలాంటి జీవిత విధానం మానవునికి సాధ్యమేనా? మానవుడు భూమిపై ఎలా జీవించాలో ప్రభువైన యేసు చూపిస్తున్నాడా లేక దేవుడు ఈ లోకంలో ఎలా జీవించగలడో చూపిస్తున్నాడా?

ఫిలిప్పీ 2 : 5-8 లో **kenosis** భాగాన్ని మీకు చూపిస్తాను. ఇక్కడ యేసు తన్ను తాను రిక్తునిగా చేసికొని, దాసుని స్వరూపాన్ని ధరించుకొని, మానవుడు ఈ లోకంలో ఎలా జీవించగలడో ఒక మాదిరిని చూపించాడు. అలా నేను కూడా క్రీస్తు ఎలా జీవించాడో అలాగే జీవించాలనే సవాలును స్వీకరించాను. యోహాను 5 మరియు 8 అధ్యాయాల ప్రకారం యేసు తన తండ్రి చిత్తానుసారంగా,

ఆయన దర్శనాన్ని అనుసరించి, ఆయన మాటలను గ్రహించి నడుచుకున్నాడు. ఇదే దేవుడు ఎల్లప్పుడు కోరుకునే పరిపూర్ణత.

అయినప్పటికీ, నాకు ఇదంతా క్రొత్తగాను, అసాధ్యమైనదిగాను అనిపించింది. నా అంతట నేను ఏమి చేయలేని దశకు ఎప్పటికైనా చేరుకోగలనా? ఎల్లప్పుడు తండ్రి మాటలనే వ్యక్తపరచడం, తండ్రి ఏమి చేస్తున్నాడు అదే చేయడం నాకు సాధ్యమేనా? దేవుని స్వరాన్ని, దర్శనాన్ని గ్రహించే క్రమంలో నేను ఇలాంటి స్థాయిని పెంపొందించుకోగలనా?

దేవుని సన్నిధిలో నేను ప్రార్థిస్తూ, ఆయన స్వరాన్ని ఈ సూత్రాలను గ్రహించినప్పుడు, యేసువలె నేను కూడా దైవిక సహవాసాన్ని కలిగియుండగలననే స్థిరవిశ్వాసం నాలో ఏర్పడింది. అప్పటినుండి ఆయన స్వరానికి, దర్శనాన్ని తగినట్లుగా నన్ను నేను మలచుకోవడం ఎలాగో నేర్చుకోవడం ప్రారంభించాను. అప్పటినుండి నేను నా సంస్కృతికి దూరమవడం గమనించాను. అయితే క్రైస్తవులందరు యేసువలె జీవించగోరినట్లయితే, అందుకు ఈ మూల్యాన్ని చెల్లించక తప్పదు అని నేను గ్రహించాను.

నా జీవితంలో ఈ మార్పు చోటుచేసుకోవడానికి నాకు సంవత్సరకాలం పట్టింది. నాలాంటి తార్కిక వ్యక్తికి ఇలాంటి మార్పు ఒక్కరోజులో సాధ్యం కాలేదు. నా జీవితంలో ప్రభువు తన కార్యం జరిగించడానికి, నా జీవిత విధానాన్ని మార్చడానికి ఎంతో కాలం పట్టింది. నా జీవితంలో ఇది కొనసాగడానికి ప్రతి రోజు నేను తీర్మానం తీసుకున్నాను. దేవుడు నా జీవితంలో ఏ విధానాన్ని అనుసరించాడో అదే ప్రకారం అందరి జీవితాల్లో మార్పు తేవాలని కోరుతున్నాడు. ఈ విధానం కొన్నిసార్లు ఆలస్యముగాను, దుఃఖకరంగాను ఉండవచ్చు. అయినప్పటికీ, మన ప్రభువైన యేసు క్రీస్తు వలె మనం ఎదగాలంటే అందుకు ఎంత మూల్యమైనా చెల్లించక తప్పదు. దానిని మనం సంతోషంగా స్వీకరించాలి.

మరియ, మార్త

యేసును ఆయన శిష్యులును ఒక పర్యాయం మార్త ఇంటికి భోజనానికి పిలువబడ్డారు. ఆ రోజుల్లో అంతమందికి భోజనం చేయడం ఎంతో శ్రమ, ఎంతో సమయంతో కూడుకొన్న పని. ఆ రోజుల్లో ఫ్రిజ్, మైక్రో ఓవెన్ వంటివి లేవు. దూడను చంపి, దానిని శుభ్రపరచి, నిప్పుల మీద కాల్చాలి. రొట్టెలు, కేకులు తయారు చేసే మిషన్లు లేవు కాబట్టి రొట్టెను ముద్ద చేసి రొట్టెలు, కూరలు, స్వీట్లు తయారుచేయడానికి ఎంతో ప్రయాస, శక్తి అవసరం.

మార్త యేసును ఆయన శిష్యులను తన యింటికి ఆహ్వానించినప్పుడు, ఆమె వారి అవసరార్థం ఎంతో సమయాన్ని, శ్రమను త్యాగం చేయడానికి సిద్ధపడింది. యేసు, ఆయన శిష్యులు ఆ యింటికి వచ్చినప్పుడు, మార్త వారిని లోనికి ఆహ్వానించి వారికి సపర్యలు చేసింది. తరువాత వారికి భోజనం సిద్ధపరచడానికి లోనికి వెళ్ళింది. తన సోదరి మరియ కూడ తనతో లోనికి వచ్చి వంట పనిలో సహాయపడుతుందని భావించింది.

ఆమె క్రొవ్వు పట్టిన ఒక లేగదూడను తీసుకొని దానిని వధించి వంటకు సిద్ధపరుస్తూ, రొట్టెలు తయారు చేయమని మరియకు పురమాయించడానికి యింటిలోనికి వచ్చి చూస్తే మరియ ఎక్కడా కనిపించలేదు. బహుశా ఏమైనా అరువు తేవడానికి పొరుగింటికి వెళ్ళిందేమోనని మార్త అనుకుంది.

అలా అనుకుంటూ ఆమె ద్వారం దగ్గరకు వెళ్ళినప్పుడు, మరియ మాట్లాడుతున్నట్లనిపించి, అతిథులకు కేటాయించిన గదిలోనికి తొంగి చూసింది. అక్కడ యేసు పాదాల వద్ద కూర్చున్నది మరెవరో కాదు, మరియ! ఖాళీగా అక్కడ కూర్చుంది. మార్త తన కళ్ళను నమ్మలేకపోయింది. "వీళ్ళందరికి భోజనం సిద్ధపరచడానికి నేనెంతో ప్రయాసపడుతూ, ఉరుకులు పరుగులు తీస్తుంటే మరియ ఖాళీగా ఇక్కడ కూర్చుంది. పని మొత్తం నాకు వదిలేసి ఇక్కడ చతికిలపడిందేమిటి? నేను కూడా వారితో పాటు యేసు మాటలను తాపీగా వినలేనా? కాసేపటికి అందరికి ఆకలివేస్తుంది. అప్పుడు వారి పని కుదురుతుంది. అయినా యేసు నా మానాన నన్ను వదిలేసి ఆమెను అక్కడ ఎందుకు కూర్చోబెట్టుకున్నాడు. నేను కష్టపడుతున్నానని ఆయనకు తెలుసు. అయినా నాకు సహాయపడమని ఆమెకెందుకు చెప్పలేదు?" ఇలాంటి ఆలోచనలతో ఆమె ఉడికిపోయింది.

చివరికి ఆమె విరుచుకుపడింది. కోపంతో లోపలికి వెళ్ళింది. ఆమె దుస్తులకు, చేతులకు గోధుమ పిండి ముద్ద పులుముకుంది. తిన్నగా యేసు వద్దకు వెళ్ళి అడిగింది (లూకా 10 : 40).

అయితే యేసు అలా అంటాడని మార్త అసలేమాత్రం అనుకోలేదు. ఆయన కళ్ళలో కనిపించే ప్రేమ ఆప్యాయతలను బట్టి ఆమె ఏడుపు వచ్చినంత పనయ్యింది. (వ. 41, 42).

యేసు మాటలను నీవు విన్నావా? ఈ లోకంలో ఒకే ఒక్కటి ప్రాముఖ్యమైనది: ఆయనతో సహవాసము. అయితే మనమాయనతో ఏకీభవించలేము. లేదు ప్రభువా అది నిజం కాదు, క్రైస్తవ జీవితంలో ప్రాముఖ్యమైనవి ఎన్నో ఉన్నాయి. సేవ చేయడం, సువార్త ప్రకటించడం, వ్రాయడం, బోధించడం, పేదవారిని ఆదుకొనడం వంటివి అన్నీ ప్రాముఖ్యమైనవే అంటాము. నిజమే అవన్నీ ప్రాముఖ్యమే. కాదని ఎవరన్నారు?

యేసు మాటలు నన్ను ఎంతగానో కదిలించాయి. ఎందుకంటే నేను కూడా మార్త వంటి స్వభావం గలవాడినే. పేదవారికి సేవచేయాలనే తపన గలవాడిని. నేను ఆయన మాటలను ఇప్పుడు ఆలకిస్తే, నా జీవితాన్ని మరల మార్చుకోవాల్సి ఉంటుంది.

క్రమంగా ప్రభువు నా ఆలోచనలోని పొరబాట్లను నాకు ఎత్తిచూపాడు. సేవచేయడం, సువార్త ప్రకటించడం, ఎంతో ప్రాముఖ్యమైనవే. అయితే మన జీవిత లక్ష్యము అవే కాకూడదు. అలా అయితే మనం సహవాసం నుండి ధర్మశాస్త్రానికి మరలుతాం. అవి ప్రభువుతో మన సహవాసానికి ఫలితంగా ఉండాలి.

నేను ప్రభువు మాటలు ఆలకిస్తున్నప్పుడు ఆయన నా పనిని నూరంతలుగా ఫలింపజేశాడు. ఆయన ఏ పని నిమిత్తం నన్ను కలుగజేశాడో నేను గ్రహించి నా పనిని కొనసాగించినప్పుడు, నా ప్రతి పనిలో నాకు సంపూర్ణ విజయం కలిగింది. సువార్త ప్రకటనలో ఆయన నడిపింపును నేను అనుసరించినప్పుడు, నా వల పిగిలిపోయేంతగా నా పనిని ఆశీర్వదించాడు. అయితే ఇదంతా నేను నా జీవితంలో ప్రాముఖ్యమైనది - యేసు మాట వినడం - నా మొదటి ప్రాధాన్యతగా ఉన్నప్పుడు సాధ్యపడింది.

నేను నా భార్యను పెళ్ళి చేసుకున్నది ఆమె నాకు సేవ చేస్తుందనే ఉద్దేశంతో కాదు. నేను ఆమెను పెళ్ళి చేసుకున్నది మేమిద్దరం ఒకరితో కల్సి సంతోషంగా మా జీవితాలను కొనసాగించడానికి, సహవాసం కలిగియుండడానికి. నా భార్య వద్ద నాకు కావల్సింది ఆమె సేవ లేక విధేయత కాదు ఆమె ప్రేమ. యేసుక్రీస్తు సంఘానికి వరుడు. ఆయన దానిని వివాహమాడింది అది ఆయనకు సేవ చేయాలని కాదు, తన ప్రేమను పంచుకోవడానికే.

పౌలు

పౌలు అపొస్తలులందరిలోను, మిషనెరీలలోను ఎంతో గొప్ప వ్యక్తి. ఏ అపొస్తలునికంటె కూడ అతడు ఎక్కువ మందిని రక్షణలోనికి నడిపించాడు. అయితే అతడు "ఆయనను ఎరుగు నిమిత్తము" అని తన హృదయాంతరాళంలోని భావాన్ని వ్యక్తపరుస్తున్నాడు (ఫిలిప్పీ 3 : 10). పౌలు తన జీవితంలో ప్రాముఖ్యంగా కోరుకున్నది అనేక ఆత్మలను నడిపించడానికి, లేక సంఘాలు స్థాపించడం కాదు. నిజానికి ఆయన అవి చేయడానికి ఎంతో శ్రమించాడు. కాని ఆయన ప్రాధాన్యత ప్రభువుతో సహవాసం కలిగి ఉండడం. ప్రభువును ఎరిగి యుండాలని, ఆయనతో ఉండాలని, ఆయన మాట వినాలని పౌలు కోరిక. ప్రతిరోజు ఆయన ప్రేమను పొందాలని కోరుకున్నాడు. పౌలు ప్రభువుతో అధిక సమయం గడిపిన ఫలితంగా ప్రపంచాన్ని మార్చగలిగాడు.

మనం కూడా మొదట ప్రపంచాన్ని మార్చివేసి తరువాత ప్రభువుతో సహవాసం కలిగియుండగలమనుకోవడం సరికాదు. సేవచేయడం, ఫలించడం, సువార్త ప్రకటించడం అన్నీ సహవాస ఫలితంగా ప్రవాహాలు.

సంఘము

దేవుడు క్రొత్త నిబంధనలో కూడ మానవునితో మాట్లాడుతూ తన సంపూర్ణ సహవాసాన్ని అతనికి అందిస్తున్నాడు.

నేను మొదట ప్రభువును నా జీవితంలో అంగీకరించినప్పుడు, నేను "నిత్యజీవాన్ని" పొందుకున్నాను. నా ఉద్దేశంలో ప్రభువును అంగీకరించడమంటే, సభ్యత్వము తీసుకొని పరలోక గవిని యొద్దనున్న పరిశుద్ధ పేతురుకు దానిని అందించడం. నిత్యజీవితమంటే నిరంతరం జీవించడం.

అయితే ప్రభువును గూర్చిన నేను తెలిసుకున్నప్పుడు నేను ఎంతో ఆశ్చర్యానికి గురయ్యాను. : "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17 : 3). నిత్యజీవమంటే తండ్రియైన దేవుని, ఆయన కుమారుని ఎరుగుటయే.

ఎరుగుట అనే మాట గ్రీకులో **ginosko** అని వ్రాయబడింది. ఈ మాటకు ఎదిగే, కొనసాగే సహవాసం అని భావం. పాతనిబంధనలో సెప్టువజింట్ అనువాదంలో ఆది 4 : 1 లో, "ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు (ఎరిగినప్పుడు), ఆమె గర్భవతియై" అని వ్రాయబడింది. అది భార్యాభర్తల సన్నిహిత, వ్యక్తిగత సహవాసాన్ని తెలియజేస్తుంది. ఇటువంటి సన్నిహిత, వ్యక్తిగత సహవాసాన్ని మనం తండ్రితోను ఆయన కుమారునితోను కలిగియుండాలి. నిత్యజీవమనేది ఒక సహవాసం.

అనేకమంది పరలోకాన్ని కోరుకునేది ఎందుకంటే కేవలం ఈ లోకంలో ఉన్న కష్టాలను, బాధలను తప్పించుకోడానికే. నిత్యజీవమంటే ఇది కాదు. దేవుడు మనకు పరలోకంలో నిత్యజీవము ఆయనతో నిరంతరం సన్నిహిత సహవాసాన్ని కలిగియుండడానికి. నిత్య ప్రేమికుడైన ప్రభువుతో సన్నిహిత సహవాసం లేని చోటు పరలోకం కాబోదు. తండ్రితోను, కుమారునితోను ఏర్పడే సహవాసం పరలోకాన్ని భూమ్మీదకు తెస్తుంది! నీవెప్పుడైతే దేవుని ఎరుగుట ప్రారంభిస్తావో, ధర్మశాస్త్రం నుండి ప్రేమవైపు, నియమాల నుండి సహవాసంవైపు మరలుతావో అప్పుడే పరలోకం నీ చెంతకు వస్తుంది.

యేసు మనకు నిత్యజీవాన్నివ్వడానికి, తండ్రి ఇంకను సంచరిస్తున్న, ప్రేమిస్తున్న, మధుర సహవాసాన్ని అందిస్తున్న తోటలోనికి మరల మనలను కొనిపోవడానికి వచ్చాడు.

హెబ్రీ 12 : 18-25 లో మనకు అనగా సంఘానికి ఒక మాట వ్రాయబడింది. ఇక్కడ రచయిత ఇశ్రాయేలీయులను గూర్చి మాట్లాడుతూ సీయోను పర్వతాన్ని గూర్చి వివరిస్తున్నాడు. 25వ వచనంలో ఆయన అంటున్నాడు, "మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి." దేవుడు మరొకసారి మాట్లాడుతున్నాడు. ఆయన మరల తన సహవాసాన్ని మనకు అనుగ్రహిస్తున్నాడు. "ఇశ్రాయేలీయులు చేసినట్లు మీరు చేయకండి. నా స్వరాన్ని త్రోసివేయకండి. మరల ధర్మశాస్త్రం వైపు మరలకండి. నన్ను మరోసారి నిరాకరించకండి" అని అంటున్నాడు.

ఇప్పుడు కూడ మనకు ఒక అవకాశమియ్యబడింది. మరల వినబడుతున్న స్వరాన్ని, వస్తున్న అగ్నిని అంగీకరిద్దామా? దేవుని సహవాసంలోను, ఆయనతో అనుదిన సంభాషణలోను జీవిద్దామా? లేక ధర్మశాస్త్రానికి లోనై, భయముచేత ఆయననుండి వైదొలగి మరణానికి గురవుదామా? ఇప్పుడైనా మనతో మాట్లాడుతున్న ఆయనను నిరాకరించకుండ జాగ్రత్త వహిద్దాం.

## ఆయన వధువు

భూమిమీద మానవ చరిత్ర ఒక వివాహంతో ముగుస్తుంది. సమస్త సృష్టి, సమస్త విశ్వము, దేవుని ప్రభావానికి నిదర్శనమైన సమస్త జీవము తన కుమారుని వివాహము వైపు నడిపించబడుతోంది. ఇప్పుడు మనము అనగా సంఘము, వివాహము కొరకు ఆయనకు ప్రధానం చేయబడ్డాం. ప్రధానం చేయబడ్డవారు సహజంగా ఏమి చేస్తుంటారు? వారు ఒకరి సమక్షంలో మరొకరు ఉంటూ, తమ ప్రేమను, తాము పంచుకోబోయే జీవితాలను గూర్చి మాట్లాడుకుంటూ ఎంతో సంతోషంగా గడుపుతుంటారు.

నేను నా భార్య కాలేజీలో చదువుకునే రోజుల్లో, మా కాలేజీ ఆవరణలోని ఒక పెద్ద చెట్టు ప్రతిరోజు కలుసుకుంటూ అనేక సంగతులు మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళం. ఆ మాటలేమిటో నాకు గుర్తు లేదు కాని మేమిద్దరం ప్రేమించుకునేవారం గనుక అనేక సంగతులు ముఖ్యంగా మా ఇరువురి జీవితాలకు సంబంధించి అనేక సంగతులు చర్చించుకుంటూ మా భావాలు, ఆశలు, ఆశయాలు వ్యక్తీకరించుకుండేవారం. ఎందుకంటే మేము ఒకరినొకరం ఇష్టపడ్డాం, మా జీవితంలోని ప్రతి భాగాన్ని పంచుకోగోరుతున్నాం కాబట్టి అలా ఎంత సమయం గడిపే వాళ్ళమో తెలిసేది కాదు.

మనం యేసును వివాహమాడడానికి ఆయనకు ప్రధానం చేయబడ్డాం. ఆయన తన ఆలోచనలను, భావాలను, స్వప్నాలను, ప్రేమను మనతో పంచుకోగోరుతున్నాడు. మరి నీ హృదయం కూడ ఆయన పట్ల అలాంటి భావనలతో స్పందించడం లేదా? నీవు ప్రధానం చేయబడ్డ వ్యక్తితో నీ జీవితాన్నంతా పంచుకోవాలని నీవు కోరుకోవడం లేదా?

## మన స్పందన

ప్రభువు నాకు ఈ సంగతులను బయలుపరచినప్పుడు నేను ఒక తీర్మానం చేసుకున్నాను. పని కంటే ప్రేమ ఎంతో ప్రాముఖ్యమైనది. ఫలించడం కాదు ఈ విశ్వానికి కేంద్రం ప్రేమ. అప్పుడు నా జీవితంలో ప్రతి నిమిషం, నా ప్రేమను తండ్రితో పంచుకుంటూ నా చుట్టు ఉన్న వాటితో ఆనందించడం ప్రారంభించాను. ఒకవేళ నా ప్రక్కన ఎవరూ లేకపోయినా, నా జీవితాన్ని, దేవుని సృష్టిలోని

సౌందర్యాన్ని ప్రేమించడం నేర్చుకున్నాను.

మరి పని సంగతేమిటి? నేను నెలరోజుల పాటు చేసే పనిని తాను ఒక నిమిషంలో చేయగలనని దేవుడు అనేకమార్లు నాతో మరల మరల తెలియపరచాడు. నా అంతట నేను పని చేసి పొందిన ఫలితం కంటే, ఆయన సహవాసంలో, ఆయనతో సంభాషించి, చేసిన పనికి ఎన్నోరెట్లు ఫలితాన్ని నేను చవిచూశాను.

నేనిప్పుడు జీవితంలో ఎంతో ఆనందాన్ని అనుభవిస్తున్నాను. నా భార్యతో, నా పిల్లలతో, నాతో కల్సి పనిచేస్తున్న పరిచారకులతోను ఎంతో ఆనందాన్ని పొందుతున్నాను. నేను మరల "పని రాక్షసుణ్ణి" కావాలనుకోవడం లేదు. నా జీవితంలో ప్రాముఖ్యమైనది ఇప్పుడు ప్రేమే.

మరి మీరు ఇప్పుడే ఈ పుస్తకాన్ని ప్రక్కన పడేసి యేసుకు మీ ప్రేమను ఎందుకు వ్యక్తపరచకూడదు? ఏదో ఒక విధంగా ఆయన ప్రేమను గూర్చి, ఆయన అనుగ్రహించిన ఆశీర్వాదాల ద్వారా మీరు పొందిన ఆనందాన్ని గూర్చి మీరు చెప్పడమో లేక వ్రాయడమో చేయవచ్చు కదా? ఆయన మీకు బయలుపరచినవాటిని గూర్చి, ఆయన చేసిన రమ్యమైన సృష్టిని గూర్చి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయవచ్చు. ఆయన మీకు ఏమై యున్నాడో దానిని బట్టి మీరు ఆయనను ప్రేమించండి.

మీరు వ్రాసి ముగించిన తరువాత, ఆయన ప్రత్యుత్తరం కోసం కొంతసేపు కనిపెట్టండి. నీ మనస్సులోనికి వచ్చే ఏ ఆలోచననైనా వ్రాసుకోండి. ఆయన మిమ్ముల్ని ప్రేమిస్తున్నానని చెప్పవచ్చు. మీరు ఆయనకు ప్రాముఖ్యమైనవారో తెలియజేయవచ్చు. మీకు సంబంధించిన ఏదొక అంశంలో మీకు నడిపింపును లేక సమాధానాన్ని అందించవచ్చు. ఆయన ఏమి చెప్పగోరినా, దానిని చెప్పనివ్వండి. ఆయన మీ కొరకు కనిపెడుతున్నాడు. మరి మీరు స్పందిస్తారా?

# 2

# పలుకబడిన మాట : స్వతస్సిద్ధతకు అనుగుణంగా మలచుకొనుట

## సూత్రము #1

*దేవుని స్వరం ఆలోచనల ప్రవాహంగా మన హృదయంలో వినిపిస్తుంది.*
*కనుక, దేవునికి అనుకూలంగా నన్ను నేను మలచుకున్నప్పుడు,*
*నేను ఆ ప్రవాహానికి అనుగుణంగా మలచుకుంటున్నాను.*

దేవుని స్వరాన్ని మన హృదయాలలో వినడానికి మొదటి సూత్రం ఆయన స్వరం ఎలా ఉంటుందో తెలుసుకోవడమే. మన దేవుడు తన ఆలోచనలను భావాలను మనకు వ్యక్తీకరించి మనతో మాట్లాడే దేవుడు. ఈ లోకంలో మనం సరియైన జీవితాన్ని జీవించడానికి ఆయన కొన్ని కట్టడలు, ఆజ్ఞలతో కూడిన **Logos**ను ఇచ్చాడు. అదే ప్రకారం ఆత్మీయ స్నేహితులు, సలహాదారుల ద్వారా కూడ దేవుడు మనతో మాట్లాడుతాడు. అంతేగాక కొన్ని పరిస్థితుల ద్వారా కూడా మనము ఎలా జీవించాలో ఆయన తన చిత్తానుసారంగా నడిపిస్తాడు. దేవుడు మానవునితో మాట్లాడే అనేక ప్రాముఖ్యమైన మార్గాలలో ఇవి కొన్ని.

దేవుడు తన పిల్లలతో మరొక రీతిగా కూడా మాట్లాడుతుంటాడు. అది మనకందరకూ తెలిసిందే. బైబిల్లో స్త్రీ పురుషులనేకులు "ప్రభువు వాక్యము నాయొద్దకు వచ్చెను." అది శ్రవ్యమైనదే కాకపోవచ్చు గాని ఆయన స్వరము మనకు స్పషముగా వినిపిస్తుంది.

అనేకమంది క్రైస్తవులు ప్రభువుతో ఇట్టి సహవాసాన్ని అభిలషిస్తారు. అయితే అది మనకు లభ్యము కాదని బోధింపబడింది. కేవలం బైబిల్లోని కొందరు వ్యక్తులను మాత్రమే దేవుడు ఎన్నుకొని వారితో మాత్రమే సంభాషించాడని, ఈ సంఘయుగంలో దేవుడు ఎవరితోను మాట్లాడడని మనకు బోధింపబడింది. దీనిని నమ్మడం ద్వారా దేవునితో మధుర సంభాషణ కొనసాగించే గొప్ప అవకాశాన్ని మనం పోగొట్టుకుంటున్నాం.

దేవునితో సంభాషించిన వారిలో ప్రవక్తయైన ఏలీయా ఒకడు. అయినా యాకోబు 5 : 17 అతడు కూడా మనవంటి స్వభావం గల మనుష్యుడే అని స్పష్టం చేయబడింది. దేవుడు పక్షపాతి కాడు. ప్రతి దేవుని బిడ్డ కూడా ఆదాము హవ్వలు ఏదేను తోటలో అనుభవించిన సహవాసాన్ని, గుడారంలో మోషే పొందిన అనుభవాన్ని పొందగలడని నేను నమ్ముతున్నాను.

"నా గొఱ్ఱెలు నా స్వరమును వినును." (యోహాను 10 : 27). ఇది సత్యమని నేను నమ్ముతున్నాను. ఆయన ఎల్లప్పుడు మాట్లాడుతూనే ఉన్నాడు, ఆయన గొఱ్ఱెలు ఆయన స్వరాన్ని వింటూనే ఉన్నాయి. అయితే మన కాపరి స్వరాన్ని వినకుండా మన సంస్కృతి, మన మనస్సులను ప్రభావితం చేస్తూ మనలను అడ్డుకొంటోంది. మన పాశ్చాత్య నాగరికత హేతువాదానికి, మానవత్వానికి, వైజ్ఞానిక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, ఆత్మ సంబంధమైన సంగతులకు తావు లేకుండా చేస్తోంది. ఒకవేళ మనకు దేవుడు ఏదైనా నూతన సంగతులను బయలుపరిస్తే "ఆహా! నాకో గొప్ప ఐడియా వచ్చింది", "నాకు గొప్ప జవాబు దొరికింది" అంటూ ఆ జ్ఞానం మనదేనని, మనమే సమస్తానికి మూలమన్నట్లు విర్రవీగుతాం గాని దేవుని ఉనికిని ఆయన పాత్రను గుర్తించం.

నా జీవితంలో నేను కొంతమందికి కొంత విద్యను, కొంత తర్ఫీదును ఇచ్చి, ఆధునికతకు తక్కువ స్థానం కల్పించడం వలన దేవుని స్వరాన్ని వినగలగడమే కాక దేవునితో ద్విముఖ సంభాషణ కలిగియుండే గొప్ప అవకాశం కూడ పొందగలిగాం.

అయితే "దేవుని స్వరాన్ని నేను ఎలా గుర్తించగలను?" అని మీరు అడుగవచ్చు. బహుశా మీరు పాశ్చాత్య క్రైస్తవ దృక్పథాన్ని కలిగియున్నవారేమో. అనేక సంవత్సరాలుగా నేను ఈ ప్రశ్నకు జవాబు వెదకుతూ ఉన్నాను. క్రొత్త నిబంధన విశ్వాసులు నడిపింపును ఎలా పొందారో నేను పరిశీలించాను. పరిశుద్ధాత్మ వరాలను గూర్చి దేవుని స్వరాన్ని గూర్చి నేను ప్రతి పుస్తకాన్ని పరిశీలించాను.

పరిశుద్ధాత్మ వరాలను ఉపయోగించాలంటే, ప్రాముఖ్యంగా స్వరాన్ని ఉపయోగించాలంటే మొదట నేను దేవుని స్వరాన్ని గుర్తించగలగాలి. వరాలను గూర్చి అనేక పుస్తకాలు నేను చదివినప్పటికీ దానిని ఎలా ఉపయోగించాలని నాకు బోధపడలేదు.

అనేక విధాలుగా నేను ఏడాది పాటు ప్రయత్నించి "దేవా ! నీవు ఎక్కడ ఉన్నావు?" అని నేను ఆక్రందన చేశాను. అపుడు ఆత్మ నా హృదయంలో సత్యాన్ని బయలుపరచాడు. దేవుని స్వరాన్ని ఆయన నాకు ఒక స్వతస్సిద్ధమైన ఆలోచనగా నాకు దయచేశాడు. మూలవాక్యము స్వతస్సిద్ధత.

దేవుని స్వరము ఆత్మ ఆత్మతో జరిపే సంభాషణ. పరిశుద్ధాత్మ నా ఆత్మతో నేరుగా మాట్లాడుతాడు. అది ఒక స్వతస్సిద్ధ ఆలోచనగాను, మాటగాను, భావంగాను, దృశ్యముగాను మనం గ్రహించగలం. నా మనస్సులో కలిగే ఆలోచనలు విశ్లేషణాత్మకమైనవి. అయితే నా హృదయంలో కలిగే ఆలోచనలు స్వతస్సిద్ధమైనవి.

దేవుని స్వరాన్ని మీరు అర్థం చేసుకోవడానికి ఒక కఠినమైన ప్రశ్నకు సులువైన జవాబును అందించాను. దీనితో మీరు ఏకీభవిస్తారని భావిస్తున్నాను. ప్రతిరోజు మనకందరికీ స్వతస్సిద్ధ ఆలోచనలు కలుగుతాయి. మరి ఇవన్నీ దేవుని స్వరాలేనా?

ప్రతి స్వతస్సిద్ధ ఆలోచన పరిశుద్ధాత్మ మీతో మాట్లాడే మాట కాదు. అయితే హృదయంలో కలిగే స్వతస్సిద్ధ ఆలోచనలకు, మనస్సులో కలిగే స్వతస్సిద్ధ ఆలోచనలకు గల బేధాన్ని మీకు తెలియజేస్తున్నాను. నా ఆలోచనలను మనస్సులోనుండి నా హృదయంలోనికి మలచుకున్నప్పుడు విశ్లేషణాత్మక ఆలోచనలు స్వతస్సిద్ధ ఆలోచనలుగా మార్చబడతాయి.

నా హృదయంలోని ఆలోచనలను గూర్చి విశ్లేషించినప్పుడు, ఒకవేళ నేను మూడు "స్వరాలను" నేను గుర్తించినప్పటికీ, వాటిలో దేనిని వివేచించాలో నేను గ్రహించగలను. అవి నాకు తోచినవా లేక పరిశుద్ధాత్మ అనుగ్రహించినవా లేక సాతాను ప్రలోభపెట్టినవా అని నేను గుర్తించగలను. నా మనస్సులోని ఆలోచలను నా హృదయం ద్వారా వివేచించగలను. పాశ్చాత్య ప్రపంచంలో ఉన్నవారికి ఇదెంతో ప్రాముఖ్యమైనది విధి. స్వతస్సిద్ధమైన ఆలోచనలను ఎలా వివేచించాలో తరువాత సవివరంగా చర్చించుకుందాం.

నేను ఇచ్చిన నిర్వచనాన్ని కొన్ని లేఖనభాగాలతోను, కొన్ని నిర్దుష్టమైన అనుభవాలతోను ఋజావు చేయాలనుకుంటున్నాను. హెబ్రీ భాషలో **paga** అనుమాటకు "యాదృచ్ఛికంగా సంధించుట" అని అర్థం. ఆది 28 : 11 లో యాకోబు తన మామ యింటిలో నున్నప్పుడు "అతడు ఒక

చోట చేరి (**paga**) ప్రొద్దు గ్రుంకినందున అక్కడ ఆ రాత్రి నిలిచిపోయి . . .'' అని వ్రాయబడింది. అతడు ప్రయాణం చేస్తూ అనుకోనిరీతిగా ఆ రాత్రి అక్కడ నిలిచిపోయాడు. అతడు అక్కడ ఉండాలని అనుకోలేదు. అతడు ప్రయాణిస్తూ అక్కడ ఆగిపోయాడు.

ఇప్పుడు నాకు మీ గురించి తెలియదు కాని మీ గురించి ప్రార్థించాలని నాకు తటాలున ఒక ఆలోచన కలుగవచ్చు. నేను ఈ మాట చెప్పినందుకు మీరు ఆశ్చర్యపడవచ్చు. ప్రార్థన లేక విజ్ఞాపన అకస్మాత్తుగా ఎవరు చేస్తారు అని విస్మయం చెందవచ్చు. మీ అనుభవంలోనే దీనికి సమాధానం దొరుకుతుంది.

ఒకవేళ నీవు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, నీకు ఎవరి పేరైనా గుర్తుకువచ్చి వారి కొరకు ప్రార్థన చేయాలనే తలంపు కలిగిందా? నీవు అతని గురించి అసలు ఆలోచించకపోయి ఉండవచ్చు. అయితే ఆలోచన అకస్మాత్తుగా ఎక్కడినుండో వస్తుంది. దేవుడు అది దేవుడు నీలో పుట్టించిన ఆలోచన అని నీవు గ్రహించాలి. అదే **paga**. ఒక ''అవకాశం'' నీకు కలిగితే దానిని నీవు వివేచించాలి. అలా దేవుడు నీ హృదయంలో మెల్లని స్వరముతో మాట్లాడుతుంటాడు.

దేవుని స్వరము ఇదే : నీ మనస్సులో ఒక ఆలోచన జనించి, నీ హృదయంలోనికి ప్రవహిస్తుంది. అంటే దేవుని స్వరము నీ మనస్సులో ఒక ఆలోచనగా పుట్టి, నీ హృదయంలో వెలిగింపబడుతుంది. అలాంటి ప్రత్యక్షతతో కూడిన దేవుని స్వరాన్ని నేను ఇంతకు మునుపే విన్నాను. అది ''స్వరము'' అని గ్రహించకపోయినా నా మనస్సులో కొన్ని ఆలోచనలు జనిస్తున్నాయని నాకు తెలుస్తూనే ఉంది. ఆ ఆలోచనలు స్వతస్సిద్ధంగా వచ్చేవి. నాలో కలిగే ఆలోచనలు దేవుని స్వరమే అని నాకు బోధపడింది. నేను దేవుని స్వరాన్ని వినాలని కనిపెట్టాను అంటే, దేవుడు నాకు అనుగ్రహించే స్వతస్సిద్ధ ఆలోచనలను నేను ఆలకిస్తున్నాను. నాలో కలిగే ఆలోచనలను నేను వ్రాసుకొని తరువాత వాటిని నేను మరల చదువుకున్నప్పుడు నాకెంతో ఆశ్చర్యం కలుగుతుంది. అప్పుడు నేను దేవుని స్వరాన్ని వింటున్నానని నాకు అర్థమయ్యింది.

అయితే స్వతస్సిద్ధ ఆలోచనల ద్వారానే దేవుడు మాట్లాడుతాడు అని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. ఈ పాఠం ప్రారంభంలో దేవుడు తన చిత్తాన్ని బయలుపరచే విధానాలను మీకు తెలియజేయడం జరిగింది. అప్పుడప్పుడు ఆయన శ్రవ్య విధానంలో కూడ తన స్వరాన్ని బయలుపరుస్తాడు.

దేవుడు పుట్టించే కొన్ని ఆలోచనలను గూర్చి న కొన్ని లక్షణాలను నేను కనుగొన్నాను. వాటిని బట్టి నాలో కలిగే ఆలోచనలు దేవునినుండే కలిగినవనే దృఢనిశ్చయానికి నేను రాగలిగాను.

నాలోని ఆలోచనలు నా హృదయం నుండి కాక నా మెదడునుండి కలిగినట్లయితే అవి కేవలం నా మూలంగా పుట్టిన ఆలోచనలే. ప్రతిరోజు నేను ఏదో ఒక పనిలో నిమగ్నమవడం, కంప్యూటర్ ఆపరేట్ చేయడం, డ్రైవింగ్ చేయడం వంటివన్నీ నన్ను దేవుని స్వరాన్ని వినకుండా అడ్డుకుంటున్నాయి. అయితే ఇకనుండి అలాకాక నేను డ్రైవింగ్ చేసేటప్పుడు ఆరాధన చేస్తాను. యేసుతో నా ప్రేమను పంచుకుంటాను. ఆయన నాతో మాట్లాడినప్పుడు నేను ప్రేమగీతం పాడుతాను. నా జీవితాన్ని మార్చుకోవడం ద్వారా దేవుని ప్రేమను పొందుతూ ఆయనకు తగినట్లుగా నన్ను నేను అనుకూలపరచుకుంటూ పని చేస్తున్నాను.

దేవుడు నాలో పుట్టించే ఆలోచనలను నేను వివేచించి వాటికి తగినట్లుగా నన్ను మలచుకున్నప్పుడు ఆయన నాకు మరింత జ్ఞానాన్ని, అంతర్దృష్టిని అనుగ్రహిస్తాడు. ఆయనను ప్రేమిస్తున్నాననే భావనతో సమయాన్ని వ్యర్థ పరచుకోవడం కంటే కొన్ని జవాబులతో నేను సిద్ధంగా

ఉన్నప్పుడు నా పనికి అవి ఉపయోగపడతాయని నేను భావించేవాడిని. అయితే ఆయన నాకు చెప్పిందేమంటే, నేను ఆయనను ప్రేమిస్తున్నపుడు ఆయన నాకు ఫలించడం, సృజనాత్మకత, అధికారం, జనుల అభిమానం పొందడం అను తన బహుమానాలను అనుగ్రహిస్తాడు.

దేవుని స్వరం సున్నితంగా, సుళువుగా ఉంటుంది. ఆ ప్రవాహానికి ఎటువంటి చిన్న ఆటంకం కలిగినా అది ఆగిపోతుంది. దేవుని స్వరాన్ని అనుమానించడం, నా చిత్తాన్ని సమర్థించుకోవడం, విశ్లేషణాత్మక ఆలోచనలు తలెత్తడం వంటివి మనలో తలెత్తినప్పుడు ఆయన మనలను గద్దించడం లేక మరల మన దృష్టిని ఆకర్షించడం వంటివి చేయడు. మరలా మనం ప్రశాంతపరచుకుని ఆయన మాటలను ఆలకించడానికి కనిపెట్టుకునేంతవరకు ఆయన తన స్వరాన్ని వినిపించడు.

దేవుని స్వరాన్ని వినడంలో నాకున్న బలహీనతను నేను అధిగమించాను. అదెలాగంటే ఒకసారి ప్రభువు నాతో మాట్లాడుతూ "నన్ను నేను ఉపేక్షించుకుని, తన సిలువనెత్తుకోమని" చెప్పాడు. అప్పుడు నేను "ఈ సంగతి నాకు ముందే తెలుసు! ఒక బోధకుని ఈ అంశాన్ని గూర్చి అనేక పర్యాయాలు ఉపదేశించాను కదా" అనుకున్నాను. అయినప్పటికీ ఉపేక్షించుకోవడం గురించి నాకు తెలిసిన సంగతులన్నిటినీ వ్రాసుకుని తరువాత నేను వ్రాసిన వాటిని చదువుకున్నాను. అలా వ్రాసినప్పుడు నేను స్వతస్సిద్ధమైన ఆలోచనలను గాక నా ఆలోచనలకు ప్రాధాన్యతనిచ్చానని గ్రహించాను. అప్పుడు నేను వ్రాయడం మాని, మరల ప్రశాంత సమయంలో గడిపాను.

"సరే ! ప్రభువా! నేను ఎక్కడ విడిచిపెట్టానో అక్కడినుండి నీవు ఎందుకు కొనసాగించకూడదు? ఉపేక్షించుకోవడం అంటే ఏమిటో నీవే నాకు తెలియజేయి" అని అడిగాను. ఆయన జవాబిచ్చాడు. ఆయన చేసిందేమంటే నేను ఏదైతే నమ్మానో దానినే కొంత అవగాహన కలిగించాడు. అలా నా జీవితంలో నా పరిచర్యలో నా ప్రణాళికను ఆయన చిత్తానుసారంగా మార్చుకున్నాను.

ఒకవేళ నీవు ఎప్పుడైనా ప్రభువు స్వరాన్ని ఆటంకపరచినట్లయితే నిన్ను నీవు కించపరచుకోవడమో, అపరాధభావనతో కృంగిపోవడమో చేయవద్దు. ఒక్కసారి ఊపిరి తీసుకొని మరల ప్రశాంతతతో ఆయన స్వరాన్ని కనిపెట్టుకో.

దేవుని స్వరం ప్రథమ పురుషలో వచ్చినంత సులువుగా వస్తుంది. ఉదాహరణకు : ఆయన నాతో "మార్క్యూ! నేను నిన్ను ప్రేమిస్తున్నాను." ఆ స్వరాన్ని నీవు గుర్తించడంలో నీ విశ్వాసం ప్రధాన పాత్ర వహిస్తుంది. ఎందుకంటే దేవుని యొద్దకు వచ్చువాడు విశ్వాసముతో రావాలి అనేది మనం గుర్తుంచుకోవాలి.

దేవుని స్వరం నా ఆలోచనల కంటే శ్రేష్ఠంగాను, కొన్నిసార్లు వైవిధ్యంగాను ఉంటాయి. ఆయన ఆలోచనలు జ్ఞానముతోను, కనికరముతోను, వివేచనాత్మకంగాను, ప్రేమగలిగినవిగాను ఉంటాయి. యేసు ఈ లోకంలో ఒక మానవుడుగా నడచినప్పుడు అలాగే చేశాడు.

నేను మొదట్లో జర్నల్ వ్రాయడం ప్రారంభించినప్పుడు అందులో నేను వ్రాసుకున్నవి కేవలం నా ఆలోచనలే అనే భావం నాలో తలెత్తి వాటిని పడవేయాలని అనుకున్నాను. అయితే నేను వాటిని మరల చదువుకున్నప్పుడు నా పొరబాటు నాకు తెలిసివచ్చింది. నాతో మాట్లాడుతున్న వ్యక్తిని నేను చూడడం లేదని గ్రహించాను. సంగతులను పైపైనే చూస్తూ నా చుట్టూ ఉన్నవారి మాటలు వింటూ ఆ ప్రకారం చేసేవాడిని.

దేవుని స్వరం నాలో ఒక ప్రత్యేక స్పందన కలిగించేది. నాలో తరచు సంతోషం, ఒప్పుకోలు, విశ్వాసం, సమాధానం దేవుని స్వరాన్ని పొందినప్పుడు కనిపించేవి. కొన్నిసార్లు నా ఆత్మ వెలిగింపబడినట్లు లేక నా హృదయభారాన్ని యేసుతో పంచుకున్నట్లు అనిపించేది.

దేవుని మాట సంపూర్ణ శక్తిని నాలో కలిగించేది. ప్రభువు కాడి సులువుగాను ఆయన భారము తేలికగాను ఉంటుంది. మనలను దాస్యములోనికి నెట్టివేయడం కాక మన జీవితాల్లో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించడమే ఆయన చిత్తము. ఒకవేళ ఆయన ఒక కఠినమైన పని చేయమని చెప్పినప్పటికీ, అందుకు తగిన శక్తిని కూడా మనకు అనుగ్రహిస్తాడు. ఆయన పని కి మనం సిద్ధపడినప్పుడు ఆయన కృప మనలో సమృద్ధిగా ప్రవహిస్తుంది. ఆయన ఆత్మ తన వాక్యము ద్వారా ఆయన చిత్తాన్ని సంపూర్ణంగా నెరవేరుస్తుంది.

నీ ఆత్మేంద్రియాలకు నీవు ఎంత తర్భీదునిస్తే అంతగా నీవు దేవుని స్వరాన్ని వినగలుగుతావు.

మొదట, నీవు దేవుని ఆశ్చర్యకరమైన ఆలోచనలను వివేచించడం నేర్చుకోవాలి. దేవుని ఆలోచనలు నీ మనస్సులో జనించడం నీవు ఇప్పటికే గ్రహించావని నేను భావిస్తున్నాను. ఉదాహరణకు, నీవు ఎంతో కాలంగా సతమతమవుతున్న సమస్యకు ఒక చక్కని పరిష్కారం నీకు మనస్సులో మెదులుతూ ఉండవచ్చు. అయితే అలా నీ మనస్సులో కలిగిన ఆలోచనను బట్టి దేవునికి ఘనత చెల్లించక, నీకు నీవు మెప్పు పొందవచ్చు. అయితే నాలో కలిగిన ఆలోచనలు నావి కావు, నేను ఎదుర్కొంటున్న సమస్యలకు దేవుడు నాకు చూపిన పరిష్కారాలు, దేవుడే వాటిని నాకు బయలు పరచాడని నీవు చెప్పాలి. అలా చేసినట్లైతే నేను దేవుని ఘనపరచిన వాడనవుతాను.

కొందరికి మరొక విధమైన అనుభవం కూడా కలుగవచ్చు. మీరెప్పుడైనా ప్రార్థించేటప్పుడు ఏవైనా వ్యర్థమైన ఆలోచనలు మధ్యలో మిమ్మును బాధించాయా? అనేకులు వాటికి తామే కారణమని భావిస్తూ, అపరాధభావంతో కృంగిపోతూ ఉంటారు.

అయితే అవి మీ ఆలోచనలు కాకపోవచ్చు. సాతాను మీ ప్రార్థనలకు భంగం కలిగించాలని వాటిని మీలో వాటిని ప్రవేశపెడుతున్నాడు. వాటికి మిమ్మును మీరు బాధ్యులుగా చేసికొని కృంగిపోవద్దు. యేసు నామంలో వాని ఆలోచనలను బుట్టదాఖలు చేసి సాతానుని వెళ్ళగొట్టి, మరల యేసుపై మీ దృష్టి సారించినప్పుడు వెంటనే మీ మనస్సులోను, హృదయంలోను ఆయన ఆలోచనలు ప్రవహిస్తాయి.

నాలో కలిగే ఆలోచనలు అవి మంచివైనా సరే చెడ్డవైనా సరే వాటిని నేను యధాతథంగా స్వీకరించాలని నేర్చుకున్నాను. ఆలోచనలు మంచివైతే ఆ ఘనత దేవునికి, చెడ్డవైతే ఆ నింద సాతానుకు అన్వయించడం ప్రారంభించాను.

## రేమా యొక్క శక్తి

దేవుని ఆత్మచేత పలుకబడిన వాక్యానికి గొప్ప శక్తి ఉన్నదనడానికి లేఖనాలే నిదర్శనం. కొన్ని ఉదాహరణలను చూద్దాం.

### రేమా ఫలితాన్ని అనుగ్రహిస్తుంది

ఒకనాటి ఉదయాన సీమోను గెన్నెసరెతు సరస్సు తీరాన తన వలలు శుభ్రపరచుకుంటున్నాడు. అతడు రాత్రంతా చేపల కొరకు వలవేసి ఏ ప్రయోజనం లేక విసిగి పోయాడు. ఎంతో నిరాశతో ఉన్నప్పుడు ఒక వ్యక్తి ప్రసంగించడం, బహు జనసమూహం ఆయన మాట్లాడే ప్రతి మాటను శ్రద్ధగా వినడం అతడు గమనించాడు.

ఆ బోధకుడు నడుస్తూ వెళ్ళి తన పడవ ఎక్కి కూర్చోవడం సీమోను గమనించాడు. సీమోను అక్కడికి తన పడవ దిగమని చెప్పాలని బహుశా అనుకొని ఉండవచ్చు. అయితే మాట్లాడుతున్న వ్యక్తి అనేక మందిని ఆకర్షించిన వ్యక్తి. ఎలాగూ గత రాత్రి చేపలు పట్టలేకపోయినందున సంతకు వెళ్ళి బేరం పెట్టే పనిలేకపోయింది. ఇలా భావించి ఆ ప్రసంగాన్ని కొనసాగనిచ్చాడు.

అతడు ఆ బోధకుని మాటలు విన్నప్పుడు ఎంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. ఆయన మాటలు సత్యాలేనా? ఆయన చెప్పినట్లుగా దేవుని రాజ్యంలో తనలాంటి వానికి స్థానముంటుందా? తనలాంటి మొండి, ఉద్రేక స్వభావం గలవాడిని యెహోవా ప్రేమిస్తాడా?

ఆ బోధకుడు మాట్లాడిన తరువాత సీమోను వైపు తిరిగి “సముద్రం లోతునకు వెళ్ళి నీ వల వేయి ” అన్నాడు. రాత్రంతా మేము వలవేసి గాలించినా ప్రయోజనం లేకపోయింది అని నిరాశతో చెప్పాడు. ఆ తరువాత ఆయన మాటలు శక్తిగలవని గ్రహించి, “నీవు చెప్పినందున (**rhema**), మేము మరల వల వేస్తాం” అని చెప్పాడు. సీమోను తనతో ఉన్నవారితో వలలు వేయమని చెప్పాడు. అంతే, ఎవరో చెప్పినట్లుగా చేపలన్నీ ఆ వలలోనికి వచ్చి పడ్డాయి. ఆ వలలు పిగిలిపోయేంతగా నిండిపోయాయి. వారు దగ్గరలో ఉన్న వారిని పిలిచి మరొక పడవ తెమ్మని కేకవేశారు. త్వరలోనే చేపలు నిండిన రెండు పడవలు మునిగిపోవడం ప్రారంభించాయి.

వ్యత్యాసం ఎక్కడుంది? మొదట ఎంత కష్టపడ్డా రాని ఫలితం ఇప్పుడెలా వచ్చింది? ఆ వ్యత్యాసం **rhema**. నేను ఏం చేయాలో, ఏం ఆలోచించాలో, నాకు ఇష్టం వచ్చినట్లుగా చేసినప్పుడు నేను ఎంత కష్టపడ్డా, ఎంత శక్తిని, ఎన్ని వనరులను వినియోగించినా, నా పనికి ఫలితం కొద్దిగానే ఉంటుంది. అయితే నా రోజును ప్రార్థనతో ప్రారంభించి, దేవుని నడిపింపును నా సమయాన్ని శక్తిని ఎక్కడ వినియోగించాలో ఆయన ఆలోచన కొరకు కనిపెట్టుకున్నప్పుడు నా మార్గమంతటిలో సమాధానాన్ని పొందగలను. రేమా నా పని సమయాన్ని, చేయవలసిన స్థలాన్ని, దాని ఫలితాన్ని చూపిస్తుంది.

### రేమాయే జీవం

మనం సహవాసంలో జీవించాలా లేక ధర్మశాస్త్రం క్రింద జీవించాలా అనే నిర్ణయం తీసుకోవాలని ఇంతకు మునుపే చూశాం. అక్షరము చంపును గాని ఆత్మ జీవింప జేయును. ఆత్మయే జీవింప జేయును .

ఎవరైనా రేమా పలికినప్పుడు, మీ ఆత్మలో ఉజ్జీవము, జీవప్రవాహాన్ని మీరు గ్రహించగలరు. **Logos** మిమ్ముల్ని దాస్యానికి మరణానికి గురిచేస్తుంది లేక ఆత్మ శక్తి అనుగ్రహించే స్వాతంత్ర్యాన్ని, జీవాన్ని గూర్చి బోధిస్తుంది. మనం వాక్యాన్ని ప్రకటిస్తున్నాం గాని అది పునరుత్థానుడైన క్రీస్తు యొక్క శక్తిని గాక కేవలం కొన్ని కట్టడలను ఆజ్ఞలను మాత్రమే బోధిస్తున్నాం. చివరికి దేవుని వాక్యం ఒక నియమాల పుస్తకం స్థాయికి పడిపోయింది. అయితే వాక్యాన్ని ఆత్మాభిషేకం కలిగినదిగా మనం తెరిస్తే అందులో క్రీస్తు మహిమగల శక్తి మనలో ఎలా ప్రవహిస్తుందో మనం చూడగలం.

## రేమా అధికారముతో కూడిన బోధను అనుగ్రహిస్తుంది

యేసు బోధించినప్పుడు యూదులు ఆయన బోధకు ఆశ్చర్యపడ్డారు ఎందుకంటే ఆయన అధికారము గలవానివలె బోధించాడు. ఆయనకు ఈ అధికారం ఎక్కడ నుండి వచ్చింది? అది ఆయన దైవిక శక్తి కాదు. ఎందుకంటే ఫిలిప్పీ 2 లో మనకు ఈ సంగతి స్పష్టం చేయబడింది. ఆయన తన్నుతాను రిక్తునిగా చేసుకుని, మానవునిగా జీవించి, తనకు కలిగిన సమస్త దైవిక అధికారాలను, ప్రత్యేకతలను విడిచిపెట్టాడు. మరి ఏ అధికారంతో ఆయన మాట్లాడాడు? యోహాను 14 లో ఆయన తనంతట తాను ఏమి మాట్లాడలేదని, తండ్రి ఆయనలో ఉండి మాట్లాడుతున్నాడని స్పష్టం చేయబడింది. ఇక్కడ యేసు మాట్లాడిన మాటలు **rhema**, ఆయన తన తండ్రి సన్నిధిలో సమయాన్ని గడిపి **rhema**ను పొందాడు. ఎందుకంటే ఆయన తన తండ్రి మాటలే మాట్లాడాడు కాబట్టి ఆయన బోధ అధికారముతో కూడినదిగాను, శక్తివంతంగాను ఉంది.

నేటి విశ్వాసులకు కూడా ఇదే సత్యం వర్తిస్తుంది. ఎవరికైనా ఆలోచన చెప్పేటప్పుడు, లేక బోధించేటప్పుడు, దేవుని నుండి నేను పొందే **rhema**ను మాట్లాడుతాను. ఆ మాటలలో అధికారము, జీవితాలను మార్చగలగే శక్తి ఉంటాయి. ఇదే "పరలోక అభిషేకము". **rhema** అధికారపూర్వకమైన బోధను అనుగ్రహిస్తుంది.

## **Rhema** సంపూర్ణ ఆనందాన్ని అనుగ్రహిస్తుంది

మనం సహవాసంలో జీవించినట్లయితే, దేవుని స్వరాన్ని విని ఆయనకు విధేయులమైనట్లయితే, మనమేది అడుగుతామో దానిని పొందుకుంటాం. ఇది నాకు కీర్తన 37 : 4 వ వచనాన్ని జ్ఞప్తికి తెస్తోంది.

ఇక్కడ ప్రతి వచనంలోని మొదటి భాగం, రెండవ భాగానికి కీలకం. ప్రభువే మన ఆనందమైతే, ఆయనను సంతోషపరచడమే మన మొదటి ప్రాధాన్యత అయితే, మన వాంఛలు కూడ ఆయనకు ప్రీతికరంగా ఉంటాయి. ఆయన **rhema** మనలో నిలిచియున్నట్లైతే, అగ్ని తన కార్యాన్ని మనలో జరిగిస్తుంది. ఆయనకు ప్రీతికరం కాని కోరికలు వాంఛలు మనలో ఉన్నట్లయితే వాటిని శుద్ధిచేసుకొని, మనం పవిత్రులముగా చేసుకుని ఆయన చిత్తాన్ని మాత్రమే కోరుకోవాలి. పరిశుద్ధ అగస్టీన్ విశ్వాసులను ఇలా ప్రోత్సహించాడు. "దేవుని ప్రేమిస్తూ, మీకు ప్రీతికరమైన రీతిలో జీవించండి." అంటే అది పాపం చేయడానికి అనుమతించడం కాదు గాని, మనం నిజంగా దేవుని ప్రేమించినట్లయితే, ఆయన చిత్తం నెరవేర్చడమే మనకు ప్రీతికరంగా ఉంటుంది.

## Rhema విశ్వాసాన్ని కలుగజేస్తుంది

క్రైస్తవ జీవితంలో అత్యంత ప్రాధాన్యత గలది, ముఖ్యమైనదైన **rhema** ను నేను విడిచిపెట్టాను. రోమా 10 : 17 ఎంతో సుప్రసిద్ధమైన వాక్యభాగమే కాని అనేకులు దానిని కొంతవరకే అర్థం చేసుకున్నారు. "వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట (**rhema**) వలన కలుగును." విశ్వాసము దైవిక కార్య ఫలితంగా కలుగుతుంది. క్రీస్తు యొక్క పలుకబడిన మాటను మనం విన్నప్పుడు మన హృదయాలలో విశ్వాసం వెలిగించబడుతుంది.

బహుశా మీరు దానిని అనుభవించి ఉండవచ్చు. మీరు ఒక సమస్యను గాని, లేక ఒక శ్రమను గాని ఎదుర్కొంటూ ఉండవచ్చు. మీరు దేవునియందు విశ్వాసం ఉంచగోరుతూ ఉండవచ్చు. దేవుని వాగ్దానాలన్నిటినీ మీరు నమ్ముతారు ఆయన వాక్యాన్ని పాటిస్తారు గాని మీ జీవితంలో ఆయన తన కార్యం చేస్తాడా అని ఆశ్చర్యపడుతుంటారు. మీరు ఒకరోజు లేఖనాలు చదువుతున్నప్పుడు లేక ప్రార్థన చేస్తున్నప్పుడు లేక ఒక ఉపదేశము వినేటప్పుడు, ఏదైనా ఒక వాక్యము మీతో మాట్లాడవచ్చు. దేవుడు మీతో మాట్లాడుతున్నాడని మీరు గ్రహించవచ్చు. విశ్వాసమనేది మానసిక చర్య లేక ఆత్మీయ నియమనం కాదు. విశ్వాసమనేది జీవాధారమైనది. నీవు దేవుని యందలి విశ్వాసమనే ఆశీర్వాద స్థితికి చేరుకున్నావు. అది నీకు **rhema** కలిగించిన విశ్వాసం.

నీలో అనుమానం తలెత్తినప్పుడు నీ విశ్వాసం బలహీనమవుతుంది. అప్పుడు నీవు ప్రార్థించి తండ్రితో నీ హృదయంలో మాట్లాడుమని వేడుకో. ఆయన మాట్లాడినప్పుడు విశ్వాసం నీలో కలుగుతుంది. నీవు ఎక్కడికి వెళ్ళాలో, తరువాత ఏం చేయాలో నీకు తెలియనప్పుడు నీవు దేవుని **rhema** వినవలసిన అవసరం కలుగుతుంది. విశ్వాసంతో శక్తివంతంగా సాగడానికి **rhema**కు అనుగుణంగా నీవు నడచుకోవాలి : ఆత్మకు సాక్ష్యం నీలోనే ఉంది.

## దేవుడు నీకు ఒక మనస్సును ఇచ్చాడు

దేవుని తలంపులను స్వీకరించాలంటే మన మనస్సులోని భావాలను పూర్తిగా విడిచిపెట్టమని దానర్థం ఎంతమాత్రమూ కాదు. దేవుడు మన హృదయాన్ని, మనస్సును ఇచ్చాడు. వాటిని నిరాకరించడమో లేక వాటిపైనే పూర్తిగా ఆధారపడడమో కాదు మనం చేయవలసింది. మన జీవితంలో వాటికి తగు స్థానముంది, సర్వశక్తిగల దేవుడు వాటిని మనకు బహుమానంగా ఇచ్చాడు.

మన సంస్కృతిలో వీటిని పూర్తిగా త్యజించడం లేక వీటినే ఆరాధించడం చేస్తున్నాం. అయితే దేవుడు వాటిని సమతుల్యంగా ఉపయోగించాలని కోరుతున్నాడు. అదే మనం చేయవలసింది. మనలో మార్పు కలిగి, దేవుడు మనకు ఇచ్చిన సామర్థ్యాన్ని బట్టి తగు రీతిగా మనం వాటిని ఉపయోగించుకోవాలి.

దేవుని సింహాసనం నుండి కలిగే ప్రత్యక్షతలో రెండు విధానాలను నేను మీకు క్లుప్తంగా వివరిస్తాను. ఇందుకు లూకా మరియు యోహాను పుస్తకాలనుండి ఉదాహరణను చూద్దాం. లూకా సహజంగా విశ్లేషణాత్మకంగా ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కనుకనే తాను సంగతులను అనుక్రమపరచాను జాగ్రత్తగా పరిశీలించాను అని చెబుతున్నాడు. (లూకా 1 : 3). ఇందులో హృదయస్పందన కంటే వాటి క్రమాన్ని గూర్చిన వివరణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. ఇది పూర్తిగా విశ్లేషణాత్మకంగా వివరించబడిన విధానం. అయినప్పటికీ లూకా సువార్త దేవుని సంపూర్ణ ప్రత్యక్షయే అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.

అయితే యోహానుది భిన్నమైన వైఖరి. ఇది మర్మముతో కూడిన దృక్కోణం. (ప్రకటన 1 : 10, 11). దృశ్యసంబంధమైన ఈ విధానం కూడా సంపూర్ణ ప్రత్యక్షత కలిగినదే . ఈ రెండు భిన్నదృక్పథాలు కలిగిన ప్రత్యక్షతలు దేవుని నుండి కలిగినవే.

అలాగే నీవు కూడా పరిశుద్ధాత్మ ప్రత్యక్షతలను భిన్నమైన దృక్పథాలతో చూడగలవు. ఈ రెండు విధాలు ఆయా దృక్పథాలు కల వ్యక్తులకు తగిన రీతిగా దేవుని వాక్యాన్ని అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

సహజంగా మనకు క్రొత్తగా ఉన్న దృక్పథాన్ని మనం సులువుగా అంగీకరించడానికి ఇబ్బంది పడుతుంటాం. విశ్లేషణాత్మక మైన వ్యక్తి దేనినైనా తన దృక్పథంలోనుండి పరిశీలిం చి మాత్రమే నమ్ముతాడు. అయితే అంతర్‌దృష్టి కలిగిన వ్యక్తి పరిశుద్ధాత్మ శక్తిని విశ్వసించి ఆయన చేత నడిపించబడుతూ సత్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాడు.

అయితే దేవుడు మనకు ఇచ్చిన ప్రత్యకతలను ఈ రెండు విధానాలద్వారా కూడ పొందవచ్చు. ఈ రెండు విధానాలను మనం ఘనపరచాలి. లూకా దృక్పథంలో నేను లేఖనాలను ధ్యానిం చి వాటిని నా మనస్సులో పదిలపరచుకున్నప్పుడు పరిశుద్ధాత్ముడు నాకు తన చిత్తానుసారమైన జ్ఞానవివేచనలతో నా హృదయాన్ని నింపుతాడు. కాబట్టి నాకు విశ్లేషణ సామర్థ్యం అదే సమయంలో దేవుని ప్రవాహాన్ని గుర్తించగలిగే అంతర్‌దృష్టి ఈ రెండూ అవసరమే.

ఉదాహరణకు, నేను ఒక ప్రసంగాన్ని సిద్ధపరచుకునేటప్పుడు, దానికి కావలసిన వాక్యభాగాలన్నిటిని అధ్యయనం చేసుకుంటాను. ఆ సమయంలో పరిశుద్ధాత్ముడు నాకు ఒక గొప్ప తలంపును అనుగ్రహించినప్పుడు నేను ఆ ప్రవాహాన్ని పొందడానికి సిద్ధంగా లేకపోతే పరిశుద్ధాత్మ నడిపింపును నేను త్రోసివేసినవాడనవుతాను.

కనుక ఈ రెండింటిని నేను సమన్వయపరచుకున్నప్పుడు నా ప్రయత్నంతోపాటు దేవుని పరిశుద్ధాత్మ నడిపింపు తోడవడంతో నా పరిచర్యలో ఆయన కార్యాన్ని విజయవంతంగా చేసినవాడనవుతాను.

మనము ఏ విధానాన్ని ఆధారం చేసుకోవాలో, ఆయన మనలను ఎక్కడికి నడిపించాలో సమస్తాన్ని ఆయన మనకు తెలియపరుస్తాడు. ఒకవేళ నీలో మితిమీరిన విశ్లేషణాత్మక ధోరణి ఉన్నట్లయితే దేవుడు నీ అంతర్‌దృష్టిని పెంపొందించుకోమని హెచ్చరిస్తాడు. ఒకవేళ నీలో మితిమీరిన అంతర్‌దృష్టి ఉన్నట్లయితే దేవుడు నీలో విశ్లేషణాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోమని హెచ్చరిస్తాడు.

ఒకసారి నేను ప్రభువుతో ప్రభువా విశ్లేషణాత్మక దృక్పథం గల నాకు అంతర్‌దృష్టితో కూడిన బోధన చేయమని ఎందుకు ఆదేశించావు అని మొఱపెట్టాను. అప్పుడాయన విశ్లేషణాత్మక దృక్పథం కలవ్యక్తి అంతర్‌దృష్టిని గూర్చి నేర్చుకున్నట్లయితే అతడే దానిని చక్కగా వారిమధ్య వివరించగలడు అని చెప్పాడు. నేను ప్రభువుతో ఏకీభవించాను.

అంతర్‌దృష్టి కలిగి దేవునితో సంభాషించడాన్ని నావద్ద నేర్చుకున్నవారు నా కం టె అధిక తలాంతులు పొందడం, దేవుని స్వరాన్ని వినడంలో నాకంటే గొప్ప అనుభవాలను పొందినప్పుడు నాకెలాంటి బాధ కలుగదు. పైగా నేనెంతో సంతోషిస్తాను ఎందుకంటే క్రీస్తు శరీంలో మనకు ఎలాంటి పోటీతత్వం ఉండదు మనం మన వరాలతో ఒకరికొకరం సేవచేస్తున్నాము. కనుక మీ ప్రత్యక్షతను, వివేచనను నాతో మీరు పంచుకున్నట్లయితే దేవుడు తన సంఘములో మహిమపరచబడతాడు.

## నీ హృదయంలో విగ్రహాన్ని ఉంచుకొని ప్రార్థించుట

యెహెజ్కేలు 14 : 4 లో "తమ విస్తారమైన విగ్రహములనుబట్టి తమ మనస్సున విగ్రహములను నిలుపుకొని తమకు దోషము కలుగజేసికొని తమ యెదుట అభ్యంతరమును పెట్టుకొని ప్రవక్తయొద్దకు వచ్చు ఇశ్రాయేలీయులందరు తమ విగ్రహముల మూలముగా నాకు అన్యులైరి" అని వ్రాయబడింది. ఇది ప్రార్థనలో అపసవ్యమైన విధానాన్ని గూర్చిన సత్యాన్ని మనకు తెలియజేస్తోంది. అనేకులు ఈ రీతిగానే ప్రార్థిస్తున్నారు.

నేను దేవునికి ప్రార్థించేటప్పుడు నేను ఒక సజీవయాగముగా మార్చబడుతున్నాను. ప్రార్థించే సమయంలో నా స్వచిత్తము, నా కోరికలు వంటి వాటన్నిటినీ నేను విడిచిపెట్టి ఆయన చిత్తానికి అప్పగించుకుంటున్నాను. నేను ప్రార్థించే సమయంలో నా తలంపులకు ప్రాధాన్యత ఉన్నట్లయితే నా ప్రార్థన దేవుని చిత్తానుసారమైనది కాదు, ఎందుకంటే దేవుని సింహాసనం నుండి వెలువడే ప్రత్యక్షతతో కూడిన తరంగాలను నా మనస్సు అందుకోవడం లేదు.

మరోమాటలో, నా ప్రార్థనలో నేను ఒక సంగతిని మనస్సునందుంచుకొని ప్రార్థించినట్లయితే నా దర్శనము నా మనస్సు ప్రభావముతో కూడినదిగా ఉంటుంది. అప్పుడు నేను దేవుని నడిపింపును పొందలేను. ఒకవేళ నా ప్రార్థనలో నేను దేవుని దర్శనము కొరకు కనిపెట్టుకుని ప్రార్థించినట్లయితే నేను పొందే జవాబు నా కోరికలను బట్టి కాక దేవుని చిత్తానుసారముగా ఆయన సంపూర్ణ ప్రత్యక్షతతో కూడినదిగా ఉంటుంది.

ఇక్కడ ముఖ్య సూత్రమేమిటంటే నా మనస్సులో ఎటువంటి దర్శనము లేకుండ నా దృష్టిని విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు సారించినప్పుడు మాత్రమే నేను పరిపూర్ణమైన దైవచిత్తానుసారమైన దర్శనాన్ని పొందగలను.

ఇందుకు ఒక ఉదాహరణను సంఖ్యాకాండములో మనం చూడగలం. బాలాకు ఇశ్రాయేలీయులను శపించడానికి రావలసిందిగా బాలాముతో చెప్పడానికి తన దూతలను పంపాడు. ఈ విషయమై బాలాము దేవుని అడిగినప్పుడు దేవుడు "నీవు వారితో వెళ్ళకూడదు, ఆ ప్రజలను శపింపకూడదు, వారు ఆశీర్వదింపబడినవారు" అని బిలాముతో చెప్పాడు. ఇక్కడ బిలాము తన మనస్సులో ఎలాంటి స్థిరాభిప్రాయం లేకుండా దేవుని చిత్తానికి తన్ను అప్పగించుకుని ఆయన చిత్తాన్ని అడిగాడు గనుక దేవుడు అతనికి తన చిత్తాన్ని బయలుపరచాడు.

బాలాకు మరోసారి తన సేవకులను బిలామునొద్దకు పంపాడు. ఈసారి అతడు 'నా మాట విని నీవు ఇశ్రాయేలీయులను శపిస్తే, నిన్ను ఘనపరుస్తాను, నీవు ఏది కోరితే అది ఇస్తాను' అని బిలామును ప్రలోభపెట్టడానికి ప్రయత్నించాడు. బహుశా బిలాము మనస్సులో వెండిబంగారాలు కావాలనే కోరిక ఉందేమో అందుకే అతడు 'వెండిబంగారాలు నాకిచ్చినా, నేను దేవుని నోటిమాట మీరలేను, అయినా దేవుడు నాకు ఏమి చెబుతాడో తెలిసికొంటాను, ఈ రాత్రికి మీరు ఇక్కడ ఉండండి' అన్నాడు.

అతడు ఘనతను, బంగారాన్ని, సంపదను కోరుకున్నాడు కాబట్టి తాను మరల దేవుని అడిగి తెలుసుకుంటానని వారితో చెప్పాడు. అతడు తన హృదయంలో ఒక విగ్రహాన్ని నిలుపుకున్నాడు. మొదట వెళ్ళవద్దని చెప్పిన దేవుడు అతని హృదయంలోని విగ్రహాన్ని చూచి ఇప్పుడు వారితో వెళ్ళు అన్నాడు. అయితే బిలాము విషయమై దేవుడు ఆగ్రహించి ఖడ్గము ధరించిన దూతను అతని మార్గములో నిలిపాడు (సంఖ్యా 22 : 22).

మన హృదయంలో విగ్రహాన్ని నిలుపుకుని ప్రార్థించినప్పుడు ప్రభువు నుండి సానుకూలంగా కనబడే జవాబును మనం పొందుకుంటాం. కాని అది మనకు నాశనాన్ని కొనితెస్తుంది. కనుక మనం ప్రార్థించేటప్పుడు మన దర్శనం పవిత్రమైనదిగా ఉండునట్లు మన దృష్టిని యేసువైపు ఉంచాలి. అప్పుడే మనం పొందే జవాబు పవిత్రంగాను, జీవాధారమైనదిగాను ఉంటుంది.

లోగోస్ మరియు రేమా

చివరిగా పాల్ యాంగీ చో గారి మాటలను ఇక్కడ ఉటంకిస్తూ ఈ అధ్యాయాన్ని ముగిస్తున్నాను. దేవుడు మీ హృదయంలో మాట్లాడుతున్నాడు అనే సత్యాన్ని వివరించడానికి దేవుడు పలికిన మాటలే **rhema** అని ఆయన తెలియజేశాడు. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత నేను ఆయనతో ఏకీభవించాను. దీనిని గూర్చి మీరు మరి ఎక్కువగా తెలిసికోవాలని "గ్రీకు క్రొత్త నిబంధనలో **Logos** మరియు **Rhema**" అనే అంశాన్ని అనుబంధం - **A** లో అలాగే "**Rhema** యొక్క శక్తిని అవగాహన చేసుకొనుట" అనే అంశాన్ని అనుబంధం - **C** లో వివరించాను.

అప్పటినుండి దేవుడు మన హృదయాలలో మాట్లాడే మాటలు **Rhema** అని తెలియజేశాను. విశ్లేషణ దృక్కోణం నుండి ఆత్మీయ దృక్పథం ఏర్పరచుకోవడానికి నాకెంతో కాలం పట్టింది. అయితే నేను క్రమంగా ఆ మార్గంలో నడవడం వలన నాకు ఆ మార్గం సులభతరం అయ్యింది. క్రమంగా ఆత్మీయ దృక్పథం కలిగియుండడం "నా స్వభావం" గా మారింది.

ఇప్పుడు మీరు కొంత విరామం తీసుకుని ఒక ఐదు నిమిషాలు మీరు నేర్చుకున్న అంశాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఒక పేపర్, పెన్ను తీసుకుని యేసుతో మీరు గడుపుతున్న సమయాన్ని గూర్చి దర్శించాలని కోరుతున్నాను. "ప్రభువా, నేను నేర్చుకున్న అంశాన్ని గూర్చి నీవు నాకేమి బోధించగోరుతున్నావు?" అని వ్రాసుకోండి.

తరువాత మీరు అంతర్‌నేత్రాలను క్రీస్తు మీతో ఉన్న దర్శనంపై సారించండి. విశ్వాసంతో మీలో ప్రవహించే ఆలోచనను వ్రాసుకోండి. వాటిని పరిశీలించడమో, అనుమానించడమో చేయవద్దు. ఒక చిన్నపిల్లవాని వలె వాటిని యధాతథంగా స్వీకరించండి.

ఇది ఒక ప్రయోగం మాత్రమే అని గుర్తుంచుకోండి. నాలుగైదు నిమిషాల తర్వాత, ప్రవాహం నిలిచి పోయిన తరువాత, అప్పుడు మీరేమి వ్రాసుకున్నారో దానిని పరిశీలించండి. మీరు వ్రాసినది లేఖనాలతో సరిపోయిందా? అది దేవుడు మీకు చెప్పగోరిన మాటయే అని మీకు అనిపిస్తోందా? క్రొత్తగా దేవునితో సంభాషణ ప్రారంభించేవారికి ఇది ఒక చిన్న అభ్యాసం వంటిది.

# 3

# ప్రశాంతపరచుకొనుట : మన ఆలోచనలను, భావోద్రేకాలను నిమ్మళపరచుకొనుట

## సూత్రము # 2

నాలో ప్రవహించే దేవుని ఆలోచనలను, భావాలను గ్రహించునట్లు, నా ఆలోచనలను, భావాలను ప్రశాంతపరచుకొనుట నేర్చుకోవాలి.

సాధారణంగా నేను ప్రార్థించేటప్పుడు నేను చేసే దైనందిన కార్యాలు, నా పనిపాట్లు అన్ని అంశాలు ప్రార్థనలో చోటుచేసుకొనేవి. నా పని వత్తిళ్ళు, బాధ్యతలు నా ప్రార్థన ఏకాగ్రతను దెబ్బతీసేవి. నా గది తలుపులు మూసివేసి దేవునితో సంభాషించేవాడిని కాని ఏవేవో ఆలోచనలు నన్ను చుట్టుముట్టేవి.

మీరెప్పుడైనా పదిహేను నిమిషాల పాటు ప్రార్థన చేసినప్పుడు మీ మనస్సు అనేక అంశాల చుట్టూ సంచరించి సతమతమయ్యే అనుభవం మీకు ఎదురయ్యిందా? అలాంటపుడు మీరు ఒక మూడు నిమిషాలపాటు పరిశుద్ధాత్మ నడిపింపు కొరకు వేడుకొని మీ మనస్సును నిమ్మళపరచుకుని ప్రార్థనను కొనసాగించారా?

మీరు అలా చేసినట్లయితే మీ ఆలోచనలను నిమ్మళపరచుకోడానికి మీరు చేసిన ప్రయత్నమంతా వ్యర్థమవడం గమనించి ఉంటాడు. అది మీరు నిద్రపట్టనప్పుడు మంచం మీద ఎంతసేపు పొర్లాడినా నిద్ర రాక కొట్టుమిట్టాడినట్టుంటుంది.

అనేక సందర్భాల్లో నేను దేవునితో మాట్లాడాలని ప్రయత్నించి విఫలమవడం ద్వారా నాలో నిరాశ, నిరుత్సాహం చోటుచేసుకున్నాయి. పరిశుద్ధాత్మ స్వరాన్ని నా హృదయంలో వినలేకపోవడం నన్నెంతో కృంగజేసింది. ప్రతిసారి దాదాపు ఇరవైనిమిషాల పాటు నేనెంతో ప్రయాసపడినా నా ఆత్మలో నేను దేవునితో మాట్లాడిన అనుభవం పొందలేకపోయేవాడిని. ఇదంతా నాకు వ్యర్థంగాను, నా సమయాన్ని పోగొట్టుకోవడం గాను అనిపించేది.

దేవునితో మాట్లాడడానికి ఆయన రూపొందించిన బైబిల్ టెక్నిక్‌ను ఎలా పొందానో మీకు మరొక సందర్భంలో తెలియజేస్తాను. సర్వశక్తిగల దేవునితో మాట్లాడడానికి ప్రార్థన ఒక్కటే సాధనం కాదు. ప్రార్థన లక్ష్యం అది ఒక్కటే కాదు. అది కేవలం మొదటి మెట్టు మాత్రమే.

ఊరకుండుడి, తెలిసికొనుడి . . .

కీర్తనలు 46 : 10 లో "*ఊరకుండుడి* నేనే దేవుడనని *తెలిసికొనుడి*" అని వ్రాయబడింది. అనగా మన మనస్సులను , దేహాలను ప్రశాంతపరచుకుని ఊరకున్నప్పుడు మనం దేవునితో మాట్లాడడం ఎలాగో తెలుసుకోగలం. ఈ అనుభవంలోనికి మనం వచ్చినప్పుడు ఒకవేళ మనం కష్టంలో ఉన్నప్పుడు కూడా మన మనస్సులలో సమాధానం ఏలుతుంటుంది.

ఊరకుండడం అంటే ఏమిటో తెలుసుకోవడానికి కొన్ని ప్రత్యామ్నాయ పదాలను పరిశీలిద్దాం. ప్రయాసపడుట మానివేయడం, విశ్రాంతిగా ఉండడం, ముందుకు సాగిపోవడం". ఈ పదాల భావాలన్నీ నా మనస్సును నేను ప్రశాంతపరచుకున్నప్పుడు నాకు అనుభవపూర్వకమైనవే.

నాలో చోటు చేసుకున్న మరో వైఖరి అన్నిటిని ఒక ఆటగా తీసుకోవడం. నా దృష్టిలో జీవితమంటే ఒక పని. నేనెంతో కష్టపడి పనిచేసేవాడిని. చివరికి నేను ఆటలాడేటప్పుడు కూడా దానిని ఒక పనిలా చేసేవాడిని. ప్రతి పనిని సీరియస్‌గా చేయడం నాకు అలవాటుగా ఉండేది. అప్పుడు ప్రభువు నాకు సమస్తాన్ని తానే చేస్తున్నానని, తానే ఆ పనిని కొనసాగిస్తున్నానని, నా పని కేవలం ఆయన ప్రవాహాన్ని పట్టుకోవడం మాత్రమేనని చూపించాడు. అప్పటినుండి దేనికోసమైనా నేను ప్రయాసపడకుండా ఆయన పరిపూర్ణ శక్తిని ఆశ్రయించి విశ్రాంతిగా పనులు కొనసాగిస్తున్నాను.

నా విద్యార్థులతో ఒకతను ఇలాంటి సమస్యను కలిగి దానిని తన జర్నల్‌లో వ్రాసుకున్నాడు.

"తండ్రీ, ఈ రోజునాకేమి అవసరం? దేని దృష్టి సారించాలో నాకు తెలియడం లేదు. భయం, ప్రేమ, పశ్చాత్తాపం, స్వస్థత, విమోచన, ఏ అంశం? నీ వద్దకు ఎలా రావాలో నాకు తెలియడం లేదు. "

"నీవు చెప్పినవన్నీ చాలా అవసరమే. కాని అన్నిటికంటే ముఖ్యమైనది నా సన్నిధిలో, నా పాదాల వద్ద నీవు ప్రశాంతంగా ఉండి నన్ను గూర్చి నేర్చుకోవడమే. నా సన్నిధిలో నీవు ఉన్నప్పుడు నీ స్వంత ప్రయత్నాలతో ఏదో చేసెయ్యాలని ప్రయాసపడవద్దు. నేను ముందుగా చెప్పినట్లు మొదట నీ మనసును ప్రశాంతపరచుకొని నా సన్నిధిలో కూర్చో. ప్రశాంతంగా, విశ్రాంతిగా ఉండు, నేను నీ దేవుడను. "

నా వద్ద నుండి పొందడానికి నిన్ను సిద్ధపరచుకో. నీ చేతులు చాపి నానుండి పొందడానికి సిద్ధపరచుకో. ఏదో జరుగబోతోందని నీ మనస్సులో అల్లకల్లోలం చేసుకోవద్దు, అలజడికి తావివ్వవద్దు. పశ్చాత్తాపము ఎంతో అవసరమే గాని దానికి తగిన సమయముంది.

నీ కన్నులు తెరచి నావైపు చూడు. నీ కనుదృష్టి నాపైనే ఉంచు. నీ మనస్సును నాపై నిలిపి నా ప్రేమను గ్రహించు. నేను నీకు అవసరమైన వాటన్నిటిని చేస్తాను. నా వద్దకు రా, విశ్రాంతి పొందు, నేను అనుగ్రహించు వాటిని పొందు. నిన్ను హత్తుకుని, నీపై దీవెనలు సమృద్ధిగా కురిపించునట్లు నా వద్దకు రా. సమస్తాన్ని ఒక్కసారిగా నేర్చుకోలేవు. సత్యాన్ని, ప్రత్యక్షతను కొద్ది కొద్దిగా, రోజు రోజుకు, నేర్చుకోగలవు. మొదట నీ మనస్సును ప్రశాంతపరచుకో, నిమ్మళపరచుకో. అప్పుడే నా స్వరాన్ని నీవు వినగలవు."

వెలుపటి ఆటంకాలను తొలగించుకో

అయితే నేను ప్రశాంతతను ఎలా పొందగలను? అందుకు మొదటి మెట్టు వెలుపటి ఆటంకాలను తొలగించుకోవడమే. మార్కు 1 : 35లో యేసు ప్రార్థించడానికి ఏకాంత ప్రదేశానికి వెళ్ళాడు. ప్రవక్తయైన హబక్కూకు దేవుని స్వరాన్ని వినడానికి గోపురము మీదకు వెళ్ళాడు. ఏలీయా దేవుని స్వరము తన వద్దకు వచ్చినప్పుడు ఒక పర్వత గుహ వద్ద ఏకాంతంగా ఉన్నాడు.

నేను మొదట నా మనస్సును ప్రశాంత పరచుకోవాలని అనుకున్నప్పుడు నాకు ప్రశాంత స్థలము, ఎవరూ ఇబ్బందిపరచని ప్రశాంత వాతావరణము, ఏకాంతము అవసరమని గ్రహించాను. కనుక అట్టి వాతావరణానికి వేకువజాము అనువైనది అని గ్రహించాను. ఆ సమయం నా మనస్సుకు ఎంతో ఆహ్లాదకరంగాను, నా సమాధానాన్ని కలుగజేస్తుంది. క్రమంగా నన్ను ఆటంకపరచే వాటిలో టెలిఫోన్ కూడా ఒకటి అని గ్రహించాను. అయితే ఫోన్‌ను కేవలం ఒక్క గంటసేపు ప్రక్కన పెట్టడం వలన ఆ రోజంతా ప్రశాంతత సమాధానాలతో కొనసాగడానికి వీలవుతోంది.

మొదటి కొన్ని వారాలు కేవలం ఉదయకాలం మాత్రమే నాకు అనుకూలంగా ఉండేది. దానికి తోడు తార్కికత నా మనస్సులో ఒక విగ్రహం తిష్టవేసుకోవడం వలన అది నా ప్రార్థనకు ఆటంకంగా ఉండేది. అయితే ఉదయకాలాన నేను లేచిన వెంటనే దేవున్ని ఆరాధించడం, షవర్ క్రింద పాటలు పాడడం ద్వారా ఆ రోజంతా నేను ఆత్మపూర్ణుడనుగా ఉండడం నాకు అలవడింది.

అదే విధానం కొనసాగడం వలన దేవుని స్వరాన్ని వినడం నాకు సులభతరమయ్యింది. క్రమేణా నా కుమార్తె ఛారిటీ కూడా నాతోపాటు ఉదయాన్నే లేవడం ప్రారంభించింది. అయితే నా భార్య పాట్టి రాత్రంతా మా చిన్నపాపను కనిపెట్టుకుని ఉండడం వలన వేకువనే ఆమెను లేపడం నాకు ఇష్టం లేక పాపను చూసుకుంటూనే దేవునితో నా సంభాషణను కొనసాగించడం అలవర్చుకున్నాను. అప్పుడు ఆశ్చర్యకరమైన మార్పు నాలో కనబడింది. నా కుమార్తెను చూసుకుటున్నప్పటికీ అది నాకు ఎలాంటి ఆటంకాన్ని కలుగజేయలేదు. అప్పటినుండి ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రభువు సన్నిధిలో నా మనస్సును ప్రశాంతపరచుకోవడం అలవరచుకున్నాను.

సౌకర్యాన్ని అలవర్చుకోవడం

నా మనస్సును, హృదయాన్ని ప్రశాంతపరచుకోవడాన్ని ఆటంకపరచేది మరొకటి ఉంది : నా శరీరము. నా శరీరంలో ఏ భాగమైనా వత్తిడికి, అసౌకర్యానికి గురైనప్పుడు నేను సరిగా ప్రార్థించలేను. ఉదాహరణకు ప్రార్థించేటప్పుడు నేను ఎక్కువ సేపు మోకరించి ఉన్నట్లయితే, కొంతసేపటికి నా మోకాళ్ళు నొప్పి పుడుతుంది. కాబట్టి మోకాళ్ళు నొప్పి పుట్టినప్పుడు, నా మనస్సు ప్రార్థన మీద ఉండదు. కాబట్టి ప్రార్థించేటప్పుడు నా ప్రార్థనా భంగిమ ఎంతో ప్రాముఖ్యం. నేను మోకరించడం కన్న నా బెంచీ మీద కూర్చుని, పెన్ను, పేపర్ సిద్ధంగా ఉంచుకొని ప్రార్థించడం నాకు సౌకర్యంగా ఉంటుంది. దావీదు కూడా ప్రార్థించేటప్పుడు కొన్నిసారు కూర్చుని ప్రార్థించేవాడు (1 దిన 17 : 16).

అంతరంగ ఆటంకాలను తొలగించుకో

అంతరంగ ఆటంకాలను తొలగించుకోవడం కన్న వెలుపటి ఆటంకాలను తొలగించుకోవడం సులువు. నేను ప్రార్థించేటప్పుడు ప్రశాంత వాతావరణం, వేకువ జామున లేవడం ఎంతో శ్రేయస్కరంగా ఉంటుంది. అయితే అంతరంగంలో ఎల్లప్పుడు ఏవో ఆలోచనలు, వత్తిళ్ళు చికాకు పరుస్తుంటాయి. ఉదా।। కారులో ఆయిల్ లేదనో, లేక నేను మా తల్లిదండ్రులకు ఫోన్ చేయకపోవడమో

గుర్తుకు వచ్చి నా ప్రార్థనను ఆటంకపరుస్తాయి. వాటిని ప్రక్కన పెట్టి ప్రార్థన కొనసాగించాలంటే, వద్దనే కొద్దీ మరల అవే ఆలోచనలు ముసురుకొంటూ ఉంటాయి. మరి వాటిని పరిష్కరించడం ఎలా? వాటిని ఒక పుస్తకంలో వ్రాసుకుని ప్రక్కన పెట్టుకోవడం ద్వారా వాటిని నేను నిర్లక్ష్యం చేయలేదని, వాటిని తరువాత చేస్తాననే ఆలోచన రావడం ద్వారా నా మనస్సులో ప్రశాంతత ఏర్పడుతుంది.

అప్పుడు మరలా నేను ప్రభువుకు అవిధేయుడనుగా ఉన్నాననే మరొక స్వరం నా అంతరంగంలో వినిపిస్తుంది. మరలా నా మనస్సాక్షి "నీవు అపరాధివి, అపరాధివి" అని నన్ను వేలెత్తి చూపుతుంది. అయితే నేను ప్రభువుతో నా సహవాసాన్ని కొనసాగించాలంటే ప్రభువు ఎంత కృపామయుడో నేను గుర్తుచేసుకోవాలి. నేను చేసిన తప్పును బట్టి ఆయనను వేడుకుంటే ఆయన నన్ను క్షమిస్తాడు. అప్పుడు ఆయన ఔన్నత్యాన్ని బట్టి నా పాపాలు క్షమించబడి ఆయనలో కొనసాగగలుగుతాను.

మన దృష్టిని మన పాపం, బలహీనతలపై కాక క్రీస్తుపైనను, ఆయన మహిమ, కృపలపై ఉంచాలి. ఇందుకు ఆదరణనిచ్చే వాక్యభాగాన్ని మనం చదివినప్పుడు అది మనలను ఎంతో బలపరుస్తుంది. "మనమందరము ముసుగులేని ముఖముతో ప్రభువ్యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధికమహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము." (2 కొరింథీ 3 : 18).

హెబ్రీ 12 : 2 లో చెప్పబడినట్లుగా మన దృష్టిని క్రీస్తుపై ఉంచి, గలతీ 3 : 27 లో చెప్పబడినట్లుగా ఆయన నీతిని ధరించుకున్నప్పుడు, మనము ఆయన సన్నిధిని, మహిమను నీతిని పొందగలం. అయితే మన దృష్టిని ఎక్కడ పెడుతున్నామనేది ఇక్కడ ముఖ్యం. మన దృష్టి మనపైనా లేక క్రీస్తుపైనా? మన పాపముపైనా లేక ఆయన నీతిపైనా? కాబట్టి ప్రార్థించే ముందే ఏ అంశంపై దృష్టి సారించాలో నిర్ణయించుకో. ఎందుకంటే తప్పుడు దృష్టి మరణానికి, సరియైన దృష్టి జీవానికి దారితీస్తాయి.

మనస్సును ప్రశాంతపరచుకోవడం అంటే మన మనస్సును ఖాళీగా ఉంచుకోవడమని కూడా కాదు. మన మనస్సులను చిద్రం చేసేవాటిని దూరపరచుకొని మన ప్రభువును గూర్చిన ఆలోచనలతో భర్తీ చేసుకోవాలి.

<u>ఆయనపై దృష్టి యుంచడం</u>

ప్రభువుపై దృష్టి యుంచడానికి అనేకమంది బైబిల్‌లోని వ్యక్తులు ఉపయోగించిన సాధనం సంగీతం. ఎలీషా దేవుని వాక్యాన్ని వినాలని ఆశించినప్పుడు, అతడు వీణ వాయించగల ఒకనిని తనవద్దకు పిలిపించుకున్నాడు (2 రాజులు 3 : 15). నేను కూడా దేవుని సన్నిధానాన్ని పొందాలంటే దేవుని స్తుతించి కీర్తిస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేకమంది కూడా దేవుని సన్నిధిలో కొనసాగడానికి ఇదే విధానాన్ని ఆశ్రయిస్తున్నారు. ఎందుకంటే వారి మనస్సులలో ప్రశాంతతను సంగీతం కలుగజేస్తోంది.

నీ మనసులో ఒక పాటను పాడుతూ, ఆ పాటలో ఉన్న భావాన్ని నీవు ఆలోచిస్తే అదే అంశాన్ని గూర్చి దేవుడు నీతో మాట్లాడుతాడు. ఎందుకంటే నీవు దేనిని గూర్చి ఎక్కువగా ఆలోచిస్తావో అదే అంశాన్ని గూర్చి సహజంగా దేవునితో మాట్లాడతావు. అప్పుడు దేవుడు కూడా అదే అంశాన్ని గూర్చి నీకు బోధిస్తాడు.

ఒకవేళ నా మనస్సులో పాపము మరియు అపజయం నన్ను కలవరపరచినప్పుడు నేను "ప్రభువా! లెమ్ము, ప్రభువా, నన్ను బాగుగా కడుగుము, నన్ను స్వస్థపరచుము, ప్రభువా! లెమ్ము" అనే పాట పాడతాను. ఆ పాట ద్వారా నా మనసులో వేదన బాధను ప్రభువుకు వ్యక్తపరుస్తాను. పదినిమిషాల తరువాత నాలో చీకట్లు తొలగిపోవడం నేను గమనిస్తాను. నీతి సూర్యుడు నాలో ఉదయించడం ద్వారా నా హృదయంలో విశ్వాసం నిరీక్షణ, ప్రేమ, సంతోషం, దేవుని జ్ఞానం, ఆయన సన్నిధి నాలో ఉజ్జీవింపజేయబడతాయి.

చీకటి స్థానంలో వెలుగు, అనుమానం స్థానంలో విశ్వాసం, నిరాశ స్థానంలో నిరీక్షణ, ఇవన్నీ ఒక అనుభవంగా నాలో రూపుదిద్దుకుంటాయి. దేవుని సన్నిధిలో ఉన్నవాడు దేవుని సత్యాన్ని పలుకుతాడు అని కీర్తనకారుడు తెలియజేస్తున్నాడు. కనుక మనము దేవుని సన్నిధిలోనికి ప్రవేశించినప్పుడు మన మనసులో ఉన్న భావాలను యదార్థ హృదయంతో ఆయనకు తెలియజేయాలి.

హృదయాన్ని ప్రశాంతపరచుకోవడానికి బైబిల్‌లో చెప్పబడిన మరి రెండు విధానాలు దర్శనము, ప్రేమ. ప్రభువు నాతో మాట్లాడుతున్న దర్శనాన్ని నేను చూచినప్పుడు ఆ దర్శనం నాలో ఉన్న ఆటంకాలన్నిటిని తొలగించివేస్తుంది. నేను యేసును చూచినప్పుడు ఆయన పట్ల నాకున్న ప్రేమనంతటిని వ్యక్తపరుస్తాను. అప్పుడు నా హృదయంలో ప్రశాంతత ఆవరిస్తుంది.

ఆత్మ, ఊపిరి అను మాటలకు హెబ్రీ గ్రీకు భాషలలో ఒకే మాట వాడబడింది. నా ఆత్మను ప్రశాంతతలోనికి తీసుకురావడానికి నేను ఊపిరిని సాధనంగా వాడతాను. నా ఊపిరి నిశ్వసించినపుడు నేను నా పాపాన్ని మరియు అపరాధభావాన్ని ప్రభువు సన్నిధిలో ఒప్పుకుంటాను. మరల నేను ఊపిరి పీల్చినప్పుడు పరిశుద్ధాత్మ నన్ను కడిగివేస్తున్నట్లు చూస్తాను. ఇదే అభ్యాసాని కొనసాగించినప్పుడు క్రమంగా నాలో సమాధానము పెంపొందుతుంది.

అంతరంగ ప్రశాంతత యొక్క ముఖ్య ఉద్దేశం దేవుడు మన మధ్య సంచరించడాన్ని గుర్తించడం కొరకే. "యెహోవా యెదుట మౌనముగానుండి ఆయన కొరకు కనిపెట్టుకొనుము." (కీర్త 37 : 7). అలా నేను ప్రశాంతంగా ఉన్నప్పుడు పరిశుద్ధాత్మ తన భావాలు, ఆలోచనలు, దర్శనాలను నాలోనికి ప్రవహింపజేస్తాడు.

మన దేశంలో క్వాకర్స్ అను వర్గానికి చెందినవారు కూడా దేవుని స్వరాన్ని వినడానికి తమ కార్యక్రమాలన్నిటిని ప్రక్కన పెట్టాల్సిన అవసరాన్ని గుర్తించారు. తమ విలువైన సమయాన్ని దేవుని సన్నిధిలో ప్రశాంతంగా గడిపినప్పుడు, ప్రభువు మనతో మాట్లాడడాన్ని మనం గుర్తించగలం. దేవుని సన్నిధిలో అలా గడపడం వలన మనలో సమాధానం, సంపూర్ణత, ఐక్యత అనేవి నింపబడుతున్నాయి. ఎందుకంటే యేసు మనలో జీవిస్తున్నాడు. మన ఆత్మీయ జీవితంలో విజయం సాధించడానికి, మనలో ప్రేమ, విశ్వాసము, శక్తి, ఇవన్నీ మనకు అనుగ్రహించబడుతున్నాయి.

ప్రశాంతపరచుకోవడం అంటే ఏదో చెయ్యడానికి పూనుకోవడం కాదు. మన మనస్సు ప్రభువుతో అనుసంధానించబడి ఉండడం. ప్రశాంతత కోసం మనం శ్రమపడనవసరం లేదు. అది ఎంతో సులువుగా జరిగేది. ప్రశాంతత అంటే ఈ క్షణమందు యేసుక్రీస్తు తో కలిసి ఉండడం. నేను ఉన్నవాడను అంటున్నాడాయన. మన గతాన్ని గూర్చి లేక భవిష్యత్‌ను గూర్చి మనం చింతించాల్సిన అవసరం లేదు. అది ఈ క్షణంలో ప్రభువును బట్టి ఆనందించడమే. నేను ప్రేమించే నా ప్రభువుతో నా సమయాన్ని గడపడమే.

## తూర్పు మతమా? లేక నవ యుగమా?

ప్రశాంతపరచుకోవడం అంటే కొంతమంది తూర్పు దేశాల మతమని లేక యోగా, ధ్యానం, జెన్ వంటివని కొందరు అపోహపడతారు. మరికొందరు నవ యుగ సిద్ధాంతమైన దయ్యాలను మనస్సులోనికి ఆహ్వానించే విధానమని భావిస్తారు. నిజమే, కొన్ని సందర్భాల్లో ఆత్మ ప్రపంచంలో ఈ విధానాలు కూడా చోటుచేసుకునే ప్రమాదముంది. కొన్ని వర్గాలు దీనిని అధికంగా ప్రచారం చేస్తున్నాయి. అయితే మనం పరిశుద్ధాత్మతో సహవాసం చేస్తున్నాము. కనుక మన విధానాన్ని అది మంచిదో కాదో వాక్యంతో పరిశీలించి తెలుసుకోవాలి.

తూర్పు మతాల ప్రభావం కలిగి న విద్యార్థులను నేను బోధించేటప్పుడు వారిని సైతానీయ ప్రపంచం నుండి వెలుపలికి తేవడానికి కొన్ని సూచనలిస్తుంటాను. కాని విచారకరమేమిటంటే ఆ విధంగా నా సూచనలు పాటించేటప్పుడు వారు అసలు ఆత్మ ప్రపంచంలో నుండి బయటకు వచ్చి పరిశుద్ధాత్మ శక్తిని కూడా నిరాకరించే స్థితికి చేరుకుంటున్నారు. నిజానికి పరిశుద్ధాత్మయందు జీవముగల సహవాసాన్ని మనం ఎల్లప్పుడు కలిగి ఉండగలమని దేవుని వాక్యం బోధిస్తోంది.

రాబోయే అధ్యాయాలలో మన అనుభవాలను ఎలా పరిశీలించుకోవాలి, దేవుని వాక్యానికి ఎలా విధేయులం కావాలి, క్రీస్తు శరీరంలో ఎలా సహవాసం కలిగియుండాలి అనే విషయాలను గూర్చి విపులంగా చర్చిస్తాను. ఇప్పుడైతే క్రైస్తవ్యము యొక్క ముఖ్య బాధ్యతను మీకు స్పష్టం చేస్తాను. ఇది జీవముగల దేవునితో ప్రతిరోజు కొనసాగే అనుదిన సహవాసం. ఇది దేవుడు తన ప్రజలకు అనుగ్రహించిన గొప్ప బహుమానం. అయితే శత్రువైన సాతాను తాను వెలుగు దూత వేషం ధరించుకొని దీనిని నకిలీ తన వద్ద ఉంచుకుని దేవుడు తన ప్రజలకు అనుగ్రహించిన గొప్ప బహుమానాన్ని దొంగిలిస్తున్నాడు. ఆ భయంతోనే నేటి సంఘం అసలు దేవునితో ఆత్మ సహవాసానికే దూరమై దేవునికి దూరమవుతోంది.

అయితే నకిలీని గుర్తించాలంటే మనం రెండు అంశాలను జాగ్రత్తగా గమనించాలి. మొదటిది : ఎవరూ 21 రూపాయల దొంగనోటు ముద్రించరు. ఎందుకంటే దొంగనోటు తయారు చేయాలంటే అది ఇంచుమించు నిజమైన దానివలె ఉండాలి. అంటే నకిలీ అసలుది ఒకటి ఉందనేదానిని ఋజువు చేస్తోంది. రెండవది : దొంగ నోట్లు ముద్రించే వారు ఒక రూపాయి నోట్లను ముద్రించరు. ఎందుకంటే వారు చేసేది దొంగ వ్యాపారం కాబట్టి సాధ్యమైనంత త్వరగా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నిస్తుంటారు. అలాగే సాతాను కుతంత్రం పరిశుద్ధాత్మ సహవాసం ఎంతో గొప్ప విలువగలదని సంగతిని ఋజువు చేస్తోంది.

నకిలీది ఉందనే కారణాన్ని బట్టి మనం అసలు నోటును తృణీకరించలేము కదా. అయితే నోటు మంచిదో కాదో మనం జాగ్రత్తగా పరిశీలిస్తాం. అలాగే సాతాను ప్రభావం ఉండవచ్చనే అనుమానంతో, పరిశుద్ధాత్మ సహవాసాన్ని మనం తృణీకరించలేం. మనం విధేయతతో దేవునికి లోబడినప్పుడు ఆయన తన వాక్యము ద్వారా, తన సంఘము ద్వారా మనకు కాపుదలనిస్తాడు. సంఘము యేసుక్రీస్తు యొక్క అధికారముతో ధైర్యముగా ఎదురు నిలిచి సాతానును వెళ్ళగొట్టాలి.

అంతరంగ ప్రశాంతత, ఆత్మీయ సహవాసము అనేవి సంఘానికి దేవుడిచ్చిన వరాలు. ఈ రీతిగా మనతో సహవాసం కలిగియుండాలనే దేవుడు మనలను సృజించుకున్నాడు. మన ప్రజలకు ప్రాముఖ్యంగా మన యవ్వనస్థులకు పరిశుద్ధాత్మ సహవాసాన్ని మనం పరిచయం చేయనట్లైతే వారు సాతాను యొక్క అబద్ధములో పడిపోయి పతనమైపోతారు.

ఒక సాక్ష్యము

ఒక సాక్ష్యముతో ఈ అధ్యాయాన్ని ముగించగోరుతున్నాను. ఈ యవనస్తుడు దేవునితో సంభాషణను గూర్చి నేర్చుకున్నప్పటికీ తాను సాతాను మోసంలో పడిపోతున్నానేమోనని అతని మనస్సులో అనేక అనుమానాలు తలెత్తేవి. ఇటువంటి అనుమానాలున్నవారికి కూడా ఈ సాక్ష్యం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాను. ఈ సాక్ష్యం దర్శనాన్ని గూర్చిన అంశానికి ఒక పరిచయం అని కూడా భావిస్తున్నాను. ఈ సాక్ష్యాన్ని న్యూయార్క్‌లోని, బఫెలోలో ఉన్న టీన్ ఛాలెంజ్ మాజీ డైరక్టర్ అయిన పాల్ ఎడ్వర్డ్ గారి అనుమతితో ఇక్కడ మీకు అందిస్తున్నాం.

"దేవునితో సంభాషణ అనే అంశాన్ని గూర్చి నేను విన్నప్పుడు నాకు అది వింతగా అనిపించి నవ్వొచ్చింది. నా ఉద్దేశంలో అది తూర్పు మత సంప్రదాయాలను క్రైస్తవ్యంలో చొప్పిస్తున్నారని అనిపించింది. ఎందుకంటే నేను దేవునితో సహవాసాన్ని కాక ఎల్లప్పుడు కేవలం ప్రార్థించడం, దేవుని వాక్యాన్ని చదవడం వలన మాత్రమే క్రైస్తవ్యంలో నిలకడగా ఉండగలనని భావించాను.

నేను 1970 లలో నేను కాలేజీ విద్యార్థిగా ఉన్నప్పుడు, నా జీవిత పరమార్థం, సమాధానము అనే వాటికొరకై నా అన్వేషణను కొనసాగించి యోగా, ధ్యానం, మైండ్ కంట్రోల్, ఆఖరుకు మత్తు పదార్థాలు వంటి వాటిని ఆశ్రయించాను. చివరికి దేవుని యందే సమాధానము, జీవిత పరమార్థం ఉన్నాయని గుర్తించి దేవుని కనుగొన్నాను. ఇది నా జీవితంలో ఫలించిందనే భావించాను గాని మరలా నాలో కొన్ని అనుమానాలు తలెత్తాయి.

కొన్ని సంవత్సరాలైన తరువాత నేను యేసునుకనుగొన్నాను. ఆయన ఎల్లప్పుడు ఉండువాడని గ్రహించి యేసును నా రక్షకునిగా స్వీకరించాను. ఆయన నాకు వెదకుతున్న సమాధానాన్ని నాకనుగ్రహించాడు. అయితే ఆయన సహవాసాన్ని కోరుకున్నప్పుడు మరలా నాలో హేతువాద దృక్పథం తలెత్తి ఈ సహవాసం సైతానీయమైనది అని అనిపించింది.

దేవునితో సంభాషణ అనే అంశాన్న గూర్చి మరి యెక్కువగా తెలుసుకోవడానికి నేను మార్క్ విర్క్లర్ గారిని కలుసుకున్నాను. అప్పుడాయన నాతో నా దర్శనాలను దేవునివే అని గ్రహించడానికి వాటిని వాక్యపు వెలుగులో పరిశీలించమని చెప్పారు. తద్వారా నా భయాలు, అభ్యంతరాలు తొలగి ఆ దర్శనాలు దేవునివా లేక సాతానువా అని గ్రహించే అవకాశం కలిగింది.

నేను ప్రభువును ఆశ్రయిచినప్పుడు, ఆయన తనతో సంభాషించడం అనేది తనతో కలిగిఉండే నిజమైన సహవాసమని సాతాను దానిని తన ప్రజల వద్దనుండి దొంగిలించాడని నాకు చూపాడు. ఒక చిన్న ఉదాహరణను మీకు చూపిస్తాను. నేను టీన్ ఛాలెంజ్ డైరక్టర్‌గా ఉన్నపుడు నేను పదవి కి రాజీనామా చేయాలనుకున్నాను.

"ప్రభువా, నాకు సమాధానాన్ని, నీ స్వభావాన్ని దయచేయి. నా జీవితంలో నేనేమి చేయాలని నీవు కోరుతున్నావో నాకు తెలియదు. కనుక నా జీవితంలో ఒక మంచి నిర్ణయం తీసుకొనునట్లు నీ ప్రణాళికను నాకు కనుపరచు."

నేను ప్రార్థించినప్పుడు ప్రార్థనలో యేసు నాకు ఒక రొట్టె ముక్కను అందించి, తీసుకొని తిను, ఇది నేను నీకిచ్చే సమాధానం అన్నాడు. తరువాత ఆయన ఒక ఆభరణాల పెట్టె ఇచ్చి దానిని తెరువు అన్నాడు. నేను తెరచి చూస్తే అందులో ఒక ఎర్రని కెంపు ఉంది. ఆయన దీనిని తిను, ఇది నేను నీకిచ్చే ఆనందం అన్నాడు.

తరువాత ప్రభువు హస్తం ఒక ద్వారాన్ని తెరచింది. అందులోకి చూస్తే అక్కడ అగ్ని కనిపించింది. ఆయన బాగా తరచి చూడు అన్నాడు. నేను లోపలికి చూచినప్పుడు అక్కడ ఆ అగ్నిలో ఒక చిన్న వంతెన కనబడింది. నేను ఆ వంతెన మీద నిలబడ్డాను. నా చుట్టూ అగ్ని జ్వాలలు ఎగసిపడుతున్నాయి. అపుడు ప్రభువు నాకు ఒక ఖడ్గాన్ని ఇచ్చి దీని సహాయంతో పడిపోకుండ స్థిరంగా నిలబడు అన్నాడు.

అపుడు ప్రభువు నన్ను ఆ వంతెనకు మరింత సమీపంగా తీసుకువెళ్ళాడు. ఆ వంతెన మరెవరో కాదు యేసే. ఆ వంతెన ప్రక్కన దేవుని సన్నిధికి దారితీసే మెట్లు ఉన్నాయి.

ఆ తర్వాత నాకింకేమి కనబడలేదు. అప్పుడు ప్రభువు నాతో ఇలా అన్నాడు. "పాల్! నీవు అనేక శ్రమల పొందినప్పుడు, నా యందలి విశ్వాసముంచినప్పుడు దైవిక స్వభావలక్షణము నీకు అనుగ్రహింపబడతాయి. ఆ అగ్నిజ్వాలల మధ్య నీవు పడిపోతానన్న భయం నీలో కలిగినప్పుడు నీవు నాపై దృష్టి సారించినట్లైతే, వాక్యమనే ఖడ్గం నీకు అనుగ్రహించబడి నిన్ను పడిపోనియ్యకుండ స్థిరంగా నిలబెడుతుంది. ఈ శోధనను తప్పించడానికి నా సమాధాము, సంతోషము నీకు ఇచ్చి నిన్నెలా సిద్ధపరచానో చూడు. నేనే నీ సమాధానము, నీ సంతోషము అని సదా గుర్తుంచుకో."

# 4

# దేవుని స్వప్నాలను దర్శనాలను ఆత్మలో చూడడం

## సూత్రము # 3

నేను ప్రార్థించేటప్పుడు సర్వశక్తిగల దేవుని స్వప్నాలను దర్శనాలను చూచునట్లు యేసుపై దృష్టి యుంచుతాను.

నా ప్రార్థనా జీవితంలో దేవుడు నాకు అనుగ్రహించిన మూడవ సూత్రము, దర్శనాన్ని ఉపయోగించడం. హబక్కూకు దేవుని దర్శనాన్ని చూచుటకై కనిపెట్టుకొని యున్నాడని వ్రాయబడింది (హబక్కూకు 2 : 1). సర్వశక్తిగల దేవునితో ఆత్మీయ సం భాషణకై హబక్కూకు ఈ దర్శనాన్ని వినియోగించుకుంటున్నాడు. హబక్కూకు 1 : 1 లో దేవోక్తి హబక్కూకునకు దర్శనరీతిలో వచ్చిందని వ్రాయబడింది. అనేకమంది ప్రవక్తలు కూడా దర్శనరీతిగా దేవుని వాక్కులను ప్రకటించారు (ఉదా: యెషయా 1 : 1; 2 : 1 ; 6 : 1; 13 : 1).

ఇది నాకు ఒక క్రొత్త ఆలోచనగా కనబడింది. దేవుడు ఎల్లప్పుడు మన హృదయాలలో సంభాషిస్తూనే ఉన్నాడు. అయినప్పటికీ దర్శనాన్ని దేవుడు మనతో మాట్లాడడానికి సాధనంగా వాడతాడని నేను భావించలేదు. అయితే దేవుడు ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు అనేకసార్లు అనేకమందితో స్వప్నాలు దర్శనాలతో మాట్లాడాడు.

అనుబంధం **E** లో నేను కొన్ని వాక్యభాగాలను ఉదహరించాను. లేఖనాలంతటిలో దేవుడు మానవులతో ఎలా మాట్లాడాడో అక్కడ ఋజువు చేయబడింది. మీకు సమయమున్నప్పుడు వాటిని ధ్యానిస్తే స్వప్నాలను దర్శనాలను దేవుడు ఎలా వాడుకుంటాడు మీకు అవగాహన కలుగుతుంది. ఈ అధ్యాయంలో నేను చెప్పబోయే సంగతులకు కూడా అవి పునాది వంటివి.

అపొ.కా. 2 : 17 ఆయన ఈ విధంగా సెలవిచ్చాడు "అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు." అంత్యదినాలలో పరిశుద్ధాత్మ మనలో సంచరిస్తున్నప్పుడు దర్శనాలు స్వప్నాలు అనేవి వేరుచేయబడనివిగా మనకు కనిపిస్తున్నాయి. మనము ఈ చివరి దినాల్లో ఉన్నాము గనుక దేవుడు తన ఆత్మను తన సంఘముపై మరి యెక్కువగా కురిపించి మనకు తన స్వప్నాలు దర్శనాలను అధికంగా అనుగ్రహిస్తాడు.

నేను ఇప్పుడు దేశవ్యాప్తంగా వారాంతాల్లో బోధించే సెమినార్లు స్వప్నాలు దర్శనాలను పొందడంలో ఆటంకాలు ఎదుర్కొన్నవారికి ఈ నాలుగు సూత్రాలు విరివిగా ఉపయోగపడతాయి. దేవుని ఆత్మీయ సహవాసం కోరుకున్నవారు మన సంస్కృతిని విడిచిపెట్టాలి. అయితే క్రైస్తవులు దేవుని ఆధారం చేసుకుని నిలిచినంతకాలం ఎలాంటి ఆందోళనకు వారిని కదిలించలేవు. వారు ఎలాంటి ఆటంకాలకు తావులేకుండా దేవునితో సహవాసాన్ని కొనసాగించవచ్చు. అనుబంధం **E** లో దేవుడు తన దర్శనాలను పరిశుద్ధులగు భక్తులకు ఎలా చూపించాడో మనం చూడగలం.

అది ప్రాముఖ్యమైనదా?

సిన్సినాటిలో నేను నిర్వహించిన సెమినార్‌లో అక్కడ పాల్గొన్నవారందరికీ దేవుని దర్శనాన్ని చూడడానికి తమ మనో నేత్రాలను, ఆయన వాక్కును వినడానికి తమ చెవులను ఉపయోగించాలని చెప్పినప్పుడు అక్కడ ఉన్నవారిలో గ్రేటర్ సిన్సినాటి స్కూల్ ఆఫ్ ద బైబిల్ ప్రెసిడెంట్ అయిన రెవరెండ్. పీటర్స్ ఇలా స్పందించారు :

"ప్రభువా, నా మనోనేత్రాలు మన సహవాసానికి, మనం కలిసి నడవడానికి ఎంత ప్రాముఖ్యమైనవి?".

దేవుని స్పందన : "ఒక గ్రుడ్డివాణ్ణి, నీ తల్లిదండ్రులను చూడాలని ఉందా అని అడిగితే అతడు ఎలా స్పందిస్తాడు? తన తల్లిదండ్రులను చూడాలని ఎంతో సంతోషంతో గెంతులు వేస్తాడు కదా.

శారీరకంగా గ్రుడ్డివాడైన వ్యక్తి తన తల్లిదండ్రులను చూడగోరినప్పుడు, ఆత్మీయ గ్రుడ్డివాడవైన నీవు నీ మనోనేత్రాలు తెరచి నన్ను చూడాలని కోరుకోవా? నాతో ప్రేమ కలిగియుండాలని, కలిసి నడవాలని కోరుకోవా? సమ్మతి లేక ఇద్దరు ఎలా కల్సి నడవగలరు? నన్ను చూడాలనే కోరిక నీలో ఇంకా పుట్టలేదా?"

స్టాన్ స్పందన : "ప్రభువా నేను నిన్ను చూడగోరుతున్నాను." దేవుని స్పందన : "నీవు తప్పక నన్నుచూడగలవు స్టాన్"

మరొక స్పందన ఫ్రెడ్ వానాల్మెన్ :

"ప్రభువా, నా మనో నేత్రాలు ఎంత ప్రాముఖ్యమైనవి? నేను వాటిని ఇంతకు మునుపే ఉపయోగించానా? వాటిని నేను ఎలా ఉపయోగించానా?"

"అవి ఎంతో ప్రాముఖ్యమైనవి, మానవ నేత్రాలతో నీవు కేవలం ఒక వ్యక్తి ధరించిన వస్త్రాలను, అతని ముఖాన్ని మాత్రమే చూడగలవు. మనోనేత్రాలతో వ్యక్తి అంతరంగాన్ని, పరిస్థితులను కూడా చూడగలవు. నీ మనోనేత్రాలతో నన్ను కూడా చూడగలవు. అంతేగాక అందరిలోను నన్ను చూడగలవు. ఇతరులు కూడా నన్ను నీలో చూడగలరు."

పై రెండు సాక్ష్యాలను వారి అనుమతితో ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. వీటిద్వారా దేవుడు తన సంఘంలో ప్రజలు ఎలా వారి ప్రార్థనా జీవితాల్లో ఆత్మీయ దర్శనాలను అనుగ్రహిస్తున్నాడు అనేదానిని గ్రహించగలం. ఆదికాండం నుండి ప్రకటన వరకు గల వాక్యాధారాలలో నానా విధాలైన దర్శనాలు, వివిధ స్థాయిలలోని దర్శనాలను గూర్చి మనం చూడగలం. అది మనకు ఒక ప్రవాహం వలె అనుగ్రహింపబడుతున్నాయి. ఈ దర్శనాలను మనం పొందిన తరువాత వాటిని మనము వాక్యముతో పరిశీలించాలి.

దేవుని సంచారాన్ని చూచుట

ఇక్కడ నేను కలలు అంటే పగటి కలల గురించి మాట్లాడడం లేదు. మనో నేత్రాలలో దేవుని సంచారాన్ని గమనించాలని మిమ్ములను కోరుతున్నాను. దేవుని ఆత్మ సంచారాన్ని చూచిన స్త్రీ,

పురుషులైన ప్రవక్తలు దీర్ఘదర్శిలు అని పిలువబడ్డారు (1 సమూ 9 : 9). ఇక్కడ రెండు ప్రపంచాలు రెండు విధాల కన్నులు ఉన్నాయి.పౌలు ఎఫెసీయులను గూర్చి, వారి మనోనేత్రాలు వెలిగింపబడాలని ప్రార్థించాడు (1 : 17, 18). మనం కూడా ఆత్మ ప్రపంచంలో జీవించాలంటే, పరిశుద్ధాత్మ కార్యాలను అవగాహన చేసుకోవాలంటే మన మనోనేత్రాలను తప్పక ఉపయోగించాలి.

దర్శనము అనేక విధాలుగా ప్రయోజనకరమైనది. మన ప్రక్కన ఒక వ్యక్తి కూర్చుని మాట్లాడుతున్నట్లుగానే మన ప్రభువైన యేసుతో కూడా మనం ముఖాముఖిగా మాట్లాడగలం. స్వస్థత పరిచర్యలో కూడా దర్శనాలను మనం ఉపయోగించగలం. యేసు కూడా తాను అనేక రోగులను ఆ రీతిగా స్వస్థపరచాడు.

## నానా విధాలైన దర్శనాలు

దర్శనాలు ఐదు విధాలు. అన్నీ సమానమే. ప్రతి దానిని కూడా దేవుని వాక్యముతో పరిశీలించాలి.

మొదటిది రాత్రివేళలో కలిగే దర్శనము. ఇది పౌలు 16 : 9 లో పొందాడు. అతడు అనేక పట్టణాలలో దేవుని వాక్యాన్ని ప్రకటించగోరాడు. అయితే అతడు పరిశుద్ధాత్మ చేత ఆటంకపరచబడ్డాడు. మరొక రాత్రి అతడు మాసిదోనియలో ఒక వ్యక్తి సహాయం కొరకు అర్థించడం దర్శనంగా చూచి అక్కడకు నడిపించబడ్డాడు.

నేను నిద్రించేటప్పుడు కూడ నాలో అంతకుముందు చోటు చేసుకున్న భయాందోళనలను దేవుడు నాకు చూపి నన్ను నడిపిస్తాడు. దేవునితో సంభాషణ కూడా 1 రాజులు 3 లో సొలొమోను వలె దానియేలు 7 లో దానియేలు వలె ఉంటుంది.

అనేక సంవత్సరాల క్రితం, నేను చిన్నపిల్లవానిగా ఉన్నప్పుడు నేను యేసుక్రీస్తు సంఘంలో నిలబడి ఉండడం దర్శనంలో చూచాను. అప్పుడు నా హృదయంలో గూడుకట్టుకొని ఉన్న ఒక ప్రశ్నను అడిగాను. "నేను నీ స్వరాన్ని ఎలా వినగలను?" ఆయన నాతో "నీవు సరియైన మార్గములోనే ఉన్నావు. నీ మార్గాన్ని విడిచిపెట్టవద్దు" అన్నాడు. ఈ అనుభవం నన్ను ప్రోత్సాహపరచి నా నిరీక్షణలో కొనసాగడానికి బలాన్నిచ్చింది. నా విద్యార్థులలో అనేకులు ఇలాంటి అనుభవాన్ని పొందినవారే. ఈ అనుభవాలు వారికి దర్శనం యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పాయి.

రెండవ విధమైన దర్శనం ఆత్మవశులగుట : పేతురు ఈ అనుభవాన్ని అపొ.కా. 10 : 10-16. ఈ దర్శనములో అతడు శతాధిపతియైన కొర్నేలీని ఉదాహరణగా చూచి అన్యజనులకు కూడా దేవుడు ప్రేమిస్తున్నాడని, వారికి కూడా రక్షణ సువార్త ప్రకటించబడాలని పేతురు తెలుసుకున్నాడు.

మూడవ విధమైన దర్శనం, మన మనోనేత్రాలతో ఆత్మసంబంధమైన సంగతులను చూచుట. అపొ.కా. 7 : 55, 56 లో స్తెఫెను పరలోకములో యేసు దేవుని కుడిపార్శ్వమున నిలుచుండుట చూచాడు. అతడు తన బాహ్య కన్నులు తెరచి చూస్తున్నాడు గాని అతని మనోనేత్రాలు ఆత్మ సంగతులను చూస్తున్నాయి.

ఈ పుస్తకంలో నేను పైన పేర్కొనబడిన మూడు విధాలైన దర్శనాలను గూర్చి చర్చించడం

లేదు. దేవుడు మనమున్న రీతిగానే మాట్లాడగోరే దర్శనాలు ఇవి. అందుకే కొన్నిసార్లు మనం వీటిని తక్కువగా అంచనా వేయడం జరుగుతోంది. అయితే ఈ రెండు దర్శనాలు సున్నితమైనవి, సులభమైనవి, సామాన్యమైనవి.

నాలుగవ విధమైన దర్శనం సహజమైనది. అది నేను ప్రార్థించేటప్పుడు దేవుడు ప్రార్థనావసరత గల ఒక వ్యక్తి పేరును నాలో తటాలున వెలిగిస్తాడు. అలాగే ఆ వ్యక్తి ముఖ్యం, వారి భావాలు ఒక దృశ్యంగా నాకు ఎన్నోసార్లు కనిపించింది. ఇలాంటి అనుభవం నా విద్యార్థులకు కూడా ఎన్నోసార్లు కలిగింది.

ఇక చివరి విధమైన దర్శనం నాలుగవ దర్శనం వంటిదే. ఇది ప్రార్థనలో లేక దర్శనములో కనిపిస్తుంది. నేను ప్రార్థనలో మోకరించినప్పుడు దేవా నా హృదయాన్ని నీ వాక్యముతో లేక నీ దర్శనముతో నింపు అని ప్రార్థించినప్పుడు ఈ దర్శనము కలుగుతుంది. ఈ విధమైన దర్శనములో ఎక్కువగా వివరిస్తున్నాను.

## దీర్ఘదర్శియైన దానియేలు

అయితే ఇలా మన మనస్సులలో మెదిలే భావాలను దేవుని దర్శనాలుగా భావించవచ్చా? తప్పకుండా భావించవచ్చు అని బైబిల్ సెలవిస్తోంది. దానియేలు 4 : 13, 14 లో రాజైన నెబుకద్నెజరు ఇలా అంటున్నాడు. "మరియు నేను నా పడకమీద పండుకొని యుండి నా మనస్సునకు కలిగిన దర్శనములను చూచుచుండగా, జాగరూకుడగు ఒక పరిశుద్ధుడు ఆకాశమునుండి దిగి వచ్చి ఈలాగు బిగ్గరగా ప్రకటించెను."

అయితే మనలో చాలామంది దేవదూత ఇలా మన మనస్సులలో దర్శనాల ద్వారా మాట్లాడతాడని నమ్మరు. అయితే లేఖనము ఈ సత్యాన్ని స్పష్టంగా వివరిస్తోంది. దానియేలు 7 : 1, 13 మరియు 15 వచనాలను జాగ్రత్తగా గమనించండి. దానియేలు పాతనిబంధన కాలంలోనే మనుష్య కుమారుని పోలిన యొకని చూచాడు. "బబులోను రాజగు బెల్షస్సరు యొక్క పరిపాలనలో మొదటి సంవత్సరమున దానియేలునకు దర్శనములు కలిగెను; అతడు తన పడకమీద పరుండి యొక కల కని ఆ కల సంగతిని సంక్షేపముగా వివరించి వ్రాసెను." "రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా, ఆకాశమేఘారూఢుడై మనుష్యకుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను." "నాకు కలిగిన దర్శనములు నన్ను కలవరపరచుచున్నందున దానియేలను నేను నా దేహములో మనోదుఃఖముగలవాడనైతిని."

## లేఖన పునాది

బైబిలంతటిలో మనము జాగ్రత్తగా గమనిస్తే దేవుని సంభాషణలో స్వప్నములు, దర్శనములు కూడా ఒక భాగమే అని మనకు స్పష్టమవుతుంది. పాత క్రొత్త నిబంధనలు రెండింటిలోను దేవుడు రేమాను దర్శనాన్ని ఉపయోగించాడు.

దేవునితో మన సహవాసాన్ని కొనసాగించడానికి ఉపయోగపడే రెండు ఆత్మీయ ఇంద్రియాలు

ఉన్నాయి. ఆది 12వ అధ్యాయంలో దేవుడు అబ్రాముతో నిన్ను గొప్ప జనాంగముగా చేస్తానని వాగ్దానం చేశాడు. ఇది రేమా, దేవుడు అతనితో పలికిన మాట. అబ్రాము దేవుని మాటకు విధేయుడై ఆయన చెప్పినట్లుగా బయలుదేరాడు. దేవుడు మరలా అబ్రాముతో మాట్లాడాడు.

“మరియు నీ సంతానమును భూమిమీదనుండు రేణువులవలె విస్తరింప చేసెదను; ఎట్లనగా ఒకడు భూమిమీదనుండు రేణువులను లెక్కింపగలిగిన యెడల నీ సంతానమును కూడా లెక్కింపవచ్చును.” “మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి - నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి - నీ సంతానము ఆలాగవునని చెప్పెను.” (ఆది 13 : 16; 15 : 5).

దేవుడు అబ్రామునకు తన రేమాను గూర్చిన ఒక దృశ్యాన్ని చూపించాడు. అతడు ఆకాశం వైపు చూచినా, నేలను చూచినా, అతడు దేవుని వాగ్దానాన్ని విశ్వసించాడు. తరువాతి వచనం దర్శనం యొక్క శక్తిని నొక్కి చెబుతోంది.

“అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.” (ఆది 15 : 6)

ఇది ఎంత గొప్ప ప్రకటన. ఈ దర్శనం అబ్రాము యొక్క విశ్వాసాన్ని మరింత బలపరచింది.

దేవుని స్వరాన్ని వినే శక్తిగల ప్రవక్తయైన బిలాము ఎంతగా ప్రసిద్ధి పొందాడంటే మోయాబు రాజు కూడ అతని సహాయాన్ని అర్థించాడు. బిలాము మొదట దేవుని స్వరాన్ని విని ఆ మాటల ప్రకారం చేసేవాడు, ఇశ్రాయేలు ప్రజలను శపించడానికి తన అయిష్టత తెలియజేసినవాడు. సంఖ్యా 24 : 2-4 మరియు 15, 16 వచనాలలో ఇలా వ్రాయబడింది. “కన్నులు తెరచినవానికి వచ్చిన దేవోక్తి. దేవవాక్కులను వినిన వాని వార్త. మహోన్నతుని విద్య నెరిగిన వాని వార్త. అతడు పరవశుడై కన్నులు తెరచినవాడై సర్వశక్తుని దర్శనము పొందెను.” అతడు రేమా మరియు దర్శనముల ద్వారా ప్రత్యక్షతను పొందాడు.

యేసుక్రీస్తు పరిచర్యలో కూడా దర్శనం పెద్ద పాత్ర పోషించింది. యోహాను 5 : 19, 20 లో ఆయన ఇలా అన్నాడు. “తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును. తండ్రి, కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినెల్లను ఆయనకు అగపరచుచున్నాడు . . . ”

మూడు అధ్యాయాల తర్వాత, ఆయన అవే మాటలు మరలా చెబుతున్నాడు. “నేను నా తండ్రియొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను.” (యోహాను 8 : 38) ఆయన తనంతట తాను ఏమియు చేయడం లేదని ప్రకటించాడు. తన శక్తి అధికారము తన తండ్రివలన కలిగినది. తన తండ్రి రోగులపై చేతులుంచడం చూచినప్పుడు యేసు రోగులపై చేతులుంచి వారిని స్వస్థపరచేవాడు. తన తండ్రి దయ్యాలను వెళ్ళగొట్టడం చూచినప్పుడు యేసు కూడ దయ్యాలను వెళ్ళగొట్టేవాడు. తన తండ్రి క్రియలను రేమా ద్వారా వినిన ప్రకారము, దర్శనములో చూచిన ప్రకారము యేసు సమస్తాన్ని చేశాడు.

నేను కూడా యేసు వలె జీవించాలని నా ఆత్మలో తీర్మానించుకున్నాను. నా బాహ్య కన్నులు చూసే వాటి ప్రకారం కాక నా మనోనేత్రాలు చూచేవాటి ప్రకారం జీవించాలని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నాను. “ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.” (2 కొరింథీ 4 : 18). దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడని, నేను నా కన్నులు తెరచి ఆయన తాను చేయువాటిని నాకు

చూపుతాడని గ్రహించాను.

యేసు తాను దర్శనాలను చూడడం మాత్రమే కాక జనులకు దృశ్యరూపంలో ఉపదేశించేవాడు. మత్తయి 13 : 35 లో "యేసు ఈ సంగతులనన్నిటిని జనసమూహములకు ఉపమానరీతిగా బోధించెను; ఉపమానము లేక వారికేమియు బోధింపలేదు." అని వ్రాయబడియున్నది. ఉపమానము మాటలతో కూడిన చిత్రం. యేసు కోతకు వచ్చిన పంటను గురించి చెబితే, దేవుని రాజ్యానికి సిద్ధపడమని హెచ్చరిస్తున్నాడని అర్థం. ద్రాక్షావల్లిని గురించి చెబితే, క్రీస్తునందు నిలిచి ఫలించమని అర్థం.

కొలస్సీ 1 : 15 లో చూచినట్లైతే, "యేసు అదృశ్య దేవుని స్వరూపియైయున్నాడు" అని పౌలు తెలియజేశాడు. పాతనిబంధన అంతటిలో దేవుడు తన్ను మానవులకు కనుపరచుకొనగోరి వారికి తన ఆజ్ఞలను, నిబంధనలను ప్రవక్తల ద్వారా అనుగ్రహించాడు. గుడారములో వారికి తన్ను గురించి తెలియజేశాడు.

అయినా ప్రజలు ఆయనను అర్థం చేసుకోలేదు. నేడు మనం కూడా అర్థం చేసుకోవడం లేదు. దేవుడు కృపలేని వాడని పాపం చేసినవారు ఖచ్చితంగా శిక్షకు గురవుతారని నేటి బోధకులు బోధిస్తున్నారు. అయితే దేవుడు తన ప్రేమను ప్రకటించడానికి తన కృపను వెల్లడి చేయడానికి తన ప్రియకుమారుని ఈ లోకానికి పంపాడు. ఆయన మనమధ్య నివసించి దేవుడు లోకమును ఎంతో ప్రేమించినవాడై తన కుమారుని పంపి ఆయన ద్వారా మానవాళికి పాపక్షమాపణను అనుగ్రహించాడని తెలియజేశాడు.

ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా పరిశుద్ధాత్మ కార్యాలకు స్వప్నాలు, దర్శనాలకు దగ్గరి సంబంధం ఉంది. అపొ.కా. 2 : 17 "అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు."

పరిశుద్ధాత్మ సమృద్ధిగా కుమ్మరింపబడుతున్న కాలంలో మనం జీవిస్తున్నామని నేను భావిస్తున్నాను. అపొ.కా. 2 : 17, పరిశుద్ధాత్మ వలన మనకు ప్రవచనాలు, స్వప్నాలు, దర్శనాలు, ప్రవాహం వలె కుమ్మరింపబడుతున్నాయి. కాబట్టి నేటి విశ్వాసులు కూడా ఈ సత్యాన్ని విశ్వసించి ఈ ప్రవాహాన్ని పొందడానికి తమ మనోనేత్రాలను తెరవాలి.

అలాగే ప్రకటన 1 : 10 లో కూడా యోహాను ఆత్మవశుడై, దేవదూతతో మాట్లాడాడని మనం చదువగలం. "ప్రభువు దినమందు నేను ఆత్మ వశుడనైయుండగా బూరధ్వనివంటి గొప్ప స్వరము - నీవు చూచుచున్నదానిని పుస్తకములో వ్రాసి, . . . సంఘములకు పంపుమని నాతో చెప్పుట నా వెనుక వింటిని."

యోహాను ఆత్మవశుడై పరిశుద్ధాత్మతో నిండుకొనియున్నాడు. అతడు ఒక స్వరాన్ని (రేమా) విన్నాడు. ప్రత్యక్షతను జర్నల్‌లో వ్రాసికొన్నాడు. అతడు ఒక దర్శనాన్ని చూచాడు. ఆ దర్శనంలోనికి ప్రవేశించాడు. దూతలతో మాట్లాడాడు. ఆత్మ ప్రపంచంలో తాను భాగం కావడాన్ని చూచాడు.

కాబట్టి, ఆదికాండం మొదలుకొని ప్రకటన వరకు దేవుడు మానవాళితో దర్శనాల ద్వారా మాట్లాడుతూ వచ్చాడు. ఈ దర్శనాల మన విశ్వాసాన్ని పెంచుతాయి. ఇవి ఆత్మ ప్రపంచానికి ఒక ఋజువుగా ఉన్నాయి. దేవుడు దృశ్యరూపంలోను కథల రూపంలోను ఎందుకు బోధిస్తున్నాడు? ఈ

కథల వలన అనేక బేధాభిప్రాయాలు, వివాదాలు ఉత్పన్నమవుతున్నాయి. దేవుని వాక్యాన్ని కథల రూపంలో కాకుండా క్రమపద్ధతిలో నేర్చుకుంటే మనకు ఎలాంటి సమస్యలు ఎదురు కావు కదా?

అయితే దేవుడు తన వాక్యాన్ని కథల రూపంలో, దృశ్యరూపంలో చెప్పడానికి ఒక కారణం ఉన్నది. అనేక మాటల కన్న ఒక దృశ్యం ద్వారా అనేక సంగతులు త్వరితంగా అర్థం కావడానికి అవకాశం ఉంది. సం గతులను విశ్లేషించడం మనస్సుకు ఆనందాన్ని కలిగిస్తుంది గాని. దేవుడు మన హృదయాలను స్పృశించాలని కోరుతున్నాడు. కనుక దేవుని గురించి మనం తెలుసుకోవలసింది మనకు దృశ్యరూపంలోను, ఉపమానరూపంలోను అందించబడింది.

దర్శనము యొక్క ప్రాధాన్యత

ప్రపంచంలోనే అతి పెద్ద సంఘానికి కాపరియైన డా॥ డేవిడ్ (పాల్ యాంగీ) చో గారు కూడా దృశ్య శక్తిని ఎక్కువగా విశ్వసించేవారు. ఆయన సాక్ష్యమిస్తూ పరిశుద్ధాత్మ తనతో మాట్లాడగోరినప్పుడు స్వప్నాలను, దర్శనాలను ఉపయోగిస్తాడని చెప్పారు. అందుకు ఆ దర్శనాలను స్వప్నాలను పొందడానికి మనం కూడా సిద్ధంగా ఉండాలని చెప్పేవారు.

ఆయన దర్శనములలో ఒకటి సంఘు సభ్యుల సభ అధికమవడం కూడా ఒకటి. ఇప్పుడు ఆ సంఘు సభ్యుల సంఖ్య **7,00,000** దాటింది. అయినప్పటికీ, ఇప్పుడాయన తాను భౌతిక నేత్రాలతో చూస్తున్న సంఘు సభ్యులకంటే మనోనేత్రాలతో మరింత పెద్ద సంఖ్యను చూస్తున్నాడు.

దర్శనాలను చూడడానికి మనకు సృజనాత్మక మనస్సు ఉండాలి. అసలు మనలను సృజించిన మహాదేవుడే గొప్ప సృజనాత్మక కలిగినవాడు. ఆయన తన సమస్త సృష్టిని సృజనాత్మకతో సృజించాడు. ఆయన లేని వాటిని ఉన్నట్లు పిలువగా అవి కలిగినవని మనము ఆదికాండము మొదటి అధ్యాయములో చూడగలం.

నీవు ఏదైనా ఒక దానిని క్రొత్తగా తయారు చేయాలంటే మొదట దానిని గూర్చిన ఊహాచిత్రం నీ మనస్సులో మెదలుతుంది. గగనవిహారం చేసే స్కైస్కాపర్ నేలనుండి నింగికెగరడానికి ముందు దానిని తయారు చేసిన వ్యక్తి ఎలా పనిచేస్తుందో ఎన్నో రీతులుగా ఊహించి దానిని అనేక విధాలుగా ప్రయోగించి రూపొందిస్తాడు. మైకెలేంజిలో ఒక పాలరాతిని చూచినప్పుడు అందరు చూచినట్లుగా కాక మొదట దాని రూపాన్ని ఊహించి తన ఊహకు అనుగుణంగా దానిని చెక్కి దావీదు శిల్పాన్ని చెక్కాడు.

దేవుడు సర్వమానవులందరికీ ఆత్మ అనేదానిని అనుగ్రహించాడు. ఇదే మానవులకు జంతువులకు గల బేధము. మానవులకు ఆత్మ ఉంది కాని జంతువులకు ఆత్మ లేదు. అయితే దేవుడు మానవులందరికీ ఎంతోకొంత సృజనాత్మకతను అనుగ్రహించాడు. మనము పరిశుద్ధాత్మకు మనలను అప్పగించుకున్నప్పుడు ఆయన మన హృదయాలలో ఆ సృజనాత్మకతను నింపుతాడు. అంటే ఏపనినైనా మనంతట మనం చేయడం కాక కుమ్మరి వాని చేతిలోని పాత్రలుగా ఆయనకు అప్పగించుకున్నప్పుడు ఆయన మనలను తన చిత్తప్రకారము మలుస్తాడు.

అబ్రాహాము : ఒక అద్భుతం జనించడం

దేవుని సృజనాత్మక అద్భుతానికి అబ్రాహాము ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నాడు. మొదట దేవుడు అబ్రాహాముతో మాట్లాడాడు :

> "యెహోవా నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటినుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు." (ఆది 12 : 1, 2).

తరువాత, దేవుడు అబ్రాహాము హృదయంలో ఒక దృశ్యాన్ని నాటాడు. ప్రభువు ఒక దర్శనములో అతని యొద్దకు వచ్చాడు (ఆది 15 : 1). ఆ దృశ్యమే అతని జీవితంలో ఒక అద్భుతరీతిగా నెరవేర్చబడింది. "మరియు ఆయన (దేవుడు) వెలుపలికి అతని (అబ్రాహామును) తీసుకొని వచ్చి - నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి - నీ సంతానము ఆలాగవునని చెప్పెను." (ఆది 15 : 5). సర్వశక్తుడైన దేవుడు అబ్రాహాముహృదయంలో నాటిన దృశ్యం ఇప్పుడు అతని హృదయంలో ఒక సృజనాత్మకగా జనించి అతని విశ్వాసాన్ని పెంపొందించి దేవుని చిత్తానికి అనుకూలంగా రూపుదిద్దుకుంది. దేవుడు ఆ విశ్వాసాన్ని గూర్చి సాక్ష్యమిచ్చాడు కూడా. "అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను."(ఆది 15 : 6).

దేవునితో సంభాషించి, ఆయన రేమాను దర్శనాన్ని పొందే ప్రతి వ్యక్తి కూడా ఇలాంటి అనుభవాన్ని చవిచూస్తాడు. సర్వశక్తిగల దేవుడు అనుగ్రహించే స్తృజనాత్మక ఆలోచనలు వారి విశ్వాస స్థాయిని బలపరుస్తుంది. దేవునితో సంభాషించడాం ద్వారా నేను కూడా భయముతో కూడిన నిరాశాదృక్పథంనుండి విశ్వాసము నిండిన ఆశాదృక్పథానికి మారాను.

అబ్రాహాము తన హృదయంలో దేవుని రేమాను దర్శనాన్ని పదిలపరచుకున్నాడు. "అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను." (రోమా 4 : 20- 21).

ఇప్పుడు దేవుడు అబ్రాముకు ఏమని వాగ్దానము చేశాడో దానిని ఉచ్చరిస్తున్నాడు. దేవుడు అతనితో, "మరియు ఇకమీదట నీ పేరు అబ్రాము అనబడదు; నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని గనుక నీ పేరు అబ్రాహాము అనబడును." (ఆది 17 : 5). అబ్రాహాము అనగా అనేకులకు తండ్రి. దేవుడు అతనికి తాను చేసిన వాగ్దానాన్ని ఎల్లప్పుడు అనగా తన పేరు ఉచ్చరించేటప్పుడెల్లా ప్రకటించమని చెబుతున్నాడు.

అబ్రాహాము దేవుని వాగ్దానానికి అనుగుణంగా విశ్వాసముతో నడచుకొన్నందువలన దేవుడు అతనికి ఇచ్చిన ఆశీర్వాదాన్ని బట్టి అతని భార్యయైన శారా అతనికి వాగ్దానపుత్రుణ్ణి కన్నది. (ఆది 21 : 1-5). దేవుడు మన ఆత్మల ద్వారా జనించిన సృజనాత్మక విశ్వాసాల ద్వారా తన ఉద్దేశాలను భౌతికప్రపంచంలో నెరవేర్చుకుంటాడనడానికి ఇది ఎంత గొప్ప అద్భుతమైన ఉదాహరణ.

అలాగే దేవునితో సంభాషించే ప్రతి విశ్వాసి తాను ఇంతకు ముందెన్నడూ చవిచూడని గొప్ప

అనుభవాన్ని పొందుతాడు. ఇదే సంభాషణ ఇప్పుడు దేవుడు తన యేసుక్రీస్తు సంఘంలో పునరుద్ధరించాడు. ఇప్పుడు సంఘం ప్రపంచంలో సృజనాత్మక శక్తిగా ఎదుగుతోంది. నేటి ప్రపంచ సమస్యలను సంఘం తన సృజనాత్మక పరిష్కారాల ద్వారా స్వస్థపరుస్తోంది. దేవుని కుమారుడు పాలస్తీనా భూభాగం మీద నడచిన కాలం నుండి లోకం పోగొట్టుకున్న ఈ అనుభవాన్ని మరలా పొందుతోంది. దేవునితో ఇలాంటి సంభాషణ ద్వారా నా జీవితం కూడా మరలా పునరుద్ధరించబడిందని నేను సాక్ష్యమిస్తున్నాను.

మానవుని ఆత్మలో సృజనాత్మక శక్తి ఉం దని నేడు మానవతావాదులు కూడా గుర్తిస్తున్నారు. సర్వసత్యంలోనికి నడిపించబడిన క్రైస్తవులు తాము సృజనాత్మక శక్తి ద్వారా చేసే క్రియలకు చెందవలసిన ఘనతను, మహిమను యేసుకే చెల్లించాలి.

ఆత్మ నాతో ఏదైనా మాట్లాడేటప్పుడు, ఆయన తన మాటలను జ్ఞాపకముంచుకోడానికి కొన్ని దృశ్యాలను అనుగ్రహిస్తాడు. నేను ఉపదేశించ మొదలుపెట్టినప్పుడు ఆయన నడిపింపుకొరకు ఆత్మ అనుగ్రహించే దర్శనం కొరకు వేడుకుంటాను. దేవుని వాగ్దానం నా జీవితంలో నెరవేర్చబడేముందే దానిని దర్శనంలో చూస్తాను. యేసుక్రీస్తు సంఘం దేవునితో సన్నిహిత సంభాషణను పునరుద్ధరించుకునేముందే దానిని గూర్చిన దర్శనాన్ని నేను చూడగలుగుతాను.

వీటన్నిటిని గురించే చర్చించే ముందు ఒక్కసారి విశ్వాసులకు తండ్రియైన అబ్రాహామును గూర్చి ఆలోచిద్దాం.

మొదటి దశ - గర్భధారణ
1. అతడు ప్రభువు స్వరాన్ని విన్నాడు (ఆది 12 : 1-3).
2. అతడు విశ్వాస నేత్రాలతో చూచాడు (ఆది 15 : 5, 6).

రెండవ దశ - పొదుగుట
3. అతడు విశ్వాసహృదయంతో యోచించాడు (రోమా 4 : 20, 21).
4. అతడు వాక్యాన్ని గూర్చి విశ్వాసపూరితంగా మాట్లాడాడు (ఆది 17 : 5).
5. అతడు విశ్వాసంతో తన క్రియను కొనసాగించాడు (ఆది17 : 23).

మూడవ దశ - జన్మించుట
6. అతడు విశ్వాస వాగ్దానాన్ని పొందాడు (ఆది 21 : 5).

## పొందడానికి సిద్ధపడడం

నాకు పన్నెండేళ్ళ వయస్సున్నప్పుడు, నాలో ఉన్న ఊహాత్మక శక్తిని, దర్శన శక్తిని అనవసరమైనదిగాను, పిల్లచేష్టగాను భావించి ప్రక్కన పెట్టాను. నా దృష్టిలో వాటికెలాంటి ప్రాధ్యాన్యతా లేదు. విజయవంతమైన జీవితానికి జ్ఞానయుక్తమైన, విశ్లేషణాత్మక, హేతువాద దృక్పథం అవసరమని భావించాను. ఆ విధంగా దేవుడు నాకనుగ్రహించిన ఊహాత్మక శక్తిని, దర్శన శక్తిని విస్మరించినందుచేత మరలా అవి నాకు కావాలనుకున్నప్పుడు నాకు అవి లభ్యం కాలేదు. దేవుని ఊహాత్మక శక్తిని, దర్శన శక్తిని పొందడానికి అవసరమైనవి ప్రాముఖ్యంగా మూడు అంశాలు ఉన్నాయి.

మొదటిది, ఊహాత్మక శక్తి, దర్శన శక్తి యొక్క విలువను నేను గుర్తించాలి. నా మట్టుకైతే, దేవుని వాక్యాన్ని ఆరంభం నుండి అంతం వరకు గల బుజువులన్నిటిని పరిశీలించి గ్రహించిన తరువాత నా మనోనేత్రాలు తెరచుకొని సర్వశక్తిగల దేవుడనుగ్రహించు దర్శన శక్తిని పొందడానికి నన్ను నేను సిద్ధపరచుకున్నాను.

అనేక సంవత్సరాలుగా వీటిని ఉపయోగించనందువల్ల నా దర్శనసామర్థ్యాన్ని నేను పోగొట్టుకొన్నాను. అందువల్ల మరలా దర్శనాన్ని చూడగలిగే సామర్థ్యాన్ని మరల పొందడానికి నేను ఎంతో శ్రమించాల్సి వచ్చింది. నేను చేసిన రెండవ పని, దేవుని దర్శనాన్ని నా మనోనేత్రంలో చూడడానికి కొంత సమయాన్ని కేటాయించి, ప్రశాంత హృదయంతో "తండ్రీ నేను చూడడానికి నీవు ఏమైనా అనుగ్రహించగోరుతున్నావా?" అని ప్రశ్నించాను. అప్పుడు నేను నా దృష్టిని యేసుపై ఉంచి, ఆయన కొరకు కనిపెట్టుకొని ఆయన దర్శనం కొరకు ఓపికతో వేచియున్నాను. (ఉదా: దానియేలు 7 : 2, 9, 13 మరియు 8 : 2, 3, 5). అప్పుడు నా మనోనేత్రంలో దేవుని సంచారాన్ని గ్రహించగలిగాను.

నేను మొదట దేవుని దర్శనాన్ని చూచినప్పుడు, ఆయన నాతో దృశ్యపరంగాను, దర్శనాల ద్వారాను మాట్లాడతాడని పరిపూర్ణంగా విశ్వసించాను. ఎందుకంటే హెబ్రీ 11 : 6 ఇలా తెలియజేస్తోంది. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయును అనియు నమ్మవలెను గదా. దేవుడు నాతో దర్శనాల ద్వారా మాట్లాడతాడని, తన ప్రత్యక్షత అనుగ్రహిస్తాడని నేను నమ్మనట్లయితే, నా అనుమానం, ప్రశ్నించే తత్వం ద్వారా దేవునితో మాట్లాడే అవకాశాన్ని, ధన్యతను నేను పోగొట్టుకుంటున్నాను. దీనిని గూర్చి రాబోయే అధ్యాయాలలో మరింత విపులంగా చర్చిస్తాను. అయితే విశ్వాసము ద్వారానే మనము దేవునితో సంభాషించగలమనే సత్యాన్ని మనమందరము గ్రహించాలి.

## మన మనోనేత్రాలను అభివృద్ధి పరచుకొనుట (ఎఫెసీ 1 : 18)

ఆత్మ ఇంద్రియాలను ఉపయోగించడం ద్వారా అవి మరింత బలపడతాయని బైబిల్ చెబుతోంది. ఆత్మలో చూడడానికి కొన్ని విధులను చేయవలసి ఉంటుంది. అందులో సులువైనది, మనకందరికి పరిచయమైనది బైబిల్ కథలోనికి ప్రవేశించడం. బైబిల్ కథలోని ఒక దృశ్యంలోనికి ప్రవేశించి పరిశుద్ధాత్ముడు నీకు అక్కడ ఏం బోధించగోరుతున్నాడో కనిపెట్టుకొని యుండు. ఈ దృశ్యంలో నీవు ఒక ప్రేక్షకునిగా కాక చురుకైన పాత్రగా పాల్గొను.

చిన్నపిల్లల వీడియో సిరీస్ సూపర్ బుక్ ఇందుకొక గొప్ప ఉదాహరణ. ఇందులో డాన్ ఫ్రాన్సిస్కో, కార్మన్‌లు చక్కటి సంగీతాన్ని అందించారు. వీరిద్దరు అభిషేకం పొందిన పాటరచయితలు. వారి పాటలు అనేకం బైబిల్ కథలకు ఉత్తేజకరంగా ఉన్నాయి. ఈ పాటలను పాడుకొనడం ద్వారా మనం మరోలోకంలోనికి ప్రవేశించిన అనుభూతి పొందుతాం.

నా సెమినార్‌లో పాల్గొనే క్రైస్తవులకు నేను ఏదో ఒక బైబిల్ కథను ఇచ్చి ఆ దృశ్యంలోనికి ప్రవేశించమని వారికి చెబుతాను. వారిలో మూడింట రెండు వంతులమంది అలా చేయగలరు. ఒక వంతు చేయలేరు. ఆశ్చర్యకరంగా, రెండు వంతుల మంది బైబిల్ కథలను విశ్లేషణాత్మ దృష్టితో చదువుతుండగా, ఒకవంతు బైబిల్ కథలను చదువుతున్నప్పుడు ఆ దృశ్యాలలోనికి ప్రవేశిస్తున్నారు.

మనము దేవుని యొద్దకు చిన్నపిల్లలవలె రావాలని దేవుడు కోరుతున్నాడు కనుక మనకు కూడా దేవుని వాక్యాన్ని ఒక కథలా చదువుకొని ఆ దృశ్యంలోనికి ప్రవేశించాలి. నేటినుండి దేవుని వాక్యాన్ని దృశ్యరూపంలో చదువుకోవాలని మనం తీర్మానం చేసుకోవాలి. లేఖనాలను మన మనోనేత్రాలు వెలిగించబడడం ద్వారా దర్శనసామర్థ్యంతో చదువుకోవాలని నేను మిమ్మును ప్రోత్సహిస్తున్నాను (ఎఫెసీ 1 : 18).

పరిశుద్ధాత్మ మనలో నివసిస్తున్నాడనే సత్యాన్ని మనం మరచిపోతాడు. ఆయన చిత్తమేమిటో మనకు ఎక్కడికి నడిపించాలో మనకు తెలియపరచి నడిపిస్తాడు. పరిశుద్ధాత్మ నిన్ను ఎలా నడిపిస్తున్నాడో ఆ దృశ్యాన్ని నీవు చూడు. ఆయన దర్శనము నీలో ప్రవాహంగా ఎలా ప్రవహిస్తుందో చూస్తే నీవు ఆశ్చర్యపడతావు. మనం అడగనందున పొందడం లేదని వాక్యం తెలియజేస్తోంది (యోహాను 16 : 24; యాకోబు 4 : 2).

## ప్రార్థనలో చూడడం

ఆత్మలో చూచే మరొక సందర్భం ప్రార్థనా సమయం. నా మనస్సును ప్రశాంతపరచుకొని, ప్రభువు నాకేమి చూపగోరుతున్నాడో అడిగి తెలుసుకుంటాను. యేసు నా వద్దనే ఉండి నాతో మాట్లాడే మాటలను వింటున్న దృశ్యాన్ని నా మనస్సులో ఆవిష్కరించుకుంటాను. తరచుగా ప్రభువు నాతో సముద్రతీరంలో మాట్లాడుతున్నట్లు, లేక బావియొద్ద కూర్చుండి మాట్లాడుతున్నట్లు నేను నా మనస్సులో చూస్తుంటాను.

అయితే ఏ దృశ్యాన్ని చూడగోరినా అది బలవంతముతో కూడినదిగా ఉండకూడదు. అది సహజంగా మనలో ప్రవహించే దృశ్యంగా ఉండాలి. మనకు ప్రాముఖ్యం ఆయన సన్నిధి మాత్రమే. నేను, నా భార్య పాట్టి, నాతో నున్న మరికొందరు మేము యేసుక్రీస్తు ముఖాన్ని తరచుగా చూడలేదు. ఆయన సన్నిధే మమ్మును బలపరుస్తుంది. ఆయన ప్రేమామయుడు, గ్రహింప శక్యముకాని అగాపే ప్రేమను మనపై క్రుమ్మరించేవాడు. తరువాత క్రమక్రమంగా ఆయన ముఖాన్ని ఇలాంటి ప్రార్థనలలో చూస్తుంటాము. అయితే ఆయన సన్నిధి, ప్రేమలు మనకు ముఖ్యం. ఇక్కడ ప్రాముఖ్యమైనది మనము యేసును కలుసుకోవడం తరువాత పరిశుద్ధాత్మ నడిపింపును పొందడం.

నేను యేసును దర్శనంలో ఎంతో ఆసక్తితో చూస్తాను. అయితే అందుకోసం నేను పెద్దగా శ్రమపడను. నేను విశ్వాసంతో యేసును చూస్తూ, నా దృష్టిని, గమనాన్ని ఆయనపై ఉంచుతాను. అప్పుడు పరిశుద్ధాత్మ నన్ను నడిపిస్తాడు. యేసు నాతో మాట్లాడుతూ ఆయన ప్రేమను, సమాధానాన్ని, జీవాన్ని, జ్ఞానాన్ని నాకు అందించడాన్ని నేను చూస్తున్నాను. ప్రత్యక్షతనొందిన యోహానువలె నేను కూడా ఆత్మవశుడనై ఆత్మలో చూడడం, వినడం జరిగింది.

నేను ఇతరులకొరకు విజ్ఞాపన చేసే సందర్భాల్లో కూడా నా మనోనేత్రాలలో ఆత్మ వారిని నడిపించడాన్ని చూశాను. ఆయన వారితో మాట్లాడం వారికొరకు తన క్రియ జరిగించడం ఆయన వారిపై చేతులుంచి వారిని స్వస్థపరచడం వారిని హత్తుకొని మరే మానవుడు చూపని ఆదరణ చూపడం వంటి వాటిని చూశాను. మరొక సందర్భంలో ఒక స్త్రీ సర్జరీ నిమిత్తమై ఆపరేషన్ థియేటర్లో ఉన్నప్పుడు నేను ప్రార్థించగా ప్రభువు నాకు ఆమెను తన హస్తాలతో ఎత్తుకుని తన యింటికి తీసుకొని వెళ్ళిన దృశ్యం కనబడింది. నేను వెంటనే ఆమె ఆప్తులకు ఆ విషయాన్ని తెలియజేసి ప్రభువు చిత్తాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండమని చెప్పాను. ప్రభువు నాకు తెలియజేసినట్లుగానే ఆమె మరణించి ప్రభువు సన్నిధికి చేరుకొంది.

ఇలాంటి సందర్భాలెన్నో మన ప్రార్థనా జీవితంలో మనం చూడవచ్చు. మనం ఆత్మలో ప్రార్థించినప్పుడు ఆయన తన రేమాను దర్శనాన్ని మనకు అనుగ్రహిస్తాడు. ఆయన మన ప్రార్థనా విజ్ఞాపనలకు అనుగుణంగా కాక తన చిత్తానుసారంగా మనకు తన ప్రత్యక్షతను అనుగ్రహిస్తూ తన కార్యాలను మనలో కొనసాగిస్తాడు.

మరొక సందర్భంలో నేను అమెరికా కాంగ్రెస్ సభ్యుల కొరకు ప్రార్థించినప్పుడు నేను ప్రభువును ఎవరి ఆలోచనలు, నిర్ణయాలు ఈ ప్రపంచానికి ఉపయోగకరమో నాకు చూపుమని వేడుకున్నాను. ఆయన నాకు వారందరూ కూడియున్న భవనాన్ని, అందులో ప్రతి ఒక్కరూ వారి స్థానాల్లో ఉండడాన్ని చూపాడు. ఆ తరువాత వారందరి మీద పరలోకంనుండి ఒక వెలుగు ప్రసరించడం చూశాను. అప్పుడు నేను ఆ వెలుగు ద్వారా వారందరు జ్ఞానంతోను, పవిత్రతతోను నింపబడాలని ప్రార్థించాను. నా దర్శనము కనుమరుగయ్యేవరకు ఆ వెలుగు వారందరిమీద ప్రసరిస్తూనే ఉంది.

## ఆరాధనలో చూడడం

నేను దేవుని ఆరాధించేటప్పుడు పరిశుద్ధాత్మ నా దర్శనాన్ని నడిపిస్తూ, నా స్తుతి ఆరాధనకు ఒక క్రొత్త అర్థాన్ని శక్తిని ఇచ్చాడు. నేను ఆయన శిరస్సు వంచిన పాటను పాడినప్పుడు, ఆయన పాదల వద్ద మోకరించడాన్ని, ఆయన బలిని గూర్చి పాడినప్పుడు ఆయన తన జీవాన్ని నాపై క్రుమ్మరించడాన్ని, ఆయన ప్రభువుగా నియమించబడిన అధికారాన్ని గూర్చి పాడినప్పుడు ఆయన సింహాసనం ఎదుట వేవేల దూతలతో కలసి ఆయనను స్తుతించిన దృశ్యాలు నా దర్శనంలో కనబడ్డాయి. నేను దృశ్యాన్ని నా మనస్సులో ఉంచుకున్నప్పుడు ఆయన తన చిత్తప్రకారము నా దర్శనాన్ని నడిపిస్తాడు. కొన్నిసార్లు ఆయన సంఘం మధ్యలో సంచరించడం, ప్రజల అవసరతలను తీర్చడం, కొన్నిసార్లు వారికి తన ప్రేమపూర్వకమైన చూపును వారిపై ప్రసరించడం చేస్తాడు.

మరొక సందర్భంలో, నా భార్య పాట్టి, స్తుతి ఆరాధనలో ఉన్నప్పుడు ఆమె ఒక దర్శనంలోనికి నడిపించబడింది. ఆశ్చర్యకరంగా ఆ పాట ముగిసిన అరగంట తరువాత కూడ ఆ నేపథ్యదృశ్యం అలాగే నిలిచిపోయింది. (ఈ కథనం తరువాత అధ్యాయంలో వివరించబడింది). మన ఆత్మ ఇంద్రియాలను మలచుకొని దేవుని దర్శనాలను చూడడానికి అనుమతించినప్పుడు అవి గొప్ప ఆత్మీయానుభవాలుగా మనలో నిలుస్తాయి.

నేను క్రైస్తవ సమావేశాలు నిర్వహించినప్పుడు నాలుగింట ఒకవంతు ఆరాధనలో తాము పాడుతున్న పాటల దృశ్యాలను చూడడానికి తమ మనోనేత్రాలను పరిశుద్ధాత్మకు అప్పగించుకున్నప్పుడు ఆయన తన చిత్తానుసారముగా తమ దర్శనాన్ని నడిపించడాన్ని అనుభవపూర్వకంగా గుర్తించారు. ఆయనకు తమ ఇంద్రియాలను అప్పగించకపోతే ఆయన వాటిని ఫలభరితంగా నింపడు. ప్రవక్తలు "దీర్ఘదర్శులు" కావడానికి కారణం వారు "చూచువారుగా" ఉన్నారు.

## నిద్రలో చూడడం

నేను పొందిన స్వప్నాలు దర్శనాలు నా అంతరంగ జీవితంలో సహజ వ్యక్తీకరణ అని నేను రూఢిపరచుకున్నాను. స్వప్నాలు అనేవి పగలంతా మనం పని చేసి అలసిపోయినప్పుడు యాదృచ్ఛికంగా కలిగేవి కావు. అవి మన హృదయాంతరాళాల్లో కలిగి ఉన్న భావాల వ్యక్తీకరణ. అవి

ఆత్మీయ అనుభవానికి ఒక నిదర్శనాలు. సొలొమోను జ్ఞానము కొరకు దేవుని స్వప్నంలోనే వేడుకున్నాడు (1 రాజులు 3 : 5-15). దానియేలు పొందిన అనేక ప్రవచనాలు స్వప్నంలో పొందినవే (ఉదా: దానియేలు 7 : 1). మాసిదోనియాలో పరిచర్య కొరకు పౌలు దర్శనములోనే పిలువబడ్డాడు (అపొ.కా. 16 : 6, 9).


నా జీవితంలో స్వప్నాలు ప్రాముఖ్యమైనవని నేను గుర్తించినప్పుడు, నేను వాటిని జాగ్రత్తగా పరిశీలించడం ప్రారంభించాను. అయితే నాకు సంవత్సరానికి ఒకటి రెండు స్వప్నాలు మాత్రమే గుర్తుండేవి. కనుక నా స్వప్నాలు, దర్శనాలను గూర్చి నేను తీవ్రంగా ఆలోచించడం మొదలుపెట్టాను. నేను గట్టి నిర్ణయం తీసుకున్న ఆ రాత్రి నేను నిర్దిష్టమైన మూడు దర్శనాలు కలిగిగాయి. నా విద్యార్థులకు కూడా అవే దర్శనాలు రావడం గమనించాను. మేము మా దర్శనాలు విలువైనవని గుర్తించినప్పుడు అవి మా జీవితాలలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

స్వప్నాలు ప్రయోజనకరం కావాలంటే, మొదట అవి మనకు గుర్తుండాలి. ఆ తరువాత వాటిని మనం అర్థం చేసుకోవాలి. కనుక నాకు స్వప్నం కలిగిన వెంటనే లేచి దానియేలు వలె వాటిని ఒక పుస్తకంలో వ్రాసుకోవడం ప్రారంభించాను. "అతడు (దానియేలు) తన పడకమీద పరుండి యొక కలకని ఆ కల సంగతిని సంక్షేపముగా వివరించి వ్రాసెను" (దానియేలు 7 : 1). అప్పుడు నేను నా కల భావాన్ని తెలియజేయమని ప్రభువును వేడుకున్నాను. ఆయన దానియేలుకు చేసినట్లే నీకు, నాకు చేస్తాడని నేను విశ్వసిస్తున్నాను. "దానియేలను నేను ఈ దర్శనము చూచితిని; దాని తెలిసికొనదగిన వివేకము పొందవలెనని యుండగా; మనుష్యుని రూపముగల యొకడు నా యెదుట నిలిచెను. అంతట ఊలయి నదీతీరముల మధ్య నిలిచి పలుకుచున్న యొక మనుష్యుని స్వరము వింటిని; అది - గబ్రియేలూ, యీ దర్శనభావమును ఇతనికి తెలియజేయుమని చెప్పెను." (దానియేలు 8 : 15, 16).

కలల భావాలను గూర్చిన అంశం ఎంతో ఆకట్టుకునేది. దానిని గురించి తెలుసుకునే కొద్దీ దేవునితో నీ సహవాసం ఎంతో బలంగా కొనసాగుతుంది. వీటిని గూర్చిన రెండు ప్రాముఖ్యమైన పుస్తకాలు హెర్మన్ రీఫెల్ రచించిన **Dream Interpretation** మరియు స్టీవ్, డైనీ బిడెలీ రచించిన పుస్తకాలు **Dream Dreams** చదవాలని నేను మిమ్మును కోరుతున్నాను.

ఒక అంతరంగ తెర - మూడు దృశ్యయంత్రాలు

మన దృశ్యసామర్థ్యాన్ని చూడాలంటే మనకు మూడు దృశ్యయంత్రాలు అవసరం. ఒకటి సాతాను దృశ్యయంత్రం, ఒకటి మన దృశ్యయంత్రం, మరియొకటి పరిశుద్ధాత్మ యొక్క దృశ్యయంత్రం.



ఒక అంతరంగ తెర - మూడు దృశ్యయంత్రాలు

మనం దేనినైతే హృదయపూర్వకంగా దేవునికి అప్పగించమో అది సాతాను వశమవుతుందనేది ఆత్మీయ సూత్రం. మన మనోనేత్రాలను దేవునికెలా అప్పగించాలో సంఘం మనకు బోధించనందుచేత వాటిని సాతాను స్వాధీనపరచుకుంటున్నాడు. కనుక మన ఊహాశక్తి కామం, చింత, అపజయం, ఓటమి వంటి చెడుతనంతో నింపబడుతోంది. అంతేగాక వాటిని సాతాను యొక్క సాధనాలుగా మార్చబడటానికి అవకాశమిచ్చి శాపానికి గురవుతున్నాం.

మనము ఎదురుచూడని సంఘటనలలో మన మనస్థితి ఎలా ఉంటుంది? ఒకవేళ మీ భర్త ఇంటికి రావడం ఆలస్యమయితే మీ మనస్సులో ఎలాంటి భావాలు కలుగుతాయి. ఏదైనా ప్రమాదం? లేక అక్రమసంబంధం? సాతాను ఇలాంటి ఆలోచనలను మీ మనస్సులలో నింపుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు.

సాతాను మన మనోఫలకం ప్రదర్శించే ఇలాంటి దృశ్యాలను మనం వెంటనే నిరోధించాలి. మనలో కలిగే ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లుగా చెరపట్టాలి (2 కొరింథీ 10 : 5). ఆత్మలో దేవుడు అనుగ్రహించే ఆశ్చర్యకరమైన బహుమానాన్ని చూచే సామర్థ్యాన్ని ఆయన మనకిచ్చాడు. కనుక యేసుక్రీస్తు యొక్క ఆధిపత్యములో మనం పైకి లేచి ఆయన ఉద్దేశాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం.

నా దృశ్యయంత్రం

నేను ఎక్కువగా నా దృశ్యయంత్రాన్ని ఉపయోగిస్తాను. దానిని మంచికో లేక చెడుకో ఉపయోగించగల శక్తి నాకుంది. ఒక స్త్రీని మోహపు చూపుతో చూడడం వ్యభిచారం అని యేసు అన్నాడు. అందుకు నేను సాతానును నిందించడం లేదు. ఎందుకంటే అది నాలో మొలకెత్తిన ఆలోచన. నేను స్త్రీని ఏ దృష్టితో చూస్తానో ఆ ఫలితం నాకు ఇవ్వబడుతుంది. నా మనసులో మెదిలిన స్త్రీ కావాలని నేను వాంఛించి వికారపు ఆలోచనలు నాలో పెంచుకున్నాను. ఇలా నా మనోఫలకంపై నేను ముద్రించుకోడానికి నా దృశ్యయంత్రాన్ని నేను ఉపయోగపరచుకున్నాను.

అయితే నా మనోనేత్రాలను నేను ప్రభువుకు అప్పగించుకోవాలంటే ఆయనను నా మనోఫలకంపై నిలుపుకొని, ఆయనను నాలో పూర్తిగా నింపుమని పరిశుద్ధాత్మను వేడుకోవాలి. ఇలా నేను చేసినప్పుడు, ప్రభువు నాలో సంచరిస్తాడు.

నేను చిన్నప్పుడు పాత తరహా చేతి పంపులను ఆసక్తిగా గమనించేవాణ్ణి. అయితే దానితో ఒకే ఒక్క సమస్య ఉండేది. వాటిని కొట్టేటప్పుడు ఒక్కోసారి నీళ్ళు రాకపోతే ఒక చిన్న పాత్రతో కొంత నీరు తీసుకుని అందులో పోసి కొడితే అప్పుడు మంచినీరు వచ్చేది. మనం పోసే నీరు నిలవ వున్నది, ఉప్పునీరైనా సరే పంపు కొట్టినప్పుడు వచ్చే నీరు మాత్రం ఎంతో తియ్యని మంచినీరు వచ్చేది.

ఆ ప్రకారమే మనం చూసే దృశ్యం ఏదైనప్పటికీ, మన మనస్సు హృదయాలను పరిశుద్ధాత్మకు అప్పగించుకున్నప్పుడు ఆయన మనకు పరిశుద్ధమైన పవిత్రమైన నీటిని అనుగ్రహిస్తాడు. మన దృశ్యాలు నిలువ వున్నవి, పాడైనవి అయినా ఆయన మనకు వాటిని పరిశుద్ధమైన దర్శనాలుగా మలచి అనుగ్రహిస్తాడు. మన జీవితాలను తన పవిత్ర మార్గంలో నడిపిస్తాడు.

అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథంలో తాను చూచిన దర్శనాన్ని వ్రాశాడు. "ప్రభువు

దినమందు ఆత్మవశుడనైతిని" అని అతడు అన్నాడు (ప్రకటన 4 : 2). అతడు మొదట తాను చూడగలననే విశ్వాసంతో చూచాడు. అయితే అతడు మనసులో ఏర్పరచుకున్న దృశ్యాలను కాక పరిశుద్ధాత్మ అతనికి తన చిత్తానుసారమైన దృశ్యాలను చూపాడు.

యోహాను 1-3 అధ్యాయాలల్లో దర్శనాలను చూచి ప్రత్యక్షతలను పొందాడు. మూడు అధ్యాయాల తరువాత అతని దర్శనాలకు ఒక చిన్న విరామం వచ్చింది. ప్రభువా నాకు మరింకేమి చూపగోరుతున్నావు అని అతడు మరల అడుగుతున్నాడు. ఇక్కడికి ఎక్కిరమ్ము అనే స్వరాన్ని అతడు మరల వింటున్నాడు. అంతేగాక అతడు దేవదూతలతోను, పరలోకపు వ్యక్తులతోను సంభాషిస్తున్నాడు.

ఇలాంటి దర్శనము కేవలం ప్రత్యేక పరిశుద్ధులకు మాత్రమే కాదు. మనమందరము రాజులైన యాజక సమూహము అని లేఖనాలు తెలియజేస్తున్నాయి. దేవుడు వారికి అనుగ్రహించినట్లుగానే మనకు కూడా గొప్ప వరాలను అనుగ్రహిస్తున్నాడు. ఆయనలో ఎటువంటి పక్షపాతము లేదు. మనమందరము దేవుని వరాలను పొందుకోవడానికి మన అంతరేంద్రియాలను ఆయనకు అప్పగించకున్నప్పుడు ఆయన వారికి అనుగ్రహించిన వాటన్నిటిని మనకు కూడా అనుగ్రహిస్తాడు.

నా విద్యార్థులలో మైక్ అనే ఒక వ్యక్తి తన జర్నల్‌లో ఇలా వ్రాసుకున్నాడు. లేఖనాల్లోని భక్తులవలె మనము కూడా మన దృష్టిని శాశ్వతమైన వాటిపై ఉంచినప్పుడు దేవుని దర్శనాలను పొందగలం. 'మోషే అదృశ్యుడైన వానిని చూచునట్లుగా' . . . 'విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు' . . . 'కొండలవైపు నా కన్నులెత్తు చున్నాను, నాకు సహాయము ఎక్కడనుండి వచ్చును' . . . అనే వాక్యాలు మనము మన కన్నులను దేవుని దర్శనాలు పొందడానికి సాధనాలుగా ఉపయోగించాలని తెలియజేస్తున్నాయి.

### నా ఆత్మయొక్క దృశ్యయంత్రము

మూడవ దృశ్యయంత్రము పరిశుద్ధాత్మకు చెందినది. మనము ఊహించువాటికంటే గొప్పవైన దర్శనాలను ఆయన మనకు అనుగ్రహిస్తాడు. ప్రకటన 4 : 2 లో యోహాను చూచుటకు తన మనస్సును సిద్ధపరచుకున్న తరువాత పరిశుద్ధాత్మ అతనికి గొప్ప దర్శనాలను అనుగ్రహించాడు.

### సర్వశక్తిగల దేవుని చూచుట

యేసు ఈ లోకంలో ఎలా జీవించాడో నేను కూడా అలాగే జీవించాలని ఎంతో ఆశిస్తున్నాను. యేసు తాను భూమి మీద చేసిన ప్రతి పనికూడ ఆయన దేవుని వద్ద చూచినదే. మనము కూడా ఆయన వలె జీవించాలంటే మొదట ఆయనను చూడాలి. అంటే మనము పరిశుద్ధులముగా జీవించడానికి నేర్చుకోగోరినట్లయితే మొదట మనము దీర్ఘదర్శులము కావాలి. మన హేతువాద సంస్కృతులు యేసును చూడకుండా మనలను నిరోధిస్తున్నాయి. బైబిల్‌లో జరిగినవన్నీ మన జీవితాల్లో జరుగుతాయని విశ్వసించడం కూడా ఒక గొప్ప ముందడుగే.

మనం నమ్మినా నమ్మకపోయినా ఆత్మ ప్రపంచం అనేది నిశ్చయంగా ఉంది. దానినుండి మనము ఒక దీర్ఘదర్శులముగా దర్శనాలకొరకు కనిపెట్టుకొని వాటి ద్వారా ఆత్మీయ ప్రయోజనాలు పొందవలసి ఉంది. విశ్వాసము అనే చిన్న క్రియ ద్వారా మన దృశ్యసామర్థ్యాన్ని దేవుడు బలపరచి మనకు అనేక దర్శనాలను అనుగ్రహిస్తాడు.

దృశ్యసామర్థ్యం వలన మనకు యేసు వలె జీవించే గొప్ప అవకాశాన్ని ధన్యతను దేవుడు మనకు అనుగ్రహిస్తాడు. ఈ అవకాశం పరిశుద్ధాత్మ అనుగ్రహించే నిరంతర దర్శన ప్రవాహం ద్వారా కలుగుతుంది.

ఇశ్రాయేలు ప్రవక్తలందరు దేవునియెదుట తమ్మును ప్రశాంతపరచుకుని చూచారు (ఉదా: దానియేలు 7 : 2, 9, 13). మన దృశ్యసామర్థ్యాన్ని ఉపయోగించుకుని, ప్రభువు సన్నిధిలో మనలను ప్రశాంతపరచుకుని అంతరేంద్రియాలను ఆయనకు అప్పగించుకోవడం వలన సర్వశక్తిగల దేవుని దర్శనాలను చూడగలుగుతున్నాను.

ఈ దర్శనాలు క్రైస్తవ్యంలో పరిచయం చేయబడాలని దేవుని సంకల్పము. ఇందులో మూడు మెట్లు ఉన్నాయి. 1) పాపమును బట్టి మారుమనస్సు పొందడం (పాపము దేవుని వరాలను అడ్డగిస్తుంది) 2) దేవుడు మన అంతరింద్రియాలలో ఊపిరి ఊదునట్లు వేడుకొనుట. 3) దేవుడు మనకు అనుగ్రహించే దర్శనాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండడం.

ఇంతవరకు దేవుని దర్శనాలను ఘనపరచనందున దేవుని క్షమాపణకై వేడుకున్నాను. నా హృదయంలో ఉన్న విగ్రహాన్ని తొలగించుకోడానికి పరిశుద్ధాత్మ సహాయాన్ని పొంది, నా సంస్కృతిని నానుండి దూరపరచుకుని దేవునికి సమీపంగా జీవించాలని తీర్మానించుకుంటున్నాను. ఆ విధంగా నా మౌలిక విశ్వాసాన్ని మార్చుకున్నాను. దేవుడు తన సంఘముల మధ్య ఇంకను జీవిస్తూ ఈ దర్శనాలను ఆది కాండము నుండి ప్రకటన వరకు ఏ రీతిగా నిర్వహించాడో అదే రీతిగా నేడును చేస్తున్నాడని గ్రహించాను.

మనము నమ్మదగని వారమైనప్పటికీ దేవుడు తన వాగ్దాన విషయములలో నమ్మదగినవాడు కాకపోడు. విశ్వసించువారందరికి పక్షపాతము లేక ఆయన తన శక్తిని సంపూర్ణముగా మన జీవితాలలో అనుగ్రహిస్తున్నాడు. యోహాను 4 వ అధ్యాయంలో బావి యొద్ద ప్రభువు ఒక సమరయ స్త్రీతో మాట్లాడిన సంఘటనను పరిశీలిద్దాం. నేను ఈ దృశ్యంలో ప్రవేశించగోరినప్పుడు ఆమె స్థానంలో నేను ఉన్నట్లు ఊహించుకుని ప్రభువుతో సంభాషిస్తాను. అప్పుడు నా హృదయంలో ఆయన సంచరించి నాకు తన వాక్యమునిచ్చి నా జీవితంలో నన్ను ముందుకు నడిపిస్తాడు.

నా జీవితంలో నేను దర్శనాన్ని ఇదే విధానంలో చూడడం ప్రారంభించాను. అప్పటినుండి దేవుడు తన కృపాసింహాసనం నుండి తన దర్శనాలను నాకు అనుగ్రహిస్తున్నాడు. మన తప్పుడు విశ్వాసమును సరిచేసుకొని దేవుని వాక్యములో చెప్పబడిన ప్రకారముగా మన దర్శనాలను కోరుకుని వాటిని అనుసరించి జీవించగలము.

అభ్యంతరాలు

అయితే కొందరు కొన్ని అభ్యంతరాలు లేవనెత్తుతారు. దర్శనాలను మనము చూడ ప్రయత్నించడం ద్వారా దేవుని ప్రేరేపణతో కూడిన దర్శనాలను మనం అడ్డుకుంటున్నాము కదా? కాని దేవుడు తన దర్శనాలను చూడాలన్న వాంఛను గుర్తించి మనము మన అంతరింద్రియాలను ఆయనకు అప్పగించినప్పుడు మన మనస్సులలో ఏ దృశ్యాలున్నప్పటికీ మన ఆత్మీయ మేలుకొరకు వాటిని సరియైన దిశలో నడిపిస్తాడు. మరికొందరు దర్శనము ఆయన అనుగ్రహించే వరకు వేచియుండకుండా మీరే ముందుగా ఎందుకు చూడాలని యత్నిస్తున్నారు. వాక్యము ఇలా సెలవిస్తోంది. దేవుని యొద్దకు రండి; అపుడాయన మీయొద్దకు వచ్చును. మొదట మన ఇంద్రియాలను ఆయనకు అప్పగించుకుని దర్శనాలను పొందడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే ఆయన మనకు

తన దర్శనాలను అనుగ్రహిస్తాడు.

బహుశా మన దర్శనము మననుండి కలిగినది, దేవుని దర్శనము పరలోకమునుండి కలుగుతుంది అని కొందరు భావిస్తారు. అయితే మన ఇంద్రియాలను ఆయనకు అప్పగించి ఆయన కొరకు మనం కనిపెట్టుకుని మనం పొందిన దర్శనాన్ని మరల వాక్యపు వెలుగులో పరీక్షించినప్పుడు మాత్రమే దాని నిజస్థితిని మనం తెలుసుకొనగలం. ఇంతకు మునుపు చెప్పుకున్నట్లు మొదట పంపులో ఉప్పునీరైనా సరే, కొంచెము పోసి పంపు కొడితే తరువాత శ్రేష్టమైన మంచి నీటిని మనం పొందగలం. అలాగే మన హృదయాలలో ఎటువంటి ఆలోచనలు తలెత్తినా వాటిని దేవునికి అప్పగించుకున్నప్పుడు ఆయన వాటిని ఆశీర్వాదకరమైన దర్శనాలుగా మారుస్తాడు.

కాని ఇలా దర్శనాలను చూడడానికి మనం ప్రయత్నించాలని బైబిల్లో ఎక్కడుందని కొందరు అడుగుతుంటారు? అయితే వారిని నేను అడిగే ప్రశ్న ఏమిటంటే అలా ప్రయత్నించకూడదని బైబిల్లో ఎక్కడుంది? ప్రతి క్రైస్తవుడు తన ఆధ్యాత్మిక ఎదుగుదలకు దేవునితో సహవాసం చేయాలని కోరుకోవాలనే దేవుడు కోరుతున్నాడు. దానికి ఇది కూడా ఒక గొప్ప మార్గము, అవకాశము.

ఇది తాత్కాలికంగా పని చేసే సాధనం మాత్రమే కాదు జీవితాంతం మనం దేవునితో వ్యక్తిగత అనుబంధాన్ని సామీప్యతను కొనసాగించడానికి దేవుడనుగ్రహించే గొప్ప సదవకాశం. దీనిని కాలరాయడం దేవుని మార్గాన్ని విడిచిపెట్టడమే అవుతుంది.

మనం జీవించే సమాజం ఇలాంటి సహవాసాన్ని ఎన్నడూ హర్షించదు. ఎందుకంటే మొదటి కేవలం దేవుని జ్ఞానాన్ని కాక లౌకిక జ్ఞానాన్ని మాత్రమే మనం ఆశ్రయిస్తూ మన విధానాలలో దేవుని తెలుసుకోవాలని మనం ప్రయత్నిస్తున్నాం. కనుక మన జీవితాలకు అనేక మంది క్రైస్తవులమని చెప్పుకొనేవారే అడ్డంకిగా మారారు. దేవుని కలలను పొందిన యోసేపును సైతం అతని కుటుంబసభ్యులే నిరుత్సాహపరిచారు. అతని దర్శనసామర్థ్యాన్ని తక్కువగా చూశారు. నేడు అమెరికా కూడా ఆ విధంగా దేవుని దర్శనాలను, ఆయన మనకిచ్చిన దృశ్యసామర్థ్యాన్ని చులకనగా చూస్తోంది. వారి అదొక వింతగా అనిపిస్తోంది.

కాబట్టి మనం ఇంతవరకు జీవించిన విధానాన్ని బట్టి పశ్చాత్తాపము పొంది మన గొప్ప ఉదాహరణ అయిన యేసు వలె మనము ఈ లోకములో జీవించడానికి ఆయన వలె రేమాను, దర్శనాన్ని పొంది జయజీవితము జీవించాలి. యేసు నాటి ప్రజలను ఖండిస్తూ, లేఖనములయందు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు అని అన్నాడు (యోహాను 5 : 39, 40).

ప్రభువా, మేము మీయొద్దకు వస్తున్నాము. మా సంస్కృతిని మా జీవనశైలిని విడిచి మేము మీ దర్శనాలను చూడడానికి మాకు దృశ్యసామర్థ్యాన్ని అనుగ్రహించుమని పార్థిస్తున్నాము. మమ్మును క్షమించి, మా మనోనేత్రాలను వెలిగించి, మాకు మీ స్వప్నాలను, దర్శనాలను చూపుమని ప్రార్థిస్తున్నాము.

## దర్శనాన్ని పరీక్షించడం

అనేకులు తాము పొందే దర్శనాలు ఒకవేళ సాతాను అనుగ్రహించేవేమోనని అనుమానంతో తమ మనోఫలకాన్ని మూసివేస్తున్నారు. అయితే ఇందుకు పౌలు ఒక చక్కని పరిష్కారాన్ని చూపిస్తున్నాడు. సమస్తమును పరిశీలించి మేలైనదానిని చేపట్టుడి, చెడ్డదానిని అసహ్యించుకొని మంచిదానిని హత్తుకొనియుండుడి అని చెబుతున్నాడు. అలాగే దర్శనాలను రేమాను పొందడానికి మూడు వనరుల ద్వారానే సాధ్యపడుతుందని మనం జ్ఞాపకముంచుకోవాలి.

## ఆత్మ

మన మనస్సులలో పరిశుద్ధాత్ముడు తన దర్శనాలను ఒక దృశ్యరూపములో అనుగ్రహిస్తాడు. అవి మనసులలో ఎలా మొలకెత్తుతాయో వాటికి ఆధారం బైబిలేనా అని మనం పరిశీలించాలి.

ఒకవేళ అది సాతాను ఇచ్చిన దర్శనమైతే, అది మరణకరముగాను, దాని అంశాలు గజిబిజిగాను, లక్ష్యము లేనిదిగాను ఉంటుంది. దేవుని సత్యానితో సాతాను మాటలు పొసగవు. అది క్రమేణా యేసు దూరంగా మన ఆలోచనలను నడిపిస్తుంది. ఈ విధమైన పరీక్షను ఛార్లెస్ షెల్డన్ ప్రవేశపెట్టాడు. ఆయన ఈ విధానాలను **In His Steps** అనే తన పుస్తకంలో వివరించాడు.

## ప్రత్యక్షతలోని ఆలోచనలు

అది దేవునిదైతే, ఆ దర్శనము యొక్క స్వభావము ఒక జీవప్రవాహము వలె ఉంటుంది. నా మనస్సు యేసువైపు నడిపిస్తున్నట్లయితే అది జీవప్రవాహముతో కూడిన దేవుని దర్శనమే అని రూఢిపరచుకొనవచ్చు. ఇందుకొరకు ఆలోచనకర్తలు అనేకులు ఉండుట రక్షణకరముగా ఉంటుంది. మనము సొంత ఆలోచనల చేతను సాతాను కుయుక్తుల చేత వంచింపబడకుండునట్లును దేవుడు ఆత్మీయ అధికారమును ఒక గొడుగువలె స్థిరపరచి యున్నాడు. మనము ఆయన దర్శనములకును స్వరమునకును సంసిద్ధులమై యుండగలము.

ప్రతి ప్రత్యక్షత దేవుని వాక్యము చేత స్థిరపరచబడాలి, అంతేకాక దేవుని ఆలోచనల చొప్పున ఆయన నడిపింపుకి నీవు లోబడవలెనని నేను మిమ్ములను పోత్సహిస్తున్నాను. మరి ఏ ఇతర వ్యక్తులకు నీ అభిప్రాయాన్ని నీవు చెప్పనవసరం లేదు. ఏ నిర్ణయాలు తీసుకొనవలసి వచ్చినప్పుడు నిన్ను నడిపించడానికి ఆత్మ ప్రవాహం ద్వారా నీకు సహాయం చేస్తాడు.

దేవుడు అనుగ్రహించే ప్రతి ఆలోచనను పరీక్షించడానికి మనం సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే సాతాను వెలుగుదూతవలె వేషము ధరించుకొని యున్నాడు. అయితే సమాధానకర్తయైన దేవుడు మన హృదయములలో నివసిస్తున్నాడు (కొలస్సీ 3 : 15). కొన్నిసార్లు దేవుని దర్శనాలు నాకు న్యాయసమ్మతం వాక్యానుసారం అనిపించినప్పటికీ అవి నెరవేర్చబడేటప్పుడు అవి నాకు అసౌకర్యంగా అనిపించేవి. అలాంటి కొన్ని సందర్భాలలో నేను నా మనస్సు చెప్పేవాటిని కాక దేవుని వాక్యాన్ని మరలా మరలా పరిశీలించడానికి ప్రయత్నించాను.

దేవుని వాక్యం రేమా, దర్శనం ద్వారా మనకు అందించబడతాయి. మనకు ఏదైనా శాంతిని

సమాధానాన్ని అనుగ్రహించకపోయినట్లయితే అది దేవుని ద్వారా కలిగినది కాదు. ఎందుకంటే సాతాను చర్యలు, ఆలోచనలు సమాధాన సంబంధమైనవి కావు. అయితే దేవుని సమస్త ఆలోచనలు, కార్యాలు సమాధాన సంబంధమైయనవి.

ఫలాన్ని పరీక్షించడం

ప్రతి చెట్టు దాని ఫలాల్ని బట్టి గుర్తించబడుతుంది (మత్తయి 7 : 16). నాలో చెడు ఆలోచనలు కలిగినట్లయితే నా క్రియలు చెడ్డవిగాను, నా ఆలోచనలు మంచివైతే నా క్రియలు మంచివిగాను కనబడతాయి. ఇతరులు నా ఆలోచనలను నేరుగా గ్రహించలేరు గాని నా క్రియల ద్వారా నా మనఃస్వభావాన్ని అంచనా వేయగలరు. అలాగే నా హృదయము దేవుని వాక్యముతో నింపబడినట్లయితే నా ఫలాలు మంచివిగా మార్చబడతాయి.

సాతాను యొక్క ఫలాలు భయము, బంధకము, ఆందోళన, అయోమయము. అవి నన్ను విధేయతవైపు నడిపించవు. సాతాను "నేను" అహంభావంతో కూడిన మనస్సును మనలో కలిగిస్తాడు. క్రీస్తు శరీరము, ఆయన సంఘము, మనమందరము ఆయన ప్రజలం అనే భావాన్ని మనలో కలిగించడు. దీనిని బట్టి మనలను ప్రభావితం చేసేది సాతాను ఆలోచనా లేక దేవుని ఆలోచన అనేది మనం గ్రహించగలం. సాతాను యొక్క కుయుక్తులను ఈ రీతిగా మనం తప్పించుకోగలం.

అదే మనం పొందే దర్శనం పరిశుద్ధాత్మదైతే, మన మనస్సు ఆయన జ్ఞానముతో వెలిగింపబడుతుంది. మనలో విశ్వాసము, సమాధానము, కలుగుతుంది. ఆ విధంగా మనలో దేవుని ప్రవాహము అద్భుతంగా చోటుచేసుకుని ప్రవహిస్తుంది. సర్వశక్తిగల దేవుని సహవాసము మనకు కలుగుతుంది. ఇలాంటి సహవాసాన్నే మోషే దేవునితో కలిగి ఆయనతో ముఖాముఖిగా మాట్లాడుతూ, భూమి మీద సాత్వికుడు అనిపించుకున్నాడు.

దర్శనము యొక్క స్వస్థతపరచు శక్తి

ఈ అధ్యాయాన్ని ఒక విద్యార్థి యొక్క సాక్ష్యంతో ముగిస్తాను. నా విద్యార్థులను నాతో కలసి దర్శనానుభవంలో పాల్గొందమని చెప్పినప్పుడు ఆమె తన మనస్సులో యోహాను 4వ అధ్యాయంలో ఒక స్త్రీ బావి యొద్ద యేసుతో మాట్లాడిన దృశ్యాన్ని, ఆ స్త్రీ స్థానంలో తన్ను ఊహించుకుంది. ఆమె తన అనుభవాన్ని ఇలా వివరించింది.

"గర్భవతినైన నేను నాలుగు నెలల క్రితం ఆసుపత్రికి వెళ్ళాను. నన్ను పరీక్షించిన డాక్టర్లు నాకు పల్స్ లేకపోవడం చూసి నన్ను అడ్మిట్ చేసుకున్నారు, నా కుమారుణ్ణి నా వద్ద నుండి తీసుకున్నారు. నా మానసికంగా ఎంతో వేదనపడ్డాను, నాకు మనశ్శాంతి లేకుండా పోయింది. రాత్రుళ్ళు నిద్ర లేక ఎంతో భారంగా గడిచాయి. నేను కలత నిద్రనుండి లేచినప్పుడు నా కుమారుడు జెరోమ్ నేను ఆసుపత్రిలో చూసినట్లుగా జీవములేకుండా, నా చేతులలో చాలా చిన్నగా ఉన్నాడు. నేను ప్రభువుకు భారంగా ప్రార్థించి, నా కుమారుని స్వస్థపరచుమని వేడుకున్నాను. గతవారం నేను బావియొద్ద కూర్చుండి యున్నప్పుడు ప్రభువు నా వద్దకు వచ్చి నీకు బాధగా ఉందని నాకు తెలుసు, రా, ఇద్దరం కలసి నడుద్దాం అన్నాడు.

ఆయన నన్ను ఒక పచ్చిక మైదానంలోని ఒక చెట్టు నీడకు తోడుకొని వెళ్ళి, ఆకాశం వైపు తేరి చూడు అన్నాడు. నాకు ఏమి కనిపించలేదు. మరి కొంతసేపు గడచిన మరలా నేను చూసిన తరువాత ఒక దేవతారూపం కనబడింది. అది నా కుమారుడే. ఆయన నా కుమారుణ్ణి నా చేతుల్లో ఉంచి బిడ్డను

జాగ్రత్తగా ఉంచుకో. ఇక వెళ్దామా అన్నాడు. అప్పుడు నేను నా కుమారుణ్ణి యేసుకు అందించాను.

ఆయన మరల నాకు నా కుమారుణ్ణి ఇచ్చి, నాతో రా అన్నాడు. మేము రెండు మూడు అడుగులు వేశాక మా గమనం ఆకాశంవైపు సాగింది. ఉన్నత స్థలంలో చక్కని ప్రదేశంలో మేము నిలుచున్నాము. ప్రభువా ఈ స్థలం ఎంతో రమ్యంగా ఉంది అన్నాను. నీ కుమారుడు ఇక్కడే ఉండబోతున్నాడు అన్నాడు ప్రభువు. నేను నా కుమారుణ్ణి ఆ సుందర ప్రదేశంలో పడుకోబెట్టి ఆయనకు కృతజ్ఞతలు తెలిపాను. మరలా మేము అడుగులు వేసుకుంటూ భూమి మీదకు వచ్చాము.

ఈ అనుభవాన్ని నేను పొందిన వారం తరువాత నా మనసు ఎంతో కుదుట పడింది. గత కొన్ని నెలలుగా నేను పొందిన మనోవేదననుండి నేను స్వాంతన పొందాను. ఈ అనుభవానికి ముందు నా కుమారుని ఆసుపత్రిలో జీవము లేనివానిగా చూచాను. కాని ఇప్పుడు అతడు యేసు చేతుల్లో క్షేమంగా ఉండడాన్ని చూస్తున్నాను.

ఉపసంహారం : ఒక వారం తరువాత ఆమె ఒక దర్శనాన్ని పొందింది. అందులో ప్రభువు ఆమెకు మరొక కుమారుణ్ణి అనుగ్రహిస్తానని వాగ్దానం చేశాడు. అతని పేరు జేసన్ మాథ్యూ. జేసన్ అంటే స్వస్థపరచువాడు, మత్తయి అంటే దేవుని బహుమానము. ప్రభువు ఆమెను యెషయా 61 : 1-3 వచనాలతో ఆమెను ఆదరించాడు. "ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది. దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకు చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును . . . ఆయన నన్ను పంపియున్నాడు."

కొన్నివారాల తరువాత ఆమె గర్భము ధరించింది. దేవుడు ఆమెకు దర్శనములో చూపిన రీతిగానే తొమ్మిదినెలల తర్వాత జేసన్ మాథ్యూ జన్మించాడు. అలా దేవుని వాగ్దానము ఆమె జీవితములో నెరవేరింది.

*మీకు కొన్ని ఆత్మీయ సూచనలతో ఈ అధ్యాయాన్ని ముగిస్తాను. మనము కూడా ఇలాగే ప్రభువు మనకనుగ్రహించే దర్శనాలను వ్రాసుకుని వాటిని వాక్యపు వెలుగులో పరీక్షించి అవి దేవునినుండి కలిగినవని నిర్ధారణ చేసుకుని దేవునితో అనుబంధాన్ని సహవాసాన్ని పెంపొందించుకోవాలి. వాటిని ఇతరులతో పంచుకుని వారి ఆత్మీయ ఎదుగుదలకు సహాయపడు.*

# 5

# జర్నలింగ్ - దేవునితో మన సంభాషణను వ్రాసుకొనుట

## సూత్రము # 4

**జర్నలింగ్ ద్వారా మన ప్రార్థనలను దేవుని జవాబులను వ్రాసుకోవడం, దేవుని స్వరాన్ని వినగలిగే గొప్ప స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది**

దేవుడు అన్నికాలాల్లోను మానవులతో మాట్లాడుతున్నాడు. గాని మానవుడు దేవుని స్వరాన్ని గుర్తించడం లేదు. దేవుడు హబక్కూకుకు చేసినవిధంగా మన ప్రార్థనలకు కూడా ఆయన జవాబిస్తాడని మనం నమ్మలేకపోతున్నాం. అయినప్పటికి అది లేఖనానుసారమైన సత్యమే. బైబిల్లోని అనేక అధ్యాయాలు జర్నలింగ్‌ను ఋజువు పరుస్తున్నాయి. ఉదాహరణకు కీర్తనలగ్రంథములోని అనేక భాగాలు, ప్రవక్తల గ్రంధాలు, ప్రకటనగ్రంధము జర్నలింగ్ కు సంబంధించిందే. మని నేనెందుకు దానిని గూర్చి ఆలోచించలేకపోయాను? ముఖాముఖి సంభాషణ దేవుడు మనతో మాట్లాడుతున్నాడు. మన ఆత్మలను ప్రశాంతపరచుకుని దేవునితో మనం మాట్లాడాలి.

జర్నలింగ్‌ను ఒక పక్రియగా భావించి దానిమీద ప్రయోగం చేయడం మొదలుపెట్టాను. దేవుని ప్రేరేపక ప్రవాహాన్ని వివేచించడానికి అదొక గొప్ప సాధనమని నేను గ్రహించాను. జర్నలింగ్‌ను వ్రాసేటపుడు ఎక్కువ సమయం విశ్వాససహితంగా గడుపుతూ ఆ జర్నలింగ్‌ను దేవుని నుండి పొందుతున్నానని విశ్వచించాను.

జర్నలింగ్ మొదటి ప్రయత్నించినపుడు మొదట్లో సందేహము నన్ను సందేహం చుట్టుముట్టింది. అయితే దానిని త్వరగా తొలగించుకొని జర్నలింగ్ లేఖనానుసారమని గ్రహించి దేవుడు ఇప్పుడుకూడా తన పిల్లలతో ఈ రీతిగా మాట్లాడుతున్నాడనే సంగతిని గుర్తించాను. కీర్తనల గ్రంథం అనేక భాగాల్లో సెలా అని వ్రాయబడి ఉంటుంది. దానికి అర్థం సంగీతంలో ఒక చిన్న విరామం. ఆ సమయాల్లో దావీదు తన్ను ప్రశాంతపరచుకుని దేవుఇతో సంబాషించేవాడు. ఆ అనుభవాలే అతని కీర్తనలలో ప్రతిఫలించేవి.

### జర్నలింగ్ యొక్క లాభాలు

**నేను మొదట ప్రభువు స్వరము వినడానికి సిద్ధపడినప్పుడు, నా మనుసును ప్రశాంతపరచుకొని ప్రభువు యొక్క జవాబు కొరకు కనిపెట్టాను గాని, నా హృదయములో ప్రభువును నేను చిత్రించుకొనలేదు. కొన్ని జవాబులు నా మనసులోనికి వచ్చినప్పటికీ అవి దేవుని నుండి వచ్చాయా అని నన్ను నేను ప్రశ్నించుకొనేవాడిని. నేను మోసగింపబడ కూడదనే జాగ్రత్తతో అలా చేసేవాడిని. కాని ప్రశ్నించుకోవడం వలన నాలో కలిగే ఆత్మప్రవావాన్ని నాకు తెలియకుండనే అడ్డుకొనేవాడిని. అయితే దేవుని యొద్దకు వచ్చువాడు ఆయనను విశ్వసించాలి. నా విశ్వాసము 15 సెకండ్ల పాటు, ప్రత్యక్షత పొందడం 3 సెకన్ల పాటు, ఆ తరువాత అనుమానముతో ఆ ప్రవావాము ఆగిపోవుడం; ఇక నేను ఏమి వినడానికి అవకాశము లేదు. ఇదే నా అసలు సమస్య. విశ్వాసముతో వినడంతో పాటు దానిని నేను ఎలా పరీక్షించాలి?**

నా సందిగ్ధతకు జర్నలింగ్ ఒక పరిష్కారాన్ని చూపింది. జర్నలింగ్ ద్వారా ప్రభువు నాకు అనుగ్రహించే వాటిని విశ్వాసముతో స్వీకరించి వాటిని వ్రాసుకొనేవాడిని. ఒక్కొక్క పేరా ఒక్కొక్క పేజి ఇలా వ్రాసుకుంటూ వెళ్లేవాడిని. ప్రత్యక్షతను పొందేటప్పుడు వాటిని పరీక్షించవలసిన అవసరత లేదు. ఎందుకంటే వాటిని తీరికగా పరీక్షించుకోవడానికి నా వద్ద ఇక ఎప్పుడూ ఆ జర్నల్ ఉంటుంది కనుక ప్రత్యక్షత ఎంతసేపు కొనసాగితే అంతసేపు ఎటువంటి ఆటంకము లేకుండ జర్నలింగ్ ద్వారా దేవునితో సంభాషించే ధన్యతను నేను పొందగలిగేను.

జర్నలింగ్‌లో మరొక లాభమేమిటంటే నా మేథస్సు ఎప్పుడూ పనిలో నిమగ్నమై ఉంటుంది. నేను ప్రత్యక్షత పొందేటప్పుడు నా జీవితాన్ని నియంత్రణలోనికి తెచ్చుకోవడానికి అది నాకు ఉపయోగపడుతుంది. పరిశుద్ధాత్మతో నేను సంభాషించేటప్పుడు నా మనస్సంతా కేంద్రీకరించి కేవలము దర్శనాన్ని వ్రాసుకోవడానికి మాత్రమే కేటాయించడం వలన నా మనుసును నియంత్రించుకొని ఎటువంటి ఆటంకము లేకుండ ప్రత్యక్షతను సంపూర్ణంగా పొందగలిగేవాడిని.

హబక్కూకు 2 : 3లో జర్నలింగ్‌ను గూర్చిన మూడవ ప్రయోజనము వ్రాయబడింది. దేవుడు కాలానికి అతీతుడు గనుక కొన్నిసార్లు ఆయన చెప్పిన మాట నెరవేరడానికి సమయము పట్టవచ్చు. మన దృష్టిలో వెంటనే అంటే రేపు లేక ఒక వారము కావచ్చు; కాని దేవుని దృష్టిలో ఒక సంవత్సరము కావచ్చు. (ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను అని ఆయన రెండువేల సంవత్సరాల క్రితం చెప్పాడు - ప్రకటన 22 : 20).

జర్నలింగ్‌లో వ్రాసుకొనకపోతే ప్రభువు చేసిన వాగ్దానాలను మనము మరచిపోయే అవకాశము ఉంది. మన విశ్వాసం సన్నగిల్లుతుంది. ప్రభువు వాగ్దానాలను మనము వ్రాసుకొన్నట్లయితే ఆయన వాగ్దానాన్ని గూర్చిన అనుమానం ఎప్పుడైనా తగిలితే వెంటనే జర్నల్‌ను తెరచి చదవడంద్వారా మన విశ్వాసం, నిరీక్షణ నూతనపరచబడతాయి. ఆ వాగ్దానం నెరవేర్చబడినప్పుడు మన విశ్వాస్యతకు మన జర్నల్ ఒక సాక్ష్యంగా నిలుస్తుంది.

జర్నలింగ్ ద్వారా సందేశము కళంకపరచబడకుండ ఉంటుంది. కొన్నిసార్లు జర్నల్ వ్రాసుకొనేటప్పుడు ఆవేశంలో ప్రభువు మాటలను తప్పుగా అన్వయించుకొంటాం. మన కోరికలు, వాంఛలు, ఆయన ఏమి సెలవిస్తున్నాడో తెలుసుకోకుండ అడ్డుపడతాయి. నా ఆలోచనల ప్రకారము నేను నడుచుకొంటే నేను విఫలం అవుతాను. కాని నా జర్నల్‌ను నేను మరల చదివినప్పుడు నేను ఎక్కడ పొరపాటు చేశానో గ్రహించగలను. అప్పుడు ప్రభువు నా తప్పిదాన్ని ఎత్తిచూపి నన్ను సరిచేస్తాడు. నా అన్వయము కాదు, ఆయన మాటలే ఎల్లప్పుడు నెరవేరుతాయి.

## జర్నలింగ్‌లో కొన్ని ఫలితాలు :

ప్రతిరోజు జర్నలింగ్ వలన నేను దేవునితో సన్నిహిత సహవాసం కలిగియుండడానికి అవకాశం ఏర్పడింది. ఆయనతో సహవాసం నాలో గొప్ప మార్పు కలిగించింది. దేవుడు నా తప్పిదాలను తీవ్రంగా ఖండించే న్యాయాధిపతిగా కాక ఎంతో కరుణాకటాక్షములు గలవాడని నేను గ్రహించాను. ఆయనతో ఎక్కువ సమయం గడుపుట ద్వారా ఆయన ప్రేమను గ్రహించి నేను కూడా దేవుని పట్ల, నా కుటుంబము పట్ల నా స్నేహితుల పట్ల ప్రేమ కలిగి నడచుకోగలుగుతున్నాను. దేవుడు మొదట నన్ను ప్రేమించాడు కాబట్టి నేను ప్రేమను గూర్చి తెలుసుకున్నాను. నా పాపాన్ని గూర్చి నేను పదే పదే దేవునికి విన్నపం చేసినప్పుడు "మార్కూ! నేను నిన్ను క్షమించాను, నిన్ను నీవు క్షమించుకోలేవా?" అన్నాడు. శిక్షించటం, తృణీకరించుట అనేవి ఆయన ప్రణాళికలో భాగాలు కావు. ఆయన తన ఉచిత

కృపను మనకు అనుగ్రహించాలని కోరుతున్నాడు. జర్నలింగ్ వ్రాసే ఏ క్రైస్తవుడైనా, దేవుడు మనమనుకున్నంతగా తీర్పు తీర్చేవాడు కాడని గ్రహించగలడు.

జర్నలింగ్ ద్వారా నా ఆత్మీయ స్థితిని పరిశుద్ధాత్మ నాలో నివసించడాన్ని నేను గ్రహించగలిగాను. నా మనసు, ఆత్మ, శరీరము, అనువాటి ద్వారా శరీర సంబంధమైన స్థితిని గాక ఆత్మసంబంధమైన స్థితిని కలిగి ప్రభువు చిత్తానుసారముగా జీవించగలుగుతున్నాను. అన్ని సందర్భాలలో నేను సంపూర్ణునిగా జీవించలేకపోయినప్పటికీ, క్రమంగా ఎదగగలుగుతున్నాను.

నా జర్నల్‌లో ప్రభువు నా నడవడికను గూర్చి మాట్లాడుతున్నాడు. నా కోపము, ఆగ్రహము, తీర్పు అనువాటిని విడిచి, ఘనత, ప్రేమ, హత్తుకొనుట అనువాటిని కలిగియుండాలని కోరుతున్నాడు. నా పాపాన్ని గూర్చి కాక నా పాపానికి మూలమైన వాటిని గూర్చి ఆయన మాట్లాడుతున్నాడు. ఆయన పాపాన్ని అసహ్యించుకుంటాడు. అయితే అదే సమయములో పాపకారణాన్ని ఆయన మనలోనుండి తీసివేస్తాడు గాని మనలను నాశనము చేయాలని కోరుకోడు.

జర్నలింగ్ ద్వారా కొన్ని భావాలలో తీవ్రతను తగ్గించుకొని సమతుల్యత కలిగి ఉండడం అలవర్చుకున్నాను. ఉదాహరణకు సంఘములో అనేక తీవ్రభావాలు గల విశ్వాసులు సత్యమునే స్థిరపరుస్తున్నారు కాని ఆయా వర్గాల ప్రజలు ఏదో ఒక్క సత్యాన్నే గట్టిగా పట్టుకొని, మిగిలిన విశ్వాసులు దానిని తిరస్కరించినప్పుడు బేధాలు తలెత్తుతాయి.

ఇలాంటి తీవ్రతలను నేను ఒక్కొక్క దానిని పరిశీలించే వాడిని. నా లక్ష్యం ఆత్మీయ పయనం. మొదటి మెట్టు, రెండవ మెట్టు, మూడవ మెట్టు ఇలా ఒక్కొక్క దానిని పరిశీలించి ఏది నాకు అనుకూలిస్తే దానిని గట్టిగా చేపట్టుకోవడం అనే నేర్పును ఆసరాగా చేసుకున్నాను. దర్శనము అనేది కూడా అలాంటి మెట్లలో ఒకటి. ఆత్మ సంభాషణతో దర్శనము యొక్క శక్తి, దాని విలువను నేను గ్రహించాను. కాబట్టి విజయానికి ఆ నేర్పును ఒక సూత్రంగా ప్రవేశపెట్టాను.

ఒకరోజు దర్శనాన్ని గూర్చి నేను బోధించడానికి సిద్ధపడినపుడు, ప్రభువు నాతో మాట్లాడాడు. దర్శనము నైపుణ్యత కంటె మరిశ్రేష్ఠమైనది. ఆ దర్శనంలో నేను మాత్రమే ప్రాముఖ్యత వహిస్తాను. సమస్తాన్ని నేనే నిర్వహిస్తాను. నా మనోనేత్రాలతో నేను చూడడమనేది నన్నెంతో ఆకట్టుకుంది. అది దేవుని సంధించడం. "మార్కూ! దర్శనాన్ని చూడడాన్ని ఒక నైపుణ్యతగా భావించకు. జర్నలింగ్ నా వివేచనా శక్తికి, అంతర్జ్ఞానానికి మధ్య గల అంతరాన్ని తొలగించి ఒక సమతుల్యతను తెచ్చింది. అంతేగాక అనేక అంశాలలో నా దృక్పథంలో మార్పు కలిగించింది.

జర్నలింగ్ స్పష్టముగా చూచే అవకాశాన్ని కూడ కలిగించింది. కొన్ని పరిస్థితులలో మనము చెడుపై దృష్టి సారించే ప్రమాదముంది. మన దృక్పథాన్ని కోల్పోయి ఇతరులు మనకేదో హాని, అపకారం తలపెడతారని వారి పట్ల ప్రతికూలభావాన్ని ఏర్పరచుకుంటాము. జర్నలింగ్ ద్వారా సంగతులను ఉన్నవి ఉన్నట్లుగా వాస్తవ దృక్పథములో మనము చూడగలము.

ఒక పర్యాయం నా వద్దకు ఇద్దరు దంపతులు ఒక సమస్యతో వచ్చారు. వారి కుమార్తె క్యాథీ అల్లరిగా ఉంటూ క్లాసులో తక్కువ మార్కులు తెచ్చుకుంటోంది. ఫలితంగా వారు ఆమెను విమర్శిస్తూ, సాధించడం మొదలుపెట్టారు. ఆమె పట్ల వారి ప్రేమ తగ్గింది. కొన్నిసార్లు కుటుంబ ప్రార్థన కూడ మానేసారు. క్యాథీని వారు తమలో ఒక భాగంగా కాక, ఒక శత్రువుగా చూడడం ప్రారంభించారు.

మేము కలసి ప్రార్థించిన తరువాత, ఆ పరిస్థితిని ఒక జర్నల్‌లో వ్రాసుకోమని చెప్పాను. వారావిధంగా చేసినపుడు ప్రభువు వారికి ఒక దర్శనాన్ని చూపాడు. ప్రభువు వారి వద్దకు రావడం, తన చేతులతో వారిని హత్తుకొనడం, తాను వారిని ఎంతగా ప్రేమిస్తున్నాడో వారికి చూపాడు. అదే ప్రకారం క్యాథీపట్ల వ్యవహరించమని ప్రభువు వారితో చెప్పాడు. టామ్, సూసన్‌లు తమ కుమార్తె పట్ల షరతుల్లేని ప్రేమను చూపి, పరలోక రాజ్య సూత్రాలను అనుసరించి నడచుకోవాలని ఆయన చెప్పాడు. క్యాథీ తమ శత్రువు కాదని, వారి ప్రేమకు ప్రతిరూపమైన ప్రియకుమార్తె అని వారు గ్రహించారు.

వారు క్రీస్తును బట్టి తమ కుమార్తెను ప్రేమించడం ద్వారా వారి జీవితాల్లో గొప్ప మార్పు చోటుచేసుకుంది. క్యాథీ ప్రవర్తనలో కూడా గొప్ప మార్పు కనబడింది. తన స్కూల్లో ఉన్నతంగా ఎంచబడుతోంది. ఆమెలో కలిగిన మార్పును ఆమె టీచర్ కూడ మెచ్చుకొంది. వారు ప్రభువు సహవాసాన్ని హత్తుకోవడం ప్రారంభించినపుడే ఈ మార్పు సంభవించిందని గ్రహించారు. కుటుంబ ప్రార్థనలు కూడ వాడుక చొప్పున కాక శ్రద్ధగా చేయడం ప్రారంభించారు. టామ్, సూసన్‌లు తమ కుమార్తెపట్ల సరియైన దృక్పథాన్ని ప్రభువు బట్టి పొందారు.

## కొన్ని అనుసరణీయమైన సంగతులు :

నా సృష్టికర్త, నా పోషకుడైన ప్రభువును సంధించడానికి నేను వేకువ జామునే జర్నల్‌ను ప్రారంభించేవాడిని. అది నన్ను నేను ప్రశాంతపరచుకోడానికి తగిన సమయముగా ఉండేది. దేవునితో సంభాషణ ప్రారంభించిన మొదట్లో ఈ ఉదయకాల సమయం నాకెంతో అనుకూలంగా సహాయకరంగా ఉండేది. అయితే ఇప్పుడు ప్రభువుతో నేను ఏ సమయమందైనా సంభాషించడానికి అనువుగా నన్ను నేను మలుచుకున్నాను. కొంతమంది మధ్యరాత్రిలో జర్నల్ వ్రాసుకోవడం అది వారికి అనుకూలంగా ఉంటుంది. వారు ఏ సమయాన్ని ఎన్నుకున్నా అది ప్రభువుకు మిమ్మును పూర్తిగా సమర్పించుకొనేదిగా ఉండాలి.

జర్నలింగ్ వ్రాసుకోవడానికి నేను మొదట్లో ఒక చిన్న పుస్తకాన్ని వాడే వాడిని. సాంకేతిక అభివృద్ధిని బట్టి తరువాత వచ్చిన కంప్యూటర్ నాకెంతో ఉపయోగకరంగా ఉంది. చూడకుండా టైపు చేసే అవకాంశం ఉండటం వలన నా కన్నులు అంతర్దర్శనంపై లగ్నం చేసే అవకాశం ఉంటుంది. ఒక విద్యార్థి జర్నలింగ్ చేయటానికి కారు డ్రైవింగ్ చేసేటప్పుడు అనుకూలంగా ఉండటం గ్రహించాడు. అతడు డ్రైవింగ్ చేస్తూనే పెద్దగా ప్రార్థిస్తూ ప్రభువు మాటలను టేప్‌లో రికార్డు చేసుకొంటాడు.

జర్నలింగ్ చేసే సమయము, చేసే విధానము ప్రధానం కాదు, అది నాకు ఏ మేలు కలుగజేస్తుంది అనేది ముఖ్యం. నా జర్నలింగ్ పూర్తిగా నా వ్యక్తిగతం. అనేక కాగితాలపై నేను వ్రాసుకున్న అంశాలు మరికొన్నిటికి కోడ్ భాషలో వ్రాసుకున్నాను. కంప్యూటర్ జర్నలింగ్‌లో పాస్‌వర్డ్ పెట్టుకోవచ్చు. నామనస్సును ప్రభువుకు పూర్తిగా తెలియజేసి ఆయన ఆలోచనలను స్వీకరిస్తాను. అవి నాకు గాక మరెవరికీ తెలియవు.

అనేకమందికి లైంగికత ఒక పెద్ద సమస్య. మానవుడు ఆత్మలోను, లైంగికతలోను కూడ తీవ్రత కలిగియుంటాడని నేను నా పరిచర్య అనుభవంలో గ్రహించాను. దేవుడు మన లైంగిక తీవ్రతను స్వస్థపరచగోరుతున్నాడు. నా జర్నల్‌ను ఒక ఏడాదిపాటు వ్రాసుకున్న తరువాత నేను మరలా మొదటినుండి దానిని తెరచి చదువుకున్నప్పుడు ప్రభువు, నేను ఎంత సమయం ఈ అంశాన్ని గురించి చర్చించామో గ్రహించాను.

దాదాపు యాభై పేజీలకు పైగా అదే అంశాన్ని గూర్చి మేము చర్చించుకోవడం గమనించి నేనెంతో ఆశ్చర్యానికి గురయ్యాను. అది నాలో అంతటి చెడురూపాన్ని ధరించుకొని ఉన్నదని నేను గ్రహించలేకపోయాను. నేనెంతటి లైంగిక వత్తిళ్ళకు గురయ్యే వ్యక్తినో ఆ యాభై పేజీలు చదువుకున్న తరువాత నేను గ్రహించాను.

నేను ప్రతి విషయము కూడ తేదితో సహా, ప్రతి విషయాన్ని ఎంతో ముఖ్యమైనదిగా, నా ఆత్మీయ జీవితంలో దేవునితో అనుబంధాన్ని పెంపొందించుకొనే విధంగా మలచుకున్నాను. దేవుడు నాకనుగ్రహించే కలల గురించి వాటి భావాలను గురించి ఆయన నాకు ఏమి సెలవిస్తున్నాడో దానిని నేను యధాతథంగా వ్రాసుకునేవాడిని. నాకు ఎదురయ్యే బాధ, వేదన, శ్రమలు, ఇరుకులు ఇబ్బందులు, సంతోషము, కృతజ్ఞతలు వీటన్నిటిని నా జర్నల్‌లో వ్రాసుకునేవాడిని. నా జర్నల్ నా ఆత్మీయ యాత్రలో ఒక డైరీగా ఉపయోగపడింది. అది నాకు ప్రభువు ప్రేమతో ఇచ్చిన ఒక జ్ఞాపికగా నిలిచింది.

నేను ప్రార్థించేటప్పుడు దేవుడు కొందరు వ్యక్తులను గూర్చి, లేక కొన్ని అంశాలను గూర్చి నేను ప్రార్థించాలని కోరినప్పుడు నేను వాటన్నిటిని నా జర్నల్‌లో వ్రాసుకుని తరచుగా వాటిని చూసుకుంటాను. అదే సమయంలో కేవలం ఆ జాబితానే అనుసరించక దేవుడు ప్రేరేపణ కలిగించిన ప్రకారము ఆయన నన్ను నడిపించిన ప్రకారము నా ప్రార్థనను కొనసాగిస్తాను.

జర్నలింగ్ ద్వారా పరిశుద్ధాత్మ అనుగ్రహించే క్షేమాభివృద్ధిని, హెచ్చరికను, ఆదరణను నేను పొందుకున్నాను. క్రమేణా ఆయన నాకు తన ప్రేమను, పరిపూర్ణతను పొందడానికి అవసరమైన మార్గాన్ని నాకు అనుగ్రహించాడు. మొదట్లో కొన్ని మాసాలపాటు నా జర్నల్‌లో నేను ప్రభువుతో కలిగియున్న సహవాసాన్ని మాత్రమే వ్రాసుకునేవాడిని. ఇతరులకు ఉపయోగకరంగా ఆత్మవరాలను విస్తరించే విధానాన్ని నేను గ్రహించలేదు. ప్రభువు స్వరాన్ని నేను వివేచించడం ప్రారంభించినప్పటినుండి నా దృక్పథంలో మార్పు కలిగింది.

దేవుని జ్ఞాన వివేకములతో కూడిన ఆలోచనను స్వీకరించి నా ఆత్మేంద్రియాలను నేను పదును పెట్టుకున్న తరువాత నేను పొందిన వరాలు ఇతరులకు కూడా ఉపయోగపడ్డాయి. మనలో నైపుణ్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొనడానికి ముందే దేవుని వరాలను మనము ఉపయోగిస్తే, దేవుని గొప్ప ఆశీర్వాదాలను, యేసుక్రీస్తు యొక్క ప్రేమ సహవాసాన్ని ఆయన కోరుకున్న విధానంలో మనం పొందుకోగలం.

ప్రారంభంలో నేను కొన్ని సంవత్సరాలపాటు ఈ సహవాసాన్ని విడిచిపెట్టాలనే శోధనకు గురయ్యాను. కొన్నిసార్లు నేను ప్రభువును చూడలేకపోయేవాడిని. మరికొన్నిసార్లు ఆయనతో మాట్లాడిన మాటలలో ఆయన ఆలోచనలకంటె నా ఆలోచనలే నన్ను ప్రభావితం చేసేవి. మరికొన్నిసార్లు దేవుని యొద్దనుండి కలిగిన ఆలోచన అని నాకు ఏది తోస్తే అదే చేసేవాడిని.

ప్రతి ఒక్కరి ఆత్మీయ జీవితంలో ఇలాంటి శోధనలు ఎదురవుతూ ఉంటాయి. అయితే మనము నిరాశ చెందక మన ప్రయత్నాన్ని, మన పనిని నిర్విఘ్నంగా కొనసాగించాలి. మనలో తగినంత విశ్వాసము లేకపోయినప్పటికి, మనలో ఫలభరితం కానప్పటికీ మనం దానిని విడిచిపెట్టకూడదు. నేను నిరాశకు గురయ్యినప్పుడు కూడా నా జర్నల్‌ను నేను కొనసాగించినందువల్లనే నేను ఈ రోజు అంతరంగ స్వరాన్ని వింటూ జీవించగలుగుతున్నాను. నేనిప్పుడు కొన్నిసార్లు జర్నల్ వ్రాయకుండానే విశ్వాసంతో నా కాపరి స్వరాన్ని వినగలుగుతున్నాను. నాకిప్పుడు జర్నల్ అవసరం లేదని కాదు గాని నేను మొదట్లో ఆధారపడినంతగా ఇప్పుడు జర్నల్‌పై ఆధారపడవలసిన అవసరత లేదు.

ఏదైనా ఒక పని మనం ప్రారంభించినప్పుడు దానిలో పరిపూర్ణత చెందకముందు ఎన్నోసార్లు తొట్రిల్లుతామనే సంగతి మనకందరకు తెలిసిందే. మాట్లాడడం నేర్చుకోవడంలోగాని, బైక్ డ్రైవింగ్ చేయడమెలాగో నేర్చుకోవడంలోగాని, బహిరంగంగా మాట్లాడడమెలాగో నేర్చుకోవడంలోగాని, ప్రతి క్రొత్త అంశంలోను మనం పొరపాట్లు చేస్తూనే ఉంటాం. ఎక్కడా ఏ పొరపాటు చేయకుండా పరిపూర్ణత సాధించడమంటూ ఎందులోనూ జరుగదు. జర్నలింగ్‌లోను ఇదే సూత్రం వర్తిస్తుంది. ఆయా సమయాల్లో తొట్రిల్లడం, పడిపోవడం, తిరిగి లేచి నిలదొక్కుకోవడం ఇవన్నీ సహజం. ఒక క్రొత్త విషయం నేర్చుకోవడంలో ఇంతకంటె మరో మార్గం లేదు. జర్నలింగ్ అనుభవంలో ఇది కొన్ని వత్తిళ్ళను తొలగిస్తుంది.

ఒక సెమినార్‌లో ఒక మహిళ తనతో దేవుడు మాట్లాడాడని ఖచ్చితంగా నిరూపణ అయితేనే వాటిని తన జర్నల్‌లో వ్రాసుకుంటానని పట్టుబట్టింది. ఆమె మనస్సులో అనేక ఆలోచనలు కలుగుతున్నప్పటికీ దేవుడు మాట్లాడాడనే నిశ్చయతకు ఆమె రాలేకపోతోంది. అప్పుడు నేను ఆమెను కొంచెం రిలాక్స్ అయి, పొరపాట్లు జరిగినా పరవాలేదు, జర్నలింగ్ వ్రాయడం మాత్రం మానకు అని ప్రోత్సహించాను. ఆమె అలా చేసింది. క్రమేణా ఆమె ఆలోచనలలో స్థిరత్వం ఏర్పడి, జర్నలింగ్ ద్వారా దేవుడు తనతో నిజంగా మాట్లాడడం గ్రహించి ఆశ్చర్యానికి గురయ్యింది. సాధనమున పనులు సమకూడు అన్నట్లుగా మనం ప్రయత్నిస్తేనే పనులు సాధించగలం. పొరబాట్లు జరుగుతాయనే భయంతో పనిని ప్రారంభించనట్లైతే అసలు ఆ పని ఎన్నటికీ ప్రారంభించలేము.

మరొక మహిళ తాను గ్రహించువాటిని జర్నల్‌లో వ్రాసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. అందుకు కారణం తాను వ్రాసే వాటిలో గ్రాంధికలోపాలు, అక్షరదోషాలుంటాయని భావించడమే. అయితే దేవుడు వాటిని పట్టించుకోడని నేను రూఢిగా నమ్ముతున్నాను. గ్రాంధికలోపాలు, అక్షరదోషాలు మన జర్నల్‌లో ఎటువంటి ప్రభావాన్ని చూపవు. భాషాదోషాల వంటి ప్రాముఖ్యం లేని వాటిని బట్టి ప్రభువుతో నీ సహవాసాన్ని తెంచుకోవద్దు.

కాబట్టి ఎటువంటి సంకోచం లేకుండా నిర్భయంగా సంతోష వదనంతో నీ ప్రయోగాన్ని ప్రారంభించు. నీలో ప్రవహించే ఆత్మ ప్రవాహాన్ని చూసి నీవే ఆశ్చర్యపడతావు. దేవుడు అందరికి ముఖ్యంగా తన పిల్లలకు తన సమృద్ధిలోనుండి అనుగ్రహిస్తాడు. కనుక దేవుని పిల్లలముగా మనము ఆయన సన్నిధిలో పొందుకోవడానికి సిద్ధపడుదాం. ఆయనను నమ్మిన నీవెన్నడూ నిరాశకు గురి కావని నేను నిస్సందేహంగా చెప్పగలను.

మన అంతర్ దృష్టిని పెంపొందించుకోవడానికి, మనలో కలిగే భావాలను వివేచించడానికి జర్నలింగ్ ఒక సాధనంగా సహకరిస్తుంది. మన హృదయాల్లో చెలరేగే సహజాత భావాలను గ్రహించడానికి అది మనకు సహాయం అందిస్తుంది. ఆత్మ ప్రవాహాన్ని పట్టుకునే నేర్పు ఒకసారి అలవడ్డాక, అనేకులు జర్నలింగ్ లేకుండానే దేవునితో సహవాసాన్ని కలిగియుండగలరు.

మనము దేవునితో నడుస్తూ, ఆయనతో సంభాషిస్తున్నప్పుడు మనం క్రీస్తులో నివసించడం ప్రారంభిస్తాం. దేవునితో సంభాషించడం నేర్చుకున్న తరువాత, జర్నలింగ్ లేకుండానే నేను ఆయన సన్నిధిలో నివసించడం నేర్చుకున్నాను. అంటే నేను జర్నలింగ్ మానేసానని కాదు, కాని నేను జర్నలింగ్ పరిధికి మించిన స్థితిలో దేవుని సంధిస్తున్నాను అని గ్రహించాను. ఇప్పుడు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏ రీతిగానైనా నేను దేవునితో సంభాషించగలుగుతున్నాను. దేవునితో సహవాసములో జర్నలింగ్ ఒక మార్గము. ప్రభువుతో నేను సన్నిహిత సహవాసాన్ని కలిగియుండగల అవకాశాన్ని నాకు అందించిన ఒక విధానం జర్నలింగ్.

## యాంత్రికంగా వ్రాయడం

రెండు ప్రశ్నలతో ఈ విభాగాన్ని నేను ముగిస్తాను. మొదటిది, "ఒకవేళ మనం యాంత్రికంగా వ్రాస్తే? సైతానీయ ప్రభావం చేత కూడా మనం జర్నలింగ్ వ్రాసుకునే ప్రమాదం ఉంది కదా?"

నిజమే, నా ఉద్దేశంలో యాంత్రికంగా వ్రాయడం సైతానీయమే. కాని జర్నలింగ్‌లో అలా జరుగదు. ఎందుకంటే జర్నలింగ్‌లో మొదట మనలో ఆలోచన జనించి, మనసులో ముద్రించబడిన తరువాత, చేతితో వ్రాయడం ప్రారంభిస్తాం. యాంత్రిక వ్రాతలో, దురాత్మ మనలను వశపరచుకొని వ్రాయిస్తాడు. ఇందులో హృదయానికి, మనస్సుకు ప్రమేయం ఉండదు. అంతేకాక ఇందులో విశ్వాసి క్రీస్తుపై దృష్టియుంచడు. కేవలం అచేతనుడుగా, వశపరచుకున్నవారు చెప్పిన వాటిని వ్రాసుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. కనుక అతడు సాతాను ప్రభావంలో ప్రధమ లక్ష్యంగా ఉంటాడు.

## మనమెవరికి ప్రార్థన చేయాలి?

ఈ ప్రశ్న నన్ను అనేకమంది అడిగారు. నేను కూడ ప్రభువును అడిగాను. ఎవరికి మనము ప్రార్థన చేయాలి? తండ్రికా? కుమారునికా? నేను విశ్వసించినదాని ప్రకారమైతే, తండ్రికి, కుమారుని ద్వారా, పరిశుద్ధాత్మను బట్టి ప్రార్థన చేయాలి. అప్పుడు త్రిత్వానికి మన ప్రార్థనలో సమప్రాధాన్యత ఇచ్చినట్లవుతుంది.

మరోవైపు యోహాను 15వ అధ్యాయంలో మనము క్రీస్తులో నిలిచియుండాలంటే, ఆయనలో నివసించాలని వ్రాయబడియుంది. ఆయనలో నివసించడమంటే ఆయనతో సంభాషించడం కూడా అని నేను విశ్వసిస్తున్నాను. నేను ఆయన దైవత్వాన్ని దర్శనంలో చూడగోరినప్పుడు యేసు స్వరూపం నాకు తరచుగా కనిపిస్తుంది (కొలస్సీ 1 ః 15). నేను అధికారముతో ప్రార్థించినప్పుడు నేను యేసుతో నాకున్న సాన్నిహిత్యాన్ని, స్నేహభావాన్ని జ్ఞాపకం చేసుకొని తండ్రికి ప్రార్థిస్తాను. అదే ప్రకారం అందరితో కలసి ఆరాధనలో ప్రార్థించేటప్పుడు లేక ఒక తరగతి ప్రారంభించేటప్పుడు పరిశుద్ధాత్ముడు తన సన్నిధి ప్రభావాన్ని కనుపరచునట్లు ఆయనను ఆహ్వానిస్తూ ఆయనకు ప్రార్థిస్తాను.

మనము దేవునితో ఉన్నప్పుడు దేవుని వాక్యమును తెలుసు కొనుటకు, మనము ఆయన గురించి వ్రాయుటకు, చదువుటకు తగిన విధంగా ఎందుకు వ్రాయలేవు? ఇప్పుడు వ్రాసుకొనుటకు ఎందుకు ప్రయత్నము చేయకూడదు?

ఒక పేపర్, పెన్సిల్, తీసుకొని వ్రాయుము. ఆయనను ధ్యానించుము, నీ మనుసులో ఉన్నది, నీవు ఏమి ఆలోచించుచున్నావో, అది వ్రాయుము ఆయనను అడుగుము. దేవుడు వాక్యము ప్రేరేపించినపుడు దానిని వ్రాసుకొనుము ఆ విధముగా నీకు ప్రేరేపించకపోయినట్లయితే దేవుని మరల అడుగుము. నిన్ను నీవు ప్రశ్నించుకొనుము నిశ్చింతగా ఉండి బాలుని వలె విశ్వాసము ఉండుము, దానివలె వ్రాసుకొనుము. అపుడు ఆయన గురించి తెలుసుకొందువు.

ప్రవక్తయైన, హబక్కూకు మనకు మంచి ఉదా :- అతడు దేవుని గురించి 4 ఉపమానాలు మనకు తెలియజేయుచున్నాడు.

- హృదయములో ఉన్నటువంటి భావములు.
- ప్రభువు ముందు అతడు మోకరిల్లినాడు, ప్రభువును వేడుకొన్నాడు.

- అతడు దేవుని దర్శనము చూశాడు.
- అతడు దేవుని గురించి ప్రార్థన చేసి ప్రభువు బయలుపరచిన వాక్యమును వ్రాసుకొనియున్నాడు.

హబక్కూకు అన్నిటిని ఒక చోట సమకూర్చినాడు.

నేను మీకు 1979 లో జరిగినటువంటి అనుభవము మీకు తెలియజేయుచున్నాను. నేను మొట్టమొదటిసారి వ్రాసుకున్న దాని గురించి తెలియచేయుచున్నాను. ఒక అంధురాలైన అమ్మాయి గురించి నేను పడిన బాధలు ఆ అమ్మాయి మా కుటుంబంలో ఎంతో చనువుగా ఉండేది. మా కుటుంబ నియమాలను ఉల్లంఘించినది. నేను ఎన్నోమార్లు ఆమెకు నియమ నిబంధనలు గురించి చెప్పాము. మా యొక్క కుటుంబనియమ నిబంధనలు ఈ విధముగా ఉన్నాయి. ఆ విధముగా చేయనియెడల నీవు మాతో సవావాసము చేయవద్దని చెప్పాను. ఆమె బడికి వెళ్ళిపోయింది. నేను దేవుని వాక్యము చదివి ప్రార్థించియున్నాను. ఆమె గురించి ఎదురు చూచి యున్నాను.

నా తెలిసినటువంటి వాక్యము నేను వ్రాసుకొని యున్న వాక్యమును ఆమెకు చెప్పాలని అనుకున్నాను నేను పుట్టి పెరిగిన ప్రాంతము, పాడి, పశువులు ఉండినవి. అక్కడ ఎన్నో బావులు ఉన్నాయి. నాకు యోహాను 4 :- అధ్యాయము సరిపోతుంది నేను ఆ విధముగ ఊహించి సమరియ స్త్రీవలె దేవునితో బావి దగ్గర కూర్చుండి యుండెను వాని పాదములు క్రింద ఉన్నవి. నేను దేవుని తట్టు చూచినాను ఆయన ముఖము ప్రకాశవంతంగా ఉన్నది. ఎంతో ప్రేమతో నిండియున్నది. నేను ఆయన భుజముల తట్టు చూచినాను నేను ఆయన నన్ను ప్రేమతో నన్ను దగ్గరకు తీసుకున్నాడని అని నేను నమ్ముచున్నాను.

నేను దేవుని కొన్ని విషయములగురించి ప్రార్థించాలని తలంచినాను, నేను ఆ విధముగా దేవునికి ప్రార్థించినాను ఆ అమ్మాయి విషయములో నేను ప్రార్థనలో పెట్టినాను నేను నా కనులు మూసికొని దేవుని దర్శనము గురించి ఆయన ప్రార్థనలో ఏమి సెలవిచ్చునో దాని గురించి ఎంతో ఆసక్తిగా చూసినాను నువ్వు మాట్లాడేటప్పుడు ఏ విధముగా చేస్తావో అలాచేసినాను. అప్పుడు నా మనసులో ఆలోచన వచ్చింది . నీవు ప్రేమతో జయించుము ప్రేమించుము అని. అప్పుడు నేను కనులు తెరచి ఆ ప్రకారముగా వ్రాసుకున్నాను. అప్పుడు నేను మరల దేవుని తట్టు చూసినాను ప్రభువు నీవు ఇంకా ఏమైనా బయలుపరచాలని కోరుచున్నావా అని నేను అడినప్పుడు నాకు ఎటువంటి సమాధానము లభించలేదు. నాకు ఒక ఆలోచన నా మనసులో వచ్చింది అని నా దృష్టికి వచ్చినది.

ఈ విషయము నాయొక్క దృష్టికి వచ్చినది నేను దేవుని తట్టు చూసినాను అపుడు నేను అనుకున్నాను ఇదియే సరియైన మార్గమని ఈయొక్కతలంపు నాకు రాలేదు దేవుడు ఈ తలంపును నాకు ఇచ్చాడని భావించినాను (ఆ అమ్మాయి విషయంలో నేను ఎటువంటి నిర్ణయము తీసుకోవాలి అది ప్రేమతో శాంతి సమాధానముతో సహవాసము ఆమెతో వ్యవహరించాలని. ఆమె పట్ల ఎటువంటి నిర్ణయము తీసుకోవాలి. అని ఆలోచిస్తున్నాను.

దేవుని నాకిచ్చిన సమాధానము సరియైనది అని నేను అనుకున్నాను. ఆమెతో గొడవ, లేదా వైరముతో ఖండించడం సరియైన మార్గము కాదని ఆమెకు ప్రేమతో ఆప్యాయతతో వ్యవహరించడం సరియైన పద్ధతి అనుకున్నాను. ప్రేమతో ఆమెతో మాట్లాడినాను. మా కుటుంబము యొక్క ప్రేమ, ఆప్యాయత, దేవుని యొక్క ప్రేమ ఆమెకు తెలిసేలా చేసాము. ఆమె గురించిన చెడు అభిప్రాయము తొలిగిపోయెను. ఆమె మా కుటుంబంతో ఒక సంవత్సరము పాటు ఉండెను. మా కుటుంబ సభ్యురాలిగా మాతో ఉంది మాకు విరోధము అని తలంచిన మేము ఆమెలో మార్పును గమనించాం.

దేవుడు నాకు సెలవిచ్చిన ప్రకారము నేను వ్రాసుకొన్నాను. ఆ విధముగా వాక్యము ద్వారా మార్పును గమనించాను ఇది అంతయు దేవుని యొక్క కృప, ఆయన యొక్క ఆశ్చర్యకార్యము నేను వ్రాసుకొన్న విధముగా ప్రయోగాలు చేయుట ఆరంభించాను. ప్రతి దినము దేవుని సన్నిధిలో ప్రార్థించుచుంటిని. దినదినము ఆయన వాక్యము ధ్యానించు చున్నాను. ఆయన జ్ఞానము గల వాక్యము ఎంతో చదువుచున్నాను. రోజు, రోజు నేను దేవుని సన్నిధికి దగ్గరగా, నడుచుకొంటిని నన్ను దుఃఖపరిచేవి కాక, ఆయన గురించి లోతుగా తెలుసుకొనుటకు ఎంతో తోడ్పడింది ఇది అంతయూ దేవుని యొక్క కృప అని ఆశ్చర్యమని తలంచుచున్నాను.

మొదటి రెండు వారాలు నేను వ్రాసుకొనిన వాక్యమును నా భార్యతో చర్చించుకున్నాను. మరియు నా యొక్క ఆత్మీయు మిత్రులతో పెద్దలతో నేను వ్రాసుకొని దానిని చర్చించాను . వారితో పంచుకున్నాను నేను వ్రాసికొన్నది దేవుడు నాకు అనుగ్రహించిన వాక్యము అని వారందరూ ఆ విధముగా విశ్వసించారు. దేవుడు నాకు బయలుపరిచిన వాక్యము వారిలో చర్చించుట ఎంతో అవసరము అని నేను అనుకున్నాను. దేవుడు మన అనుగ్రహించిన వాక్యము ఏ విధముగా నాతో చెప్పియున్నాడో, ఆయన యొక్క స్వరము వింటినో ఆ విధముగా వారితో చర్చించాను. మనకు తెలసిన విషయములు కనీసము ఇద్దరు ఆత్మీయులతో పంచుకోవాలని నిర్ణయించుకున్నాను . వారు పాష్టర్ దేవుని సేవకులు అని నిమిత్తము లేదు దేవుని వాక్యము తెలిసియుండుట చాలు అని అనుకున్నాను

దేవుని యొక్క వాక్యము ఇతరులతో పంచుకోవడం ద్వారా, తెలిసిన వారితో చర్చించడం ద్వారా మనలో మనకు అనుభవము వస్తుంది. దేవునిలో ఎంతో అభివృద్ధి చెందుతాము. దేవుడు నీకు అనుగ్రహించిన వాక్యము, నీకు బయలుపరిచిన ఇతర అనువజ్ఞులతో చర్చించడము ద్వారా మనము ఎంతో అభివృద్ధి చెందుతాము.

ఈ విధంగా చర్చించడము ద్వారా దేవునిలో అభివృద్ధి చెందాను. మొదట కొన్ని రోజులు ఇలా చేయడం ద్వారా నాలో ఆత్మవిశ్వాసము వచ్చినది. నా యొక్క ఆధ్యాత్మిక జీవితంలో అంచెలంచెలుగా దేవునిలో అభివృద్ధి చెందాను. ఎన్నో మైలురాళ్లను అధిగమించావు. నిజంగా ఇది ఎంతో ఆశ్చర్యకరమైన విషయము నమ్మశక్యము కానిది. ఎన్నో సంవత్సరాలు పరిశోధించాను నాకు తగిన విధంగా ప్రతిఫలము లభించినది. దేవుని యొక్క వాక్యము నా హృదయంలో నింపుకున్నాను. ఆయన స్వరము నేను విన్నాను ఆ విధముగా నడుచుకున్నాను. నేను దేవునియందు రక్షణ పొందియున్నాను ఈ విధంగా జీవితంలో కష్టాలను, ఎన్నో మైలురాళ్లను అదిగమించాను. నా యొక్క క్రైస్తవ జీవితంలో ఎన్నోమార్పులు చూసినాను. కొన్ని సంవత్సరముల పాటు రాతపూర్వకముగా వ్రాసుకొనడం వలన ఎంతో నేర్చుకున్నాను. దేవునిలో అభివృద్ధి చెందినాను. దేవుని యొక్క పరిశుద్ధాత్మ ఏ విధముగా సెలవిచ్చునో నేను ఆ విధముగా చేసియున్నాను.

ప్రవక్తయైన హబక్కూకు అనుభవము :

ప్రవక్తయైన హబక్కూకు దేవునితో నడిచినవాడు. దేవుని యొక్క స్వరము విన్న భక్తుడు అతను ఏ విధముగా నడుచుకున్నాడో తెలుపుచున్నాడు. నేను ఏ విధముగా దేవుని వాక్యము ద్వారా ఆశీర్వాంపబడినాడు, ఆయన వాక్యము చదువుట వలన ఎట్లు ఆశీర్వాదింపబడినాడు మనకు తెలియజేయుచున్నాడు.

రెండో అధ్యాయంలో మొదటి వచనములో, మూడవ వచనము వరకు ఆయన దేవునియొక్క సమాధానము గురించి వేచియున్నాడు. నేను దేవుడికి విధేయుడనై ఉంటాను దేవుడు ఇచ్చిన మాటపై ఆయనకు సేవకుడనై ఉంటాను. ఆయన ఏమాట సెలవిచ్చునో చెవి యొగ్గి ఉంటాను, ఆయన మాట గూర్చి వేచియుంటాను.

ఆయన నా ప్రార్ధనకు జవాబు ఇచ్చే దేవుడు. ఆయన నా ప్రార్ధనకు జవాబు ఇచ్చియున్నాడు. ప్రభువు ఇలా చెప్పుచున్నాడు నీవు నాయొక్క దర్శనములను, చూచుచు వాటిని భద్రపరచుము వాటిని చదివిన వారికి ఉత్తరమిచ్చెదను. నీవు చదివిన దానిని ప్రార్థన చేయువారికి ఉత్తరమిచ్చెదను. వారు నాయొక్క దర్శనములను చూచుదురు. వారికి నేను ఎప్పుడు సహాయపడుదును.

రెండో విషయము ఏమనగా భక్తుడైన హబక్కూకు దేవుని ధ్యానించుచు దేవుని యొక్క మాట కొరకై వేచియున్నాడు. దేవుని సమాధానము కొరకు వేచియున్నాడు. మనలో ఎంతో మంది ఈ విషయము నమ్ముచున్నారు. మీరు ఆ విధముగా చేయుచున్నారా? భక్తుడైన హబక్కూకు మనకు మంచి ఉదాహరణ. ఆయన ఏ విధముగా దేవుని గురించి కనిపెట్టియున్నాడో మనము ఆయన గురించి వేచియుండవలెను. ఏకాంతములో ఆయన మొరపెట్టినచో మనకు ఆయన ప్రత్యుత్తరము ఇచ్చును. నేను ఆయనకు ప్రార్థించుచున్నాను. నేను దేవునితో మాట్లాడినట్లు ఊహించి యున్నాను. ఆయన ఏ విధముగా దర్శనము ఇచ్చునో మనకు తెలియదు మనకు ప్రాముఖ్యమైన విషయము ఏమనగా దేవుని యొక్క పరిశుద్ధాత్మ ఏ విధముగా నడిపించునో మనము ఆ విధముగా చేయుదుము.

## దేవుని యొక్క దర్శనము మన మనసు మీద, ఆలోచనలో ఎంతో గొప్ప ప్రభావము ఉంటుంది.

మొదటిది మన యొక్క నమ్మకము పెంచును మన హృదయము తెరచును. రెండవది. మన మనసు మన నియంత్రణలో ఉంటుంది. ప్రార్థనలో మన మనసు నియంత్రించును. ప్రార్థన మధ్యలో ఆటంకము కలుగుచూ ఎంతో నిరుత్సాహమునకు లోనవుతాము. అటువంటి సమయంలో ఇతర పనిలో మనసును లగ్నము చేయవలెను. ప్రార్థన సమయంలో ఆటంకము కలిగినపుడు ఇటువంటి పనులు చేయుట ఎంతో మేలు.

ఏమనగా భక్తుడైన హబక్కూకు దేవుని తట్టు చూచియున్నాడు. ప్రభువు ప్రార్థనలో ఏమి సెలవిచ్చునో దాని గురించి ఆయన ఎదురుచూచుచున్నాడు. దేవుడు మనకు ఏ విధముగా ప్రేరేపించునో మన మనసు, ఆలోచనలు, ఆ విధముగా చేయును ఆ విధముగా ఆచరణలో పెట్టుదుము దేవుడు దేవుని పరిశుద్దాత్మ చేత బయలుపరచుచు నేను ఆ విధముగా చేసితిని. నాకు దేవుడు ఆలాగున కార్యములు నెరవేర్చినాడు.

1 కొరింథీ 2 : 9, 10; 1 కొరింధీ 6 : 17 దేవుని పరిశుద్ధాత్మ చేత నాతో మాట్లాడినాడు. ఆయన వాక్యములు నా మనసులో లిఖించబడినవి. ఆయన ప్రభావము నాపై ఉండినది. అలా జరిగినపుడు మనము ఆ విధముగా చేయుదుము.

నాలుగవ ఆఖరి విషయము చెప్పినది ఏమనగా హబక్కూకు తాను తెలుసుకున్న విషయము దేవుడు ఆయనకు ప్రేరేపించిన దేవుడిచ్చిన వాక్యమును వ్రాసుకొనుచు, దేవుడు అతనికి బయలుపరిచిన వాక్యమును వ్రాసుకొనియున్నాడు. దేవుని యొక్క వాక్యమను పలకమీద వ్రాసియున్నాడు, ఎవరైన ఆ వాక్యము చదివి ఆ విధముగా నడచుకోవాలని ఆయన యొక్క

ఉద్దేశ్యము. ఆఖరి అధ్యాయము అన్నిటికంటే ఎంతో ప్రాముఖ్యమైనది. నేను కూడా నా అనుదిన జీవితంలో ఆ విధముగా నడుచుకొంటిని. దేవుడు నాకు బయలుపరచిన వాక్యమును వ్రాసుకొనుచు ఆ విధముగా స్మరించి యున్నాను. వ్రాసుకొనుట వలన ఎన్నో లాభాలు ఉన్నవి. ఆ విధముగా చేయుట వలని మనసు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంచుతుంది. దినదినము ఆయనలో అబివృద్ధి చెందుతాము.

ఈ విధంగా దేవుడు నన్ను ఎంతగానో ఆశీర్వదించియున్నాడు. నేను ప్రొద్దున లేచి ఆయన స్మరించియున్నాను. ఈ విధానము నన్ను ఎంతగానో ఆనందపరచినది. బైబిల్‌లో చెప్పబడిన విధంగా ఎంతో అనుభవముతో వాక్యము తేటపడినది. బైబిల్ చెప్పిన విధంగా భక్తుడైన హబక్కూకు ఏ విధంగా చేసినాడో ఆయన యొక్క ప్రార్థించిన విధానము మరియు యోహాను భక్తుడు కూడ అదే విధానము అనుసరించి యున్నాడు. ప్రకటన అధ్యాయము ప్రకటన 1 : 10, 11, లో చెప్పిన విధముగా యోహాను ఆ విధముగా దేవునితో అనుబంధము ఏర్పరచుకొనియున్నారు.

1. వారిరువురును ఆయనలో దృఢ సంకల్పము కలిగియున్నారు.
2. పట్టుదలతో ఆయనను స్తుతించినారు, ఘనపరిచినారు.
3. ఆయన దర్శనములను చూచియున్నారు.
4. దేవుడు బయలుపరిచిన వాక్యమును వ్రాసుకొని యున్నారు.

## సహాయకర సూచనలు

జర్నలింగ్ ప్రారంభించడానికి ఇవి మీకు సహాయకరంగా ఉంటాయి. దేవుడీవిధముగా అనేక సందర్భాల్లో మనతో మాట్లాడుతున్నాడు. అయితే దేవుని స్వరానికి, మన స్వంత ఆలోచనలకు గల వ్యత్యాసాన్ని మనము తెలిసికోవడము లేదు. దీన్నిబట్టి విశ్వాససహితముగా ముందుకడుగు వేయలేకపోతున్నాము. దేవుడు మనతో మాట్లాడాన్ని స్పష్టంగా గుర్తించడము నేర్చుకుంటే, ఆత్మయందు మరింత విశ్వాసంతో నడచుకోగలము. దేవుని ఆలోచనలను దినచర్యల పుస్తకము ద్వారా పరిశీలించుకోగలము.

దేవునితో సహవాసము కలిగియుండేటప్పుడు, దినచర్యల పుస్తకాన్ని అవలంబించడము వలన మనలో కలిగిన తలంపులు యేసు వలన కలిగినవని గుర్తించగలము. అనుమానాలను, హేతువాద దృష్టిని ప్రక్కన బెట్టి, వాటిని వ్రాసుకొని, తరువాత వాటిని పరీక్షించవచ్చును. ఒక సంగతిని వ్రాసికొనేముందు, మొదట దేవుని ఆ విషయమై ప్రశ్నించి, దానికి ప్రతిగా నాకు ఆలోచన కలిగినపుడు, అది నా నుండి కలిగిందా లేదా దేవుని వలన కలిగిందా అని వివేచిస్తాను. అనుమానముతో ఈ పని చేయడము వలన దేవుని ఆలోచనల ప్రవాహము ఆగిపోతుంది.

నీవు పొందే రేమా ప్రవాహాన్ని వ్రాసుకొని, వాటిని నీ హృదయములో నింపుకో. దేవుని మాటలను నీవు పొందినపుడు అవి జరుగక ముందే నీవు చూడగలుగుతున్నావు గనుక వాటిని వ్రాసుకొన్నప్పుడు, అవి మాటి మాటికి నీ దేవుని మాటలను జ్ఞాపకము చేస్తుంది. దినచర్యల పుస్తకాన్ని వ్రాయడము ప్రారంభించిన 10 సంవత్సరములు తరువాత క్రీస్తుతో నాకు కలిగిన లోతైన సహవాసాన్ని మాటల్లో చెప్పలేను. నా ఆత్మీయ ఎదుగుదలకు ఇది గొప్ప సహకారిగా ఉంది. ఆలోచన కలిగేటపుడు వాటిని యథాతథంగా వ్రాసుకొని వాటిని తరువాత వీలువెంట పరిశీలించవచ్చు.

## కాలసమయాలను గూర్చి అడుగవద్దు

నీ జర్నల్‌ను వ్రాసుకున్నప్పుడు అవి ఎప్పుడు నెరవేర్చబడతాయని దేవుని విచారించవద్దు. ఎందుకంటే కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకుని యున్నాడు. యాంత్రికంగా వ్రాసేవారు సాతాను ప్రేరణతో వ్రాస్తే, దినచర్యలను వ్రాసేవారు ఆత్మను బట్టి వ్రాస్తున్నారు. వారిలో ఒకతను తాను క్రైస్తవుడు కాకముందు తన చేతిని యాంత్రికముగా ఏదో ఒక శక్తి నడిపించేదని చెప్పాడు.

మరోవైపు దేవుడు తన దాసులకు తెలియజేయకుండా ఏ కార్యాన్ని చేయడు అని ఆమోసు 3 ః 7 లో స్పష్టం చేయబడింది. అయితే దినచర్యలను వ్రాసేవారిని దేవుడు హృదయ ప్రేరణద్వారా వ్రాయిస్తున్నాడు. దినచర్యలు వ్రాసే వారి హృదయము, మనస్సు యాంత్రికముగా వ్రాసేవారికి హస్తము మాత్రమే ప్రాముఖ్యత వహిస్తుంది. అనేకులు దినచర్యల వ్రాత లేఖనాలకు మరికొంత కలుపడమేనని అభ్యంతర పెడతారు. ఇది నిజాయితీతో కూడిన అభ్యంతరమే. ఎందుకంటే లేఖనాలకు మరేదీ కలుపడము, తీసివేయడము నిషేదించబడింది. ఈ రెండింటికి గల తేడా, దేవుడు మనతో నేడు మాట్లాడే మాటలు, సంఘటనలు, వ్రాయబడిన లేఖనల్లో ఉదహరించబడ్డాయా అని పోల్చిచూడాలి. ముఖ్యంగా ఆయన మాటలయందు విశ్వాసముంచాలి. అందరూ ప్రవచించగలరు అని 1 కొరింథీ 14 ః 31 లో వ్రాయబడంది.

జర్నలింగ్ అనేది ఒక గొప్ప అభ్యాసం. సాధారణంగా వర్తించే ప్రవచనాలను బైబిల్లో మనంచూడగలము. ఈ ప్రవచనాలను ఆనాటికి మాత్రమే గాక భవిష్యత్తుకు కూడ వర్తించే ప్రవచనాలు. ఇవి కాలపరిమితిలేని, ప్రతి తరానికి సంబంధించిన ప్రవచనాలు. అనేక సందర్భాలలో దేవుని ఆత్మను బట్టి యేసు యొక్క స్వభావాన్ని మనం స్వీకరించుటవలన మన జీవితాలను మలచుకోవడానికి ఇదెంత గొప్ప అవకాశం!

ఓరల్ రాబర్ట్స్ అనే ప్రముఖ అమెరికన్ సువార్తికుడు దేవుని స్వరాన్ని వినడానికి మనమెంతో అపేక్ష కనుపరచవలసిన వారమై యున్నాం అని తెలియజేశాడు. మనము దేవుని స్వరము ప్రత్యక్షముగా వినుటయే కాక కలల ద్వారా కూడ ఆయన స్వరమును వినవచ్చునని ప్రకటించుచున్నాడు. "ఆత్మీయమైన ఆలోచనానుభవము" అను అధ్యాయములో ఈ విషయమును గూర్చి వ్యవహరించెదము. దయచేసి దేవుడు కలల ద్వార మనతో సహవాసము చేయుచున్నాడని దాని నిమిత్తము ఆశ కలిగియుండుడి లేఖనము నందలి యాభై కలలు ఉన్నవి.మరియు ప్రతి కలద్వార దేవుడు మాట్లాడుచున్నాడు. కలలకు మన ప్రత్యుత్తరము దానియేలు చేసిన దాని వలె ఉండవలెను.

మన హృదయములో ఆయన స్వరము ప్రవహించడానికి కొంత సమయం అభ్యాసం అవసరం. అయితే అనేక సార్లు మనలో ఎక్కువ మందికి దేవుని స్వరము ఆకస్మికతలంపులవలె,దర్శనములవలె స్పర్శ లేక అనుభవములవలె వచ్చునని మనం గ్రహించాలి. మనము ఆత్మ యొక్క స్వరాన్ని గుర్తించినప్పుడు మనలను ప్రోత్సహించినది దేవుని స్వరమేనని మనము గుర్తించాలి. అంచువలన నేను దేవుని స్వరమును వినవలెననికోరిన యెడల అట్టి సిద్ధపాటును కలిగియుండాలి. ఇవి మనకు ధర్మశాస్త్రసంబంధమైన విధులను, ఆచారాలను బట్టి కాక అద్వితీయ దేవుని కృపను బట్టి మనం అనుగ్రహింపబడతాయి.

ఋజువు పరచబడిన కొన్ని సాక్ష్యాలు

మనము దేవుని స్వరాన్ని వివేచించడానికి కొన్ని పుస్తకాలను చదవడం అవసరం. నేను నా దృష్టిని యేసుపై నిలిపి ఆయన సన్నిధిలో నెమ్మదిగా నుండి నా హృదయమందలి విషయములను ఆయనతో పంచుకొనినప్పుడు, ఈ రెండు విధముల సంభాషణ పద్ధతి ప్రారంభమగును.దేవుని సింహాసనము నుండి ఇట్టి తలంపులు ప్రవహిం చుచుండగా మనకు మూడు సంగతులు స్పష్టమవుతాయి.

1. దేవుని స్వరము స్వతస్సిద్ధంగా వస్తుంది.
2. మనోనేత్రాలు దృశ్యాలను చూడడానికి దేవునిచే ఉపయోగించబడతాయి.
3. వీటిని వ్రాసుకోవడం ఎంతో ప్రాముఖ్యం.

ఇందుకు ప్రయోజనకరంగా డగ్లస్ వీడ్ వ్రాసిన **Hear His Voice** అనే పుస్తకం మీరు చదివి అందులోని సంగతులు గ్రహించాలని కోరుతున్నాను. అందులో నా మనస్సు కూర్చున్న ఒక అమ్మాయిని చూస్తోంది నా తలంపులను నేను పదిలపరచుకున్నాను దేవుని తలంపులు నావద్దకు వచ్చాయి అని కొన్ని మాటలు వ్రాయబడ్డాయి.

కరిస్మా అనే ఆర్టికల్‌లో లారీ టామ్జాక్ అక్టోబర్ 1981 లో తన ఆలోచనలను ఇలా వ్యక్తపరచింది. 1) దృశ్యాలు దేవుడు తన ప్రజలకు దర్శనాలను స్వప్నాలను ఎలా కనుపరచాడు. 2) లేఖనాలు దేవుడు లేఖనాలను ఎలా వారికి అప్పగించాడు. 3) తన మాటలను వారికి ఎలా ఆదరణకరంగా అందించాడో తెలియజేసింది. నీవు పవిత్రమైన దేవుని మాటలను స్వీకరించగోరుచున్న యెడల నీవు కదలక నిలకడగా ఉండాలని గ్రహించడం ముఖ్యము. నీవు కదలక యుండినట్లయినచో దేవుని మాటలు కాక కేవలము నీ స్వంత తలంపులనే స్వీకరిస్తావు.

జాన్ పాట్రిక్ గ్రేస్ అను హియరింగ్‌హిస్ వాయిస్ అనే పుస్తకంలో డీప్ ఇంప్రెషన్స్‌ను గురించి విపులంగా వివరించాడు. డా॥ రాబర్ట్స్ అనేక దర్శనాలను ప్రభువునుండి పొందాడు. ఆ ప్రకారమే ఫ్రాన్సిస్ మెక్‌నట్ దేవుని నడిపింపు అంతర్ జ్ఞానంగా మనకు ఒక భావంగా వినిపిస్తుంది అని తెలియజేశాడు. నేను ప్రభువు స్వరాన్ని విన్నాను. ప్రభువు నాతో మాట్లాడాడు అని చెబుతూ దేవుడు తన ఆత్మ ద్వారా నాటో మాట్లాడుతున్నప్పుడు అది ఒక భావచిత్రంగా నాలో రూపుదిద్దుకుంటుంది. ప్రభువు నాతో మాట్లాడాడు అని చెప్పగలుగుతున్నాడు. గ్లెన్ క్లార్క్ ప్రకారం యేసు తన ఊహాశక్తిని వినియోగించాడు. ఆయన తన పుస్తకం సోల్స్ సిన్సియర్ డిసైర్ లో నీవు యేసు వైపు కేంద్రీకరించిన యెడల నీవు అపవిత్రమైన ప్రవాహమును పొందుతావు. నీవు నీ కన్నులను యేసుపై నిలిపితే యేసు ద్వారానే నీకు తలంపుల ప్రవాహము నీ హృదయ ంలో ప్రవహిస్తుంది అని తెలియజేశాడు.

ఈ మాటల ద్వారా మీరు కూడా ఆత్మ ప్రవాహాన్ని పొందాలని నేను మిమ్ములను కోరుతున్నాను. నీలో ఉన్న బలమైన కోరిక యందు నీవు నిలిచియున్న యెడల ఈ కోరిక మూలముగానే నీకు తలంపుల ప్రవాహము వచ్చును.నీకు పవిత్రమైన ప్రవాహము కావలిసినచో

మొట్టమొదటగా నీవు కదలక నిలకడగా ఉండవలెను.రెండవదిగా నా కన్నులను యేసుపైన నింపవలెను.నేను మరల చెప్పు చున్నాను.నెమ్మదిగా నీ రాజును ఆరాధిస్తూ, అటు తరువాత ఇట్టి నెమ్మదిని స్వీకరించకలవు.ఈ విధముగాచేసివచో బహు సులభము. ఇందులోని నాలుగు అంశాలను మరల మీకు జ్ఞాపకం చేస్తాను. నిన్ను నీవు ప్రశాంతపరచుకోవడం; దర్శనాన్ని చూచి జర్నలింగ్ వ్రాసుకోవడం; వాటిని రెండువారాల కొకసారి ప్రయత్నించడం; వాటిని ఒక ప్రయోగంలా పరిశీలించడం; ఇలా మూడు నెలల పాటు ప్రయత్నించి విశ్వాసంతో దేవుని సన్నిధికి వస్తే దేవుడు నీకు సహాయం చేస్తాడు. సర్వశక్తుడైన దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా నీతో సంభాషిస్తాడు.

ఆయన నీకు ఒక మంచి స్నేహితుడుగా ఉండే అవకాశాన్ని ఆయనకు ఇస్తావా?

# 6

# దేవుని చేరడానికి లేఖన సాదృశ్యాలు

**ప్రభువుతో నేను సంభాషించడానికి నా మనస్సును ప్రశాంతపరచుకొని ఆయన అనుగ్రహించే స్వతస్సిద్ధ, దర్శనాలను, స్వప్నాలను, భావాలను నా జర్నల్‌లో వ్రాసుకోవాలని నేను వాక్యప్రకారము గ్రహించాను. అన్ని సమయాలలోను మనం పొందే దర్శనాలను, స్వప్నాలను, భావాలను లేక మనము వినే అయన స్వరము దేవుని వలన కలిగినవి కాకపోవచ్చు. ఈ ప్రమాదముంది కనుకనే మనమెల్లప్పుడు జాగ్రత్త కలిగి మనం దర్శనాలను, స్వప్నాలను, భావాలను లేక ఆయన స్వరం వినడం వంటివి దేవుని కలిగినవా కాదా అని లేఖనాల వెలుగులో పరీక్షించుకొనాలి.**


గుడారము అనేది లేఖనాల్లో ఒక ప్రముఖ్యమైన అంశం. దాదాపు లేఖనాలన్నిటిలో సుమారు 50 కు పైగా అధ్యాయాలు ఈ అంశాన్ని గూర్చి చర్చిస్తున్నాయి. వాటి మొత్తము మత్తయి మార్కు పుస్తకాల కంటే ఎక్కువే. కనుక ఈ అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. ఇశ్రాయేలీయులు దేవుని చేరడానికి దేవుడు వారికి అనుగ్రహించిన ప్రణాళిక ఇది. ఇది వారి జీవితాల్లో ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా మనం చూడగలం. ఇది మనకు కూడా ఎంతో ప్రాముఖ్యమైనది. ఎందుకంటే క్రొత్త నిబంధనకు ఇది ఒక మాదిరి, పరలోకసంబంధమైన వస్తువులకు ఛాయాసంబంధమైనది. దీనిని గూర్చి హెబ్రీ 8 : 5 లో చూడగలము. దేవుని సన్నిధిలోనికి ప్రవేశించడానికి మనం ఎలా సిద్ధపడాలో ఈ గుడారమును గూర్చిన అంశము మనకు తెలియజేస్తుంది. దీనిని అధ్యయనము చేయడం ద్వారా నా దృక్పథంలో ఎంతో మార్పు కలిగింది.

గుడారములో ఉన్న మూడు వస్తువులు మానవ స్వభావంలో మూడు అంశాలకు నిదర్శనాలు. ఆవరణము మానవ శరీరానికి సూచనగా ఉన్నది. అలాగే పరిశుద్ధ స్థలము మన జీవానికి, అతి పరిశుద్ధ స్థలము మానవ ఆత్మకు సూచనగా ఉన్నవి. ఈ గుడారములో వస్తుసంబంధమైనవి ఆరు ఉన్నవి. ఇవి దేవుని చేరడానికి మనకు ఉపయుక్తముగా ఉన్నవి.

**ఆవరణము**

ఆవరణము అనేది విశాల ప్రాంగణముతో కూడిన స్థలము. ఇది గుడారము చుట్టుకొని ఉంటుంది. సూర్యచంద్రుల కాంతి నేరుగా ఇక్కడ ప్రసరిస్తుంది. ఈ ఆవరణము మానవ దేహానికి నిదర్శనము, దీని ద్వారానే దేవుని జ్ఞానాన్ని పొందే పంచేంద్రియాలు పనిచేస్తాయి.

ఆవరణములో రెండు వస్తువులు ఉంటాయి. అవి : ఇత్తడి బలిపీఠము మరియు గంగాళము. ఇత్తడి బలిపీఠము ద్వారమునకు నేరుగా ఉంటుంది. మనుష్యుల పాపపరిహారార్థం చెల్లించే గొఱ్ఱెపిల్లల బలులు దీనిపై అర్పించేవారు. దేవుని సన్నిధికి వెళ్ళేముందు మనం ఇత్తడి బలిపీఠం వద్ద నిలబడి బలి చెల్లించాలి.




ఇత్తడి బలిపీఠం

ఇత్తడి బలిపీఠము సిలువకు నిదర్శనము. ఇది యేసుక్రీస్తుతో మన అనుదిన జీవితాన్ని కొనసాగించడానికి నిదర్శనముగా ఉంది. రోమా 12 : 1, 2 వచనాలలో 'పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి' అని వ్రాయబడింది. యేసు ఎలాగైతే ఆయన శరీరాన్ని మన కొరకు అర్పించాడో, అలాగే మనము కూడా మన శరీరాలను సజీవయాగముగా అర్పించాలని కోరుతున్నాడు. అందుకే పౌలు, నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను" అంటున్నాడు (గలతీ 2 : 20).

ఆవరణములో రెండవ ఉపకరణము గంగాళము. ఇది ఒక గుండ్రని పాత్ర. ఇది గొఱ్ఱెలను బలి ఇచ్చిన తరువాత యాజకులు తమ్మును తాము శుద్ధి చేసుకుంటారు. ఇందులో వారు తమ చేతులను, కాళ్ళను కడుగుకోడానికి రెండు స్థాయిలు ఉంటాయి. దీనిని మహిళలు వాడుకునే అద్దం వలె నునుపు చేయబడిన ఇత్తడితో చేస్తారు.

గంగాళము దేవుని వాక్యానికి సూచనగా ఉన్నది. ఎఫెసీలో పౌలు దేవుని వాక్యాన్ని నీటితో పోల్చాడు. మన జీవితాలను శుద్ధి చేసే ప్రభావం లోగోస్‌కు ఉంది. మనలో ఉన్న లోపాలను దేవుని వాక్యముతో సరిచేసికొని మనం పరిశుద్ధులముగా నిందారహితులముగా దేవుని ఆజ్ఞలను అనుసరించి ముందుకు కొనసాగగలం. ఆ విధంగా మనం అనుదినము దేవుని వాక్యమనే నీటి చేత మనలను శుద్ధి చేసుకున్నట్లయితే మనం కూడా మన యజమాని వలె పరిపూర్ణులం కాగలం.



గంగాళము

౧౮

యాకోబు దేవుని వాక్యాన్ని ఒక అద్దము వంటిది అని చెబుతున్నాడు. దేవుని వాక్యాన్ని విని ఆ మాటలకు లోబడని వాడు అద్దములో తన ముఖాన్ని చూచుకుని ఆవలికి వెళ్ళి తన ముఖాన్ని మరచి పోయేవానిలా ఉంటాడు అని తెలియజేశాడు. అందును బట్టే ఇది దేవుని వాక్యము అని ఇక్కడ సూచించబడింది. అందులో మన లోపాలు కనిపించినట్లయితే వెంటనే మనం వాటిని సరిదిద్దుకోగలం. అద్దంలో ముఖాన్ని ఎలా సరిచేసుకుంటామో అలాగే దేవుని వాక్యాన్ని కూడా అలా మనం వాడుకున్నట్లయితే మన జీవితాలు ప్రభావవంతంగా ఉంటాయి.

## పరిశుద్ధ స్థలము


ఆవరణములోపలే గుడారము కట్టబడింది. ఇది పరిశుద్ధ స్థలము అతి పరిశుద్ధ స్థలము అని రెండుగా విభజింపబడి ఉంటుంది. ఇందులో పరిశుద్ధ స్థలము మానవ జీవమునకు (soul) నిదర్శనము. ఇందులోనికి ప్రకృతి కాంతులు ప్రసరించబడవు.

పరిశుద్ధ స్థలములో మూడు ఉపకరణాలు ఉంటాయి. అవి : సుముఖపు రొట్టెల బల్ల, ఆరు కొమ్మలు గల దీపస్తంభము, మరియు ధూపవేదిక. పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించగానే కుడివైపున సుముఖపు రొట్టెల బల్ల అమర్చబడి ఉంటుంది. దీని ఎత్తు రెండున్నర అడుగులు. ఇది బంగారముతో పొదగబడి ఉంటుంది. దీనిపై పన్నెండు చిన్న పులియని రొట్టెలు, బంగారు ఉపకరణాలు అమర్చబడి ఉంటాయి. అవి ఒక వారం పాటు అక్కడ ఉంచిన తరువాత వాటిని అహరోను అతని కుమారులు భుజిస్తారు.

రొట్టెలు చేయడానికి పిండి బాగుగా నలుగగొట్టబడినట్లుగా మన చిత్తం కూడా అలాగే దేవుని చేతిలో నలుగగొట్టబడాలి. యాజకుల వలె కలిసి భుజించుట క్రీస్తు శరీరములో మనము కలిగియున్న సహవాసమునకు ప్రభురాత్రి భోజనమునకు సూచనగా ఉన్నది. "ఇనుము చేత ఇనుము పదునగును, అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును." (సామెతలు 27 : 17). క్రీస్తు సహవాసంలో మన స్వంత నిర్ణయాలు నలుగగొట్టబడాలి. మనలను మనము ఉపేక్షించుకుని సహోదరులందరం ప్రేమగలిగి జీవించాలి.

మన స్వంత నిర్ణయాలను త్యజించి మన హృదయాలను ప్రభువు అధికారమునకు అప్పగించాలని ఆయన కోరుతున్నాడు. మన చిత్తాన్ని ఆయనకు అప్పగించినప్పుడే మనం దేవుని స్వరాన్ని విని ఆయనతో సహవాసం పొందగలం.

అందంగా రూపించబడిన ఏడు కొమ్మల దీపస్తంభము పరిశుద్ధ స్థలములో ఎడమవైపున సుముఖపు రొట్టెల బల్లకు ఎదురుగా అమర్చబడి ఉంటుంది. అది బంగారముతో చేయబడినది. నూనెతో దానిని వెలిగించాలి. పరిశుద్ధ స్థలములో వెలుగునిచ్చేది ఇది ఒక్కటే.



సుముఖపు రొట్టెల బల్ల



దీపస్తంభము

దీపస్తంభము మన మనస్సుకు సాదృశ్యముగా ఉన్నది. మనం దేవుని వాక్యాన్ని ధ్యానించినప్పుడు పరిశుద్ధాత్మ మన మనస్సును వెలిగిస్తాడు. ఈ దీపస్తంభము బంగారముతో చేయబడినది. ఇది ఈ రూపానికి తేబడడానికి ఆ బంగారానికి అనేక ప్రక్రియలు చేసి దాన్ని ఆ రూపమునకు తెస్తారు. అలాగే పరిశుద్ధాత్మ కూడా మన మనస్సులను దేవుని చిత్తానికి అనుగుణంగా తేవడానికి ఆయన తన ఆత్మీయ విధానాలను అనుసరించి మన మనస్సులను మారుస్తాడు.

లూకా తన పుస్తకాన్ని ఎలా వ్రాశాడో తెలియజేస్తున్నాడు. "ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకున్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని." అంటే లూకా యేసును గూర్చిన సంగతులను ఆగ్రత్తగా పరిశీలించి పరిశుద్ధాత్మ అతని మనోనేత్రాలను వెలిగించిన ప్రకారముగా వాటిని క్రమపద్ధతిలో రచించాడు.

నేను కూడా నా ప్రసంగాలను ఇలాగే సిద్ధపరచుకుంటాను. నేను మాట్లాడవలసిన అంశాన్ని గూర్చి ప్రతి లేఖనాన్ని జాగ్రత్తగా పరిశీలించి వాటిని ఒక క్రమపద్ధతిలో అమర్చుకుని పరిశుద్ధాత్మ తన జ్ఞానమును వివేకాన్ని నాలో ఊది ఆయన ఎలా నడిపిస్తే అలా ఆ ప్రసంగాన్ని సిద్ధపరచుకుంటాను.

వాక్యము ద్వారా మన హృదయాలు వెలిగించబడడమనేది దాదాపు ప్రతి క్రైస్తవునికి అనుభవమే. మనము ఒక లేఖనభాగాన్ని చదివేటప్పుడు పరిశుద్ధాత్మ తన ఊపిరిని ఊది దానిని ఎలా వివేచించాలో మనకు తెలియజేస్తాడు. మన మనస్సులను యేసుక్రీస్తుకు మనం సమర్పించినప్పుడు పరిశుద్ధాత్మ నూనెతో మన మనోనేత్రాలను వెలిగిస్తాడు. అప్పుడు మన మనస్సులు హృదయాలు ఏడు కొమ్ముల దీపస్తంభమువలె ఏకముగా పనిచేస్తాయి.

పరిశుద్ధ స్థలములో చివరి ఉపకరణము ధూపవేదిక. ఇది అతి పరిశుద్ధ స్థలము యొక్క ద్వారానికి ఎదురుగా అమర్చబడి ఉంటుంది. దీనికి ఇరువైపుల బంగారముతో తాపడము చేయబడి ఉంటుంది. వేదికపై వేయబడే ధూపము సువాసనను పొగను ఆఘ్రాణించునట్లు రెండుసార్లు వేయబడుతుంది.

మనస్సు, చిత్తం, భావాలు - ఇవి జీవము (soul) లో భాగాలు. సుముఖపు రొట్టెల బల్ల మన చిత్తముపై యేసు యొక్క సంపూర్ణ అధికారానికి నిదర్శనము. దీపస్తంభము మన మనస్సుపై ఆయన అధికారమునకు నిదర్శనము కాగా ధూపవేదిక మన భావాలపై యేసు యొక్క అధికారమునకు నిదర్శనముగా ఉన్నది.

మనము అన్ని విషయాలలో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని పౌలు తెలియజేశాడు. అన్ని పరిస్థితులలో దేవుడు స్తుతినొందదగినవాడు. నిరంతర స్తుతి ద్వారా మన స్తుతియాగము, భావోద్వేగాలు పరిశుద్ధాత్మ నడిపింపులోనికి తేబడతాయి. అయన మాత్రమే వాటిని సమతూకంగా నడిపించగలడు.

ఒఈడో 5

కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి అని కీర్తనకారుడు అంటున్నాడు (కీర్తనలు 100 : 4). ఆరాధన, కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం అనేవి దేవుని సన్నిధిని చేరడానికి ఎంతో ఆవశ్యకమైనవి. ఆరాధన మనలను ఎత్తిపట్టుకుని అతిపరిశుద్ధస్థలములలోనికి నడిపిస్తుంది. ఇక్కడ అతి పరిశుద్ధ స్థలము మానవ ఆత్మను సాదృశ్యముగా ఉన్నది. మన హృదయాలను ప్రశాంతపరచుకొని క్రీస్తును మనలోనికి ఆహ్వానించడానికి స్తుతి ఆరాధన ఒక శ్రేష్ఠమైన మార్గము.

## అతి పరిశుద్ధ స్థలము

ఒక రమ్యమైన తెర పరిశుద్ధ స్థలాన్ని, అతి పరిశుద్ధ స్థలాన్ని వేరుచేస్తుంది. అతి పరిశుద్ధ స్థలంలో నిబంధన మందసము మాత్రమే ఉంటుంది. అతి పరిశుద్ధ స్థలంలోనికి వెలుగు వచ్చే మార్గమే లేదు. మన ఆత్మల వలె అది కూడా చిమ్మచీకటిగా ఉంటుంది. దేవుని ప్రసన్నతతో నింపబడితేనే తప్ప తేజోమయమైన వెలుగు, లోనికి వచ్చే అవకాశమే లేదు.

అతి పరిశుద్ధ స్థలం మన ఆత్మలకు సాదృశ్యముగా ఉన్నది. ఇక్కడి నుండే దేవుడు మనతో ముఖాముఖిగా మాట్లాడతాడు. పాతనిబంధనలో ప్రధాన యాజకుడు మాత్రమే, అదీ సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే ఆ తెరను దాటి అతి పరిశుద్ధ స్థలంలోనికి వెళ్తాడు. యేసు సిలువలో మరణించినప్పుడు తెర పైనుండి క్రిందివరకు నడిమికి చినిగి మనందరం దేవుని సన్నిధిలోనికి ధైర్యముగా ప్రవేశించి సర్వశక్తుడైన దేవునితో సహవాసం కలిగింది.

నిబంధన మందసము తుమ్మ కఱ్ఱతో చేయబడి, దానిపై మేలిమి బంగారముతో తాపడము చేయబడి ఉంటుంది. ఇందులో పది ఆజ్ఞల పలకలు, అహరోను చిగురించిన కఱ్ఱ, మన్నాగల బంగారు పాత్ర ఉంటాయి (హెబ్రీ 9 : 4). మందసముపై భాగమును కృపాసనం అంటారు. దానిమీద బంగారముతో చేయబడిన రెండు కెరూబులు ఎదురెదురుగా అమర్చబడి ఉంటాయి. వాటి రెక్కలు పైకి విప్పారి ఉంటాయి. మోషే అహరోనులు మందసము ఎదుట మోకరించినప్పుడు దేవుడు కృపాసనంపైనున్న కెరూబుల మధ్యనుండి వారితో మాటలాడతాడు. ఈ మందసము దేవుని సన్నిధిని గూర్చి దృశ్యరూపంలో మనకు వివరిస్తుంది.

మందసములో ఉన్న మన్నా దేవుడు మన తన సమృద్ధిలో నుండి సమస్తాన్ని అనుగ్రహించి పోషించడాన్ని గుర్తు చేస్తుంది. అక్కడ నుండి ఆయన పరలోకపు వెలుగు మన హృదయాలలోనికి ప్రవేశించి మన అవసరాలు తీరుస్తూ, శ్రమలనుండి మనలను విడిపించి బలపరుస్తుంది.

అహరోను యొక్క చిగురించిన కఱ్ఱ దేవుని పరలోకపు అధికారానికి సూచన. దేవుని వాక్యము మనకు ఆ అధికారాన్ని ఇస్తుంది. మోషే వలె మనము మన పరలోకపు తండ్రిని ముఖాముఖిగా సంధించినప్పుడు, ఆయన ఆత్మ మన ఆత్మతో మాట్లాడినప్పుడు, మనము పరలోకపు అధికారముతో దేవుని సందేశాన్ని ప్రచురము చేయగలము.

పది ఆజ్ఞలు దేవుని చట్టానికి సూచనగా ఉన్నది. ఆయనను మనం సంధించడానికి కావలసిన పరిశుద్ధతను పొందే ప్రమాణాలు అందులో వివరించబడ్డాయి. మనము దేవుని యొద్దకు పరిపూర్ణ పరిశుద్ధతతో రావాలి. అయితే ఒక సంగతి గుర్తుంచుకోండి. చట్టానికి పైన ఏమి ఉన్నదో చూడండి : కృపాసనం. యేసు మన పాపాలకు క్రయధనం చెల్లించాడు. ఆయన రక్తము ద్వారా మనము కడుగబడి, పరిశుద్ధులముగా తీర్చబడి పరిశుద్ధుని సహవాసాన్ని పొందగలిగాం. ఇప్పుడు ఆయన ద్వారా దేవుని కృపాసనాన్ని ధైర్యంగా చేరగలుగుతున్నాం.

ప్రకటన గ్రంథం అతి పరిశుద్ధ స్థలము యొక్క అనుభవముతో వ్రాయబడింది. యోహాను ఆత్మవశుడై యున్నప్పుడు అతడు పొందిన ఆత్మ ప్రత్యక్షతను అతడు వ్రాశాడు.

ఒఈీడో 6

ప్రభువు మన ఇంద్రియాల ద్వారా తన లేఖనాలను గూర్చి మనతో మాట్లాడతాడని మనం చూశాం. మన మనస్సులను పరిశుద్ధాత్మకు అప్పగిస్తే, ఆయన మన మనస్సులను వెలిగించి మనకు జ్ఞానవివేకాలను ఫఅనుగ్రహిస్తాడు. అంతేగాక మన ఆత్మలలో ఆయన ప్రత్యక్షతను నేరుగా పొందగలం. దేవుడు మనతో ఆత్మ-ఆత్మ సంభాషణను కలిగియుంటాడు. మనం దేవుని వాక్యాన్ని ధ్యానించడంలో సమయం గడిపేకొద్దీ, తన ప్రత్యక్షతను వివేచించే సామర్థ్యాన్ని ఆయన మనకు అనుగ్రహిస్తాడు.

మనము ఆత్మ ద్వారా దేవుని సంధించడం ద్వారా ఆయన మనలను గొప్పగా ఆశీర్వదిస్తున్నాడు. నిజానికి, విశ్వాసులందరికి, ఆయనను గూర్చిన అన్ని విధాల ప్రత్యక్షతలు అందుబాటులో ఉన్నాయి. పరిశుద్ధాత్మ మన హృదయాలతో మాట్లాడినప్పుడు, మనం ఎంత ఆత్మీయంగా ఉన్నామో ఆయన చెప్పాడు గాని, ఆయన ఎంత ప్రేమ, కృప మనపట్ల కలిగియున్నాడో అది మాత్రమే చెబుతాడు.

గుడారపు అనుభవం మన హృదయ స్థితిని చూడగలిగే ఒక విధానము. మన లక్ష్యాలను సాధించడానికి, అనుదిన జీవితంలో మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క సహవాసంలో ఎదగడానికి ఈ అనుభవం సహాయకరంగా ఉంటుంది.

ఈ క్రింది విధానాలలో మీ జర్నలింగ్‌ను కొనసాగించాలని నేను మిమ్మును కోరుతున్నాను. దీనిని ఒక అభ్యాసంగా మీరు ప్రయత్నించాలని కోరుతున్నాను. గుడారములోని ప్రతి ఉపకరణమును గూర్చిన అనుభవాలను నాకు తెలియజేయుమని వేడుకొని ఆయన మాటలను వ్రాసుకోండి.

| | | |
|---|---|---|
| 1. | బలిపీఠం | నేను సజీవయాగముగా జీవిస్తున్నానా? |
| 2. | గంగాళం | దేవుని వాక్యాన్ని నా జీవితానికి అన్వయించుకోవడం ద్వారా కడుగబడ్డానా? |
| 3. | సముఖపు రొట్టె | నా మనస్సు దేవుని విషయమై నలుగగొట్టబడిందా? క్రీస్తు శరీరమందు ఆయన సహవాసములో ఆయన ప్రేమలో నడుస్తున్నానా? |
| 4. | దీపస్థంభము | నేను దేవుని వాక్యాన్ని ధ్యానిస్తున్నప్పుడు దేవుడు నా మనస్సును వెలిగించి తన ప్రత్యక్షతను నాకనుగ్రహిస్తున్నాడు. |
| 5. | ధూపవేదిక | నిరంతర స్తుతి అర్పణలను దేవునికి చెల్లిస్తున్నానా? |
| 6. | మందసము | ఆయన నా హృదయంలో పలికే మాటలను గ్రహించడానికి ఆయన సన్నిధిలో మౌనంగా ఉండడం నేర్చుకున్నానా? |

జర్నలింగ్ చేయడానికి ముందు దేవుని సన్నిధిలో నిన్ను నీవు ప్రశాంతపరచుకొనేలా జాగ్రత్తపడు. అప్పుడు నీ ఆలోచనలు కాక దేవుని ఆలోచనలను పొందగలవు. వాటి మధ్యగల బేధాన్ని నీవు గుర్తించగలవు. నీ ఆలోచనలు ఉపదేశరూపంలో ఉంటాయి. దేవుని ఆలోచనలు ప్రేమతో కూడినవిగా ఉంటాయి. ఈ ఉపకరణాలు ఒక్కొక్కదానిని మీ దృశ్యంలో ఊహించుకుని వాటిని గూర్చి ప్రభువును వేడుకుని, ఆయననుండి వచ్చే ఆలోచనలను వ్రాసుకోండి. అవి దేవునినుండి వచ్చినవేనా అని మీ ఆత్మీయ స్నేహితులు ఒకరిద్దరిని అడిగి తెలుసుకోండి.

## నూతనమైన జీవమార్గము

గుడారపు అనుభవము నా జీవితములో దేవుని స్వరాన్ని వినే గొప్ప సామర్థ్యాన్ని కలుగజేసింది. ఒకవేళ నేను దేవుని స్వరాన్ని వినలేకపోతే అందుకు కారణాలేమిటో వివేచించే పరిజ్ఞానాన్ని అందించింది.

అప్పుడప్పుడు నేను ఎదుర్కొనే వైఫల్యాలను గూర్చి ప్రభువు సన్నిధిలో ఒక్కొక్క ఉపకరణాన్ని ఉపయోగించి నాకు కనుపరచమని వేడుకుంటాను. హెబ్రీ 10 : 19-22 వచనాలను పరిశీలిస్తే దేవుని స్వరాన్ని వినలేకపోడానికి కారణాలు నాకు దేవుడు వాటి ద్వారా బయలుపరుస్తాడు.

అప్పుడు వాటిని సరిచేసికుని దేవుని వాక్యాన్ని నా జీవితానికి అన్వయించుకున్నప్పుడు దేవుడు తన ఆత్మతో ఆత్మ సంభాషణ జరిపే సహవాసాన్ని అనుగ్రహిస్తాడు.

## హెబ్రీ 10 : 19-22

యేసుక్రీస్తు రక్తము ద్వారా మనము దేవుని అతిపరిశుద్ధ స్థలము లోనికి ప్రవేశించే ధైర్యాన్ని పొందుకున్నాం. ఆయన తన శరీరము అనే తెరను చించివేయడం ద్వారా మనలను లోనికి ప్రవేశింపజేసే గొప్ప ప్రధానయాజకుడై యున్నాడు. ఆయన ద్వారానే మనం ప్రోక్షింపబడిన హృదయాలు గలవారముగాను, కల్మషము లేని మనస్సాక్షిగలవారముగాను, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములుగల వారముగాను, సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో ఆయనను సన్నిధానానికి చేరుతున్నాం.

ఇక్కడ గ్రంథకర్త 'తెరద్వారా' మనము అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించగలము అనే మాటను నొక్కి చెబుతున్నాడు. ఈ తెర గుడారమును రెండుగా విభజిస్తుంది. యేసు మనకు నూతన జీవమార్గాన్ని అనుగ్రహించాడు, తద్వారా మనకు తండ్రితో నేరుగా సంబంధం, సహవాసం కలుగుతున్నాయి అని గ్రంథకర్త తెలియజేస్తున్నాడు.

## విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత

ఈ వాక్యభాగంలో చెప్పబడిన విశ్వాస విషయములో సంపూర్ణమైన నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో దేవుని సన్నిధానమునకు చేరుదము అనే మాట మనకు ఉండవలసిన గొప్ప విశ్వాసమును సూచిస్తోంది. ఎందుకంటే విశ్వాసము లేకుండా ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు తన యొద్దకు వచ్చువారికి ఫలము దయచేయుననియు నమ్మవలెను గదా అని హెబ్రీ 1 : 6 లో వ్రాయబడి ఉంది. దేవునితో మాట్లాడాలని నేను కోరుకునే దానికన్న మరియెక్కువగా ఆయన నాతో మాట్లాడాలని, నాకు తన ప్రేమను పంచాలని ఆయన కోరుతున్నాడనే సత్యాన్ని మనం గ్రహించాలి, విశ్వసించాలి.

ఇందుకు పరిష్కారము విశ్వాస విషయములో మనము కట్టబడడమే. పాటలు పాడడం, ఆత్మలో ఆరాధించడం అనేవి మన విశ్వాసాన్ని అభివృద్ధి పరచే కార్యాలు. ఆ విశ్వాసం ద్వారా మనము దేవుని సమీపించగలం. దేవుని కృపాసనం వద్దకు చేరడానికి మనం ఆయనకు స్తుతియాగాలు సమర్పించాలి.

చివరగా, దేవుని మాటలను వినడానికి నా హృదయంలో విశ్వాసాన్ని పెంపొందింపజేసుకోవాలని గ్రహించాను. నా హృదయాన్ని ఆయన సన్నిధిలో ప్రోక్షించాను. ఆ తరువాత ఆయన నాకునుగ్రహించే ఆలోచనలను వ్రాసుకుని విశ్వాసంతో వాటిని స్వీకరించాను. తరువాత వాటిని వివేచించేవాడిని. దేవుడు ఎల్లప్పుడు మనతో మాట్లాడాలని, మనతో సహవాసం చేయాలని, తన ప్రేమను మనకు పంచాలని కోరుతున్నాడు.

## నిష్కల్మషమైన మనస్సాక్షి

ఆ వాక్యభాగంలో మరియొక మాట 'మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును . . . దేవుని సన్నిధికి చేరుదము' అని వ్రాయబడి ఉన్నది. కొన్ని నేను

నా మనస్సును ప్రశాంతపరచుకుని ఉన్నప్పుడు కూడా నా మనస్సులో నేను ఒప్పుకొనని పాపము, అపరాధభావం ఉంటుంది. నా మనస్సు ఒక అంశం నుండి మరొక అంశానికి పరిపరివిధాల చలిస్తూ ఉంటుంది. ఏదైనా ఒక అంశం మీదే నా దృష్టి నిలపాలనుకుంటాను, గాని నా అపరాధభావం నా మనస్సును నిలువనీయదు.

మన మనస్సులో పాపాన్ని ఒప్పుకోకుండా, వాటిని దాచుకుని దేవుని సన్నిధానానికి చేరడం కూడా సాధ్యమే. "ప్రియులారా, మన హృదయము మనయందు దోషారోపణ చేయని యెడల దేవుని యెదుట ధైర్యము గలవారమగుదుము" (1 యోహాను 3 : 21). అయితే మన హృదయము దోషారోపణ చేస్తున్నప్పుడు మనము దేవుని సన్నిధిలోనికి ధైర్యముతో ప్రవేశించలేము. మన పాపాన్ని మనం ఒప్పుకున్నప్పుడు అయన ఆయన నమ్మదగినవాడు గనుక క్రీస్తు రక్తముచేత మన సమస్త పాపాలను కడిగి మనలను నీతిమంతులుగా తీరుస్తాడు.

మన పాపాలను మనం ఒప్పుకుని ఆయనకు విధేయులమైనప్పుడు గొప్ప వాగ్దానాలను మనం పొందగలం. సాతాను వత్తిళ్లను ఎదుర్కోడానికి మనలో శక్తి లేదు. అయితే మనలను పరిశుద్ధపరచిన యేసు మనలో ఉన్నప్పుడు మనలను ఎవరూ జయించలేరు. మనమాయన వద్దకు వచ్చినప్పుడు నన్ను క్షమించు ప్రభువా, ఇకపై అలా చేయను అని చెప్పాలని ఆయన కోరడం లేదు. నీవు బలహీనుడవు, ఆయన బలవంతుడు అనే సత్యాన్ని గ్రహించి, ఆయన కృపను బట్టి నేను ఆయన సన్నిధిలో పరిశుద్ధతలో నడుస్తాను అని చెప్పాలి.

మెల్ టారి అనువ్య క్తి తన 'ద జెంటిల్ బ్రీజ్ ఆఫ్ జీసస్' అను పుస్తకంలో యేసుతో సన్నిహిత సంబంధం కొనసాగాలంటే మన దృష్టిని ప్రభువుపై ఉంచాలి అని తెలియజేశాడు. మనము ఎప్పుడైతే ఆయన వైపు చూస్తామో అప్పుడాయన మన ఆలోచనలను తొలగించి తన ఆలోచనలను మన హృదయాల్లో ప్రవేశపెడతాడు. ఆయన మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునై యున్నాడు. ఆయన మనలో తన చిత్తానుసారముగా పనిచేసే స్వేచ్ఛను మనమాయనకు ఇవ్వాలి. అప్పుడాయన ప్రేమ మనలను ఆయన సన్నిధిలోనికి నడిపించి ఒక మనుష్యుడు తన స్నేహితునితో మాట్లాడినట్లుగా మనతో సంభాషిస్తాడు.

## రేమాకు విధేయులగుట ద్వారా పవిత్రపరచబడుట

తరువాత, వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచుట అనేది అవసరం. "అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరియేదైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను." (ఎఫెసీ 5 : 25, 26). దేవుడు ప్రార్థనలలో మనతో మాట్లాడినప్పుడు మనము ఆ రేమాను అన్వయించుకొనడం ద్వారా మనలను మనము పవిత్రపరచుకోవాలి. దేవుని వాక్యానికి మనం లోబడనట్లయితే దేవుడు కూడా చేయగలిగింది ఏమీ లేదు. దేవుని కృప మన మీద ఉంటుంది గాని దానిలో మనం కొనసాగాలా లేక దానిని విడిచి దూరమైపోవాలా అనేది మన విధేయత, అవిధేయతలపై ఆధారపడి ఉంటుంది.

ఒకసారి నేను జర్నల్‌లో దేవుని మాట కొరకు కనిపెట్టినప్పుడు ఆయన "నిన్న నేను చెప్పిన పని మొదట పూర్తి చేయి" అని అన్నాడు. అప్పుడు నేను నా తప్పు గ్రహించి ఆయన క్షమాపణ కోరుకుని ఆయనకు విధేయుడనయ్యాను. "పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుట శ్రేష్ఠము"

(1 సమూ 15 : 22). మనము దేవుని మాటలను విని ఆ ప్రకారం చేయకుంటే మనము ఎన్ని గంటలు ఆయన సన్నిధిలో ఆయనకు మనపట్ల లక్ష్యముండదు.

## యథార్థమైన హృదయము

చివరగా దేవుడు 22 వచనంలో మరొక భాగానికి నడిపించాడు.''యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము.'' మనము దేవుని యొద్దకు వచ్చినప్పుడు మన హృదయాలు యథార్థముగా ఉండాలి. అందులో ఎలాంటి వేషధారణ, వంచన, అబద్ధములు ఉండకూడదు. దేవుని సన్నిధిలో మనము ఏదీ దాచలేము. అయితే నా విషయంలో ఇలాంటి సమస్య ఏదీ లేదు. ఎందుకంటే నేనెంతో ముక్కుసూటిగా, దాపరికం లేనివాడినిగా ఉంటాను. నా మనస్సులో ఏముంటే అదే మాట్లాడతాను. అయితే ఒకానొక సమయంలో నా హృదయంలోని వంచనను దేవుడు నాకు చూపాడు.

మా సంఘము 60 వేల డాలర్లు కుదువ బకాయిపడిన తరుణంలో సంఘమంతా ప్రార్థనా పూర్వకంగా దేవునికి కానుకలు ఇచ్చి దానిని విడిపించాలని సహాయ సేకరణ చేయాలని సంకల్పించారు. అయితే అందులో నేను చేయగలిగిందేమీ లేదు. ఎందుకంటే నా కుటుంబం కాపరిగా నాకు వచ్చే అతి తక్కువ వేతనంతో నే జీవనాన్ని గడుపుతోంది. మాకు ఏ బ్యాంకు బ్యాలన్సులు లేవు. నా చేతికి ఎప్పుడు డబ్బు వచ్చినా వాటిని వెంటనే ఏదో ఒకదానికి కట్టవలసి ఉంటుంది. ఇక నేనిచ్చేదంటూ ఏమీ ఉండదు గనుక కనీసం ప్రార్థన చేయాలన్న తలంపు కూడా నాకు రాలేదు.

అప్పుడు నాకు డ్యూప్లెక్స్ ఇంటిని అమ్మి సంఘము యొక్క బకాయి చెల్లించాలని నాకు ఒక తలంపు మనస్సులో అకస్మాత్తుగా తట్టింది. అది ఒక పిచ్చి ఆలోచనగా నాకు అనిపించింది. బహుశా అది దేవుని నుండి వచ్చిన ఆలోచన కాకపోవచ్చు. నేను దానిని గురించి కనీసం ప్రార్థన కూడా చేయలేదు. దానిని గూర్చి ఆయన ఆలోచన ఏమిటో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అనేకసార్లు ఈ తలంపు పదే పదే రావడంతో నేను దీని విషయమై ప్రభువు చిత్తమేమిటో తెలుసుకోవాలని జర్నల్ ద్వారా దేవుని అడిగాను. అప్పుడాయన నీ డ్యూప్లెక్స్‌ను అమ్మి, సంఘం యొక్క బకాయిలు తీర్చి, మిగిలిన డబ్బు సంఘ ఖాతాలో జమచేయి అని చెప్పాడు. నాకు కోపంతో చిర్రెత్తుకొచ్చింది. ఈ జర్నలింగ్ మీద నాకు అసలు నమ్మకమే లేదు అంటూ అడ్డం తిరిగాను.

నాకు ఇన్సూరెన్స్‌ల మీద నమ్మకం లేకపోవడంతో నాకున్నదంతా ఖర్చుచేసి ఈ డ్యూప్లెక్స్ కట్టుకున్నాను. దానిమీద ఉన్న అప్పు చాలా తక్కువ. అది నేను నా భార్య ఇంకా యవ్వనప్రాయంలో ఉన్నప్పుడే తీరిపోతుంది. ఒకవేళ నాకేదయినా అయితే అది నాకు నా కుటుంబానికి నెలసరి ఆదాయాన్ని అందిస్తుంది లేక మా వృద్ధాప్యంలో ఉపయోగపడుతుంది. అయితే ఇప్పుడు యేసు నాకున్న సమస్తాన్ని అమ్మి సంఘం యొక్క బకాయిలు చెల్లించమని అంటున్నాడు.

నేను నిరాశకు గురై అనేక దినాలు ప్రభువుతో మాట్లాడలేదు. చివరకు నేను కొంచెం వెనక్కు తగ్గి, ప్రభువా, నేను ఈ డ్యూప్లెక్స్ అమ్మివేయాలని నీవు నిజంగా కోరుతున్నావా? అని అడిగాను. అందుకాయన ఒక కారణాన్ని చెప్పాడు : ''అది నా జీవితంలో ఒక విగ్రహంలా నిలిచింది. నేను ప్రభువుపై ఆధారపడకుండా ఆ డ్యూప్లెక్స్‌నే ఆధారం చేసుకుని జీవిస్తున్నాను. నా నిరీక్షణ జీవముగల దేవుని మీద కాక మానవ నిర్మాణమైన నా డ్యూప్లెక్స్‌పైనే ఉంది.'' లోతుగా ఆలోచిస్తే ఆయన చెప్పింది వాస్తవమే. కాబట్టి ఆయన నా నుండి ఏం కోరుతున్నాడు. ''ఈ డ్యూప్లెక్స్ అమ్మి, సంఘముయొక్క తాకట్టును విడిపించి, మిగిలిన ధనాన్ని సంఘానికి ఇవ్వాలి.''

నేను బాగా ఆలోచించి "సరే ప్రభువా! నీవు చెప్పినట్లే చేస్తాను. అయితే నా కుటుంబానికి ఏం జరిగినా అందుకు నీదే బాధ్యత. ఒకవేళ నేను వృద్ధాప్యంలో ఆకలి చావు చస్తే అది నీ తప్పే అవుతుంది" అన్నాను. అందుకు ఆయన అంగీకరించినట్టున్నాడు.

ఇక ఆ డ్యూప్లెక్స్ అమ్మడానికి ప్రకటన ఇచ్చాను. అందము ముందు నా ఆలోచనను సంఘ పెద్దలతో పంచుకుంటే వారు నాది తెలివిమాలిన ఆలోచన, ఆ యింటిని అమ్మవద్దని నాకు సలహా ఇచ్చారు. అయితే నేను నా జర్నల్ గురించి చెప్పినప్పుడు వారు కూడా దేవుడు నాతో మాట్లాడిన సంగతులను దృఢపరచుకున్నారు.

అప్పటినుండి నా డ్యూప్లెక్స్‌ను కొనుగోలు చేయడానికి ఎవరు వస్తారా అని దాదాపు ఆరు మాసాలపాటు ఎదురు చూశాను. అప్పుడు ప్రభువు ఆ డ్యూప్లెక్స్‌ను అమ్మాలనే ఆలోచన విడిచిపెట్టు అన్నాడు. అయితే ఆ ఇల్లు అమ్ముడుపోయినా పోకపోయినా నాకేం బాధ లేదు. అది ఇక నాది కాదు అన్నాను. అందుకు ప్రభువు "నాకు కావలసింది అదే. నీ హృదయంలో మార్పు. ఇంతకాలం నీవు డ్యూప్లెక్స్‌నే ఆధారం చేసుకుని దానిని నీ హృదయంలో ఒక విగ్రహంలా చూసుకుని జీవించావు. నీవు నాయందు విశ్వాసముంచక ఒక కట్టడాన్ని విశ్వసించావు. అది ఇక నీ హృదయంలో లేదు. నీవు దానిని నాకిచ్చావు. నేను మరలా దానిని నీకిస్తున్నాను. నా డ్యూప్లెక్స్‌ను నీవు సంరక్షించు" అన్నాడు.

అయితే ఈ రేమాను నేను అనుసరించే ముందు నా సంఘ పెద్దలతో సంప్రదించాను. దేవుడు నాతో మాట్లాడాడని వారు అంగీకరించారు. నా విధేయత వృధాగా పోలేదు.

నాకు అబ్రాహాము జ్ఞాపకానికి వచ్చాడు. దేవుడు అతనిని తన కుమారుడైన ఇస్సాకును బలి ఇమ్మని కోరినప్పుడు అతడు వెనుకాడక తన కుమారుని దేవుని అర్పించడానికి సిద్ధపడ్డాడు. ఎందుకంటే దేవుడే చూచుకుంటాడని భారమంతా ఆయనపై మోపాడు. దేవుడు అతని హృదయాన్ని గుర్తించి ఇస్సాకును మరల అబ్రాహామునకు అప్పగించాడు. దేవుడు ఒక బాలుని లేక ఒక యింటిని తనకు అర్పించమని కోరడం లేదు. ఆయన మన హృదయాలను పవిత్రపరచగోరుతున్నాడు.

ప్రభువుతో సన్నిహిత సహవాసాన్ని పెంపొందించుకోడానికి ఈ నాలుగు అంశాలు ప్రాముఖ్యమైనవి : యథార్థహృదయము, సంపూర్ణ విశ్వాసము, కల్మషమునుండి ప్రోక్షింపబడిన హృదయము, ఉదకముతో స్నానము చేసిన శరీరము.

## నీ హృదయాన్ని పవిత్రమైనదిగా ఉంచుకోవడం

మన హృదయాలలో స్వతస్సిద్ధ ఆలోచనలు ప్రవేశపెట్టేవాడు దేవుడొక్కడే కాదు. మన విరోధియైన సాతాను కూడా తన ఆలోచనలను మనలో ప్రవేశింపజేస్తాడు. అయితే దేవుడు ఆదరణకరమైన ఆలోచనలు ప్రవేశపెడితే, అపవాది ఆరోపణ పూరితమైన ఆలోచనలను ప్రవేశపెడతాడు.

సాతాను ఆలోచనలు, నిరాశానిస్పృహలు, కోపావేశాలు వంటి దుర్గుణాలతో కూడినవి. వాడు, నీవు పాపివని, పరిశుద్ధ దేవుని సన్నిధిలోనికి ప్రవేశించే యోగ్యత నీకు లేదని, నీవు బలహీనుడవని, నీ పాపాలు క్షమించబడలేదని, నీ పాపాలు క్రీస్తు రక్తము చేత కడుగబడలేనంత ఘోరమైనవనే ఆలోచనలను నీలో పుట్టించి నిన్ను నాశనం చేయాలని చూస్తాడు.

తరువాత వాడు, నీ కుటుంబాన్ని గూర్చి, క్రీస్తునందున్న నీ సహోదరులను, సోదరీలను గూర్చి చెడుగా ఆరోపిస్తాడు. వాళ్ళందరూ వేషదారులని, తమ చెడు హృదయాలను దాచి పైకి మంచివారివలె నటిస్తున్నారని, నిన్ను ఎవరూ ప్రేమించడం లేదని, అందరికంటే నీవే ప్రభువు ఎదుట నిజక్రైస్తవునిగా జీవిస్తున్నావని నిన్ను మాయోపాయం చేత పడద్రోయాలని చూస్తాడు.

చివరగా వాడు, ప్రభువును గూర్చి అబద్ధపు మాటలు వల్లిస్తాడు. దేవుడు ప్రేమామయుడు కాదు ఆయన కఠినుడని, కృపగలవాడు కాడు తీర్పు తీర్చువాడని, ఆయన నీ గురించి ఏమీ చింతించడం లేదని , అలా ఆయన మానవుల శ్రేయస్సు కోరేవాడే అయితే లోకంలో ఇన్ని మోసాలు, ఘోరాలు ఎందుకు జరుగుతున్నాయని నిలదీస్తాడు. తన మాటలు నిజమని చెప్పడానికి లోకంలో జరిగే ఘోరకృత్యాలను నిదర్శనంగా చూపిస్తాడు.

సాతాను ప్రయోగించే ఈ తంత్రాలను గూర్చి అప్రమత్తంగా ఉన్నావా? లేనట్లయితే వాడు నిన్ను అమాంతం మ్రింగివేస్తాడు. అయితే యేసు క్రీస్తు యొక్క అధికారం చేత నీవు శత్రువు మాటలను ఎదిరించి, వాటి స్థానంలో ఆదరణకర్త యొక్క శాంతిని భర్తీ చేసుకో.

**శక్యమైతే** నిరంతరం పాపాన్ని గూర్చి యోచించే నిరీక్షణ లేనివారికి, విమర్శనాత్మక భావాలు గల వ్యక్తులకు దూరంగా ఉండు. కాగా హెబ్రీ 10 : 25 లో "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, . . . ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" అని చెప్పబడినట్లుగా విశ్వాసులతో సాంగత్యం కలిగియుందాం. ప్రభువు నాకు కేడెముగా ఉంటాడు కాబట్టి వాగ్దానం చేసిన నమ్మదగిన దేవుని ఆశ్రయించి, మన నిరీక్షణ విషయమై మనము ఒప్పుకొనిన దానిని నిశ్చలంగా పట్టుకుందాం (హెబ్రీ 10 : 23).

## దేవుడు మాటలాడని సందర్భాలు

మన హృదయాలు యథార్థంగా ఉన్నట్లయితే దేవుడు ఎల్లప్పుడు మనతో మాట్లాడతాడు, మన మనవులను ఆలకిస్తాడు. అయితే అందుకు కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. కనీసం నాలుగు కారణాల వలన దేవుడు మనతో మాట్లాడకపోయే అవకాశం ఉంది.

నేను ఇంతకుముందు చెప్పినట్లుగా మనం అవిధేయులమైతే దేవుడు మనతో మాట్లాడడు. రాజైన సౌలు ప్రవక్తయైన సమూయేలు మాటలను తరచూ పెడచెవిన పెడుతూ వచ్చాడు. చివరకు ఒకరోజు ప్రభువు అతనితో నీ అవిధేయత మూలంగా నీవు నీ కుటుంబం ప్రతిఫలం చెల్లించక తప్పదు. ఇకపై నానుండి నీకు ఏ సమాచారము లభించదు అన్నాడు. మరొకసారి సౌలు దేవుని యొద్ద విచారణ చేయడానికి వచ్చినప్పుడు, ఆయన "స్వప్నములద్వారానైనను, ఊరీము ద్వారానైనను, ప్రవక్తల ద్వారానైనను ఏమియు సెలవియ్యకుండెను. అనేక సందర్భాలలో దేవునికి విధేయులం కావడానికి మనం ఇష్టపడకపోతే దేవుడు మరోసారి మనతో మాట్లాడడానికి ఆసక్తి చూపడు.

### అది నీకు చెందినది కానప్పుడు

దేవుడు సమాధానం చెప్పగోరని ప్రశ్నను నీవు అడిగినట్లయితే దేవుడు నీతో మాట్లాడడు. అలాంటి సందర్భాల్లో ఎన్నిసార్లు మనం వేడుకున్నా మౌనమే అయన సమాధానమవుతుంది. సహజంగా భవిష్యత్తును గూర్చి చెప్పడానికి దేవుడు మనతో మాట్లాడాలని కోరుకోడు. మనకు ఏది అవసరమో అది మాత్రమే తెలుసుకోవాలని దేవుడు కోరుతున్నాడు.

ఈ సందర్భంగా ఒక గొడ్రాలి జీవితంలో సంభవించిన దృష్టాంతాన్ని చూద్దాం. ప్రభువు దూత ఆమెకు ప్రత్యక్షమై ఆమెకు ఒక కుమారుడు జన్మిస్తాడని, అతడు మద్యము పుచ్చుకొనక, అపవిత్రమైనదానిని తినక, తల్లిగర్భములోనే దేవునికి నాజీరు చేయబడతాడని, ఫిలిష్తీయులనుండి ఇశ్రాయేలీయులను రక్షిస్తాడని సెలవిచ్చాడు.

అప్పుడామె తన భర్తయైన మానోహకు ఈ సంగతులన్నిటి గూర్చి చెప్పినప్పుడు, అతడు ఆ దూతను కలుసుకొని ఆ బిడ్డ ఎలాటి వాడవుతాడు, అతడు చేయాల్సిన కార్యాలేమిటో చెప్పమని అడిగాడు. అయితే ఆ దూత వారితో నేను ఆ స్త్రీతో చెప్పినదంతా ఆ స్త్రీ చేయాలి అని చెప్పి ముందు చెప్పిన మాటలనే మరల చెప్పి వెళ్ళిపోయాడు (న్యాయా 13 : 12-14). మానోహ దేవుడు చెప్పగోరని సంగతులను తెలుసుకోవాలనుకుంటున్నాడు. అయితే అతని ఏ ప్రశ్నలకూ జవాబివ్వలేదు.

## దురుద్దేశాలు

మన ప్రార్థనలు దురుద్దేశంతో కూడినవైతే దేవుడు వాటికి జవాబివ్వడు (యాకోబు 4 : 3). మనం పాపం చేసినప్పుడు వాటి ఫలితాలు మనకు ప్రతికూలంగా ఉండకూడదని మనం ఎన్నిసార్లు ప్రార్థన చేస్తుంటాం? ఏవైనా మనకు దుఃఖం కలిగించే సంఘటనలు ఎదురైనప్పుడు వాటి వలన మనం ఆత్మీయంగా ఎదుగుతామనే విషయాన్ని విస్మరించి అవి వెంటనే తొలగిపోవాలని ప్రార్థిస్తుంటాం.

అయితే బైబిల్ ఇలా సెలవిస్తోంది. "శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయమ్దును అతిశయపడుదము (రోమా 5 : 3, 4). అగ్ని చేత మాలిన్యము శుద్ధి చేయబడునట్లు మన మాలిన్యాలు కూడా కాల్చివేయబడి మన హృదయాలలో దైవభక్తిగల స్వభావాన్ని ధరించుకుంటాం. తాత్కాలికమైన సుఖభోగాలను, మన శరీరేచ్ఛలను తృప్తిపరచడానికి కావలసిన వాటిని అనుగ్రహించమని మనం వేడుకుంటాం. అయితే దేవుడు ఆత్మసంబంధమైన శాశ్వతమైన ఆశీర్వాదాలను మనకు అనుగ్రహించగోరుతున్నాడు. అంటే మన ప్రార్థనలు ఇహలోకసంబంధమైనవిగా కాక పరలోకమందున్న దేవుని చిత్తానుసారమైనవిగా ఉండాలి. అప్పుడే మన ప్రార్థనలకు జవాబు లభిస్తుంది.

## ఉపవాసము యొక్క ఆవశ్యకత

ఉపవాసము మన శరీరములోని విషతుల్య పదార్థాలను శుద్ధిచేయడమే కాక, ఆత్మసంబంధమైన మాలిన్యాలను కూడా పవిత్రపరుస్తుంది. ఉపవాసము ద్వారా ఆత్మీయ సహవాసాన్ని మనం పెంపొందించుకోగలం. నా జీవితంలో ఉపవాసం వలననే ఎన్నో ఆత్మీయమెట్లు ప్రగతి పథంలో ముందుకు సాగాయి.

యెషయా గ్రంథం 58వ అధ్యాయం ఉపవాసం ఎందుకు చెయ్యాలో, ఎలాటి ఉద్దేశంతో చేయాలో మొదలగు వివరాలు తెలియజేస్తోంది. 9-11 వచనాలలో మనకు ఈ వాగ్దానాలు అనుగ్రహించబడ్డాయి. "అప్పుడు నీవు పిలువగా ఆయన ఉత్తరమిచ్చును, నీవు మొఱ్ఱపెట్టగా ఆయన - నేనున్నాననును . . . యెహోవా నిన్ను నిత్యము నడిపించును."

సంఘము ప్రారంభించబడినప్పటినుండి ఉపవాసము ప్రార్థనా జీవితంలో ఒకభాగంగా కొనసాగింది. అపొ.కా. గ్రంథములో పేతురు, పౌలు, సంఘమంతా కలిసి ఉపవాసమున్నట్లుగా చెప్పబడింది.

ఉపవాసాలు నానా విధాలుగా ఉన్నాయి. సంపూర్ణ ఉపవాసము, పాక్షిక ఉపవాసము. సంపూర్ణ ఉపవాసంలో ఆహారం నీరు ఏమీ తీసుకొనకూడదు. ఈ ఉపవాసము మూడురోజులకు మించి ఆచరించకూడదు. పాక్షిక ఉపవాసంలో నీరు తప్ప మరేమి తీసుకోకూడదు. ఈ ఉపవాసంలో కొన్నిసార్లు నీటితో పాటు పండ్ల రసాలు, ఆరోగ్య పానీయాలు తీసికొనవచ్చు కాని ఘనపదార్థాలు తీసుకొనకూడదు. ఈ ఉపవాసాలు నలభై రోజులకు మించి ఉండకూడదు. కొన్ని సందర్భాలలో ప్రతిరోజు నిర్దిష్ట సమయాల్లో ఉపవాసం ఉండవచ్చు. మరికొన్ని సందర్భాలలో రోజుకొక సారి మాత్రమే ఆహారం తీసుకొనవచ్చు. లేక దానియేలు వలె కూరగాయలు నీరు మాత్రమే తీసుకొనవచ్చు.

నీవు ప్రభువును వేడుకుంటే ఆయన నీకు తగిన ఉపవాసాన్ని సూచిస్తాడు. ఒకవేళ ఆయన నీకు వారానికి ఒకరోజు ఉపవాసం ఉండమని చెప్పవచ్చు. లేక నలభై రోజులు ఉపవాసం ఉండమని చెప్పవచ్చు. అయితే ఉపవాసం అనేది ఒక ఆజ్ఞగా కాక మన ఆత్మీయ మేలుకొరకై పరిశుద్ధాత్మ అనుగ్రహించు నడిపింపుగా భావించాలి.

ఉపవాసాన్ని ప్రారంభించడానికి ముందు నీవు ఒక మంచి పుస్తకాన్ని చదవాలని కోరుతున్నాను. నా ఉద్దేశంలో ఆర్థర్ వాలిస్ రచించిన గాడ్స్ చోసెన్ ఫాస్ట్ అనే పుస్తకం చాలా ఉపయోగకరమైనది. అయితే మధుమేహం వంటి అనారోగ్యం ఉన్నవారు వైద్యుని పర్యవేక్షణలోనే ఉపవాసం ఉండడం శ్రేయస్కరం అని గమనించాలి.

## నేను ఇంకను వినలేకపోతున్నాను

ఈ పుస్తకంలో చెప్పబడిన ప్రకారం ఎన్ని ప్రయత్నాలు చేసినా దేవునితో ముఖాముఖి సంభాషణ అనుభవాన్ని పొందలేని వారు ఆయన స్వరాన్ని వినడంలో ఉన్న ఆటంకాలను గుర్తించి వాటిని తొలగించుకోవాలి.

ఆ పరిస్థితులకు అనేక కారణాలుండవచ్చు.

మొదట, కొన్నిసార్లు జర్నల్‌లో వ్రాసుకోవడం ఎందుకు? ఆ ప్రశ్న నాదే కదా? నా మనస్సులో ఉంటుంది కదా అని కొందరనుకుంటారు. ప్రారంభంలో నీ మనస్సు పరిపరివిధాల చలిస్తూ ఉంటుంది గనుక అది పుస్తకంలో వ్రాసుకున్నట్లయితే నీవు దానిని చూసినప్పుడెల్లా ఆ ప్రశ్నపై నీ దృష్టి ఉంటుంది.

లేక ఒకవేళ దేవుడు మాట్లాడినా నీవు గుర్తించలేక పోవచ్చు. అలాంటి సమయంలో నీవు నీ హృదయాన్ని ఆయన సన్నిధిలో క్రుమ్మరించాలి. అయితే పరిశుద్ధాత్మ ఆలోచనలు బహు సున్నితమైనవి ఒకవేళ అవి నీ సొంత ఆలోచనలచేత మరుగుచేయబడుతుండవచ్చు.

ఫిన్లాండ్ నుండి పెక్కా అను ఒక విద్యార్థి విశ్వాసాన్ని గురించి మాకు ఇలా వ్రాశాడు : "నేను దేవుని స్వరాన్ని వినడానికి కీలక సూత్రం నా ప్రశ్నను వ్రాసుకోవడమే. మీరు నాకు చూపిన హబక్కూకు 2 : 1, 2 ఉదాహరణ నాకెంతో ఉపయోగపడింది. ప్రతినిత్యం దేవునితో నూతన అనుభవాలను నేను పొందుతున్నాను. నేను దేవునికి విధేయుడనైనప్పుడు ఆయన ఆలోచనలు నాలో ప్రవహిస్తున్నాయి."

నేను అహం వలన కూడా కొన్ని సార్లు మనం దేవుని స్వరాన్ని వినలేకపోవచ్చు. ఎందుకంటే దేవుని ఆలోచనలను మనం స్వీకరించడానికి బదులుగా మనమే మన ఆలోచనలను ప్రవేశపెడుతుంటాం. అది మనకు మనమే ప్రసంగించుకున్నట్లుగా ఉంటుంది. దేవుని ఆలోచనలను స్వీకరించలేం. అయితే మన చిత్తాన్ని దేవునికి అప్పగించినప్పుడు ఆయన తన చిత్తానుసారంగా మనలను నడిపించి తన ఆలోచనలను మనకు బయలుపరుస్తాడు. అప్పుడు మనం క్రీస్తునందు నిలిచియుండగలం.

## స్వరము మరియు అగ్ని

చివరిగా అగ్ని అనే అంశం దేవుని స్వరాన్ని వినడానికి ఒక ఆటంకంగా నిలుస్తోంది. దేవుని స్వరము అగ్నితో వచ్చింది అని ద్వితీయోపదేశకాండం 5వ అధ్యాయంలో చెప్పబడింది. బైబిల్లో అగ్ని శుద్ధి చేయబడడాన్ని సూచిస్తుంది. దేవుని వాక్యము చేత శుద్ధి చేయబడే అవకాశానికి మనము లోబడనందువలన మనము ఆత్మ అనుగ్రహించే స్వాతంత్ర్యాన్ని పొందలేకపోతున్నాము. ఇశ్రాయేలీయులు కొండమీద ఇలాంటి అనుభవాన్నే ఇక్కడ చెప్పబడింది.

సర్వశక్తిగల దేవుడు తన ప్రజలను ఐగుప్తు దాస్యమునుండి విడిపిమ్చాడు. మోషే నాయకత్వంలో వారు సముద్రము మధ్యన ఆరిన నేలను నడిచారు, ఆకాశమునుండి వచ్చిన మన్నాను భుజించారు, రాతినుండి వచ్చిన నీటిని త్రాగారు. దేవుడు వారిని సకల అవసరాలు తీర్చాడు.

వారు సీనాయి పర్వతానికి వచ్చినప్పుడు మోషే వారికి ఒక మంచి వార్తను చెప్పాడు. దేవుడు మనతో మాట్లాడబోతున్నాడు. అందరూ రెండు రోజుల్లో సిద్ధం కండి మీ వస్త్రాలు ఉదుకుకొని, మిమ్ములను మీరు పవిత్రపరచుకోండి అని చెప్పాడు.

ఆ రోజు రానే వచ్చింది. అందరూ కుతూహలంగా చూస్తున్నారు. ఆయన స్వరూపము ఎలా ఉంటుంది? ఆయన స్వరం ఎలా ఉంటుంది? ఆయన మనతో నిజంగా మాట్లాడతాడా? మనతో సహవాసం చేస్తాడా?

అకస్మాత్తుగా భూమి కంపించింది. ఆ పర్వతం అగ్నిచేత కాల్చబడుతోంది. ఒక మేఘము వారిని కమ్ముకుంది. దేవునితో మాట్లాడడానికి మోషే వారిని ముందుకు నడిపిస్తున్నాడు. అయితే వారు భయంతో వెనుకంజ వేశారు. మోషే ఒక్కడే కొండమీదికి వెళ్ళాడు.

మరల క్రిందికి వచ్చిన మోషేను చూచి వారు మేము ఆ స్వరాన్ని విని భయాక్రాంతులమయ్యాం. అగ్నిమధ్యనుండి ఆయన మాట్లాడాడు. మేము ఆయనను సమీపిస్తే ఆ అగ్ని మమ్ముల్ని దహించి వేస్తుంది. ఇక ఆయన స్వరాన్ని వింటే చనిపోతాం. కనుక నీవు వెళ్ళి ఆ దేవుని మాతో మాటలాడవద్దని చెప్పు. ఆయన మాతో ఏం మాట్లాడగోరినా నీ ద్వారానే మాకు అందించమని చెప్పు అని అన్నారు. అయితే దేవుడు వారి మాటలను ఆలకిస్తున్నాడు. "ఈ జనులు నీతో చెప్పిన మాటలు నేను వినియున్నాను. వారు చెప్పినదంతయు మంచిదే. వారికిని వారి సంతానమునకును నిత్యమును క్షేమము కలుగునట్లు వారు నాయందు భయభక్తులు కలిగి నా ఆజ్ఞలన్నిటిని అనుసరించు మనస్సు వారికుండిన మేలు. మీ గుడారములలోనికి తిరిగి వెళ్ళుడని నీవు

వారితో చెప్పుము. అయితే నీవు ఇక్కడ నాయొద్ద నిలిచియుండుము. నీవు వారికి బోధింపవలసిన ధర్మమంతటిని, అనగా కట్టడలను విధులను నేను నీతో చెప్పెదను . . . " (ద్వితీ 5 : 28-33).

నీవు దేవునితో సహవాసం కోరుకున్నట్లయితే ఇశ్రాయేలీయులవలె వెరవక, అగ్నిని ఎదుర్కొనడానికి సిద్ధపడు. ఎందుకనగా అగ్నికంటె దేవుని స్వరము గొప్పది. ఆయన నిన్ను శుద్ధి చేయునట్లు నీ సమస్తాన్ని ఆయన చేతికి అప్పగించు.

జర్నలింగ్ చేస్తున్న ఒక యవ్వన ప్రొఫెసర్ దేవుని స్వరాన్ని వినడం నేర్చుకున్నాడు. దేవుని ప్రేమను రుచి చూశాడు. ఆయన సహవాసంలో కొనసాగుతున్నాడు. ఒకరోజు ప్రభువు అతనితో, "ఫిల్, నీవూ నీ భార్య యూనివర్శిటీలో తస్కరించిన బంగారు, వెండి పాత్రలను తిరిగి ఇచ్చివేయండి." అదెలా కుదురుతుంది? అప్పటికి నేను క్రైస్తవుడనే కాను గదా? పైగా అక్కడ దొంగతనం చేసింది నేనొక్కడినే కాదు అందరూ చేశారు. అదేమంత పెద్ద విషయం కాదు.

అప్పుడు అతడు అది దేవుని స్వరమేనా అని విచారించడానికి నా వద్దకు వచ్చాడు. బహుశా నేను అది దేవుని స్వరం కాదని చెబుతాడని ఆశించాడేమో. అయితే దేవుడు నాతో చెప్పిన ప్రకాడం అతనికి చెప్పాను అది నిజంగా దేవుని స్వరమే. ఆయన మాటను నీవు తృణీకరించవద్దు అని హెచ్చరించాను. అయితే ఫిల్ దేవుని అగ్నికి దూరమై సాధారణ క్రైస్తవ జీవితాన్ని జీవిస్తున్నాడు. అతడిప్పుడు కేవలం ఆత్మ నడిపింపును కాక ధర్మశాస్త్రాన్ని, కట్టడలను, పారంపర్యాలను అనుసరిస్తున్నాడు.

మరొక యవ్వనస్థుడు నా వద్దకు వచ్చి జర్నలింగ్ ద్వారా దేవునితో మాట్లాడడం నేర్చుకున్నాడు. అతడు తన పరిచర్యలో దేవుని నడిపింపును కోరుతున్నాడు. అతడు ప్రార్థిస్తూ ఉండగా అకస్మాత్తుగా అతడు మారుమనస్సు పొందకముందు నల్ల బజారులో కొన్న ఒక స్టీరియో సిస్టం అతని మనస్సులో మెదలింది. దేవుడతనితో ఆ వస్తువు అమ్మి ఆ ధనాన్ని తన పరిచర్యకు ఇమ్మని చెప్పాడు. ఇది దేవుని స్వరమేనా అని అతడు ప్రశ్నించాడు. అప్పుడు నేను చేసిన హెచ్చరికలకు అతడు విధేయుడై ఆ వస్తువును అమ్మివేశాడు.

## నా జీవితంలో శుద్ధిచేసిన అగ్ని

అగ్ని నా జీవితంలో గొప్ప కార్యాన్ని చేసింది. నా భార్య పాటి చాలాకాలంగా న్యూనతాభావంతో కృంగిపోతూ ఉంది. ఆ సమస్యలు ఆమె స్వయంకృతాపరాథం. అందుకు నావద్ద బైబిల్ ఆధారాలున్నాయి. అయితే ఒకరోజు అగ్ని నన్ను తాకింది. "నీ భార్య ఈ సమస్యలు ఎదుర్కోవడానికి నీవే కారణం. నీవు ఆమెను ప్రేమగా, అన్యోన్యంగా చూసుకుని ఉంటే ఆమెకు ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు." వెంటనే నేను నా పుస్తకాన్ని విసిరికొట్టి, నాకు ఈ జర్నలింగ్ మీద అసలు నమ్మకం లేదు అని గొణిగాను.

మరుసటి ఉదయం నేను కాస్త సంభాళించుకున్నాను. అప్పుడు దేవునితో "సరే, నా తప్పు ఉంటే, అదేమిటో చూపించు" అని సవాలు చేశాను. నాపై ఏ ఆరోపణలు ఉండవని భావించాను. దాదాపు రెండు పేజీలు నిండిపోయేంతగా నేను వ్యవహరించానని గ్రహించాను.

నేను ట్రైనింగ్ చేసే ప్రారంభంలో నా ఉద్రేకాలను భావాలను నాలోనే దాచుకునేవాణ్ణి. ఎందుకంటే అలా బయటపెట్టడం పతనానికి గుర్తు అని భావించేవాణ్ణి. నా భార్యపట్ల నాకున్న ప్రేమ అగాపే ప్రేమ. నా దృష్టిలో అది ఒక నిబద్ధత. మా సంఘం పట్ల నాకున్న ప్రేమ నిబద్ధతతో కూడిన బాధ్యత. దేవుని పట్ల నాకున్న ప్రేమ నిబద్ధతతో కూడిన పరిచర్య.

ఇలా నా ఆలోచనలు సాగినప్పుడు ఆమె హృదయం స్పందనలు కోల్పోయి నిరాశలో కూరుకుపోవడంలో ఆశ్చర్యమేముంది? ఆమె సిగ్గరి, అంతర్ముఖి. ఆమెకెవరూ స్నేహితులు లేరు. నాతో తప్ప మరెవ్వరితోను పెద్దగా అనుబంధాలు లేవు. దేవుడు ఆమె పట్ల ప్రేమగా వ్యవహరించి అనురాగంతో మసలుకొమ్మని ఆదేశించాడు. ఈ ఆజ్ఞ నా వ్యక్తిగత, వైవాహిక, పరిచర్య జీవితాలను అద్భుతంగా మార్చివేసింది.

నేను మారాలనుకున్నాను గాని ఎలా మారాలో తెలియడం లేదు. బాహ్యావర్తిగా ఉండాలని, చురుకుగా ఉండాలని, నాయకుడిగా ఉండాలని, భావోద్వేగాలు కలిగి ఉండాలని అనుకున్నాను. అందుకు ప్రభువు నాకు నాలుగు మెట్లను చూపాడు : ఆయన నన్నెలా ప్రేమించాడో నా జర్నల్ ద్వారా గ్రహించడం; యేసు తన ప్రజలను ఎలా ప్రేమించాడో సువార్త పుస్తకాల ద్వారా తెలుసుకోవడం, దావీదు దేవుని పట్ల తన ప్రేమను ఎలా వ్యక్తపరచాడో కీర్తనల గ్రంథం ద్వారా తెలుసుకోవడం, నా జీవితంలో భావోద్వేగాలను దేవుడు పునరుద్ధరించునట్లు విశ్వాసంతో ప్రార్థించడం.

ఒక ఏడాది పాటు ప్రేమ, ఆప్యాయతానురాగాలను నేర్చుకున్నాను. జ్ఞానము కంటె ప్రేమను కనుపరచడం గొప్పదని తెలుసుకున్నాను. సువార్తలు, కీర్తనలు మళ్ళీ మళ్ళీ చదివాను. దేవుడు నాలో తన కార్యం జరిగించాడు. నాలో ప్రతికూలభావాలన్నీ విడిచిపెట్టబడ్డాయి. పెద్దవాడనైన తరువాత నేను మొదటిసారిగా ఏడ్చాను. అగమ్యగోచరంగా కనిపించే భవిష్యత్తును బట్టి నా భార్య ఒడిలో పెద్దగా ఏడ్చాను. నాలో గర్వం, అహంకారం అనేవి తొలగిపోయాయి.

క్రమంగా నాలో స్వస్థత చేకూరింది. నాలో దాగి ఉన్న ప్రేమను నా భార్య చూడగలిగింది. ఆ ప్రేమను నేను ఆమెకు పంచడం వలన ఆమెలో నైరాశ్యం తొలగిపోయింది. నా సంఘం పట్ల కూడా నా దృక్పథం మారింది. నేను వారి పట్ల కనుపరచే ప్రేమను వారు చూడగలుగుతున్నారు.

## స్వస్థతనిచ్చే స్వరం

ఆయన నన్ను మీకా 6 : 8 వచనానికి నడిపించాడు. "ఓ మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు." ఆయన కనికరమును ప్రేమిస్తున్నాడు, న్యాయము జరిగిస్తున్నాడు.

అయితే నా జీవితంలో ఇంతవరకు జరిగినదంతా వ్యతిరేకం. నేను న్యాయాన్ని ప్రేమించాను, కనికరాన్ని జరిగించాను. నాకు ఎదురైన ప్రతి వ్యక్తిని మొదట తీర్పుతీర్చి తరువాత వారి పట్ల కనికరము చూపించి ఉంటాను. దేవుని స్వభావాన్ని నేను గ్రహించాను. ఆయన వెలుగును, ప్రేమయునై యున్నాడు. వ్యభిచారము చేత పట్టబడిన స్త్రీతో యేసు, "నేనును నిన్ను శిక్షింపను; ఇకను వెళ్ళి పాపము చేయకుము" అని చెప్పాడు.

నేను పరిచర్య ప్రారంభించిన మొదటి దినాల్లో ఎంతో కఠినంగా ఉండేవాడిని. అనుదినం లేఖనాలను ధ్యానిస్తూ అవి మనలో లేకపోతే క్రైస్తవజీవితం అర్థరహితమని చెబుతూ విజయవంతమైన క్రైస్తవ జీవితానికి యాభై పేజీల ఆజ్ఞలను సేకరించాను. నాలుగేళ్ళలో వాటిని బాగుగా పరిశీలించి వాటిని ముప్పై ఆజ్ఞలుగా కుదించాను. వాటన్నిటిని టైపు చేయించి ఒక ప్లాస్టిక్ కవర్//తో కుట్టించాను. క్రైస్తవ్యాన్ని ఒక వ్యవస్థగా మార్చాను. నేను మోషేను మించి పోయాను ఎందుకంటే ముప్పై ఆజ్ఞలను నేను రూపొందించాను. కాని వాటిని అమలు పరచడంలో నేనే పూర్తిగా విఫలమయ్యాను.

అయితే ఇప్పుడు నేను ఆజ్ఞలను బట్టి కాక పరిశుద్ధాత్మ యొక్క సహవాసంలో నూతన దృక్పథంలో కొనసాగుతున్నాను. ప్రేమ కలిగి నా సంఘాన్ని నడిపిస్తున్నాను.

## సంగ్రహం

యేసు క్రీస్తు తన రక్తాన్ని చిందించి తెరను చించడం ద్వారా మనలను అతిపరిశుద్ధస్థలములోనికి నడిపించాడు. పరిశుద్ధాత్మ ద్వారా తండ్రితోను అయన కుమారుడైన క్రీస్తుతోను మనకు నేరుగా సహవాసము కలిగియున్నది. నేనే మార్గమును అని ప్రభువు అంటున్నాడు (యోహాను 14 : 6). ఆయన విశ్వాసాన్ని మనలో నాటాడు. మనలను తనయొద్దకు చేర్చుకుంటున్నాడు. మనమాయన చేతిపనియై యున్నాము. మన ప్రేమను, దృష్టిని ఆయనపై ఉంచాలి.

| | | |
|---|---|---|
| 1. | బలిపీఠం | నా శరీరాన్ని దేవునికి సజీవయాగంగా సమర్పించానా? |
| 2. | గంగాళం | దేవుని వాక్యాన్ని నా జీవితానికి అన్వయించుకోవడంద్వారా కడుగబడ్డానా? |
| 3. | సముఖపు రొట్టెలు | నా మనస్సు దేవుని విషయమై నలుగగొట్టబడిందా? |
| 4. | దీపస్థంభము | దేవుడు నా మనస్సును వెలిగించి తన ప్రత్యక్షతను నాకనుగ్రహించడానికి వాటిని ఆయనకు అప్పగిస్తున్నానా? |
| 5. | ధూపార్తి | నిరంతర స్తుతి అర్పణద్వారా, దేవుని ఆధీనంలో మన భావాలు ఉంటున్నాయా? |
| 6. | మందసము | ఆయన సన్నిధిలో ఆయనతోకూడ మౌనంగా నడవడానికి, ఆయన నా హృదయంలో పలికే మాటలను గ్రహించడానికి నేర్చుకున్నానా? |

## జర్నలింగ్

1. నా హృదయాన్ని ప్రశాంతపరచుకుని, లోక ఆటంకాలను తొలగించుకునే స్థలాన్ని కనుగొన్నానా?

2. నా ఆత్మను నిమ్మళపరచుకున్నానా? నా మనస్సును చలింపజేసే ఆలోచనలను నియంత్రించుకోగలిగానా?

3. జర్నలింగ్‌కు నేను సిద్ధమేనా? రేమా ప్రవాహాన్ని వ్రాసుకోవడానికి సిద్ధంగా ఉన్నానా?

## శృతి చేసుకోవడం

1. యదార్థమైన హృదయంతో నా స్వంత ఆలోచనలను విడిచిపెడుతున్నానా? వేషధారణ వంచనలనుండి విడుదల పొందానా?

2. పరిపూర్ణవిశ్వాసంతో దేవుని సన్నిధామును చేరుతున్నానా?

3. ప్రభువు నన్ను కడిగివేయడంద్వారా నాలో నిర్మలమైన మనస్సాక్షి కలిగిందా?

4. నేను పొందిన రేమాకు లోబడుతున్నానా?

## అంతరంగ అడ్డంకులను తొలగించుకోవడం

1. ప్రభువు చెప్పగోరని వాటిని గూర్చిన ప్రశ్నలు అడుగుతున్నానా? నాకు అవసరం లేని సమాచారాన్ని తెలుసుకోగోరుతున్నానా?

2. నా ఉద్దేశాలు సరియైనవేనా? ఎలా ప్రార్థన చేయాలో తెలియజేయమని దేవుని అడిగానా?

3. తన జవాబును పొందడానికి దేవుడు నన్ను ఉపవాసముండమని కోరుతున్నాడా?

# 7

# దేవుని స్వరాన్ని నేను ఎలా దృఢపరచుకోగలను?

పాశ్చాత్యులు అనేకులు తమ తార్కిక దృక్పథాలతో తమలో ప్రవహించే దేవుని స్వరాన్ని గుర్తించడంలో అలక్ష్యం చూపిస్తారు. హృదయమనేది దేవుడు మనతో అత్మీయ సంభాషణ జరిపే స్థలము. క్రైస్తవులముగా మనం దేవుని స్వరాన్ని గుర్తించడానికి శ్రద్ధ వహించాలి. మన మనస్సు దేవుని ఆత్మతో కలసి పయనించే సాధనము.

1 థెస్స 5 : 21 లో "సమస్తమును పరిశీలించి మేలైన దానిని చేపట్టుడి." అని వ్రాయబడి ఉంది. కాబట్టి మనకు వచ్చే ఆలోచనలు ఏవి మంచివో ఏవి చెడ్డవో మనంతట మనమే తీర్పు తీర్చక లేఖనాల దృక్పథంలో వాటిని పరిశీలించి వాటిని శోధించాలి. వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే అవి మానవునివి. మేలుకరమైనవైతే అవి దేవునివి. అప్పుడు దేవునివి అని మనం గుర్తించిన వాటికి విధేయులమై వాటిని అనుసరించాలి.

అనేక సెమినార్లలో నేను "మనలో ప్రవహించే ఆలోచనలు దేవుని వలననే కలిగినవని ఎలా రూఢిపరచుకొనగలం?" అని ప్రశ్నిస్తుంటాను. నేను కాపరిగా పని చేసే సంఘంలో ఒక వ్యక్తి తాను వివాహం చేసుకున్న సమయంలో తాను క్రైస్తవుడను కాను గనుక తాను వివాహమాడిన మహిళ దేవుని చేత ఏర్పాటు చేయబడలేదని అందువలన ఆమెకు విడాకులిచ్చి ప్రభువు నందు దేవుని ద్వారా ఏర్పాటు చేయబడిన మరొక మహిళను వివాహం చేసుకుంటానని ప్రకటించాడు. ఈ సంగతి తెలిసిన నేను అతని వద్దకు వెళ్ళి అతని ఆలోచన దేవుని చిత్తానికి వ్యతిరేకమని దేవుడు విడాకులను నిషేధిస్తున్నాడని, అసహ్యించుకుంటాడని లేఖనాలు తెలియజేస్తున్నాయని అతనిని హెచ్చరించాను. అయితే అతడు తాను జర్నలింగ్ విధానం ద్వారా దేవుని చిత్తాన్ని తెలుసుకున్నానని చెప్పాడు. వాటిని నేను ప్రార్థనాపూర్వకంగా పరిశీలించాను. అతని అభిప్రాయం ధర్మశాస్త్రం ప్రకారంగాను, ఆత్మానుసారమైన క్రొత్తనిబంధన ప్రకారంగాను తప్పని నిరూపించాను. అయితే అతడు నా అభిప్రాయాలను పెడచెవిని పెట్టాడు.

అప్పుడు లేఖనానుసారంగా నేను ఇద్దరు పెద్దలను వెంటబెట్టుకుని వెళ్ళి, లేఖనానుసారంగా దాదాపు రెండు మూడు నెలల పాటు అతనిని సందర్శించి అతనిని ఆత్మీయంగా హెచ్చరించాం. అయితే అతడు వారి మాటలను కూడా లక్ష్యపెట్టకుండా, అహంకారంతోను, స్వనీతితోను వ్యవహరించాడు.

చివరగా మేము అతని ఉద్దేశ్యాన్ని సంఘము ఎదుటికి తెచ్చాం. సంఘమంతా ఏకగ్రీవంగా అతడు దురభిప్రాయంతో దేవుని వాక్యాలను అపార్థం చేసుకుని సాతాను మాటలకు చెవియొగ్గాడని తీర్మానించింది. అయితే అతడు సంఘ తీర్మానాన్ని కూడా వ్యతిరేకించి, తనకు, తన భార్యకు, తన బిడ్డలకు, ఆఖరికి తాను ప్రభువు ఏర్పరచాడని చెప్పిన క్రొత్త భార్య జీవితాన్ని కూడా దుర్భరం చేశాడు.

మరొక సందర్భంలో నేను ప్రార్థించిన ఒక విశ్వాసి తన సెక్రటరీతో అక్రమ సంబంధం కలిగియున్నాడని నాకు ప్రత్యక్షత కలిగింది. అది దేవుని నుండి కలిగినదేనా అని మథనపడ్డాను. దానిని గురించి బయటకు చెబితే అది అతనికి అతని కుటుంబానికి చివరికి సంఘానికి కూడా అనేక సమస్యలు

కొనితెస్తుంది. ఒకవేళ నేను మౌనంగా ఉంటే దేవుడు చూపించిన తప్పును ఖండించకపోవడం ద్వారా నేను దేవునికి అవిధేయుడనవుతాను. ఎటూ తేల్చుకోలేక సంఘ పెద్ద ఛార్లెస్ గారికి పరిస్థితిని వివరించాను. ఆయన కూడా ఇంటికి వెళ్ళి ప్రార్థించగా నాకు కలిగిన దర్శనము 'అబద్ధమాడు ఆత్మ' చేత కలిగినదని రూఢి పరచుకుని నన్ను హెచ్చరించాడు. దేవుడు ఆయన ద్వారా మాట్లాడినప్పుడు దేవా ఆయన ద్వారా నీవు మాట్లడినది సత్యమైతే ఆ సంగతిని నాకు చూపు అని వేడుకున్నాను. మూడు వారాల పాటు నేను అలా ప్రార్థించినప్పుడు నాకు కలిగిన భావం నెమ్మదిగా కనుమరుగయింది. నేను నా జీవితంలో పెద్ద పొరపాటు చేయకుండా కాపాడిన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తాను.

## ఆత్మను ప్రభావితం చేసే అంశాలు

మన ప్రత్యక్షతలన్నిటిని మనం పరిశీలించకపోతే మనం అపవాది మాటలను కూడా దేవుని మాటలని భావించి వాటికి లోబడే ప్రమాదముంది. 1 కొరింథీ 6 : 17 క్రీస్తుతో కలసికొనువాడు ఆయనతో ఏకాత్మయై ఉన్నాడు అని చెప్పబడింది. కనుక ప్రత్యక్షతలన్నిటిని తృణీకరించలేము, అదే సమయంలో అన్నిటిని విశ్వసించలేము. కనుక ప్రతి దర్శనాన్ని ప్రత్యక్షతను వివేచించడం అవసరం.

కొన్నిసార్లు మనం పొందే ఆత్మ భావాలు తప్పుడు అభిప్రాయాలతో కూడినవిగా కనపడవచ్చు. ఉదా : హన్నా కుమారుని నిమిత్తం ప్రార్థించినప్పుడు ఆమె తన ఆత్మలో కృంగిపోయి ఉన్నది. 1 సమూయేలు 30 లో దావీదు యుద్ధము వలన మూడు దినములు ఆహారము లేక సొమ్మసిల్లి నీరసించినప్పుడు దావీదు మనుష్యులు అతనికి ఆహారము తెచ్చారు. అతడు భుజించి తన ఆత్మలో బలము పొందాడు. కాబట్టి మన శరీరాలు కూడ బలంగా స్థిరంగా ఉన్నప్పుడే మనం దేవునితో సంభాషణను సరియైన దిశగా పొందగలం.

సాతాను అనేకసార్లు మన ఆత్మలను చెడుగా ప్రభావితం చేస్తాడు. యోహాను 13 : 2 లో యూదా యేసును అప్పగించడానికి అపవాది అతని మనస్సులో చెడు తలంపు పుట్టించాడని చెప్పబడింది. అలాగే తన భార్యను విడనాడిన విశ్వాసి, నేను కూడా అపవాది యొక్క అబద్ధపు ఆత్మచేత వంచింపబడ్డాం. అలాంటి సమయాల్లో మనకు దేవుని నడిపింపు నివ్వడానికి దేవునిచే అభిషేకించబడిన పెద్దలు అవసరం.

చివరిగా, సామెతలు 16 : 32 లో "పట్టణమును పట్టుకొనువానికంటే తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్ఠుడు." కాబట్టి మన మనస్సులను మన స్వాధీనంలో ఉంచుకుని అపవాదికి చోటియ్యక దేవుని స్వరాన్ని వివేచించగలగడం అనేది దేవుని వలన కలిగే గొప్ప ఆశీర్వాదం.

## ప్రత్యక్షతను పరీక్షించడం

మనము దేవుని స్వరాన్ని అనేక అంశాలు మనలను ప్రభావితం చేస్తాయి గనుక వాటిని గూర్చి ఈ అధ్యాయంలో మూడు సంగతులను వివరించాను. అవి దర్శనము యొక్క పుట్టుక, అందులోని అంశం, దాని ఫలితం. నా వలన, సాతాను వలన, దేవుని వలన కలిగే గుణలక్షణాలను మనము ఇక్కడ చూడగలం.

నావలన కలిగే ఆలోచనలు నేను ఎలాటి ఉద్దేశాలను కలిగి ఉంటానో వాటికి సంబంధించిన ఆలోచనలే పొందుతాను. సాతాను వలన కలిగే ఆలోచనలు భయం లోనికి, దాస్యంలోనికి నడిపిస్తాయి.

పరిశుద్ధాత్మ వలన కలిగే ప్రత్యక్షతలు పాపాన్ని ఒప్పించి నీతిగా తీర్చి మనకు సమాధానాన్ని అనుగ్రహిస్తాయి. రేమా ద్వారా మన అంతరంగం విశ్వాసంలో బలపడుతుంది. ప్రతి రేమా ఎక్కడనుండి వచ్చిందో మనం జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రతి రేమాను లోగోస్‌తో పరిశీలించాలి. మన ఆలోచనలు లేఖనాలతో ఏకీభవించబడాలి.

అప్పుడే మనం దేవుని బిడ్డగా జీవించగలం. కాబట్టి మొదట మనం లోగోస్‌లో పటిష్ఠత సంతరించుకున్న తరువాత రేమాను పొందినప్పుడు పొరబాట్లకు తావులేనివిధంగా వాటిని వివేచించగలం. లేఖనాలలో నాకున్న పరిజ్ఞానం ద్వారా ఆత్మీయ ఎదుగుదలకు దేవుని స్వరాన్ని విని దానిని వివేచించడానికి ఆస్కారం కలుగుతుంది.

## సంబంధాలలో భద్రత

ప్రత్యక్షతను వివేచించే మరో సాధనం క్రీస్తు శరీరము. మన క్రైస్తవులమైనప్పుడు ఒకరి బలహీనతలను ఒకరు భరిస్తూ, భూమిమీద దేవుని శక్తిని సామర్థ్యాన్ని బట్టి ఒకరినొకరు ఆత్మ ప్రేరేపణ కలిగించుకుంటూ ఎదగాలని దేవుడు కోరుతున్నాడు. ఒకవేళ మనం పొందిన ప్రత్యక్షత మనలను నిరాశకు గురిచేసినప్పుడు మనతో నున్న సహోదరులు సంఘపెద్దలు మన పొరపాట్లను సరిచేసి మనలను స్థిరపరచగలరు.

## నిన్ను నీవు అర్పించుకో

మానవ సంబంధాలలో అర్పించుకొనుట అనేది ఎంత ప్రాముఖ్యమో ఎఫెసీ 5 : 21 లో మనం చూడగలం. మనం ఒకరికొకరు అప్పగించుకోవాలని దేవుడు కోరుతున్నాడు. ప్రభువు కూడ మనకొరకు తన్ను తాను అర్పించుకున్నాడు. మనం ఒకరికొరము అర్పించుకోవాలని లేఖనాల్లో బోధించబడింది.

అయితే మనం ఈ లోకంలో చూసే గొప్పవారు, హీరోలు, కొందరు సామాజిక వ్యతిరేకులు ఎదిరించువారిగా, పోరాడే యోధులుగా చూపించబడుతున్నారు. వారిని చూసి మనమూ అలా ఉండాలని ఆశిస్తున్నాము. పోలీసులను అధికారులను జోకర్లుగా చూపిస్తే మనం నవ్వుకుంటున్నాము. మన సంస్కృతి ప్రతినాయక విధానాన్ని గొప్ప చేస్తోంది. కాబట్టి మన మనస్సులో విధేయత అంటే చులకన భావం ఏర్పడుతోంది. సామెతలు 11 : 14 లో "ఆలోచనకర్తలు అనేకులుండుట రక్షణకరము" అని చెప్పబడింది. మానవులముగా మనం సహజంగా పొరబాట్లు చేస్తుంటాము కాబట్టి దేవుడు మనకు రక్షణగా సంఘము అనే వ్యవస్థను ఇచ్చాడు. ఇందులో సహోదరులు సోదరీలు మనం పడిపోకుండా తొట్రిల్లకుండా కాపాడుతారు. రోమా 13 : 4 లో "నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు" అని వ్రాయబడి ఉంది. కాబట్టి మనలో ప్రతివారము లోకాధికారులకు కూడా లోబడియుండాలి.

అనేకులు తాము దేవునికి తప్ప మానవులకు ఎందుకు లోబడాలి అని ప్రశ్నిస్తారు. మోషే విషయములో మిర్యాము అహరోనులు కూడా ఇలాగే ప్రశ్నించారు (సంఖ్యా 12 : 1-15). అది కొంతవరకు నిజమే కాని దేవుడు వారితో అతనిద్వారా మాట్లాడాడు. అయితే వారు దానికి లోబడనప్పుడు దేవుని ఆగ్రహానికి గురయ్యారు. ఫలితంగా మిర్యాము కుష్టువ్యాధికి గురయ్యింది. తరువాత మోషే ఆమె విషయమై వేడుకున్నప్పుడు ఆమెకు స్వస్థత కలిగింది.

## ఆలోచనకర్తను కనుగొనడం

ఆలోచనకర్తలు మన ఆత్మీయ పొరపాట్ల నుండి మనలను సరియైన మార్గంలోనికి నడిపిస్తారు. చాలామంది మాకు ఆలోచనకర్తలు ఎలా కనుగొనగలం అని ప్రశ్నిస్తారు. అందుకు ఒకటే సమాధానం. దేవునికి మన అక్కరలు తెలుసు. "నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు" అని దేవుడు గ్రహించి మానవుడు అడగక ముందే అతనికి సాటియైన సహాయాన్ని ఇచ్చాడు. అలాగే దేవుడు మనకు కూడా ఆత్మీయ ఆలోచనకర్తలను అనుగ్రహిస్తాడు.


నీకు ఆలోచనకర్తగా ఉండవలసిన వ్యక్తిని పరిశుద్ధాత్మ నడిపింపుతో ప్రార్థనాపూర్వకంగా నీవే ఎన్నుకోవాలి. ఆ ఆలోచనకర్త లేఖనానుసారమైన వ్యక్తియై ఉండాలి. అతడు ఆత్మనడిపింపుగల వ్యక్తిగా ఉండాలి. అందుకు నీ జీవిత భాగస్వామి కూడా అయితే చాలా మంచిది. నేను నా భార్య ఏదైనా ఒక విషయంలో ఏకీభావం కలిగి ఉండకపోతే ఆ పనికి సిద్ధపడము. నేను నా ఆత్మీయ జీవితాన్ని ఇద్దరు క్రైస్తవ సహోదరుల అధికారములోనికి అప్పగించుకుని వారు నాకు ఇచ్చే ఆత్మీయ సలహాలను వాక్యపు వెలుగులో పరిశీలించి అనుసరించడం నేర్చుకున్నాను.

## అధికార సూత్రాలను అర్థం చేసుకోవడం

నేను అధికార సూత్రాలను గూర్చి బిల్ గోథర్డ్ నిర్వహించే సమావేశాలకు హాజరయ్యేవాడిని. ఆయన ఉద్దేశంలో అన్ని అధికారములకంటే పై అధికారము దేవునిది అని మనం గుర్తించాలి. రోమా 13 : 1 ప్రకారం అధికారాలన్నీ దేవుని నుండే కలుగుతున్నాయని, అధికారాన్ని ఎదిరించేవాడు దేవుని నియమాన్ని ఎదిరిస్తున్నాడని మనం గ్రహించగలం. తూర్పునుండియైనను పడమటినుండియైనను అరణ్యమునుండియైనను హెచ్చు కలుగదు. దేవుఏ తీర్పు తీర్చువాడు ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును (కీర్తనలు 75 : 6, 7).దేవుని అధికారము లేకుండ ఎవడును మరొకనిపై ఆధిపత్యము వహించలేడు.

మరైతే చెడ్డవారి అధికారము సంగతేంటి? హిట్లర్, నెబుకద్నెజరుల అధికారమును గూర్చి మనము ఏమని అర్థం చేసుకోవాలి? ఇశ్రాయేలీయులు దేవుని మాటలను ఆలకించలేదు గనుక ఆయన వారిని శత్రువుల చేతికి అప్పగించాడని, వారి దుష్టక్రియల చొప్పున దేవుడు వారికి తగిన శిక్ష విధిస్తున్నాడని ప్రవక్తయైన యిర్మీయా తెలియజేశాడు (యిర్మీయా 25 : 8-12; 51 : 20-23).

కనుక అలాంటి అధికారానికి మనం లోబడాలా? పౌలు రోమా ప్రభుత్వ ఏలుబడిలో బహు భీతికరమైన జీవితాన్ని జీవించాడు. నాటి క్రైస్తవులు అన్నివైపులా చెదరగొట్టబడుతూ హింసింపబడుతూ ఎన్నో శ్రమలకు గురయ్యారు. కాని వారిని ఉద్దేశించి పౌలు ఇలా చెబుతున్నాడు. "అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదురించువారు తమకు కీడు కలుగుటకే ఎదిరించుదురు." అని రోమా 13 : 2, 5 లో వ్రాయబడి ఉంది. మనుష్యులు నియమించే ప్రతి కట్టడకు ప్రభువు నిమిత్తమై లోబడియుండాలని పేతురు కోరుతున్నాడు (1 పేతురు 2 : 13). "యెహోవా చేతిలో రాజు హృదయము నీటి కాలువలవలె నున్నది. ఆయన తన చిత్తవృత్తి చొప్పున దాని త్రిప్పును." అని సామెతలు 21 : 1 లోను; "హృదయాలోచనలు మనుష్యుని వశము చక్కని ప్రత్యుత్తరమిచ్చుటకు యెహోవావలన కలుగును." అని సామెతలు 16 : 1 లోను చెప్పబడింది.




దేవుడే సర్వాధికారి ఆయనే అందరికీ అధికారము నిస్తున్నాడు కాబట్టి మనం ఎల్లప్పుడూ మనపైనున్న అధికారుల కొరకు రాజుల కొరకు తప్పక ప్రార్థించాలని మనకు ఆదేశిస్తున్నాడు. మన ప్రార్థనలద్వారా సుఖమయమైన జీవితాన్ని సమాధానకరమైన జీవితాన్ని జీవించగలము. నెబుకద్నెజరు, అష్షూరు రాజులు ఇశ్రాయేలీయులను పరిపాలించడానికి కారణం అది దేవుడే వారికి ఇచ్చిన అధికారం. ఇశ్రాయేలీయులకు ఒక పాఠం నేర్చుకోడానికి దేవుడు ఈ రీతిగా ఉద్దేశించాడు.

యేసు పిలాతు చేతికి అప్పగింపబడినప్పుడు ఆయన అతనితో చెప్పిన మాటను గమనిద్దాం. "పైనుండి నీకు యియ్యబడియుంటేనే తప్ప నామీద నీకు ఏ అధికారమును ఉండదు" కనుక అధికారాలన్నీ దేవుని నుండే కలుగుతున్నాయి. కనుక దేవుని ఆలోచనలను, దర్శనాలను గూర్చిన జర్నల్ వ్రాసుకోవడం లోను మనకు ఆత్మీయ సహచరులుగా నాయకులుగా క్రైస్తవ సహోదరులు మరియు పెద్దలు అవసరం. అయితే వీరందరికి పైగా ఉన్నావాడు దేవుడే అన్న సంగతి మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

## అధికారముతో విబేధించడం

కొన్నిసార్లు ఆత్మీయ నాయకుల ఆలోచనలు దేవుని ఉద్దేశాలకు లేఖనాలకు అనుగుణంగా లేవని మనం గుర్తించినప్పుడు మనం వారితో విబేధించి వారి సలహాను త్రోసిపుచ్చవలసివస్తుంది. అలాంటి సందర్భాలలో మనమేం చేయాలి?

దానియేలు బబులోను చెరగొనిపోబడినప్పుడు అతడు రాజనగరులో శ్రేష్టమైన వారిలో ఒకనిగా ఎన్నికచేయబడ్డాడు. కనుక అతడు బలంగా తయారవడానికి రాజసేవకులు సిద్ధపరచిన ఆహారాన్ని మద్యాన్ని అతడు ముట్టడానికి ఇష్టపడలేదు. అయితే అతడు తన హృదయంలో దీనుడై, తమ నాయకుని ప్రసన్నతతో వేడుకుని తనకు ఇష్టమైన ఆహారాన్ని తినడానికి ఒక అవకాశమిచ్చి

చూడమని, ఒకవేళ మేము మీరు కోరుకున్నట్లుగా బలంగా తయారు కాలేకపోతే అప్పుడు మీ ఆదేశాలను పాటిస్తామని విన్నవించుకున్నారు. (దానియేలు 1 : 9). ఇక్కడ దానియేలు కేవలం కూరగాయలు మాత్రమే భుజించి పది రోజులు పరీక్షింపబడిన తరువాత వారి అధికారి సంతృప్తి చెందాడు. వారి వారి హృదయం దేవుని దృష్టికి యధార్థంగా ఉన్నది కాబట్టి దేవుడు వారిని తన కృపలో బలపరచాడు. ఇక్కడ దానియేలు గాని అతని పై అధికారి గాని ఎలాంటి ఇరకాటంలో పడకుండా వారి సమస్య పరిష్కారం అయింది.

ఒకవేళ అధికారాన్ని విభేధించవలసిన పరిస్థితి వస్తే దేవుడు తప్పక మనకు సహాయం చేస్తాడు. దానిని మనం జ్ఞానయుక్తంగా, ప్రేమగానే ఎదుర్కోవాలి.

## మార్పు చెందే అధికారాలు

మన జీవితాలలో మార్పు కొన్ని మార్పులు చోటు చేసుకున్నప్పుడు అది మన అధికార సంబంధాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. మనం వివాహం చేసుకున్నప్పుడు, క్రొత్త ఉద్యోగంలోనికి మారినప్పుడు, క్రొత్త ప్రదేశానికి వలస వెళ్ళినప్పుడు, క్రొత్త సంఘానికి వెళ్ళడం ప్రారంభించినప్పుడు, మన సంబంధాలు మార్పుకు గురవుతాయి. అలాంటప్పుడు మానవ సంబంధాలు కూడా బెడిసికొట్టే ప్రమాదం ఉంటుంది. అందుకే రోమా 12 : 18 ఇలా అంటున్నాడు. "శక్యమైతే సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి." కనుక ప్రతిచోట మనము ప్రేమగానే వ్యవహరించాలి.

అయితే ఒక అధికారాన్ని విడిచినప్పుడు మరియొక అధికారములోనికి మనం ప్రవేశించాలి. ఒక సంఘాన్ని విడిచినప్పుడు మరొక సంఘానికి వెళ్ళడం ప్రారంభించాలి. అందుకే దేవుడు సంఘానికి 'ఒకరినొకరు పురికొల్పుకొనుడి, ఆదరించుకొనుడి' అంటున్నాడు.

## ముగింపు

అధికారము అనేది దాస్యమునకు లోబడడం కాదు. పరిశుద్ధాత్మ నడిపింపును బట్టి అధికారమునకు లోబడడం గొప్ప ఆశీర్వాదానికి దారితీస్తుంది. ఈ సందర్భంగా నేను నా భార్య పాటి కాలేజిలో చర్చించుకున్న ఒక విషయాన్ని మీతో పంచుకుంటాను. రెండు మూడు క్రైస్తవ కుటుంబాలు కలసి ఉండడం ద్వారా మిగిలే డబ్బును దేవుని పరిచర్యకు వినియోగించుకోవచ్చునని మేము భావించాము. అందుకు అనుగుణంగా కొందరు మిత్రులతో సంప్రదించాము. మాతో జతకలిసిన ఇద్దరు బార్యాభర్తలతో కలసి మేము ఒక మంచి స్థలాన్ని కొనుగోలు చెయ్యాలని ప్రయత్నించాము. అయితే మాతోనున్న రోజర్ నీవు కొంతకాలం వేచియుండు అని సలహా ఇచ్చాడు.

నేను నా జర్నల్ ద్వారా దేవుని తో సంభాషించినప్పుడు కలసి ఉండడం మేలు అనే ఆలోచన కలిగింది. అదే సమయంలో రోజర్ చెప్పినట్లుగా నేను త్వరపడక కొంతకాలం వేచిచూశాను. ఆ సమయంలో మేమంతా కలసి కెనడాలోను, అమెరికాలోను అనేక ప్రాంతాలలో ప్రజలకు దేవుని వాక్యాన్ని బోధించాము. అప్పుడు వారితో కలిసి భోజనం చేయడం, వారి అలవాట్లను, పరిస్థితులను వారి ఇరుకు ఇబ్బందులను పరిశీలించాం.

మేము ఇంటికి వచ్చినప్పుడు మనం ఎల్లప్పుడు ప్రభువు పనిలో నిమగ్నమై ఉంటే ఇక కల్సి ఉండడం అనే భావన ఏముంటుంది. ఎందుకంటే ప్రభువు పనిలో నిత్యము అనేక కుటుంబాలతో కలిసి పనిచేయడం, వారితో భోజనం చేయడం వారితో కొన్నిరోజులు నివసించడం వలన వారి సమస్యలను

కూడా అవగాహన చేసుకుని వారిని ప్రభువులోనికి నడిపించగలిగాము. వారిలో విడాకులు పొందినవారు, ఒంటరివాళ్ళు, పారిపోయినవారు అందరూ ఈ పరిచర్యద్వారా దేవుని ప్రేమను చవిచూడగలిగారు.

అప్పుడు దేవుడు రోజర్ ద్వారా బయలుపరచినదే సమంజసమని నేను ఎంచి ఆ ప్రకారమే దేవుని పరిచర్యలో ముందుకు సాగుతున్నాం. ఆ విధంగా నేను పొందిన అనుభవాన్ని బట్టి నేను ఈ రీతిగానే దేవుని సేవ జరిగించాలని దేవుడు కోరుతున్నాడని తెలుసుకున్నాను.

అధికారాన్ని గూర్చి నేను చెప్పినమాటలన్నీ మీరు ఏకీభవించాల్సిన అవసరం లేదు. ఒకవేళ మీకు భిన్నమైన అభిప్రాయం ఉన్నట్లయితే దేవుని నడిపింపు ప్రకారం మీరు ఆత్మీయంగా ఎదగవచ్చు. దేవుడు మిమ్మును తన కృపలో నడిపిస్తాడు. అయితే ఒక్కమాట మీతో కూడా ఒక ఆత్మీయ సహోదరుని చేర్చుకొనండి. ఎందుకంటే దేవుడు ఒంటరిగా క్రైస్తవ ఆత్మీయ జీవితాన్ని జీవించాలని కోరడం లేదు.

> "ఇద్దరి కష్టముచేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగాడై యుండుటకంటె ఇద్దరు కూడి యుండుట మేలు. వారు పడిపోయినను ఒకడు తనతోడివానిని లేవనెత్తును; అయితే ఒంటరిగాడు పడిపోయినయెడల వానికి శ్రమయే కలుగును, . . .ఒంటరియగు నొకనిమీద మరియొకడు పడినయెడలఇద్దరు కూడి వాని నెదిరింపగలరు, మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు గదా?" (ప్రసంగి 4 : 9-12).

# 8

# ప్రార్థనపై మరికొన్ని ఆలోచనలు

పరిశుద్ధాత్మ ద్వారా యేసుక్రీస్తు నామములో మనము తండ్రియైన దేవుని సన్నిధానానికి చేరగలుగుతున్నప్పటికీ, ప్రార్థనను గూర్చి లేఖనాలు చెప్పేవాటిని మనమింకా నేర్చుకోవలసింది చాలావుంది. ప్రార్థనను గూర్చిన అంశాన్ని నేను లేఖనాల్లో పరిశీలించినప్పుడు, ప్రభువుతో మన సహవాసం అనే మరొక అంశాన్ని గూర్చిన కొన్ని తలంపులు నాకు తారసపడ్డాయి. మన ప్రార్థనా జీవితాలకు అన్వయించబడే అంశాలను గూర్చి అనేక పుస్తకాలు వ్రాయబడ్డాయి. అయినప్పటికీ ప్రార్థనాంశంలో ఐదు ప్రాముఖ్యమైన సూత్రాలు ఇమిడి ఉన్నాయని నేను భావిస్తున్నాను.

ప్రార్థనలో చెప్పబడే అంశాలు కేవలం మనం దేవుని పట్ల కనుపరచే విధేయతనే కాదు ఆయనతో కల్సి ఉండే సహవాసానికి కూడా నిదర్శనంగా పరిగణించబడుతుంది. అనేక సంవత్సరాలుగా ఈ పొరబాటు చేశాను. అలా దేవునితో సహవాసమంటే బోధించడం, విజయవంతమైన జీవితానికి కావలసిన సూత్రాలకు అనుగుణంగా జీవించడం మాత్రమే అని భావించాను. ఆ రీతిగా వ్యక్తిగతంగా నన్ను, నా సంఘాన్ని కూడా ఒక చట్టం క్రిందికి నడిపించాను. మన దృష్టి క్రీస్తు పైననే గాని సూత్రాలపైన ఉండకూడదు. ప్రార్థనను గూర్చిన ఈ సూత్రాలను మనం క్షుణ్ణంగా ధ్యానించి మన దృష్టిని క్రీస్తుపై ఉంచి, ఏ పరిస్థితులలోనైనా మనం తెలుసుకోవలసిన దానిని గూర్చి ఆయనయందు విశ్వాసంతో నేర్చుకోవడం అవసరం.

## ప్రార్థించునప్పుడు క్షమించుడి

ప్రార్థనలో ప్రాముఖ్యమైన అంశం క్షమించడం. యేసు తన శిష్యులతో మీరు ప్రార్థించునప్పుడెల్ల శక్తిని పొందుతారు అని చెప్పాడు (మార్కు 11). "మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థించునప్పుడెల్లను వాని క్షమించుడి." అంతే గాక ఇలాంటి ప్రార్థనలకు కొండలను కదిలించే శక్తి ఉందని చెప్పాడు.

మనలో క్షమించే మనస్సు లేకపోతే మనము సంకుచిత భావాలు గలవారమవుతాము. మన కండరాలు, దవడలు బిగుసుకుంటాయి. మన శరీరం అదుపు తప్పుతుంది. మన ఆత్మలో కూడా అదే జరుగుతుంది. మనలో ప్రవహించే దేవుని ప్రేమ ప్రవాహాన్ని మనము అడ్డుకున్నవారమవుతాము.

యేసు తన శిష్యులతో మీరు నా యందు నిలిచియుంటే నా ప్రేమయందు నిలిచియుంటారు అని చెప్పాడు (యోహాను 15 : 4, 9). కోపం, ఆగ్రహం, విమర్శించే స్వభావం క్రీస్తు ప్రేమలో ఉండవు. క్రీస్తు ప్రేమ కంటె ఎక్కువైన ప్రేమ ఎక్కడా ఉండదు ఎందుకంటె ఆయన మన కొరకు తన ప్రాణాన్ని పెట్టాడు. ఇలాంటి ప్రేమనే మనం ఇతరుల పట్ల కూడా చూపాలని ఆయన కోరుతున్నాడు. మన ఇంటిని, మన స్నేహితులను, మన బంధువులను, మన హక్కులను, మన సమస్తాన్ని, ఆఖరుకి మన ప్రాణాన్ని సహితం క్రీస్తు కొరకు ఫణంగా పెట్టగలిగితేనే మనం క్రీస్తు వారము కాగలము (యోహాను 15 : 12, 13). ఈ ప్రేమ ద్వారానే తీర్పు తీర్చడానికి బదులుగా క్షమించడాన్ని, శపించడానికి బదులుగా దీవించడాన్ని, తిరస్కరించడానికి బదులుగా చేర్చుకోవడాన్ని మనం ఇతరులపట్ల చేయగలం.

ఇలాంటి ప్రేమ మనుష్యునికి అసాధ్యం. అయితే ఒక్కడే తన శ్రమలోను ఇతరులను ప్రేమించే శక్తిగలవాడు. నేను బలహీనుడను. అయితే నాలో ఉన్నవాడు బలవంతుడు, ఆయన ప్రేమాస్వరూపి, సర్వోన్నతమైన ప్రేమతో మనందరిని ప్రేమించినవాడు. మనము ఒకనినొకడు ప్రేమించినయెడల మనము దేవుని యందునిలిచియున్నామనడానికి అది ఒక నిదర్శనముగా ఉంటుంది. ఆయన ప్రేమ మనలో పరిపూర్ణమవుతుంది అని 1 యోహాను 4 : 12 లో చెప్పబడింది.

నేను ఇతరులను ప్రేమించలేనప్పుడు ఆ మాట ఒప్పుకోడానికి నాకు ఎలాంటి సంకోచం ఉండదు. లేక ప్రభువా అతనిని ప్రేమించడానికి ప్రయత్నిస్తాను అని దేవుని కి వాగ్దానం చెయ్యను. నిజాయతీగా ప్రభువా, నేను అతనిని ప్రేమించలేను. నేను బలహీనుడను, అయితే నీవు బలవంతుడవు కాబట్టి నీ ప్రేమకై స్తోత్రములు చెల్లిస్తున్నాను. నాకు కావలసిన వాటిని నాకు అనుగ్రహించినందుకై స్తోత్రాలు అని ప్రార్థించేవాడను. క్రీస్తు నాలో ఉన్నాడని నమ్ముతున్నాను కాని నన్ను నేను ఉపేక్షించుకోలేదు.

ప్రభువంటున్నాడు నా కాడి సులువైనది నా భారము తేలికైనది. తండ్రి అంటున్నాడు నీ నోరు తెరువు నేను దానిని నింపుతాను అని (కీర్తనలు 81 : 10). పక్షులు తమ పిల్లలకు ఆహారాన్ని ఎలా అందిస్తాయో చూడండి. అలాగే ప్రభువు కూడా మీ నోరు తెరవండి, నేను ఆహారాన్ని మీకు అందిస్తాను. మీరు నాయందు విశ్రాంతి నొంది నేను మీకు సమకూర్చేదానిని స్వీకరించండి.

మన సహవాసంలో ఆయనతో ఉన్నప్పుడు మనం వృధాగా ప్రయాసపడనవసరం లేదు ఎందుకంటే ఆయన మనకొరకు సమస్తాన్ని సమకూరుస్తున్నాడు. మనం కేవలం ఆయనయందు విశ్వాసముంచి ఆయన కృపలో ఆయన సామర్థ్యాన్ని, ప్రేమను, క్షమాపణను పొందుకోవడమే.

1 యోహాను 4 : 18-21 లో పరిపూర్ణమైన ప్రేమలో భయముండదు, పరిపూర్ణమైన ప్రేమ భయమును వెళ్ళగొట్టును అని వ్రాయబడి ఉంది. మనము క్రీస్తునందు నిలిచియుంటే ఏ భయమునకు మన యొద్ద తావులేదు. నేను ప్రభువుకు భయపడుతున్నానంటే ఇక నాలో ఆయన పట్ల ప్రేమ లేదు. ఆయన ప్రేమ నాలో నిలిచియుండదు.

✓

## హృదయపూర్వక ప్రార్థన

ఏలీయా మనవంటి మనుష్యుడే అయితే వర్షింపకుండునట్లు అతడు ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరములు వర్షింపలేదు (యాకోబు 5 : 17). ఆ మూడు సంవత్సరములు గడచిన తరువాత మరల వర్షించునట్లు అతడు ప్రార్థన చేసినప్పుడు మరల వర్షము కురిసింది. (1 రాజులు 18 : 42-45).

కీర్తనకారుడు ప్రభువును తన పూర్ణహృదయముతో ప్రభువుకు ప్రార్థించాడు (కీర్తనలు 119 : 58). యూదులందరు పూర్ణమనస్సుతో పూర్ణహృదయముతో దేవుని వెదకి ఆయనకు లోబడ్డారు (2 దిన 15 : 15). వారి పట్టుదలతో కూడిన ప్రార్థనను బట్టి దేవుడు వారికి తన్ను ప్రత్యక్షపరుచుకొన్నాడు.

దైవచిత్తానుసారమైన ప్రార్థనలో మనోవేదన, కనికరము, కన్నీరు, మూలుగులు, జాలి వంటి భారముతో కూడిన ప్రార్థనకు ఆస్కారం ఉంటుంది. యేసు కూడా ప్రజల అస్వస్థతలను చూచి వారియందు కనికరపడి వారిని స్వస్థపరచాడు (మత్తయి 20 : 34) యేసు యాచనలతోను, కన్నీళ్ళతోను తన్ను మరణమునుండి తప్పించగలవానికి ప్రార్థనలను విజ్ఞాపలతోను సమర్పించుకున్నాడు (హెబ్రీ 5 : 7). గెత్సేమనె తోటలో యేసు మనోవేదనకు గురై చెమట రక్తబిందువుల వలె పడునట్లుగా పట్టుదలతో ప్రార్థించాడు (లూకా 22 : 42).

మన హృదయాలను ప్రభువు సన్నిధిలో ప్రోక్షించాలని కీర్తనాకారుడు తెలియజేస్తున్నాడు, ఎందుకంటే ఆయనే మనకు ఆశ్రయదుర్గమై యున్నాడు (కీర్తనలు 62 : 8). ఆయన ఉద్దేశమేమిటో గ్రహించారా? విరిగి నలిగిన హృదయముగలవారికి ఆయన సమీపముగా ఉన్నాడు (కీర్తన 34 : 18). పరిశుద్ధాత్మ మన పక్షముగా మూలుగులతో తండ్రికి విజ్ఞాపన చేయుచున్నాడు (రోమా 8 : 26).

## కొండతో మాట్లాడుట

యేసు అంజూరపు చెట్టును శపించినప్పుడు అది ఒక్కరోజులోనే వాడిపోవుట ఆయన శిష్యులు చూచి ఆశ్చర్యపడ్డారు. అప్పుడు యేసు వారిని ఉద్దేశించి ప్రార్థనాశక్తి వలన ఈ కొండను చూచి నీవు సముద్రములో పడుమని చెప్పినప్పుడు అది నెరవేర్చబడునని వారితో చెప్పాడు (మార్కు 11 : 23).

ఆయా సందర్భాలలో ప్రార్థన తండ్రికి చేయడమే కాక, కొన్ని సమయాలలో నేరుగా పరిస్థితులను ఉద్దేశించి వాటిని మనకు అనుకూలంగా ఆజ్ఞాపించడము కూడా ప్రార్థనలో భాగమే. యేసు తుఫాను గాలులను, ఎగసిపడే అలలను చూచి తండ్రిని ఉద్దేశించి ప్రార్థించలేదు గాని నేరుగా వాటిని గద్దించాడు.

మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి వెలుపలికి రప్పించిన వెంటనే వారికి మరొక పెద్ద ఆపద ఎదురయ్యింది. వారి ముందు ఎర్రసముద్రము, కుడిఎడమల ఎత్తైన పర్వతాలు, వారి వెనుక ఆగ్రహముతో వెంటాడుతున్న ఐగుప్తు సైన్యము, నడిమధ్యలో వారు చిక్కుబడిపోయారు. వారి హృదయాలు భీతిల్లాయి, మోషే దేవునికి ప్రార్థించాడు. అప్పుడు దేవుడు నీవేల నాకు మొఱ్ఱపెట్టుచున్నావు. ఇశ్రాయేలీయులను ముందుకు కొనసాగుమని ఆదేశించు. నీ ఎదుటనున్న సముద్రము పాయలుగా చీల్చబడునట్లు నీవు నీ చేతి కఱ్ఱను సముద్రమువైపు చాపి దానిని ఆదేశించుమని చెప్పాడు (నిర్గమ 14 ::15, 16). ఇక్కడ ఇశ్రాయేలీయులు దేవుని క్రియ కొరకు వేచియుండలేదు, గాని దేవుడే వారి నిమిత్తము కనిపెట్టుకొనియున్నాడు.

మనము దేవుని స్వరాన్ని, ఆయన చిత్తాన్ని గ్రహించలేక పోవడం వలన ప్రభువు నేర్పిన ప్రార్థనను అపార్థం చేసుకుంటున్నాం. నీ చిత్తము నెరవేర్చబడును గాక అను మాట దేవునికి ఇచ్చే ఆదేశము కాదు. పరిస్థితులను దేవుని చిత్తానికి అనుకూలముగా మలచుట. ఆయా పరిస్థితులలో మనమేమి చేయాలో తెలియని సందిగ్దములో ఉన్నప్పుడు ఈ మాటను తరచూ వాడుతుంటాం.

ఇక్కడ ప్రభువు చెబుతున్న మాటలు మనకు ప్రార్థన నేర్పించడం కొరకు కాదు. అసలు అక్కడ చెప్పబడిన మాట నీరాజ్యము వచ్చుగాక , నీ చిత్తము నెరవేరును గాక. మనము దేవుని మాటను విని ఆయన దర్శనాన్ని చూస్తున్నవారము. మనంతట మనముగా కాక ఆయన ఏమి చేయుచున్నాడో దానినే చూచుచున్నాము. ఆయన ఏమి సెలవిస్తున్నాడో దానిని మనము వింటున్నాము. ఆయా పరిస్థితులలో మనము దేవుని చిత్తాన్ని , ఆయన ప్రణాళికను చూచినప్పుడు దానిని పలికినప్పుడు అది ఉనికిలోనికి వస్తున్నది. శూన్యమునుండి దేవుడు తన అద్వితీయ శక్తితో సమస్త ప్రపంచములను నిర్మించిన రీతిగా, పరిశుద్ధాత్మ నడిపింపును బట్టి దేవుని ఆజ్ఞ ఇయ్యబడినప్పుడు దేవుని చిత్తము నెరవేర్చబడుచున్నది.

ఉదాహరణకు, కాలు విరిగిన ఒక వ్య క్తికొరకు నేను ప్రార్థించినప్పుడు, నేను ఆ కాలు యొక్క పరిస్థితిని కాక, ప్రభువు చేసినట్లుగా పరలోకపు స్వస్థతతో అతడు బాగుపరచబడునట్లు నా దృష్టిని జరుగబోవు వాస్తవముపై ఉంచుతాను. నా దృష్టితో ఆ రోగి పరుగెత్తుచు, గంతులు వేయుచు, దేవుని స్తుతించుట చూస్తున్నాను. అప్పుడు నేను ప్రభువు ఆదేశించునట్లుగా, దేవుని శక్తిచేత అతని ఎముక మునుపటివలె పరిపూర్ణ స్వస్థత పొందునట్లు ఆదేశిస్తాను.

రాజు యొక్క పిల్లలముగా మనము స్వీకరించబడిన అధికారమునుబట్టి కొన్నిసార్లు మనము కొండతో నీవు కదిలింపబడవలెనని ఆజ్ఞాపించవచ్చు. వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక చంచలముకాని మన నిరీక్షణను గట్టిగా చేపట్టుకొందము. దేవుడు కాలానికి అతీతుడు గనుక మనము ఒప్పుకొనినవి నెరవేరు సమయము కొరకు వేచియుండవలెను. ఆ సమయములో సందేహించక మనము ఒప్పుదలను సందేహించక అది నెరవేరువరకు స్థిరవిశ్వాసము కలిగియుండునట్లు జాగరూకులమై యుండవలెను.

## స్తుతించు పర్యంతము ప్రార్థించు

దేవుని శక్తి, అయన వాగ్దానములను సమాధాన హృదయముతో నీవు విశ్వసించేంత వరకు, నీ అవసరతలను నీ ప్రార్థనల ద్వారా పొందలేవు. ఫిలిప్పీ 4 : 6, 7 ‘‘దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును.’’ అని మనలను హెచ్చరించుచున్నది.

ఈ క్రమమును గమనించుము. మనము ప్రార్థన ప్రారంభించినప్పుడు, ప్రభువుకు మన విన్నపములు తెలియజేస్తాము. తరువాత ఆసక్తితో కూడిన విజ్ఞాపన చేస్తాము. అయితే అడుగుట నుండి కృతజ్ఞతలు ఎలా చెల్లించగలము. యాచించుట నుండి ఎలా పొందగలము? కేవలము దేవుని సన్నిధిలో ప్రశాంతముగా కనిపెట్టుకొని ఆయన మనలో సంచరించుటను గ్రహించుటను బట్టియే. మనము ఎలా ప్రార్థించాలో ఆయన రేమా ద్వారానైనను దర్శనముద్వారానైనను మనకు తెలియపరుస్తాడు. మన విజ్ఞాపన అనుగ్రహింపబడినదో లేదో ఆయనే మనకు తెలియజేస్తాడు. అది మీ మనస్సులో భారము తొలగించబడుట, లేక సమస్తము ఆయన స్వాధీనములో ఉన్నదను భద్రతా భావనలో ప్రశాంతత కలిగియుండుట కావచ్చు. ఆయన మన మనవులను ఆలకించి ప్రత్యుత్తరమిచ్చినప్పుడు, ఆయన మంచితనమును బట్టి మనము ఆయనను ఆరాధించి, స్తుతులు చెల్లిస్తాము.

కొన్నిసమయాలలో మన మొదటి ప్రార్థనలోనే శాంతి సమాధానాలు లభించకపోవచ్చు. నేను ఒక అంశమును గూర్చి ప్రార్థించినప్పుడు - అనేక దినములు భారముగా ప్రార్థించిన తరువాత నా ప్రార్థన ఆలకించబడినదని తెలియబడినప్పుడు నా హృదయ భారము తొలగిపోయిన భావన నా ఆత్మలో కలిగింది. ఇతర సమయాలలో మొదటి ప్రార్థనలోనే కలిగిన సమాధాన నిశ్చయతలను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాను. సమాధానకర్తయగు దేవుడు మీ హృదయములలో ఏలుచుండునుగాక.

## దేవుని శక్తి కొరకు ప్రార్థించు

కీర్తనలు 50 : 15 లో ఆపత్కాలములో ఆయన మిమ్మును రక్షించునట్లు మీరు ఆయనకు మొఱ్ఱపెట్టుమని ఆయన మిమ్మును ప్రోత్సహించుచున్నాడు. మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదమని హెబ్రీగ్రంథకర్త 4 : 16 లో పిలుపునిచ్చుచున్నాడు.

కాని, తరచుగా ఇందుకు వ్యతిరేకముగా చేయబడునట్లు శోధింపబడుచున్నాము. మనము పాపము చేసి, అయోగ్యులమైనప్పుడు, దేవుని సహాయము ఆశ్రయించక, ఆయన సముఖమునుండి పారిపోయి, దాగుకొనునట్లు పురికొల్పబడుచున్నాము. మన మాలిన్యాన్ని మనమే శుద్ధి చేసుకొని ఆయన సన్నిధిలోనికి ప్రవేశించగోరుచున్నాము. ఆ రీతిగా చేయుట వలన దేవుని కృపను మనము వ్యర్థము చేసుకొని, మన స్వనీతిపై ఆధారపడుతున్నాము. దేవుడు మాత్రమే మనలను కడిగి శుద్ధులుగా చేయగలడు. ఆ రీతిగా చేయడానికి ఆయన ఇచ్ఛయించుచున్నాడు. ఆయన తన శక్తిచేత మనకు నీతివస్త్రము ధరింపజేయగోరుచున్నాడు, గాని మన అవసరతలో మనమాయన యొద్దకు వచ్చినప్పుడు మాత్రమే ఆయన అట్లు చేయగలడు.

శోధన బలమైనదై, మనము దానిని ఎదుర్కొన శక్తిలేనివారమని ఎంచినప్పుడు, దేవునికి మొఱ్ఱపెట్టగలము. మన స్వశక్తితో సాతానుతో పోరాడవలసిన అవసరత లేదు. నిజానికి మనము పోరాడలేము కూడా. అయితే మనలో నివసించువాడు వానిని మునుపే జయించినవాడు. ఆయన మనలను శోధనల నుండి విడిపించును.

మన స్వశక్తిచేత మన శత్రువులతో మనము పోరాడనవసరము లేదని లేఖనము పలుమార్లు జ్ఞాపకము చేయుచున్నది. ప్రతిగా ఆయనయందు మన విశ్వాసముంచవలెను. సాతానును ఎదిరించుటకు మనము దేవునికి అప్పగించుకొనవలెనని యాకోబు 4 : 7 లో చెప్పుచున్నాడు. వాని ఎదిరించినప్పుడు వాడు మనయొద్ద నుండి పారిపోవునను నిశ్చయతను కలిగియున్నాము. 2 కొరింథీలో మన యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావు గాని దేవుని యెదుట దుర్గములను సహితము పడద్రోయజాలినంత బలముగలవి (2 కొరింథీ 4 : 5). వాటిచేత దేవుని జ్ఞానమునకు వ్యతిరేకమైన దేనినైనను నిశ్చయముగా నిర్మూలించగలము. మనము ఆయన మహాశక్తి యొక్క బలము వలన స్థిరులముగా నున్నాము. దేవుని సర్వాంగకవచమును ధరించుకొనుట ద్వారా అపవాది తంత్రములను ఎదిరించుటకుశక్తిమంతులమగుదుము.

## ప్రార్థనలో దేవుని సంచాలనము

మనము ఎలా ప్రార్థించాలి, ఏమి ప్రార్థించాలి, మనకు ఏ సమాధానం కావాలి అనేవే ప్రార్థనలో ప్రాముఖ్యమైనవి కావు. దేవుని యొద్దకు వచ్చి ఆయనకు మన మనవులు చేసుకుంటాం. అయితే ఇలాంటి దృక్పథం ప్రార్థన యొక్క నిజరూపానికి ఒక తార్కాణం మాత్రమే.

రోమా 8 : 26 లో మనము ఎలా ప్రార్థించాలో మనకు తెలియదు అని వ్రాయబడి ఉంది. మన అవగాహన పరిమితమైనది. మన దృక్పథం నుండే సమస్తాన్ని మనం చూస్తుంటాం. అలాంటి సందర్భాలలో పరిశుద్ధాత్ముడు ప్రార్థనలలో మనకు సహాయం చేస్తాడు.

మన బలహీనతలలో పరిశుద్ధాత్ముడు మనకు సహాయం చేస్తాడు. మన బలహీనతలను ప్రభువు సన్నిధిలో కప్పిపుచ్చనవసరం లేదు. మన బలహీనతలలో ఆయన శక్తి పరిపూర్ణమగుచున్నది. మనలను మనము దేవునికి అప్పగించుకున్నయెడల దేవుడు మన ప్రార్థనా జీవితములో మనకు తోడుగా ఉంటాడు.

యుక్తముగా ప్రార్థన చేయడానికి తగిన మాటలను పరిశుద్ధాత్ముడు మన నాలుకకు అందిస్తాడు. నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము అని వ్రాయబడి ఉన్నది. దేవుని సన్నిధిలో త్వరపడి మాటలాడవద్దు. ఆయన పరమందు ఉన్నాడు. మనము భూమిమీద ఉన్నాము కాబట్టి మన మాటలు కొద్దిగా ఉండాలి (ప్రసంగి 5 : 1, 2). ప్రార్థనలో మన మనస్సులను ప్రశాంతపర్చుకుంటే పరిశుద్ధాత్మ మనలో వసిస్తాడు.

మనము ఎలా ప్రార్థించాలో పరిశుద్ధాత్ముడు మనకు బోధించినప్పుడు, ఆయన బయలుపరచిన దానిని మనము ప్రార్థించగలము. మనము ఆత్మలో ఎల్లప్పుడు ప్రార్థించినయెడల మన ప్రార్థనలు ప్రేరేపణగలవి గాను, నడిపింపుతో కూడినవిగాను, శక్తివంతముగాను, పరిశుద్ధాత్మచేత స్థిరపరచబడినవిగాను ఉండును. "అయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను మన మనవి ఆలకించునని మనమెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము." (1 యోహాను 5 : 14, 15). మనలో పరిశుద్ధాత్మ వలన కలుగు ప్రేరేపణల వలన కలుగు ప్రార్థనలే దేవునికిష్టమైన ప్రార్థనలు.

పరిశుద్ధాత్మ స్వరాన్ని వినడానికి నిన్ను నీవు శృతి చేసుకొనకుండ, ప్రశాంతపరచుకొనకపోయినట్లయితే నీ ప్రార్థనలకు ఆటంకం కలుగుతుంది. నా నిజజీవితంలో సంఘప్రార్థనలలో ఈ ఆటంకాలు ఎదుర్కొన్నాను. ఆయా సమయాలలో పరిశుద్ధాత్మ బయలుపరచినదానిని నేను అనేక వత్తిళ్ళవలన తెలియజేయలేకపోయాను. దేవుని సంచాలనాన్ని నేను గమనించినప్పుడు మౌనంగా ఉండడమంటే ఎంతో ధైర్యంతో కూడుకున్నది. కొన్నిసార్లు ఆయా సందర్భాలలో వచ్చిన వత్తిళ్ళ వలన నా మనస్సుకు నచ్చినట్లు నేను చెప్పడం జరిగింది అని ఈ సందర్భంగా ఒప్పుకుంటున్నాను. అలా ప్రార్థించినట్లయితే మనకు దేవుని సన్నిధిలో లభించేది అసౌకర్య మైన మౌనమే గదా?

మన ప్రార్థనలలో ఏకీభవించేది త్రిత్వములోని పరిశుద్ధాత్మ ఒక్కడే కాదు. యేసు తండ్రి కుడిపార్శ్వమున కూర్చుండి మన పక్షముగా విజ్ఞాపన చేస్తున్నాడు. ప్రార్థన అనేది దేవత్వము యొక్క క్రియ. నేను తండ్రి కుమార పరిశుద్ధాత్మ ప్రవాహముచేత పట్టబడ్డాను.

# 9

# ప్రభువు ఉత్తరమిస్తున్నాడు

ప్రతిరోజు జర్నలింగ్ వ్రాయాలని నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను. దేవుడు మనకొరకు దాచియుంచిన వాటిలో స్వస్థత, జ్ఞానము, అనేవి కొన్ని. ఇవి దేవుడు ఇతరులతో పాటు మనకు కూడా ఇస్తున్నాడు. ఇటువంటి సాక్ష్యాలను గూర్చి నేను ప్రతిరోజు మెయిల్ బాక్స్‌లో చూస్తుంటాను. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది స్త్రీ, పురుషులు, యవ్వన క్రైస్తవులు, పరిపక్వత చెందినవారు, కాపరులు తమ అభిప్రాయాలను నాకు తెలియజేస్తుంటారు. ఇలా తమ జర్నలింగ్ అనుభవాలను నాతో పంచుకున్నవారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**ఈ జర్నలింగ్‌లో వ్రాసుకున్నవన్నీ మీ ఆత్మీయ జీవితాలకు ఎంతో మేలు కలిగిస్తాయి. మరోవిధంగా చెప్పాలంటే, మీ ఆత్మీయ జీవిత ప్రారంభ స్థితిలో ఇవి మీకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయి. అయినప్పటికీ ఆత్మీయ సలహాదార్లకు, మీ జర్నలింగ్ సంగతులు తెలియజేస్తూ వాటిని లేఖనాలతో పరిశీలించాలి.**

ఈ ఉదాహరణలు అనేక సత్యాలను దృష్టాంతపరుస్తున్నాయి. మొదటిగా, ఇవి అనేక యుగాలుగా, అనేక సంస్కృతులకు చెందిన వారికి, దేవుని స్వరాన్ని వినగోరినవారికందరికి సాధ్యమవుతోంది. రెండవదిగా, ఈ విధానాలు సర్వశక్తిగల దేవునితో ముఖాముఖిగా మాట్లాడే గొప్ప సూచనలను అందిస్తాయి. చివరిగా, నేను దేవునితో ఎలాంటి జర్నలింగ్ సహవాసాన్ని కలిగియున్నానో ఈ సాక్ష్యమిచ్చేవారు కూడా అలాంటి సాక్ష్యాన్ని పొందియున్నారు. మనమందరం **ఉన్నవాడను** అనే ఒకే దేవునితో, ఒకే ప్రభువుతో సంబంధం కలిగియున్నామనడానికి ఇది ఒక గొప్ప ఋజువు.

## తుఫానును చూచి భయపడవద్దు

"నీవు నాకేమి చెప్పగోరుతున్నావు?"

"నీవు అమాయమైన కన్నులు గల చిన్నబిడ్డవు. ఆకాశంలో కమ్ముకున్న మేఘాలను చూడు. నా చేతులు నిన్ను సంరక్షిస్తాయి. తుఫానులు కొంత ఆందోళన కలిగిస్తాయి. ఉరుములు, మెరుపులకు నీవు భయపడనవసరం లేదు ఎందుకంటే నా చేతులు నీ చుట్టు వేసి నిన్ను అక్కున చేర్చుకుంటున్నాను."

"నా చేతులు నిన్ను పట్టుకున్నప్పుడు, నీ పాదాలు నామీద పెట్టి తుఫాను సంగీతానికి అనుగుణంగా మనం నాట్యమాడవచ్చు."

**ఏ సంకోచం లేకుండా నాట్యమాడు. నీ హృదయం కొట్టుకుంటున్నది భయంతో కాదు ఉత్సాహంతో. ఈ గాలి నా వస్త్రాలను నీ చుట్టు కప్పుతోంది. నేను ఏం చేస్తున్నానో ఆశ్చర్యంతో గమనించి చూడు. ఈ గందరగోళం మధ్య నీవు నా సమాధానాన్ని కనుగొంటావు.**

కెరోల్

## నేను పొరపాటు చేయను

"చిన్నా, నేను నిన్ను అర్థం చేసుకున్నాను. నీ ఈ అనుమానాలను బట్టి నేను నిన్ను గద్దించబోవడం లేదు. నాకు నీ హృదయవాంఛ తెలుసు, అది మంచిది, పవిత్రమైనది. నీ అనుమానాలన్నీ నీవు విశ్వాసంలో అడుగుపెట్టిన వెంటనే కనుమరుగవుతాయి. నీవు ఒక మనిషివే గనుక కొన్ని పొరపాట్లు చేస్తావు, అయితే నేను వాటి సంగతి చూసుకుంటాను. నీ ఎదుగుదల క్రమంలో నా మాటలను నీవు అవగాహనా లోపంతో గ్రహిస్తావు గనుక ఏ అపాయం నిన్ను తాకకుండా నేను నిన్ను కాపాడుతాను. నీవు పొరపాట్లకు తావులేని విధంగా ఎదిగడానికి నన్ను విశ్వసించు. నీవు అడగబోయే వాటిని ఇవ్వడానికి నేను ఇప్పటికే సిద్ధంగా ఉన్నాను. పొరపాట్లు జరుగుతున్నాయని చింతించకు."

**"నేను నమ్మదగిన వాడను, నన్ను హత్తుకో. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఒక తండ్రి తన పిల్లలు చేసే పనులను ఎల్లప్పుడు సరిచేస్తాడు గాని ఎల్లప్పుడు వారిని దండించడు. ఎందుకంటే పొరపాట్ల ద్వారానే పిల్లలు నేర్చుకుంటారు. అయితే వారు అపాయానికి, కీడుకు, హానికి కారణమయ్యే పొరబాట్లు చేయడానికి ఏ మాత్రం తావివ్వడు. భవిష్యత్ జ్ఞానము కలిగి, నిన్ను అపాయము నుండి తప్పించగల నన్ను నీవు నమ్మడం లేదా? నీ హృదయాన్ని నేను ప్రేమిస్తున్నాను, నా యందు విశ్వాసం ఉంచు."**

అజ్ఞాతవ్యక్తి

## న్యూనతాభావం నుండి స్వస్థత

"నేను దర్శనాన్ని చూచినప్పుడు, నేనూ, యేసుక్రీస్తు కలసి నడుస్తున్నాము. ఆ దర్శనాన్ని నడిపించుమని నేను పరిశుద్ధాత్ముని వేడుకున్నాను. ఉన్నట్టుండి, నేను క్రమంగా నా పరిమాణం తగ్గుతూ చివరకు కనుమరుగయ్యాను. ఆ దర్శనాన్ని చూచినప్పుడు 'నేను ఎక్కడకు వెళ్ళాను?' అన్న ఆలోచన నాకు కలిగింది."

"అకస్మాత్తుగా దృశ్యం మారింది. నా ఎడమవైపునుండి తల పైకెత్తినప్పుడు అక్కడ తండ్రి ముఖాన్ని నేను చూచాను. ఆయన భూమి పుట్టకముందు కొన్ని యుగాలకు పూర్వమే నా గురించి ఆయన ఆలోచిస్తున్నాడని నేను అర్థం చేసుకున్నాను. ఆయన తన ఆలోచనలలో నా గురించి యోచిస్తున్నాడు."

"ఆ దృశ్యం మరలా మారింది. ఇంతకు ముందులాగే నేను ఎడమవైపు నుండి ఆయనను చూశాను. కాని ఆయన పైనుండి దేనికోసమో క్రిందికి చూస్తున్నాడు. ఆయన ఎడమవైపుకు నేను

చూచినప్పుడు శుక్రము, అండము కలిసి వస్తున్నాయి. అది నన్ను పుట్టించేటప్పుడు ఆయన ముఖంలో కనిపించే ఉత్తేజం. అప్పుడాయన 'ఇదిగో బక్ వచ్చాడు' అని అనడం నాకు వినబడింది.''

**''మరలా దృశ్యం మారింది. అయితే ఈసారి ఆయన పైకి ఇంకా రూపుదిద్దుకోని నా తల్లి గర్భాన్ని చూస్తున్నాడు. అయన నన్ను చూస్తూ, నా జీవిత ప్రణాళికలను గూర్చి, ఉద్దేశాలను గూర్చి ప్రేమగా మాట్లాడుతున్నాడు. ఆ దర్శనం అంతటితో ముగిసింది. ఆయనే నా నిజమైన తండ్రి అని నేను గ్రహించాను. ఆయన మా నాన్న. నా ఇహలోక తల్లిదండ్రులకు అప్పటికి నేను ఉన్నానన్న సంగతే తెలియదు.''**

''యుగాలకు పూర్వమే ఆయన నా గురించి ప్రణాళిక రచించి, నేను గర్భములో ప్రవేశించడాన్ని ఉత్తేజంతో ఆయన చూశాడు. అప్పుడాయన నా తల్లికి నేను ఉన్నానని తెలియక ముందే తన జీవాన్ని నాలో ప్రవేశింపజేశాడు.''

**''ఈ దర్శనము ఇంతకు ముందు నేనెరుగని గొప్ప దేవుని గూర్చిన అవగాహనను నాకు కలిగించింది. నేను ఎదిగేటప్పుడు నా వ్యక్తిత్వాన్ని గురించి ఎక్కువగా ఆలోచించేవాణ్ణి. కాని నా తండ్రి నాకు తన్ను కనుపరచుకుని, నేను భూమ్మీద పడకముందే నా గురించి ప్రణాళిక సిద్ధపరచి, నాలో తన జీవాన్ని ప్రవహింపజేశాడు. ఆయన నా ఉనికిని ఎవరూ గుర్తించకముందే నన్ను సంపూర్ణంగా ఎరిగిన నిజమైన తండ్రి.''**

బక్

## దేవుని స్వరాన్ని వినడం చెరసాల గోడల వెనుకనున్న జీవితాలను సమూలంగా మారుస్తుంది

''ప్రభువు నా ప్రార్థనలు విని వాటిని గూర్చి నాతో మాట్లాడతాడని నేనెన్నడు ఊహించలేదు. అలాంటి గొప్ప సహవాసాన్ని గత కొన్ని మాసాలుగా నేను సంతోషంతో అనుభవిస్తున్నాను. పరిశుద్ధాత్మ నాకు తన జ్ఞానాన్ని అనుగ్రహించి, అంధకారంలో ఉన్న నా హృదయాన్ని తన వెలుగుతో నింపాడు. ఈరోజు నేనెప్పుడైనా జైలు ఆవరణంలో నడిచేటప్పుడు ప్రభువు నాతో నడుస్తున్నాడని, నా ఒంటరితనాన్ని పోగొడుతున్నాడని నేను గ్రహిస్తున్నాను. ఇలాంటి నాకు ఇంతకుముందెన్నడూ కలుగలేదు. నేను ఆయన మహా శక్తిని విశ్వసించడం వలన ఆయన నా మార్గాన్ని వెలుగుతో నింపి, నన్ను నడిపిస్తున్నాడు.

స్టీవెన్

## వ్యాపారంలో జర్నలింగ్ వెలువరించిన అభిషేకము

''నా భర్త లియోకు వాళ్ళ ఆఫీసులో ఒక పెద్ద ప్రాజెక్టు పని అప్పగించబడింది. గత కొన్ని మాసాలుగా దాని గురించి సతమతమవుతున్నాడు. అది అనుకున్న సమయంలో ముగించాలనుకున్నప్పటికీ ఆ పని ఎంతకీ పూర్తికావడం లేదు. ఎన్నో గంటలు, మీటింగులలోను, చర్చా కార్యక్రమాలల్లోను గడిపి తన పరిష్కారం కనుగొనాలని ప్రయత్నించినప్పటికీ ఎలాంటి పురోగతి

కనిపించడం లేదు.''

**''తరువాత ఒక వారాంతంలో తన సమస్యను నా ముందు పెట్టి దీనికేదైనా పరిష్కారం లభిస్తుందా అని అడిగాడు. అప్పుడు నేను దీనిని జర్నలింగ్‌లో పెట్టి దేవుని అడుగు అని చెప్పాను. (నిజానికి ఆ పని అతనికి అప్పగించినప్పుడే దేవునితో సంభాషించమని నేను చెప్పాను). ఆలస్యంగా అయినా ఇప్పుడు అతడు దేవుని ఎదుట తన సమస్యను విన్నవించి ఆయన జవాబులను, ఆలోచనలను జర్నలింగ్‌లో వ్రాసుకున్నాడు.''**

**''సోమవారం అతడు ఆఫీసుకు వెళ్ళినప్పుడు అతనితో పాటు అనేకమంది సెమినార్‌లో మాట్లాడారు. కాని లియో యొక్క ఆలోచనలు, సూచనలు వినూత్నంగా ఉన్నాయని అధికారులు మెచ్చుకుని వాటిని అమలుపరచమని ఆదేశించడం జరిగింది.''**

దేవుని వేడుకున్నట్లయితే ఆయన శ్రేష్ఠమైన ఆలోచనలతో మనలను నడిపిస్తాడు. ఆయన మనలో ప్రవహింపజేసే పరలోకపు సృజనను స్వీకరించి వాటిని అనుసరించడమే మనం చేయవలసింది. అప్పుడే మన జీవితాలలో ఆయన అభిషేకం సమృద్ధిగా కురిసి మన జీవితాలు ఆనందంతో వెల్లివిరుస్తాయి.

ఛారిటీ

## స్వప్నంలో గణితం?

1995 లో నా భర్త రోజర్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ థీసీస్ కొరకు పని చేస్తున్నాడు. అతడు రోబోటిక్స్ మీద 'కైనమాటిక్స్ అండ్ డిజైన్ ఆఫ్ ఎ క్లాస్ ఆఫ్ ప్యారలల్ మ్యానిపులేటర్స్' అనే శీర్షికన ఆ థీసిస్ సమర్పించవలసి ఉంది. అందులో రోబోలను నియంత్రించడానికి కొన్ని గణితసూత్రాలు, సమాసాలు అవసరం. వాటిరూపకల్పన మీదనే అతడు పనిచేస్తున్నాడు.

**ఒకరోజు రాత్రి అతడు నిద్రించేటప్పుడు రోజర్‌కు దర్శనంలో రోబోట్‌ను నియంత్రించే సమాసం కనిపించింది. అతడు వెంటనే లేచి దానిని వ్రాసుకున్నాడు. ఆ తరువాత 33 పేజీల సమాసాన్ని అతడు ఆ థీసిస్‌లో సమర్పించాడు. ''నాకు ఎల్లప్పుడు తన జ్ఞానాన్ని, నడిపింపును, శక్తిని నిరంతరంగా అందించిన దేవుని కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను'' అని అతడు చెప్పాడు.**

సూసన్

## మరిన్ని వ్యాపార పరిష్కారాలు

''నేను 1992 నుండి జర్నలింగ్ వ్రాసుకుంటున్నాను. నా వ్యాపారంలో దేవుడు ఎన్నో వ్యాపార సమస్యలను పరిష్కరించుకోవడానికి తన పరిష్కారాలను, అలాగే అమ్మకాలు పెరగడానికి చేపట్టవలసిన చర్యలను గూర్చిన జ్ఞానాన్ని అందిస్తున్నాడు.''

"వ్యాపారాభివృద్ధి కొరకైన సెమినార్ నిమిత్తం నేనూ, నా భార్య ఒక బ్రోచర్ తయారు చేస్తుండగా, ఎంతకీ మా పెన్ను కదలడం లేదు. అప్పుడు జర్నల్‌లో ప్రభువు నాకు కావలసిన దానినంతటిని ఒక నకలుగా ఇచ్చాడు. నేను వాటిని ఎత్తి వ్రాసుకున్నాను."

బిల్ (కెనడాలోని ఒక అంతర్జాతీయ సంస్థ యొక్క బిజినెస్ సొల్యూషన్స్ మేనేజర్)

## స్వప్నం ద్వారా ప్రోత్సాహం

ఒక రాత్రి నేను బేస్‌బాల్ జట్టులో ఒకనిగా ఉన్నట్లుగా కలగన్నాను. అందులో నేను కొట్టే ప్రతి బంతిని ౯ఎవరూ పట్టుకోలేకపోతున్నారు. ప్రతి బంతి మైదానం ఆవల పడుతూ ఉంది. అలాగే నేను బంతిని విసిరినప్పుడు ఎవరూ కొట్టలేక సతమతమై, చివరికి ఓడిపోయారు. ఈ స్వప్నం నన్నెంతో ఉత్తేజపరచింది. దక్షిణాఫ్రికాకు చెందిన నాకు అసలు ఆ ఆట గురించిన ఓనమాలు కూడా తెలియవు."

"ఆఫ్రికాలో ఉన్న మేము అమెరికాలోని 'ఫారిన్ ఫ్లేవర్' అనే మినిస్ట్రీతో జతకల్సి పనిచేయడానికి ప్రభువు పిలిచాడు. అమెరికా ప్రజలు భిన్నమైన వారు, వారి అలవాట్లు భిన్నమైనవి. మేము వారితో ఎలా పనిచేయగలము అని భావిస్తున్న తరుణంలో ప్రభువు నాకు ఏమాత్రం తెలియని బేస్‌బాల్ ఆటలో నన్ను నడిపించినట్లుగా తన పరిచర్యలో నేనెరుగని ప్రజలతో, క్రొత్త ప్రదేశాలలో ఆయన పని జరిగించడానికి నన్ను పిలుస్తున్నాడని నేను గ్రహించాను. ఆ బంతులను నేను ఎలా ఎదుర్కొన్నానో అలాగే ప్రతి సమస్యను, పరిస్థితిని, ఆటంకాలను ఎదుర్కొంటానని ప్రభువు నాకు చూపాడు."

"ఈ స్వప్నం వ్యక్తిగతంగా నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. దూరప్రాంతాలలో సువార్తను గూర్చి ఆందోళన చెందిన నాకు ఈ స్వప్నం ద్వారా నాలో ఉన్న భయాలన్నీ ప్రభువు పోగొట్టాడు. ఆయన నాకు ఇచ్చిన సామర్థ్యాన్ని బట్టి నేను ఆయన పని జరిగించగలనని నేను దృఢపరచుకున్నాను."

రుడాల్ఫ్ (ఓహియోలోని సీనియర్ సంఘకాపరి)

## ప్రభువులో ఉంటే బలవంతుడవు కాగలవు

"ప్రభువా, నీవు నాకేమి చెప్పగోరుతున్నావు?"

"నీవు అన్నిటిలో పరిపూర్ణత సాధించాలని చూస్తూ నిన్ను నీవు శ్రమపరచుకుంటున్నావు. నేను నిన్ను పిలచి, నీలో నివసించినప్పుడు మన ఇద్దరి కలయిక ద్వారా వెలువడి ఫలితాలు గొప్పవిగా ఉంటాయి. నేను చాక్లెట్‌ను అయితే నీవు పీనట్‌వు. మన ఇద్దరి సమ్మేళనం ద్వారా ఇంకెక్కడా లభించని రుచికరమైన పధార్థం తయారవుతుంది.

"నీవు దుఃఖాన్ని మాని, నాలో ఆనందించాలి. నీ బలహీనతలన్నిటిని నా వరం ద్వారా నేను నింపుతాను. నాపై ఆధారపడినప్పుడు, నా రాజ్యంలో నీకు అవసరమైన వాటిని నీకు సమకూరుస్తాను."

అజ్ఞాతవ్యక్తి

## నేను నిన్ను ప్రేమించిన ప్రకారం నీవు ప్రేమించు

“తండ్రీ, జేన్నీ పట్ల నేను తగినంత ప్రేమగా, అన్యోన్యంగా మెలగడం లేకపోతున్నాను. అతిగా ప్రేమను చూపడం వలన నేను చులకన అవుతానే అనే భావనతో ఒకవేళ నేను అమెపట్ల ఆధిక్యత కలిగి ఉన్నానా? దీని గురించి నీవు నాకేమి చెప్పగోరుతున్నావు?”

“ఒకరి వ్యవహారాల్లో ఒకరు జోక్యం చేసుకుంటున్నామేమో, అధిక ప్రేమ ప్రదర్శిస్తే చులకన అవుతామేమో అనే మీ తలంపుల వలన మీరు కలిగియుండాల్సిన ప్రేమ, సంతోషాలను పొందలేరు. ప్రేమ ఇవ్వడమే కాదు తీసుకోవడం కూడా. అయితే ఇందులో స్వార్థానికి తావు ఉండకూడదు. నీవు దేన్నైతే విత్తుతావో దానినే కోస్తావు. కనుక ప్రేమ అనే విత్తనాన్ని నాటినప్పుడు ఆ ప్రేమ అనే పంటను నీవు సమృద్ధిగా కోస్తావు.”

“నేను మిమ్మును ప్రేమించినట్లుగా మీరు ఒకరినొకరు ప్రేమించుకోవాలి. హృదయపూర్వకంగా ప్రేమించినప్పుడు ఇతరులు మన వద్ద ఏం పొందుతున్నారు అని కాకుండా మనమింకా ఏమి ఇవ్వగలం అని కూడా చూడాలి. నేను మిమ్మును ప్రేమించిన ప్రకారం మీరు కూడా షరతుల్లేని ప్రేమను కలిగియుండాలి. ఈ దర్శనంలో నీ కనుచూపు మానవునిపైన కాక దేవునిపైనే ఉంచాలి. ఎందుకంటే ఆయన పేమించాడు, తన కుమారుణ్ణి ఇచ్చాడు.”

“జెన్నీని ఒక పువ్వులా చూసుకో. ఒక పువ్వును జాగ్రత్తగా సంరక్షించుకున్నట్లయితే అది విప్పారి నీకు పరిమళ సువాసనను వెదజల్లుతుంది. నీవు పువ్వుకు నీరు పోసినపుడు సూర్యకాంతి దానిమీద పడినప్పుడే అది పుష్పిస్తుంది. అలాగే మీ ప్రేమ, అన్యోన్యత కలిగిన దాంపత్యం కూడ నా అభిషేకముతో కూడిన వెలుగు మీ మీద ప్రసరించినప్పుడు అది మిమ్మును బలపరుస్తుంది.”

“నీవు చులకనగా భావించబడతావు అనే భయం నీకక్కరలేదు. ఆమె నిన్ను ప్రేమిస్తోంది, నీకే కట్టుబడి ఉంటోంది. ఆమె కొరకు నీవు ఏమి చేస్తావో అది ధనం దాచుకున్నట్లుగా ఉంటుంది. నిజానికి నీకు కలిగిన సమస్తాన్ని అమ్మి దాచబడిన ముత్యం గల పొలాన్ని కొన్నట్లుగా ఆమె కొరకు సమస్తాన్ని క్రుమ్మరించాలి. ఈ రోజు ఆమెతో సున్నితంగా వ్యవహరించు, ఆమెకుసేవ చెయ్యి. పిల్లలకు ఆమె చేసే సేవలో సహకరించు.”

ఆమెకు సమస్తం ఇవ్వడం వలన నీవెన్నడూ చింతించవు. నేను సమస్తాన్ని విడిచి నా ప్రాణం బలిగా పెట్టినందుకు నేనెన్నడూ చింతించలేదు. తన ప్రాణమును ఇచ్చువానికంటే ఎక్కువైన ప్రేమగలవాడు ఎవడూ లేడు. నా ప్రేమను పొంది ఆ ప్రేమనే ఆమెకు పంచు. మీరు ఒకరినొకరు ప్రేమించాలనేదే నా ఆజ్ఞ. ఇలా చేయడం ద్వారా నీ సంతోషం పరిపూర్ణమవుతుంది. మైక్, నా ప్రేమ ఎల్లప్పుడు నీకు ఉంటుంది.

మైక్ (కెనడా)

## నేను నీ చేతిలో ఏమి ఉంచానో . . .

"నేను సముద్ర తీరాన ప్రభువును చూచాను. నేను ఆయనతో కలసి నీటి మీద రాళ్ళు విసరివేస్తున్నాను. నేను విసిరిన రాయి మూడుసార్లు గెంతి నీట మునిగింది. ప్రభువు విసిరిన రాయి గెంతుతూ కనుచూపుమేరకు వెళ్ళింది. నేను మరలా రాయి విసిరాను. అది ఈసారి ఐదుసార్లు గెంతి నీట మునిగింది. ప్రభువు మరలా రాయి విసిరాడు. ఆ రాయి గెంతుతూ మరలాకనుచూపుమేరకు వెళ్ళింది. నేను మరలా రాయి తీసుకున్నాను. అప్పుడు ప్రభువు నన్ను వారించి తన చేతిలో ఉన్న రాయి నా చేతిలో పెట్టి విసిరివేయమని చెప్పాడు. నేను విసిరినప్పుడు నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. అది గెంతుతూ నా కనుచూపుమేర దాటిపోయింది. అప్పుడు ఆయన చిరునవ్వుతో, "పాల్, నేను చేతిలో పెట్టినది నీవు తీసుకున్నదానికంటే ఎక్కువదూరం వెళుతుంది" అన్నాడు. నా పనులన్నీ సఫలమవడానికి కారణం ఆయన నా చేతిలో తన విజయాన్ని పెట్టడమేనని అప్పుడు నేను గ్రహించాను.

పాల్ (ఇంగ్లండ్)

## నా ఆనందం నీవే

"ప్రభువా గత రెండు వారాలుగా నేను లక్ష్యం లేకుండా కొట్టుకుపోతున్నాను. నాకెందుకు ఇలా జరుగుతుందో నీకు తెలుసు. నాకు నీవు కావాలి. నేను నీతో సన్నిహితంగా గడపాలి. నా జీవితం దానిపై ఆధారపడిఉంది. ఈ ఉదయకాలంలో నాతో మాట్లాడు."

"నేను సంతోషంగా నాట్యమాడడం నీకు బాధగాను, అర్థం కాకుండాను ఉండవచ్చు. అయితే నేను ఎప్పుడూ గత వైఫల్యాలను పట్టించుకోను. నీవే నా ఆనందం. నీవు నాకు ఆనందకరమై ఉన్నావు."

"మరి నేను ఎందుకు తరచుగా వైఫల్యం చెందుతున్నాను?"

"అవి గతించాయి, కడిగివేయబడ్డాయి, మరుపు చేయబడ్డాయి, నీవు వాటిని ఒప్పుకున్నావు. నీలో నా మనస్సును, నీ మనస్సును చూడు. ఏది కావాలో కోరుకో. నా మనసుల్లో జీవిస్తూ ఆనందిస్తావా? లేక నీ మనస్సులో నీ పాపాలతోను, వైఫల్యాలతోను, శ్రమలతోను జీవితం సాగిస్తావా? శ్రేష్ఠమైన దానిని కోరుకో. నా పాదాల వద్ద కూర్చుని నేర్చుకో. నాలో జీవించు. నా సన్నిధిలో నీకు విశ్రాంతి, సమాధానం లభిస్తాయి."

అజ్ఞాతవ్యక్తి

## నీవు విజయం సాధించాలని కోరుతున్నాను

**"మూడు నెలల తర్వాత నేను మరలా జాగింగ్ మొదలు పెట్టాను. నేను ఎంతదూరం పరుగెత్తాలో నా మనస్సునడిగి తెలుసుకోవాలని ప్రయత్నించాను. మనస్సు ఇంకా ముందుకు సాగాలనుకున్నా, శరీరం అందుకు సహకరించడం లేదు. అయితే ఆ దశలో ప్రభువు స్వరం నాకు వినబడింది. 'లిండా, నీవు విజయం సాధించాలని నేను కోరుతున్నాను'.**

లిండా

## నీ లక్ష్యానికి లోబడు

"నేనెందుకు లోబడాలో చెప్పు?"

"నా జవాబు పొందడానికి నీ డిస్కులో స్పేస్ లేదు, ప్రింట్ తీసుకోడానికి ఇంకూ లేదు. అయితే, నీవు ఎందుకు లోబడాలో కారణం చెబుతాను విను. నీవు నీ తండ్రినైన నాకు లోబడడానికి సృజించబడ్డావు. కొందరు తాము ఎదిగిన తరువాత నా నిమిత్తము తమ శక్తిని, స్థాయిని వదులుకోడానికి ఇష్టపడరు. నీవు వారిలో ఒకరిలా ఉండవద్దు జెస్."

జెస్సీ

## నిన్ను ఇక్కడకు తెచ్చినవాడను నేనే

**"ప్రభువు గత దినాన నాకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పించాడు. అది ధర్మశాస్త్రాన్ని అనుసరించి నడచుకోవాలా లేక ఆత్మను అనుసరించి నడచుకోవాలా?"**

నేను ఫిలిప్పీన్ దేశానికి మా సంఘం చేత ఒక మిషెనరీగా పంపబడ్డాను. అక్కడ జరిగిన ఒక ఆక్సిడెంట్ మూలంగా నేను మరలా కెనడాకు చికిత్స నిమిత్తమై రావలసి వచ్చింది. నేను కోలుకున్నాక మా సంఘం నన్ను తైవాన్‌కు పంపాలని తీర్మానించారు. నాకైతే మరలా ఫిలిప్పీన్‌కే వెళ్ళాలనిపించింది. దీనిని గురించి నేను ప్రభువును అడిగినప్పుడు ప్రభువు నాతో పై అధికారులకు లోబడియుండుమని చెప్పి ఒక దర్శనాన్ని అనుగ్రహించాడు."

**"అందులో ప్రభువు శిష్యులు పడవలో ప్రయాణం చేస్తుండగా ఆయన వారియొద్దకు నీళ్ళమీద నడుస్తూ వస్తున్నాడు. నేను ఇంకా ఆ దర్శనాన్ని చూస్తుండగా నేను కూడా ఆ పడవలో ఉన్న దృశ్యం నాకు కనిపించింది. అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న మేము ప్రభువు మా వద్దకు వచ్చి ఆయనకూడ మాతో కలసి ప్రయాణించినప్పుడు సముద్రము గాలి నిమ్మళించాయి."**

**అప్పుడు ప్రభువు నాతో ఇలా అన్నాడు. "నీ జీవితంలో జరిగే ఏ పరిస్థితిలోనైనా నేను నీ ప్రక్కనే ఉండి నిన్ను నడిపిస్తూ ఉంటాను. నిన్ను నేనే ఇక్కడికి నడిపించాను కాబట్టి నీవేమీ ఆందోళన చెందవద్దు. ఈ దర్శనాన్ని పొందిన తరువాత లేఖనాన్ని అనుసరించియే కాకుండా ఆత్మను అనుసరించి కూడా జీవించడం నేను నేర్చుకోగలిగాను.**

సిండీ (తైవాన్)

## నీ పేరుతో సహా నిన్ను ఎరిగియున్నాను

"నేను స్త్రీల వలన పతనము కాకుండునట్లు ఎంతో శ్రమించాను. నా కాబోయే జీవిత భాగస్వామి కొరకు అన్వేషిస్తూ అందుకొరకై దేవుని సహాయం కొరకు ప్రార్థించాను."

"ప్రభువా నేను చేసుకోబోయే అమ్మాయి ఏ జాతి నుండి, ఏ నేపథ్యం, ఏ రంగు కలిగి ఉండాలి?"

"ప్రభువు నాతో ఇలా అన్నాడు. నీవు తల్లి గర్భంలో ఉన్నప్పుడే నేనునిన్ను చూశాను. నీ కొరకు నా ప్రణాళిక సిద్ధపరచి యుంచాను. ఇంతవరకు నీ జీవితంలో జరిగినదంతా అనుకోకుండా జరిగినది కాదు. అది నేను నిర్ణయించిన ప్రణాళికే."

"ఆదాముకు గాఢనిద్ర కలుగజేసి అతని ప్రక్కటెముకలలోనుండి స్త్రీని నిర్మించి అతనికి భార్యగా ఇచ్చాను గదా. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడనైన నా వైపు చూడు."

"ప్రియ ప్రభువా, నా కన్నులు తెరిపించి నేను నీ కుమారుడనని నాకు జ్ఞాపకము చేసినందుకై నీకు స్తోత్రాలు. నీ యందు విశ్వాసముంచి, నా జీవితములో కొనసాగుటకు నాకు సహాయం దయచేయి. నీవు నేడు నాకనుగ్రహించిన మాటలను బట్టి నీకు కృతజ్ఞతలు."

పాస్టర్ అకింటయో (నైజీరియా)

## ఆయన స్వరం చేత కాపాడబడడం

"నేను నా సోదరి ఒక సినిమాకు వెళ్ళేటప్పుడు దగ్గర దారి అని వేరొక మార్గంలో వెళుతున్నాం. అప్పుడు ఉన్నట్టుండి వేరే మార్గంలో వెళ్ళాలని నాకనిపించింది. అప్పుడు నేను నా సోదరితో మనం వేరే మార్గంలో వెళ్దామని చెప్పి ఆ చిత్రానికి వెళ్ళాం. మేము ఇంటికి వెళ్ళినప్పుడు మా అమ్మ మీకేం కాలేదు కదా అని అడిగింది. కాలేదంటూ ఏం జరిగిందని మేము అడిగితే ఆ మార్గంలో కారు ప్రమాదం జరిగింది అని చెప్పింది. నిజానికి తాము ఎప్పుడు వేరే మార్గంలోకి వెళ్ళామో అప్పుడే ఆ ప్రమాదం జరిగింది అని తెలుసుకుని ప్రభువును స్తుతించాము."

**అజ్ఞాత వ్యక్తి**

## నీవు జన్మించినప్పుడు నేనెంతో ఆనందించాను

**"నా కుమారుడా, నీకు జన్మదిన శుభాకాంక్షలు. నిన్ను కలుగజేసిన చేతులను చూచి నేనెంతో ఆనందించి నిన్ను సాదరంగా ఈ లోకంలోనికి ఆహ్వానించాను. నా ఘనతవు నీవే."**

**మైకేల్**

## నీ పట్ల నా ప్రేమను విశ్వసించు

దేవుడు ఈ వ్యక్తికి జర్నలింగ్ ద్వారా సహాయం చేస్తున్నాడు. ఎందుకంటే ఈ వ్యక్తి కొన్ని విషయాలలో తృణీకరించబడి మనసున గాయపరచబడింది.

"కీర్తనలు 95 : 7-9 లో కీర్తనకారుడు తాను పలికినట్లుగా ప్రారంభమవుతుంది. కాని మధ్యలో దేవుడు మాట్లాడుతున్నట్లుగా ఉంటుంది. ఈ జర్నల్ కూడా మొదట దేవుడు పలికిన మాట కనిపిస్తుంది. నీవు క్రీస్తులో నూతన సృష్టివి."

"నేను క్రీస్తునందు నూతన సృష్టిని. పాతవి గతించెను సమస్తమును క్రొత్తవాయెను. నీ బలహీనతలన్నిటికి నా ప్రేమే సమాధానం. నా ప్రేమను నీ హృదయంలో పునరుజ్జీవింపజేస్తున్నాను. నా ప్రేమను గూర్చి ఎలాంటి సందేహం పెట్టుకోకు. ఎందుకంటే నిన్ను నా సొంతం చేసుకోవడం కోసమే నేను నా ప్రాణం పెట్టాను."

నీ కొరకు శ్రేష్టమైనదానిని దాచియుంచాను. మనం కలసి లోకాన్ని జయిద్దాం. నీవు నా దక్షిణహస్తానివి. నీకు నా సమాధానాన్ని అనుగ్రహిస్తాను. నా ఆత్మలో నిలిచియుండు. నా సమాధానాన్ని పొందు."

అజ్ఞాత వ్యక్తి

## సింహాసన మందిరంలో

"లీడర్స్ స్కూల్‌లో వేకువనే లేచి దేవుని ఆరాధనలో స్తుతిగీతాలతో ఆయన కృపాసింహాసనం వద్దకు వెళ్ళాలని కోరుతున్నాను. నేను గొప్ప సింగర్‌ను కాను. అయితే ప్రభువు నా స్తుతి సింహాసనంపై ఆసీనుడవుతాడని ఆశిస్తున్నాను."

"నన్ను దేవుని సింహాసనపు గదిలోనికి కొనిపొమ్మని పరిశుద్ధాత్మను వేడుకున్నాను. అక్కడ నేను తండ్రిని చూస్తున్నాను. సింహాసనం ప్రక్కనే ప్రభువు తన కుడిచేతిని ఆనించి నిలబడ్డాడు. యేసు యొక్క కాళ్ళు తీరుబడిగా నిలుచుని ఉన్నట్లుగా ఉంది. నా కన్నులు యేసుపై ఉంచి ఆయనను గూర్చి పాడడం మొదలు పెట్టాను. నా దృష్టి పూర్తిగా ఆయనపై కేంద్రీకరించి ఆయన కళ్ళలోకి చూస్తూ నిలబడ్డాను."

"అకస్మాత్తుగా తండ్రి సింహాసనం నుండి క్రిందకు దూకి తన చేతులు చాచి నేను కూడా ఇందులో భాగమవ్వాలనుకుంటున్నాను. వెంటనే నేను సరే, నేను మీ యిరువురినీ స్తుతించి కీర్తిస్తాను అని చెప్పాను."

"యేసు మరియు మన తండ్రి ఇద్దరూ ప్రక్కప్రక్కనే నిలబడగా నేను స్తుతిగీతము అందుకున్నాను. తండ్రి యేసువలె మానవరూపంలో లేడు. ఆయన తెల్లని వెలుగువలె ఉన్నాడు. ఈ దర్శనంలో వారిద్దరు ఒకే ఎత్తు కలిగి ఉన్నారు."

"కొన్ని నిమిషాల తరువాత యేసు తన చేతులు చాచి నన్ను దగ్గరకు తీసుకుని తండ్రి కూడా నన్ను హత్తుకున్నాడు. నేను వారి ఆలింగనంలో అలాగే ఉండిపోవాలనిపించింది. ఆ ప్రదేశాన్ని విడిచి రావాలనిపించలేదు. నేను తండ్రి రొమ్ము మీద ఉన్నాను. ఇంతకంటె మంచి స్థలమేదైనా ఉంటుందా? అయితే కొంతసేపటి తరువాత యేసు నా వద్దకు వచ్చి నన్ను తండ్రి రొమ్మునుండి వెనుకకు లాగి ద్వారము వైపు చేయి చూపి 'వెళ్ళి నా ప్రజలకు ఈ ప్రేమను పంచు' అన్నాడు."

"దేవుని పరిచర్య చేయడం నాకు అప్పటివరకు ఎంతో శ్రమతో కూడుకున్నదిగా అనిపించేది. అయితే ఈ దర్శనము తరువాత అది నాకెంతో సులువుగా అలవోకగాను అనిపిస్తోంది. ఆయన నా పట్ల తనకున్న ప్రణాళికలను చూపి నన్ను తన సేవకు ఉపయోగించుకుంటున్నాడు. యేసూ! నీకు కృతజ్ఞలు చెల్లిస్తున్నాను."

బక్

పదోన్నతి నావలన కలుగుతుంది

"ఈ వ్యక్తి పదోన్నతి పొందడానికి తనకున్న వనరులు, సామర్థ్యం సరిపోవడం లేదని బాధపడుతున్నాడు. ఈ ఆలోచనలతో ఎంతో నిరాశకు గురి అవుతున్నాడు."

"నా కుమారుడా, నేను పేతురు, యోహాను, యాకోబులను ఏ అర్హత ప్రాతిపదికన వారిని ఎన్నుకున్నాను. ఏ సామర్థ్యం ఉందని వారికి నా తలాంతులనిచ్చాను. నీవు నిరాశకు గురి కావద్దు. నేనింతకు ముందు సంఘానికి తెలియజేశాను. ఈ లోకంలో జ్ఞానులను సిగ్గుపరచడానికి వెఱ్ఱివారిని నేను ఎన్నుకున్నాను."

"పేతురు కాలంలో ఎంతోమంది జ్ఞానులుండగా నేను పేతురుకే నా సువార్త ప్రకటించే అధికారమిచ్చాను. నా సొంతకుమారుడైన యేసు కూడా ఆనాటి జ్ఞానులలో ఒకడుగా ఎంచబడలేదు. కాని ఆయన ద్వారానే నేను సర్వలోకానికి నిత్యజీవమిస్తానని వాగ్దానం చేశాను."

"నీకు వచ్చిన తక్కువ మార్కులు నా దృష్టిలో అది ఏమాత్రం పట్టించుకోదగింది కాదు. నీకు పదోన్నతి రావడానికి నా కృపయే ముఖ్యంగాని నీ మార్కులు కాదు. నా అభిషేకం నీ మీద క్రుమ్మరింపబడే వరకు నీవు సహనంతో వేచియుండు."

"నీ సామర్థ్యాలపై నీవు ఆధారపడి జీవించవద్దు. సంతోషముతో కూడిన దీనమనస్సు ఇప్పుడు నీవు కలిగియుండి నా ఆత్మను ఆశ్రయించి విశ్వాసంలో స్థిరముగా ఉండు."

అజ్ఞాతవ్యక్తి

## చిన్న బాలిక సైతం . . .

ఒక ఏడేళ్ళ బాలిక మొదటిసారిగా తన జర్నల్‌లో ఇలా వ్రాసుకుంది.‘‘నీవు ఎందుకు ఇంతగా మమ్ములను ప్రేమిస్తున్నావు?’’

‘‘ఎందుకంటే మీరు నా పిల్లలు గనుక.’’

‘‘ప్రభువా, నీవు నాకు ఏమైనా చెప్పగోరుతున్నావా?’’

‘‘ఔను, చాలా చాలా ప్రాముఖ్యమైనది చెప్పగోరుతున్నాను. నేను మిమ్ములను ఎంతో ఎంతో ప్రేమిస్తున్నాను అని.’’

‘‘ఇంకా ఏమైనా చెప్పగోరుతున్నావా?’’

‘‘లేదు.’’

‘‘ప్రభువా, ఈ రాత్రివేళలో నీవు నాతో మాట్లాడినందుకు నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.’’

అదే బాలిక మరునాటి ఉదయం రెండవసారి జర్నలింగ్‌లో ఇలా వ్రాసుకుంది.

‘‘ప్రియ ప్రభువా, గత జర్నలింగ్ వ్రాసుకోవడంలో నాకు సహాయపడినందుకు నీకు స్తోత్రాలు. నేను ఇప్పుడు నిన్నొక ప్రశ్న అడుగగోరుతున్నాను. ‘చిన్నపిల్లలను నా యొద్దకు రానియ్యుడి, వారినాటంకపరచకుడి, దేవుని రాజ్యము ఇలాటి వారిదే’ అని ఎందుకు అన్నావు?’’

‘‘ఎందుకంటే నేను వారి రక్షకుడను, వారిని ఎంతో ప్రేమిస్తున్నాను గనుక.’’

ఆ బాలికతో పాటు ఆమె తండ్రికూడా మత్తయి సువార్త 19 : 13-15 వచనాలు చదివి ఆ సంఘటనను తమ మనో దృశ్యంలో పరికించారు. యేసు చిన్నపిల్లలను తన దగ్గరకు తీసుకున్నాడు. ఆ దృశ్యాన్ని ఆమె తన జర్నల్‌లో ఇలా వ్రాసుకుంది.

‘‘నేను ప్రభువు ఒడిలో కూర్చున్నాను. ఆయన ఒక చేతిని నా భుజము మీద, మరొక చేయి నా నడుము మీద వేసి, ’దేవుడు నిన్ను దీవించును గాక’ అన్నాడు.

ఛారిటీ

## నా వలన నింపబడు

జర్నలింగ్ వలన మనకు ఎంతో శాంతి సమాధానము లభిస్తాయి. కాని ఈ బిజీ జీవితంలో ఎవరూ అంత సమయం దేవునితో గడపడానికి కేటాయించడం లేదు.

"నేను ప్రభువుతో కలసి సముద్ర తీరాన నడుస్తున్నాను. కొంతసేపటి తరువాత మేము ఒక పడవ ఎక్కాము. యేసు పడవను తెడ్లతో నడిపిస్తూ ఉండగా నేను నా చేతులను నీళ్ళలో పెట్టి ఆడుకుంటున్నాను. నీళ్ళు వేడిగా ఉన్నాయి. నేను నా ప్రేమను ప్రభువుకు వ్యక్తపరిచాను. ఆయన నా ప్రేమను స్వీకరించాడు. మరల మేము ఒడ్డుకు చేరి మరలా తీరాన నడవడం ప్రారంభించాము. అప్పుడాయన నాతో 'మనం కల్సి నడుద్దాం, కల్సి పరుగెత్తుదాం, కలసి నవ్వుకుంటూ ఒకరి సమక్షంలో ఒకరం ఆనందంగా గడుపుదాం' అన్నాడు.

"నా చేత నింపబడగోరేవ్యక్తి ఇతరుల అవసరాలలో ఖాళీగా కూర్చోడు. అవసరతలో ఉన్నవారిని నీవు సందర్శిస్తే నీలో వారు నన్ను చూస్తారు."

కేరల్

## నా జీవితాన్ని పంచుకో

నేను ప్రభువును గూర్చి ధ్యానించేటప్పుడు ఆయన సిలువపై వ్రేలాడే దృశ్యం నాకు కనబడింది.

అప్పుడాయన నాతో అన్నాడు. "నీ పాపానికి పాపస్వభావానికి ఇక్కడ మరణశిక్ష విధించబడింది."

మరల నేను ఆయన సమాధిని చూచాను. అక్కడ ఆయన సమాధి ప్రక్కనే పునరుత్థాన శరీరములో నిలిబడి ఉన్నాడు.

"ఇక్కడే నీకు జీవము అనుగ్రహించబడింది. నీవు నూతన స్వభావాన్ని ధరించుకున్నావు."

మరలా ఆయన తన సింహాసనము మీద ఆశీనుడైయుండడం నాకు కనబడింది. దాని ప్రక్కనే ఒక గది కూడా ఉంది. అది నా కొరకే అని నేను గ్రహించాను.

ఆయన నా చెయ్యి పట్టుకొని నాతో ఇలా అన్నాడు. "వచ్చి నా ప్రక్కనే కూర్చో. ఇక్కడినుండే నీకు నా శక్తి లభిస్తుంది. నీ రారాజు బిడ్డవు. నీకు నా రాజ్యాధికారాన్ని ఇస్తాను. నా పిల్లలు అనేకమంది నా మాటలు ఆలకించక ఇలాంటి గొప్ప అవకాశాన్ని వదులుకుంటున్నారు. నేను వారికి వాగ్దానం చేసిన గొప్ప ఆశీర్వాదాలను కాలదన్నుకుంటున్నారు. నా దీవెనలు పొందాలంటే వారు నా సింహాసనం వద్దకు వచ్చి, నా అధికారాన్ని, శక్తిని పొంది వాటిని ఇతరులకు పంచి యివ్వాలి. నా జీవితాన్ని పంచుకోవడమంటే నా సిలువను, నా పునరుత్థానాన్ని నా సింహాసనాన్ని పంచుకోవడమే.

"చిన్నబిడ్డా, నా సింహాసనం వద్దకు నిరభ్యంతరంగా వస్తూ ఉండు."

అజ్ఞాతవ్యక్తి

## దర్శనాన్ని దృఢపరచిన ప్రవచన వాక్యము

"ప్రకటన 1 : 6 లోని వాక్యభాగము నా హృదయాన్ని ఎంతగానో హత్తుకుంది. 'ఆయన మనలను తన తండ్రియైన దేవునికి ఒక రాజ్యముగాను యాజకసమూహముగాను చేసెను.' ఆయన మనలను తన రాజ్యములోనికి నడిపిస్తున్నాడు.

"యేసు వేగంగా ప్రవహించే ఒక నదికి ఆవల నిలుచున్నాడు. ఆయన పొడవైన బలిష్టమైన కుడిచేతిలో రెండు తాళపు చెవులు ఉన్నాయి. ఆయన ఆవల నుండి తన చేతులు చాచి వాటిని నాకిస్తున్నాడు. ఆయన ఎడమచేయి నన్ను పట్టుకుని ఆ నదిని దాటిస్తోంది. అకస్మాత్తుగా ఆ నదీ ప్రవాహం పైకెగసి ఆయన ముఖాన్ని నాకు మరుగు పరచింది. ఆ నీరు క్రిందికి వచ్చినప్పుడు నేను మరలా ఆయన ముఖాన్ని చూడగలిగాను.

"నా కన్నులను ప్రభువుపై ఉంచి, నేను ముందుకు సాగి వెళ్ళాను. ఆ నదీప్రవాహము నన్ను ముంచెత్తింది. ఆయన చేయి ఇంకా నన్ను పట్టుకుని ఉన్నప్పటికీ నేను కేక వేసినప్పుడు ప్రభువు నా చేయి ఇంకా గట్టిగా పట్టుకున్నాడు. నేను అద్దరికి చేరిన తరువాత ఆయన తన తాళపు చెవులను నా హస్తాన్ని తెరచి మరణముపైనను, అపవాది క్రియలపైనను విజయం సాధించిన తన శక్తిని అధికారాన్ని నాకిచ్చి నిన్ను నేను నడిపిస్తాను. నీవు నా పరిచర్యలో కొనసాగు అని చెప్పాడు."

మరునాడు సంఘు కూడికలో ఒక స్త్రీ లేచి ప్రవచన వాక్యమెత్తి ఈ జర్నల్ వ్రాసిన వ్యక్తితో ఇలా ప్రవచించింది. నీకు ఇవ్వబడిన తాళపు చెవులను నీవు ధైర్యముతో ఆయన సేవకు వినియోగించు అన్నది. జర్నలింగ్‌లో తాను వ్రాసుకున్నది ఆమె ప్రవచనం ద్వారా అక్కడ దృఢపరచబడింది.

అజ్ఞాతవ్యక్తి

## నా మార్గములో చిన్న అవాంతరాలు

ఈ జర్నల్ వ్రాసిన వ్యక్తి ప్రభువు తనను ఒక లక్ష్యం వైపు నడిపిస్తున్నాడని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాడు. అయితే, ప్రభువు నడిపించే ఆ మార్గంలో అనేక అడ్డుబండలు ఉన్నాయనఇ అతడు ఆందోళన చెందుతున్నాడు. అందుకు ప్రభువు ఇలా సమాధానమిచ్చాడు :

"నేను నీ ప్రభువును కానా? పరిస్థితులన్నీ నా స్వాధీనంలో లేవా? నేను ఒకటి నెరవేర్చాలని తీర్మానించుకున్న తరువాత దానిని ఎవరు అడ్డగించగలరు? ఏవి అడ్డుబండలని నీవు అనుకుంటున్నావో అవి నా మార్గములో తాటాకుల వంటివి. నీకు సంబంధించిన విషయాలన్నిటిలో నన్ను నీవు సంపూర్ణంగా విశ్వసించు."

అజ్ఞాతవ్య క్తి

## నీకు మంచివాటిని చూపుతాను

ఈ మహిళ తనలో ఏ దుర్గుణాలు ప్రాముఖ్యంగా ఆయనకు ప్రీతికరం కానివి ఏమున్నాయో చూపమని ప్రభువును వేడుకున్నది.

"నీకు నేను మంచి వాటిని చూపుతాను. కాని నీవు వాటిని అందుకోలేవు. ఎందుకంటే నీవు నీలో ఉన్న సద్గుణాలను కాక దుర్గుణాలనే పెద్దవి చేసి చూస్తున్నావు. నేనైతే నీలో ఉన్న మంచివాటిని చూస్తున్నాను. చెడ్డవి నెమ్మదిగా నిన్ను విడిచిపోతాయి. కనుక నీవు నా మంచివాటిని చూచి వాటియందు ఆనందించాలి."

**నీ హృదయం నాపట్ల పవిత్రంగా ఉంది. నీ హృదయంలో ఉన్న ప్రేమ, ప్రేరణ, నైతిక గుణాలక్షణాలు ఇవన్నీ నావే. మిగిలినవన్నీ నీవు ఏమరుపాటుగా ఉన్నప్పుడు సాతాను నీలో ప్రవేశపెడుతున్నాడు. వాటినిగూర్చి నీవు చింతించవద్దు. నా యందు విశ్వాసముంచి నేను నీలో ప్రవేశపెట్టే శ్రేష్ఠమైనవాటిని స్వీకరించి నా ప్రేమలో నీవు నిలిచియుండు.**

జోయన్నా

## నీ సమస్యలు పొర్లిపారవు

**"నా బిడ్డా, నా వద్దకు రా, నాతో కలసి నడువు. తీరానికి వచ్చే అలలను చూడు. అవి ఎన్నటికీ వాటి పరిధిని దాటకుండా వాటికి సరిహద్దులను నిర్ణయించాను. నీ సమస్యల పట్ల నీవు విచారించకు. అరణ్యములో ఇశ్రాయేలీయులకు మన్నా అనుగ్రహించి వారి అవసరతను తీర్చినట్టే ఇప్పుడు నీ అవసరత ఎద్దైనా దానిని తీర్చగలను. నా యందు విశ్వాసముంచి నీ అవసరతలను నాకప్పగించు. నేను నీ అక్కరలు తీర్చి నీకు కావలసిన వాటిని సమకూరుస్తాను. నీవు చేయవలసిందల్లా నా యందు విశ్వాసముంచి నాపై ఆధారపడు."**

"నా బిడ్డా, నెమ్మది కలిగి సమాధానముతో ఈ దినం ముందుకు సాగు."

అజ్ఞాతవ్యక్తి

## నీ విజయాన్ని నేనే

"ప్రభువా, నీవు పట్ల చూపుతున్న ప్రేమ, సంరక్షణలను బట్టి నేను కూడా నిన్ను ప్రేమిస్తున్నాను. నేను నీతో మాట్లాడగోరుతున్నాను. నా మాటలను ఆలకించడానికి నీవు సమయం కేటాయిస్తావా?"

"నా బిడ్డా, నేను నిన్ను ఎంతో ప్రేమిస్తున్నాను. నా ప్రేమ నీవు గ్రహించలేనంత లోతైనది, బలమైనది. రాబోయే రోజులలో ఈ ప్రేమే నిన్ను స్థిరపరుస్తుంది. నీవు కృంగిపోయినప్పుడు, అలసిపోయినప్పుడు, కలత చెందినప్పుడు నా ప్రేమ నిన్ను కమ్ముతుంది. ఈ సంగతులు గ్రహించి ఆనందించు."

ఇతరుల జీవితాల్లో నీవు కోరుకునే ఎదుగుదల కనిపించడం లేదని నీవు ఆందోళన చెందకు. నా యందు సమాధానం, నెమ్మది కలిగియుండు. నీవు నా పనిముట్టువు. ఒక పని జరగడానికి బాధ్యత పనివానిదే గాని పనిముట్టుది కాదు. జీవితంలో గెలవడానికి నీవు ఒత్తిడికి గురి కానవసరం లేదు. నేనే నీ విజయాన్ని. నా యందు విశ్వాసముంచి, ఇతరుల జీవితాల్లో నేను చేసే కార్యాలను చూడు."

"ప్రభువా, నీవెంత మంచివాడవు! నీ నుండి సమస్తాన్ని పొందుతాను."

"అయితే నా ప్రేమను పొందు. అది నీలో ఒక ఊటలా ప్రవహిస్తుంది. నేను నిన్ను ఎలా ఆదరిస్తున్నానో చూడు. నా బిడ్డా, నా మాటలను విశ్వసించు. నా రొమ్ము పై నిన్ను ఎలా ఆడిస్తున్నానో చూడు. నేను ఎత్తుకుని కాపాడుతున్నాను. ఈ లోకములోనిది ఏదీ నీకు హాని కలుగజేయదు, నేను నీకిచ్చు ప్రేమ, సంతోషం, సమాధానం, నెమ్మది - వీటిని నీ నుండి దోచుకోలేదు. నేను నీకు బోధిస్తాను. ప్రయాసపడక, నాయందు ఓపిక కలిగియుండు. నేను నీ హృదయాన్ని చూస్తున్నాను. నాకు విన్నవించేవన్నీ అవి జరగకముందే పొందియున్నావని విశ్వసించు.

అజ్ఞాతవ్యక్తి

## నా ద్వారా నీవు విజేతవు

"ప్రతి పనిలోను నిన్ను నీవు ఒక పరాజితునిగా, పనికిరానివానిగా చూచుకుంటున్నావు. అందుకే నీవు పని ప్రారంభించడానికి ముందే చేతులెత్తేస్తున్నావు. పోరాడే యోధుడు రణరంగానికి వెళ్ళినప్పుడు పరాజయం తప్పదని భావిస్తే, విజయం సాధించడానికి కావలసిన బలాన్ని, ధైర్యాన్ని పెంచుకోలేడు. ఫలితంగా ఓటమి అనివార్యమవుతుంది."

"అయితే నేను నిన్ను అలా చూడడం లేదు. నీలో ఉన్న అబద్ధాలను, దురభిప్రాయాలను నేను అంగీకరించలేను. నీవు నా కుమారుడవు, నిన్ను నేను నా అమూల్యమైన రక్తమిచ్చి కొన్నాను. నీవే నా విజయానివి. జయించువాడివి. నా తండ్రికి ఆనందానివి. అయితే, దేవుని జ్ఞానానికి వ్యతిరేకంగా నిలిచిన అవిశ్వాసాలను, భక్తిహీనమైన వాటిని నీలో చొరబడడానికి చోటిచ్చావు. వాటిని నీవు గుర్తించి, నీ జీవితంలోనుండి వాటిని తరిమివేయడానికి నేను సహాయపడతాను. నీ దృష్టి నాపై ఉంచు. నేను దీనిని చేయగలను. నేను ఉన్నవాడను అను గొప్పవాడను.

నీవు నా శిష్యులకంటె ఏమాత్రం భిన్న మైనవాడవు కాదు. వారు కూడా నాతో నడచినప్పుడు అనేకమార్లు అవిశ్వాసంతో తొట్రిల్లి పడిపోయారు. అయితే నేను వారిని విశ్వాసంలో, నా సహవాసం స్థిరపరచాను. నేను నమ్మదగినవాడను. నీపట్ల నా విశ్వాస్యత ఎంతో గొప్పది.

నీవు నావాడవు. అపొస్తలులు ఎలా నావారో నీవును అలాగే నావాడవు. వారు నాకెక్కువ నీవు తక్కువ కాదు. నాలో ఎలాంటి పక్షపాతము లేదు. వారిలాగే నీవు కూడా నా బిడ్డవు. కనుక అవిశ్వాసముతో కూడిన నీ పాపము విషయమై మారుమనస్సు పొంది నాపై దృష్టియుంచి, నీ నా మాటలను స్వీకరించు. అప్పుడు జీవితంలో నిన్ను గొప్ప మార్పులను చూడగలవు.

బిడ్డ తన తండ్రి యందు విశ్వాసముంచినట్లు నీవు నాయందు విశ్వాసముంచు. నీ కుమారుడైన జోషియాను నీళ్ళలోకి దూకు నేను పట్టుకుంటాను అని నీవు చెప్పినప్పుడు అతడు నీళ్ళలోనికి దూకడానికి భయపడ్డాడు. అయితే నీవు అతనిని పదే పదే ప్రోత్సహించి ధైర్యపరచినప్పుడు, అతడు నీ మాటలయందు విశ్వాసముంచి నీళ్ళలోనికి దూకాడు. అనేకసార్లు అతడు దూకి, దూకి, చివరకు నీ సహాయం లేకుండానే నీళ్ళలోనికి దూకేవరకు నీవు అతనికి జాగ్రత్తలు చెబుతూ అతని ప్రక్కనే ఉన్నావు. ఇప్పుడు అలాగే నా మాటలను నీవు నమ్ము. నేను నిన్ను పట్టుకుంటాను. నా హస్తాలలో నీవెల్లప్పుడూ క్షేమంగా ఉంటావు. నీవు మునిగిపోకుండా నేను నిన్ను కాపాడుతాను. నీలో విశ్వాసాన్ని పెంపొందిస్తాను.

**మైకేల్ (కెనడా)**

# 10

# యూదా - ప్రేమను పంచడం

**పాటి పశ్చిమ న్యూయార్క్‌లో పెరిగింది. ఆమె యవ్వనంలో ఉన్నప్పుడు రేడియోలో పాటలను వినిపించే డాని అనే అతని కార్యక్రమం ప్రతి రోజు వినేది. ఆతను యవ్వనస్తుల మధ్యలో ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగినవాడు. యవనస్తులు ఎక్కడ గుమిగూడితే అక్కడ డాని యొక్క స్వరము రేడియోలలో పెద్దగోలచేయుచుండెను.**

కళాశాలలో తరువాత కొంతకాలం న్యూయార్క్ రాష్ట్రంలోని వేరే ప్రాంతానికి తరలినాడు. ఒక దినం టీవి.లో వార్తలు వింటూ ఉండగా, పాటి చాలా ఆశ్చర్యానికి గురి అయింది, ఆమె యవ్వనంలో ఉన్నప్పుడు తరచుగా విన్నటువంటి స్వరాన్ని ఆమె గుర్తుపట్టింది. దాని రేడియో జాకీగా ఉన్నప్పుడు అతను టి.విలో కూడా ఒక ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి అయినాడు. పాటి ఆ స్వరాన్ని వినగానే డాని యొక్క రూపాన్ని గుర్తు తెచ్చుకుంది. పాటి టి.విలోని డాని కార్యక్రమం వచ్చే చానలే పెట్టుకొని చూచేది. ఆమె ఎప్పుడైతే డాని ప్వరాన్ని వింటుందో, అది డాని యొక్క కార్యక్రమం అని గుర్తించేది.

ఈ యొక్క పుస్తకములోని సూత్రము, నీతి, ధర్మము మరియు కధలు దేవుని యొక్కస్వరాన్ని మీ యొక్క ఆత్మద్వారా వినడానికి సహాయపడతాయి, మీయొక్క జీవితాలను దేవుడు ఏవిధంగా నడిపిస్తాడో సరి కలిగి ఉండుడి. అదే విధంగా క్రొత్త ఆలోచనలను ఏ విధంగా అభివృద్ధిపరచుకోవాలో మీరు నేర్చుకున్నారని ఆశిస్తున్నాను. కాని ఎప్పుడైతే నీవు అక్కడే ఆగిపోతావో, అప్పుడు దేవుడితో ఉన్న గొప్ప సంబంధాన్ని నీవు కోల్పోతావు. ఏదైనా పాటి, డానిలో కలిగి ఉన్నదో ఆ సంబంధాన్ని.

పాటి డాని యొక్క స్వరాన్నే కాకుండా అతని ముఖాన్ని కూడా గుర్తుపట్టగలుగుతుంది. కాని ఆమె అతన్ని వ్యక్తి గతంగా ఎరుగదు. వాళ్లిద్దరు ఎప్పుడు కూడ వాళ్ల యొక్క ఆలోచనలు గాని, మనోభావాలను కాని పంచుకోలేదు. వాళ్ల మధ్య ఎటువంటి ప్రేమ కాని, స్నేహం కాని లేదు. ఒక వ్యక్తి పరిచయం లేకుండా ఆ వ్యక్తి యొక్క గుణగుణాలను మనము తెలుసుకోవడం చాలా అసంభవం.

మనము మళ్లీ మొదటికి వద్దాం. దేవుడి యొక్క తలంపులను, ఆలోచనలను ఆయన తన బిడ్డలలో పంచుకోవడం ఆయన యొక్క లోతైన హృదయాలోచన, ఆయనతో సహవాసాన్ని కలిగి ఉండటానికి ఆయన యొక్క స్వరాన్ని గుర్తించగలగడం చాలా ముఖ్యవిషయం, కాని మన యొక్క గమ్యం దేవుని యొక్క స్వరాన్ని తెలుసుకోవడం కాదు గాని, దేవుడిని తెలుసుకోవడం.

యేసుక్రీస్తు ప్రభువు మనతో చెప్పిన విధంగా అద్వితీయ సత్యదేవుడైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము, మన రక్షణ హక్కు కాదు గాని మనకు దేవునితో ఉన్న సంబంధము, నిత్యజీవమనేది ఎల్లప్పుడు జీవించడం కాదు గాని, ఆయన ప్రేమతో మనము ఎదగాలి.

తెలుసుకోవడం అనేమాట గ్రీకు పదమైన గైనోస్కో అనే పదం నుండి వచ్చింది. ఈ మాట తాత్కాలికమైన, సామాన్యమైన అనే పదాలకు సంబంధించినది కాదు, తెలివిగల, పరిచయస్తుడు అని

అర్థము. గైనోస్కో అనే పదము అన్యోన్యమైన సంబంధము, ఈ పదాన్ని ఆదికాండము 4 : 1 వ వచనములో ఆదాము, హవ్వ గురించి చెప్పబడింది. గెనోస్కో అనేపదము భార్యాభర్తల అనుభంధము గురించి చెప్పబడింది ఇది నిత్యజీవము. ఈ కారణమును బట్టి మనము విడుదలచేయబడ్డాము, మనము లోతైన, అన్యోన్యమైన ప్రేమ బంధం. అది తండ్రితోను, కుమారుడితోను కలిగి ఉండి అది ప్రతి సమయమందును ఎంతో మధురంగాను, నిత్యజీవముగా ఎదుగును.

గెనోస్కో అనే పదానికి ప్రతిరూపమైన హెబ్రీ మాట యూదా, ఈ పదాన్ని ప్రార్థనలో ఉండే ప్రేమ, సహవాసానికి ఉపయోగించడానికి, ఇష్టపడతాను. ప్రార్థన అనేది ఒక క్రియ కాదు కాని అది ఆయనతో కలిగి ఉండే సంబంధం. మనము జ్ఞానము యొక్క అవతలి వైపున ఉన్న ప్రార్థన, విన్నపము, మొఱ, స్తుతి, మరియు కృతజ్ఞతా పూర్వక మనస్సుతో ముందుకు వెళూతూ మనము సృష్టించుకున్న ప్రేమ బంధకాలకై తిరిగి రాకుండ ఉండటం. దయచేసి నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు, ఎవరైతే యూదా నుండి బయటపడలేదో, వారు చాలా అపాయములో ఉన్నట్లే, ఎంచేతనంటే సామాన్యమై మతసంబంధమైన చురుకుదనము ఉన్నట్లే.

## ఆయన నిన్ను ప్రేమించగోరుతున్నాడు

ఆయన మిక్కిలి వాంఛగల ప్రేమ నీపట్ల ఎప్పుడైతే మనము యేసు క్రీస్తును మన జీవితంలోకి ఆహ్వానిస్తామో, మనము ఆయన పనిలో నియమింపబడ్డాము. మన అన్యమత ప్రవేశము మొదలుకొని ప్రభువు తిరిగివచ్చు సమయము వరకు ఉండు కాల పరిమితి వివాహమునకు ప్రధానము చేయబడు సమయము వలే మనము ఈ భవిష్యత్తు, కలలు, సంతోషము భోధలు, జయాలు మరియు సత్తా, తెలియపరచుకోవడం. పౌలు కొరింధీ సంఘమునకు చెప్పిన విధంగా, ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని (2 కొరింధీ 11 : 2) గొఱ్ఱెపిల్ల వివాహ మహోత్సవముతో క్రీస్తు రాకడలో ఎత్తబడుటకు మనము కూడా వధువు సంఘములో పాలిభాగస్తులమై ఉండాలి.

మన వివాహ ప్రధాన సమయాన మనకు నిశ్చయింపబడిన భర్త మనతో సహవాసానికై మిక్కిలి వాంఛ కలిగి ఉంటాడు. మన **హృదయా**లోచనలను ఆయనతో పంచుకోవాలను కుంటాడు, అంతే కాకుండ ఆయనతో సవావసము కలిగి ఉండాలి అనుకుంటాడు, ఒకరి ప్రేమను ప్రేమను ఒకరితో పంచుకోవాలనుకుంటాడు. దేవుడు పాటితో మాట్లాడిన మాటలు ఆమె డైరిలో ఈవిధంగా ఉన్నాయి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నీ **హృదయా**న్ని ఇతరులతో పంచుకొనుటకు ఏవిధంగా మిక్కిలి వాంఛ కలిగి ఉంటావో , నేను కూడా నీయెడల అంతె వాంచతో ఉన్నాను . నీయెడల నాకున్న ప్రేమ ఏవిధంగా ఉందో, నేను కూడా ఆ విధంగానే ఆశిస్తున్నాను. నేను నీయెడల కలిగి ఉన్న ప్రేమను తెలియ పరచుటకు ఎంతో వాంఛ కలిగి ఉన్నాను నన్ను తృనీకరించవద్దు ,నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నేను నీపై కుమ్మరించు ప్రేమ బహుమానలను స్వీకరించు, నా బిడ్డ నీవు నాకెంతో నాబిడ్డ నా ప్రియమైన బిడ్డ నీవు నాకెంతో అమూల్యమైనదానవు నీవు నా వాదయానికి మిక్కిలి విలువగలదానవు , ప్రియమైనదానవు నీ జీవితాన్ని నాతో పంచుకో .

దేవుడు యెరూషలేము వైపు చూచినప్పుడు ఆయన ఆ పట్టణాన్ని ఎంతో ప్రేమించాడు ఆ ప్రాంత ప్రజలచే ఆయన త్రోసివేయబడ్డప్పుడు ఎంతో భాధననుభవించాడు, అయినా కూడా వారిని ఎంతో ప్రేమించాడు. ఆయన ఈవిధంగా ఏడ్చాడు. ఓయెరుషలేమా యెరుషలేమా కోడి తన పిల్లలను రెక్కల క్రింద ఏవిధంగా చేర్చుకోనునో ఆలాగే ఎన్నో మారులు నేను నీ పిల్లలను చేర్చుకొనవలెనని ఉంటని గాని మారొల్లకపోతిరి . యేసుక్రీస్తు ఆయన దగ్గరకు తీసుకోవాలని కోరిక ఇప్పటికి కలిగి ఉన్నాడు మనకు భద్రతను, ప్రత్యేకతను ఇవ్వడానికి సిధ్ధంగాఉన్నాడు.

ఆయనకు మనయెడల కలిగి ఉన్న ప్రేమనువాదయ స్పందన ద్వారా తెలుసుకోనుటకు మన సమయాన్ని ఆయన కొరకు కేటాయించలేక ఆయనను ఎంతో భాదిస్తున్నాము. ఆయన వాదయాన్ని ఎంతగా గాయపర్చామో మన యొక్క క్రియలద్వారా సంబంధాలకు బదులుగా నియమాలను, ప్రేమకు బదులుగా దాస్యాన్ని ఎంచుకున్నప్పుడు.

ఒక విధ్యార్థి ప్రభువు వద్ద నుండి స్వీకరించబడింది. నా కుమారుడా , ప్రార్థన ద్వారా నీకొక సమస్య ఉన్నదని నీవనుకొనుచున్నావు. ఎందుకు? అది ఒక సన్నిహితమైన, అన్యోన్యమైన స్నేవాతునితో జయప సామాన్యమైన సంభాషణ నాతో నా యొద్దకు రా, నాతో మాట్లాడు, విను, సంతోషించు - అన్ని కూడా నేయొక్క భూలోకసంబంధ స్నేవాతులలో చేసినట్టుగా అయినప్పటికి ఇంకను ఉండలేను నీకు సమస్తము. నేద్వారా ప్రవవాంచుటకు నన్ను అనుమతించు, నీలో నుండి ప్రతి నీఆలోచనలోను, మాటలోను, మరియు నీవు చేయు పనుల్లోను, ఎక్కువగా విను, ఎక్కువగా చూడు, నా నాయకత్వమున కొరకు నావైపు చూచుట ఎంతో సలువు నేను నిన్ను ప్రేమిస్తున్నాను, రా నా యొక్క విశ్రాంతిలో విశ్రంతి పొందునేను ప్రవవాంచుటకు అనుమతించు.

మనము యాదాని తీర్మానించుకొన్నప్పుడు యేసుక్రీస్తు ప్రభువు ఎంతగానో సంతోషించాడు. పెండ్లికురుడు, పెండ్లికుమార్తైను చూచి సంతోషించునట్లు, నీదేవుడు నిన్ను గూర్చి సంతోషించును, (యెషయా 62 :5 ) మన రక్షకుడికి మనపట్ల ఉన్న ప్రేమను, మనము పూర్తిగా అర్థము చేసుకున్నయెడల ఎంతో ఆశ్చర్యము, నాయొక్క కడగంటిచూపుతో నావాదయ స్పందనని వేగంచేసావు, నీ యొక్క సముద్రతీరమనే కంఠవారముచే నీప్రేమ ఎంతో ప్రియమైనది నా సవాదరి, నాపెండ్లికుమార్తై నీప్రేమ ద్రాక్షరసముకన్న ఎంతో మధురమైనది, నీవు పూనుకొను పరిమళ తైలముల వాసన సకల గంధవర్గములకన్న సంతోషకరము ప్రాణేశ్వరి నీ పెదవులు లెబానోను సువాసనవలె నున్నది. (పరమగీతము 4 : 9-11) . ఈమాటలు ప్రేమలో ఉన్నవ్వక్తి యొక్క మాటలు అయినప్పటికి పరమగీతాలు గ్రంధములో భార్య భర్తల మధ్య ప్రేమను వర్ణిస్తుంది క్రీస్తుకు, పెండ్లికుమార్తికు మరియు సంఘానికి మధ్య ఉన్న ప్రేమను కూడా అభివర్ణిస్తుంది.

## ప్రేమించడానికి సమయం తీసుకోవడం

లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అనేది ప్రేమగాథలలో వినిపిస్తుంటుంది. అయితే నిజమైన ప్రేమ ఒక్కసారిగా మనలో చోటుచేసుకోదు. అది ఒక విత్తనంలా నాటబడి క్రమేణా ఎదుగుతూ ఒక గొప్ప వృక్షంగా మారుతుంది. మనలను అసాధారణమైన ప్రేమతో ప్రేమించుచున్నాడు మన పట్ల ఆయన కున్న ప్రేమను తెలియపరచుటకు ఎంతో వాంఛతో ఉన్నాడు. మన దేవుడు మనకేదైనా అవసరతగాని, ఏదైనాసమస్య గాని ఉన్నప్పుడు మాత్రమే మనం ఆయన వద్దకు రావడం ఇష్టము లేదు మన రవాస్యమైన తలంపులతో ఎప్పుడు ఆయన వద్దకు రావడం ఆయనకు ఎంత మాత్రం ఇష్టం లేదు అయినప్పటికిని ఆయనతో సవావసము ఎంతో సారవంతమైనది. ఫలసారాన్ని అభివృద్ధి చేసుకొనుటకు ఆయన వద్దకు వెళ్లడానికి . ఆయనను ప్రేమించేవారమై ఉండి, ఆయనకు దూరంగ ఉండలేనటువంటి వారమై ఉండాలని ఆయన కోరిక.

ఆయన నాతో ఇలాగు సెలవిచ్చెను. నేను నీతో కలిసి ఎంతో సంతోషము ననుభవించితిని, ప్రత్యేకముగ కలిసి ఏది చేయకుండా, కేవలం కలిసి ఉండడము, నీ యొక్క పరిమాళాన్ని నేను అనుభవించాను ఏకాంత సమయము నాకు ఎంతో శాంతి అది నెమ్మదిగా ఉండు చిన్న వాగువంటిది, పర్వతముల ప్రక్కన ప్రవాంచునది. నీ ఉనికిని కోరుకుంటా, అది నాకెంతో బలమొసెగాడు వంటిది. మీరు నాతో ఉండుటకు తీర్మానించాంకొనుట, నేరవేర్చట నాయొక్క బుద్ధి పూర్వకమైనది. అది

నాకెంతో గొప్ప త్రుప్తి నిచ్చును, అది తరచుగా చేయుమనము కలసిన ప్రతిసారి ఏదో ఒక దానిలో ఘనత వవాంచాలని అనుకోవద్దు. మనము కలసి ఉండటమే అదో గొప్ప ఘనత , కేవలము ఒకరితో ఒకరు ఉండటం, రండి మనము కలసి సంతోషిద్దాము. అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును యెరుగుటయే నిత్యజీవము' యేసు చెప్పాడు (యోహాను 17 :3). ఎంత గొప్ప ప్రకటన!

అయితే ఇక్కడ యెరుగుట అనే మాట సాధారణమైంది కాదు. యెరుగుట అనేమాట గ్రీకులోని **ginoski** నుండి తర్జుమా చేయబడింది. ఈ మాటకు 'ఎదుగుదలతో కూడిన సన్నిహిత సంబంధం కలిగియుండడం' అని అర్థం. పాతనిబంధన గ్రీకు బైబిల్లో ఈ మాట వాడబడింది. ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కుమారుని కని - యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను. నిత్యజీవాన్ని పొందడానికి తండ్రియైన దేవునితోను, ఆయన ఏక కుమారుడైన యేసుతోను ఇటువంటి గాఢమైన అనుబంధం కలిగియుండాలి. ఎంతటి శోభాయమాన స్థితి. అటువంటి అనుబంధాన్ని కలిగియుండాలని పౌలు కోరుకొంటున్నాడు. 'ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానబలము కలుగవలెనని, ఆయన మరణవిషములో సమానానుభవముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను' అని పౌలు తన ఆసక్తిని తెలియజేస్తున్నాడు. మన శరీరాన్ని సిలువవేయడంద్వారా ఆయన జీవం మనద్వారా ఇతరులలో ప్రవహిస్తుంది. రక్షణకు కారణమిదే. ఇందునిమిత్తమే మనం క్రొత్తగా జన్మించాం.

గ్రీకులో చెప్పబడిన ginaska అనుమాటకు హెబ్రీలో Yada అనే సమానార్థకం ఉంది. ప్రార్థనంటే కేవలం మన విన్నపాలు దేవునికి తెలియజేయడం మాత్రమే కాదు. మన ప్రభువుతో కలసి ఒకరి సమక్షంలో ఒకరు సహవాసం చేయడం. ఒకరితో ఒకరు సంభాషిస్తూ, ఇద్దరూ కలసి నడుస్తూ, ప్రేమను పంచుకోవడం. అది ఇద్దరు ప్రేమికుల సహవాసం. వారి సహవాసం ప్రేమతో కూడిన మన సహవాసఫలితంగా మన జీవితాల్లో నూతన బలం పొందడాన్ని, ఆయన శక్తి మనలో ప్రవహించడాన్ని, అద్భుతాలు జరగడాన్ని చూస్తాం. ఈ సహవాసంద్వారా ఆయనతో ఏకమనస్సు కలిగి మన జీవితాల్లో ఆయన కోరుకున్నదానిని జరిగించగలం. మన జీవితంలో అనుక్షణం ఆయన సన్నిధిలో జీవించినపుడే ఆయన చిత్తాన్ని మనం గ్రహించగలం. ఆ విధంగా ఆయన సన్నిధిలో సంపూర్ణానందాన్ని పొందగలం.

**దేవుని సహవాసం పట్ల మన ప్రేమ తృష్ణ గొనినట్లుగా ఉండాలి. "దుప్పి నీటివాగుల కొరకు ఆశపడినట్లు దేవా నా ప్రాణము నీ కొరకు ఆశపడుచున్నది." (కీర్తనలు 42 : 1, 2).**

ప్రేమికులు కలిసి ఉండటానికి వచ్చే ప్రతి అవకాశాన్ని గట్టిగా పట్టుకుంటారు. మన దేవుని ప్రేమను గ్రహించడానికి, ఆయన సన్నిధి, సమాధానము, సంతోషం, ఆనందము ఇవన్నీ మనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. "నోటిముద్దులతో అతడు నన్ను ముద్దుపెట్టుకొనునుగాక. నీ ప్రేమ ద్రాక్షారసము కన్న మధురము. నీవు పూసికొను పరిమళ తైలము సువాసనగలది. నీ పేరు పోయబడిన పరిమళతైలముతో సమానము. కన్యకలు నిన్ను ప్రేమించుదురు. నన్ను ఆకర్షించుము. మేము నీ యొద్దకు పరుగెత్తి వచ్చెదము. రాజు తన అంతఃపురములోనికి నన్ను చేర్చుకొనెను. నిన్ను బట్టి మేము సంతోషించి ఉత్సహించెదము." (పరమగీతము 1 : 2-4).

## సహవాసంలో జీవించడం

సహవాసం కలిగియుండడమంటే ప్రతి వారం ప్రత్యేకంగా ఏదో ఒక పని చేయడం కాదు. అసలు మనం చేసే ప్రతి పని కూడా దేవుని హత్తుకునేలా హృదయాన్ని కదిలించేదిగా ఉంటుంది.

ఉదాహరణకు ఎన్నిసార్లు మనం ప్రభువును బట్టి సాక్ష్యమిచ్చాం? సాక్ష్యాన్ని గూర్చిన ఎన్ని పుస్తకాలు చదివాం. కాపరులుగా మనం చేసే ప్రతి పని మన క్రైస్తవులను నిందారోపణలు చేస్తూ వారిని దోషులుగా చూస్తున్నాం. అయితే దేవుడు తన శిష్యులలో ఎన్ని లోపాలున్నప్పటికీ వారిని భూదిగంతముల వరకు నాకు సాక్షులుగా ఉండండి అని పంపాడు. (అపో.కా. 1 : 8; యోహాను 15 : 26, 27).

మరి సాక్ష్యమంటే ఏమిటి? ఇది ఎంతో ప్రాముఖ్యంగా నేర్చుకోదగినది. బహు ఆనందదాయకమైన దేవుని బహుమానాలను అనుభవించడానికి చిన్న చిన్న విషయాలలో కూడా దేవునికి లోబడి ఆయనకు సాక్షులుగా నిలడడం ఎంతో ప్రాముఖ్యం. ఇదెంతో ప్రధానం. నీవు ఒక పచారి కొట్టుకు వెళ్ళినప్పుడు అక్కడ కొట్టు మూసివేసే తరుణంలో ఒక దొంగతనం జరిగిందనుకోండి . అక్కడ నీవు సాక్షివిగా ఉన్నట్లు రుజువైతే కోర్టులో న్యాయమూర్తి నీ సాక్ష్యానికి ఎంతో విలువిస్తాడు.

పరిశుద్ధాత్మ మనపైకి వచ్చినప్పుడు మనము ఆయనకు సాక్షులముగా నిలుస్తామని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పారు. చాలామందికి ఇది చాలా సామాన్యమైనదిగా పెద్దగా ప్రాముఖ్యత లేనట్టు కూడా అనిపిస్తుంది. ప్రాముఖ్యత లేనిదేదీ దేవుడు నీకూ నాకు ఎన్నడు చెప్పడు. దేవుడు చెప్పేది ఏదైనా అది అర్థవంతమైనదీ ప్రాముఖ్యమైంది అని నేను భావిస్తాను. ఒకరోజు నీవు కూడా అనేక విషయాలలో దేవునిగూర్చి సాక్షమియ్యవలసి రావచ్చు. ఒక పర్యాయము పేతురు యోహానులు దేవాలయము వద్ద ఒక కుంటివానిని బాగుచేసినప్పుడు అతడు దిగ్గున లేచి గంతులు వేస్తూ దేవుని మహిమపరుస్తూ ఆయన నామాన్ని గూర్చి సాక్ష్యమిచ్చాడు. ఇదే నిజమైన సాక్ష్యమంటే. ఇలాంటి సాక్ష్యం ద్వారా అనేకమంది నిత్యనరకం నుండి రక్షింపబడవచ్చు.

ఒకరోజు ఆదివారమున పాటి ఆరాధన కార్యక్రమంలో దేవునికి తన మనోనేత్రాలను అప్పగించుకున్నప్పుడు దేవుని ప్రసన్నత, ఆయన సన్నిధి స్వతస్సిద్ధంగా ఆమె మీదకు వచ్చి ఎలీషాకు జరిగినట్లుగా ఆమెకు జరిగింది. అన్ని ఆదివారాలలాగే ఆరోజు కూడా తమ చిన్నకుమారుడు జాషువాను రాత్రంతా కనిపెట్టుకోవడం వలన ఎంతో అలసటకు గురయ్యింది. తమ పెంపుడు కొడుకు ఇంట్లో లేడు, వాడి చెల్లెలు కూడా ఎక్కడా కనిపించడం లేదు. ప్రొద్దునే మార్కు చర్చికి వెళ్ళాడు. తాను ఇంకా తలదువ్వుకోలేదు. సాయంత్రం కొంతమంది భోజనానికి రాబోతున్నారు . వారికి భోజనం సిద్ధపరచాలి.

పాటి చర్చికి వెళ్ళగానే ఎలా ఉన్నావు అని అడగ్గానే నాకు ఆదివారాలంటే పరమ చిరాకు అన్నది. అయితే స్తుతిఆరాధనలో పాల్గొని దేవునికి మహిమ చెల్లిస్తుండగా దేవుని ఆత్మ ఆ సమూహము మీదికి దిగి వచ్చాడు. ఇదిగో నీ ప్రియుడు అశ్వమెక్కి జయిస్తూ వస్తున్నాడు అని ఒక మెల్లని స్వరం ఆమెకు వినబడింది. ఒక శ్రేష్టమైన ఆ అనుభవాన్ని మనమందరము అలా అనుభవించాలంటే వ్యక్తిగతంగా ఆయనను తెలుసుకొని యుండడంలోని ఆనందాన్ని అనుభవించాలంటే ఆయన మన కొరకు దాచియుంచిన సమస్తం సమకూర్చుకోవాలంటే మన జీవితం ద్వారా ప్రభువు ఏం చేయనైయున్నాడో మనం తెలుసుకోవాలి. మన కొరకు ఆయన ఏమి దాచివుంచాడో కనుగొనాలంటే అవి ప్రాముఖ్యత లేనివిగా కనిపించినా ఆయన చెప్పిన వాటిని దర్శనంలో చూడగలగాలి. ఇలా

జరిగినప్పుడు పాటి చిరాకంతా ఆనందంగా మారింది. చివరగా మేమందరం ప్రభువు బల్లలో పాల్గొంటున్నప్పుడు ఆయన తన స్నేహితుడుగా తన నిలిచియుండడాన్ని ఆమె చూడగలిగింది."

## విశ్వాసము

విశ్వాసము అనేది దేవుని సహవాసము వలన కలిగేది. రోమా 10 : 17 వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన రేమా వలన కలుగును అని చెబుతోంది. ఈ విధంగా దేవుడు చెప్పేది వినాలని విశ్వాసాన్ని చూపాలని పదే పదే చెప్పడం మీరు వింటున్నారు. ఆయన మెల్లని స్వరం వినడంలో మన వినికిడి నిశితంగా వుండాలి అనగా ప్రాముఖ్యత లేనివిగా కనిపించే ప్రభువాజ్ఞల్ని ప్రాముఖ్యమైనవిగా వినగల్గాలి. నిజానికి దైవాజ్ఞలలో ప్రాముఖ్యత లేనివి అంటూ ఏవీ లేవు. ప్రభువు చెప్పే ప్రతి ఆజ్ఞ వెనుకా ప్రతి సంకల్పం వెనుకా గొప్ప ప్రయోజనం వుంటుంది. మెల్ తరీ అనే వ్యక్తి ఆయన మాటా ఒక చల్లని గాలిలా మనలోనికి వీస్తుంది అని చెప్పాడు. దేవునికి లోబడిన ప్రతి సందర్భంలోను మనం దీవించబడతాం. ఆ ఆశీర్వాదం వెనువెంటనే కనబడకపోవచ్చు. అయినా ఆశీర్వదించబడతాం. ఈ విధమైన ఆశీర్వాదం కూడా ప్రాముఖ్యతలేనిదిగానే ఉండొచ్చు అయినా అది ప్రాముఖ్యమైనదే. ఎందుకంటే ఆయన మన జీవితంలో చేసేవన్నీ ఒకదానికొకటి ఒకదానికొకటి ఒకదానికొకటి ఎడతెగని సంబంధాన్ని కలిగివుంటాయి. ఒకవేళ మనం ఆయనకు విధేయులం కావడానికి ఇష్టపడక పోయినట్లయితే ఆయన కార్యాల గొలుసును తెంపివేసుకొన్నవారమవుతాం. కనుక మనం విధేయులమైనప్పుడు ఆయన చెప్పిన మాటలను ఆలకించి ఆ ప్రకారము నడచుకుంటాం.

కలసి యాభై ఏళ్ళు కాపురం చేసినవారినెవరినైనా చూశావా? వారి అలవాట్లు అభిరుచులు ఒకరి గురించి ఒకరు చక్కగా అర్థం చేసుకుని ఉంటారు. ఆమెకు ఏ వాచీ ఇష్టమో ఆయనకు ఏ పుస్తకం ఇష్టం తెలిసి ఉంటుంది. దేవునికి ప్రాముఖ్యమైన వాటిని ప్రాముఖ్యం కానివిగా లోక సంబంధమైనవిగా నిస్సారంగా పనికిరానివిగా ఎంచుతున్నావేమో! అందుకే ప్రతి విషయమూ దేవుని గొప్ప సంకల్పంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగియుంటుందని మనం తెలుసుకోవాలి. ఎందుకంటే మనం దేవుని బిడ్డలం. మన జీవిత సంఘటనలను చూసినపుడు మనం ప్రభువు మాటకు విధేయులమైతే మన జీవితాల్లో గొప్ప అశీర్వాదాలు చోటుచేసుకుంటాయి.

ఇలాంటి విశ్వాసపు జీవితాన్నే మనం యాదాపై నిర్మించుకుంటాం. యేసు యొక్క రేమా మనలో విశ్వాసాన్ని పుట్టుస్తుంది, మనలకు దేవునికి విధేయులుగా మారుస్తుంది.

మన అనుదిన జీవితాలలో దేవుని మాట వినడానికి నేర్చుకొని దేవుని స్వరం వినడానికి మనల్ని మనం సిద్ధపరచుకొనినపుడు దేవుని మాట వినడం మన జీవిత విధానమైనపుడు మన జీవిత మార్గమైనపుడు దేవుని మాట వినడం అనేది సహజంగా స్వాభావికంగా మన జీవితాలలో జరుగుతున్నపుడు మనము ఆయన చిత్తాన్ని అనుసరించి నడచుకుంటాం. కీర్తనలు 32 : 8, 9 లో ప్రభువు ఈలాగు సెలవిస్తున్నాడు "నీకు ఉపదేశము చేసెదను. నీవు నడువవలసిన మార్గమును నీకు బోధించెదను. నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను. బుద్ధి జ్ఞానములు లేని గుఱ్ఱమువలెనైనఉ కంచరగాడిదవలెనైనను మీరు ఉండకుడి. అవి నీ దగ్గరకు తేబడునట్లు వాటి నోరు వారుతోను కళ్ళెముతోను బిగింపవలెను."

రాజైన దావీదు యొక్క సేవకులు అతని పరిచారము చేసేటప్పుడు అతని దృష్టి ఎక్కడికి వెళ్ళితే అక్కడ ఉన్న ఆహారపదార్థాలను తీసుకుని వచ్చి అతని బోజనము బల్లపై పెట్టేవారు.

ఎందుకంటే సేవకులుగా వారు ఆయన కనుసన్నలలో పనిచేస్తూ ఉంటాడు. ఆయా ప్రత్యేక పరిస్థితులలో నేనేం చేయాలని దేవుడు కోరుతున్నాడు? నేను ఎక్కడికి వెళ్ళాలని కోరుతున్నాడు? ఇక్కడ నా తీర్మానం ఏమైయుంది? అనే విషయాలను మనం గ్రహించాలంటే దేవుని సహవాసం మనకెంతో అవసరం.

సంగ్రహము

యాదా మన క్రైస్తవ జీవితంలో ఎంతో ప్రాముఖ్యత గలిగినది. యాదా జ్ఞానములో మనము క్రీస్తునందు క్రమంగా ఎదగాలి. యేసు తన ప్రేమను మనకు చూపడానికై నిరీక్షిస్తున్నాడు. ఆయన సహవాసాన్ని పొందడానికి మీ ద్వారాలు తెరవడానికి మీకు నాలుగు సూత్రాలు మరల జ్ఞాపకం చేస్తున్నాను.

సూత్రము ఒకటి : నీలో ఉన్న ఆత్మ యొక్క స్వతస్సిద్ధ స్వరాన్ని వినడానికి నీ హృదయాన్ని శృతి చేసుకో.
సూత్రము రెండు : దేవుని సన్నిధి నీలో సంచరించడాన్ని చూడడానికి నీ హృదయాన్ని ప్రశాంతపరచుకో.
సూత్రము మూడు : నీ మనోనేత్రాలు తెరచి వాటిని ఆయన స్వప్నాలు దర్శనాలతో నింపుమని వేడుకో.
సూత్రము నాలుగు : ఆయన నీకు బోధించే వాటిని జర్నల్ లో వ్రాసుకో.

ఒకవేళ నీకు ఏదైనా ఆటంకం ఎదురైతే హెబ్రీ 10 : 22 ప్రకారం గుడారపు అనుభవాన్ని పొందు. నీలో సాత్వీక హృదయం దేవుని వాక్యానికి విధేయత చూపే మనస్సు ఉండాలని నీవు ఎల్లప్పుడు గుర్తుంచుకో.

వెనక్కు వాలి కొంచెం విశ్రాంతి తీసుకో

యేసు తన శిష్యులతో కలసి గలలియ ప్రాంతములో ఉండడాన్ని చూడు. ఆయన ఏ మార్గంలో నడుస్తున్నాడో చూడు. ఆయన అక్కడ పేతురు యోహాను యాకోబులతో ఏమి చెబుతున్నాదో విను. నీవు చేయవలసిందల్లా దేవుని స్వరం వినుట దేవుని మాట వినుట. ఆ విధంగా దేవుడు నీకిప్పటికే సిద్ధపరచిన శ్రేష్టమైన వాటినివ్వడానికి ద్వారం తెరుస్తాడు. దేవుని దృష్టికి ప్రతి తీర్మానము ఎంతో ప్రాముఖ్యమైనది గనుక మనం జ్ఞాపకముంచుకోవలసిన అతి ప్రాముఖ్యమైన విషయమేమిటంటే ఆయన మన కొరకు సిద్ధపరచి దాచివుంచిన శ్రేష్టమైన బహుమానాల్ని ఫలితాల్ని పొందాలంటే దర్శనాల ద్వారా ఆయన నీతో ఏమి మాట్లాడుతున్నాడో విను. చిన్న విషయాల్లో సహా దేవునికి లోబడడం నేర్చుకోవాలి. ఇది ఎంతో ప్రాముఖ్యమైన మెట్టు.

మన విధేయత ఇతరులకు కూడా ప్రయోజనం కలిగిస్తుంది. ప్రభువు స్వరం ఆయన చెప్పే విషయాలు వినడం మనకెంతో అవసరం. తండ్రియైన దేవుని మనం ఏ విధంగా ఎరగాలో ఆయన ఎవరో మనం ఎలాంటి జీవితం జీవించాలని ప్రభువు కోరుతున్నాడో ఆయా విషయాలు మనకు ఆయన బోధిస్తున్నాడు. ఇవన్నీ ఎంతో ప్రాముఖ్యమైన విషయాలై యున్నాయి. ఈ విధంగా మన విధేయతను బట్టి అనేకులకు ప్రయోజనం చేకూరుతుంది. మన సహవాసులు కూడా ఆశీర్వదించబడతారు. కాబట్టి బహు ఆశ్చర్యకరమైన విధానంలో ప్రభువు సహవాసాన్ని మనం దీవించబడతాం. ఎవరి జీవితంలోనైనా స్వప్నాలు దర్శనాలు ప్రాముఖ్యంగా ప్రభావితం చెయ్యగల్గితే వారి జీవితం వారి స్థితిని మార్చగలుగుతుంది. వారి జీవితం యావత్తు ఆశీర్వదించబడుతుంది.

మరియొక సందర్భంలో యేసు ప్రసంగిస్తూ దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది అన్నాడు. ఆయన తన ప్రసంగాన్ని ముగించిన తరువాత కూడా అక్కడ ఎంతో నిశబ్దం అలుముకుంది. అక్కడ పరిశుద్ధాత్ముడు వారిపై దిగి వారందరిని కమ్ముకున్నాడు. కొందరు అనుమానించేవారు ఉన్నప్పటికీ, అనేకులు ఆయన మాటలను ఇంకా వినాలని కనిపెట్టుకుని ఉన్నారు. ఆయన మాటలు వారిని ఎంతో ప్రభావితం చేశాయి.

రాహేలు పుట్టినప్పుడు ఆ కుంటుంబమంతటిని ఆనందంతో ముంచెత్తింది. కాని ఆ ఆనందం ఎంతో సేపు నిలువలేదు. ఎందుకంటే ఆమె పుట్టుగ్రుడ్డిగా జన్మించింది. వారి తల్లిదండ్రులకెంతో మనోదుఃఖాన్ని, బంధుమిత్రాదులకు విచారాన్ని కలిగించింది. అయినప్పటికీ ఆమె ద్వారమునొద్దనుండి ఇతర చిన్నపిల్లలు పరుగెత్తుతూ ఆటలాడుకుంటూ ఉండడాన్ని గ్రహించి ఆనందించేది. ఆమె ఎంతో చక్కని, సంతోష హృదయంతో ఉన్న బాలిక.

అలాంటి బాలికను నీ సలహా ప్రకారం వారు యేసు నొద్దకు తీసుకుని వెళ్ళారు. ఆయన జనసమూహంలో ఉన్నాడు. యేసు మాట్లాడిన వెంటనే దేవుని సంకల్పం చొప్పున ఆమె ఆశీర్వాదం పొందింది. ప్రభువు ఆమెను హత్తుకుని ఆమెపై చేతులుంచాడు. క్రమక్రమంగా ఆమె చూపు మెరుగుపడుతూ వచ్చింది. కళ్ళు తెరచి మొదటిసారి యేసును చూసింది. ఇలాంటి గొప్ప కార్యాలను మీరు దర్శనాల చేసినట్లయితే అది అనేకమంది జీవితాలను ప్రభావితం చేసి వారిని క్రీస్తులోనికి నడిపిస్తుంది. అనేకులకు క్రీస్తును ప్రకటించి కాబట్టే గొప్ప వాటికే కాక చిన్న చిన్న విషయాల్లో కూడా నీవూ నేనూ దేవునికి లోబడడం ఎంతో ప్రాముఖ్యం. చిన్న విషయాలు కూడా వారికి తెలియజేసి వారితో కలసి ప్రార్థించాలి. దేవుడు మీ జీవితాల్లో ఏం చెయ్యగలడో మీకు తెలియజేయనివ్వండి అని కష్ట పరిస్థితులు సమస్యలు శ్రమలు శోధనలు భారాలు వారితో పంచుకొని ఈ విషయాల కొరకు వారితో కలిసి ప్రార్థించాలి.

దర్శనాల ద్వారా దేవుని చిత్తం తెలిసికోగోరే ఈ విషయాల కొరకు వారిని తప్పకుండా నడిపించాలి. క్రైస్తవుల యధార్థత, నమ్మకత్వం, విధేయతలను వారు చూసినపుడు, ఎంత కష్టమైనప్పటికీ మనం దేవునికి విధేయత చూపి ఆయనతో సహవాసం చేసినపుడు వారెంతో ప్రభావితం చేయబడతారు. నైతికంగా ఆత్మీయంగా మరియు నిత్యత్వం కొరకు వారిని నీవు ప్రభావితం చేయగలవు. నీవు దేవునికి లోబడినట్లయితే దేవుడు నిన్ను దీవిస్తాడనేది ఎవరూ త్రోసిపుచ్చలేని గొప్ప సత్యం. ఆయన మాట సత్యం. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు నీ జీవితంలో పని చేస్తున్నాడనే విషయాన్ని దేవుడు కనుపరుస్తాడు.

మనం దేవునికి లోబడినపుడు ఆయన మనలను దీవించి ప్రాముఖ్యమైన ఆశీర్వాదాలను ఆయన మనకిస్తాడు. మనము దాటివచ్చిన గతానుభవాలు, సాతాను యొక్క హేతువాద తలంపులను జయించుటలో ఆయన ఎలా సహాయం చేసాడో నీవు సాక్ష్యం ఇవ్వగలవు. ఈ రీతిగా దేవుడు నీకనుగ్రహించే తలంపులను నీవు నీ జర్నల్ లో వ్రాసుకుని వాటి ద్వారా దేవుడు నీతో ఏమి మాట్లాడుతున్నాడో పరిశీలించు. దేవుడు నీ జీవితంలో నిన్ను ఒక క్రొత్త పథంలో నడిపిస్తాడు.

# అనుబంధం A

## గ్రీకు క్రొత్త నిబంధనలో లోగోస్ మరియు రేమా

క్రొత్త నిబంధనలో వాక్యము అనుమాటకు రెండు గ్రీకు పదాలున్నాయని నాకు తెలిపిన మొదటి వ్యక్తి డా॥ పాల్‌యోంగి చో. ఆయన నయాగరా ఫాల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో మాట్లాడుతూ, స్వప్నములు, దర్శనములు పొందడం అనేది 'పరిశుద్ధాత్మతో సహవాసం కలిగియుండడం అని చెప్పారు. రేమా అనేది దేవుడు మన హృదయాలలో మాట్లాడే మాట అని, అది దేవుడు తన భక్తులచే లిఖింపజేసిన వాక్యము కాదని వివరించారు.

ఈ ఆలోచన నన్నెంతో ఉత్తేజపరచింది. మనమందరం దేవుడు మన హృదయాలతో మాట్లాడే సంభాషణను విని ఆ ప్రకారం జీవించాలని నేను కోరుకున్నాను. కాని ఇంటికి వెళ్ళి లేఖనాలను పరిశీలిస్తే డా॥ చో గారు చెప్పిన రేమా మరియు లోగోస్ ఒకదానిపై నొకటి మిళితమై నాకు వాటిమధ్య గల ప్రత్యేకత కనిపించకపోయేసరికి చివరికి దానిని నేను ప్రక్కన పెట్టాను.

అనేక సంవత్సరాలుగా లోగోస్ రేమాల మధ్య గల ప్రత్యేకతను నేను గుర్తించలేకపోయాను. కొన్ని సార్లు 'పలుకబడిన మాటలు' రేమాగా గుర్తించక లోగోస్ అని భ్రమ పడ్డాను. చివరికి ఒక రోజు రేమా, వ్రాయబడిన మాటలకు చెందినది కాదని గుర్తించాను. క్రొత్త నిబంధనలో రేమా అను సందర్భము వ్రాయబడిన మాటలలో ఎక్కడ రుజువు చేయబడలేదు. రేమా అనుమాట 70 పర్యాయాలు, లోగోస్ అనుమాట 331 పర్యాయాలు ఉపయోగించబడింది. లోగోస్ రచనాశైలికి సంబంధించినదని, రేమా ఉచ్చారణకు భావవ్యక్తీకరణకు సంబంధించిందని తెలుసుకొన్నాను. రేమాగా వ్యవహరించబడిన ప్రతిసందర్భమును క్రొత్త నిబంధనను పరిశీలించాలి.

లోగోస్‌ను ద డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియాలజీ ఇలా నిర్వచిస్తోంది. "సేకరించుట, లెక్కించుట, చెప్పుట, హేతువాద, జ్ఞాన, తార్కిక. ఆత్మీయ" అను భావాలను ఇది వ్యక్తపరుస్తోంది. రేమా అంటే "ఉద్దేశపూర్వకంగా మాట్లాడుట, వాక్యము, ఉచ్చరణ, సంగతి, సంఘటన" అను భావాలను వ్యక్తపరుస్తోంది. వైన్స్ ఎక్స్పొసిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్ లోగోస్‌ను ఇఆలోచనను వ్యక్తపరచడం" అని, రేమాను "పలుకబడిన లేక మాటలోగాని, వ్రాతలోగాని ఉచ్చరించబడిన మాట" అని నిర్వచిస్తోంది.

డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియాలజీ ప్రకారం లోగోస్ క్రైస్తవులందరికి ఇవ్వబడిన వాక్యమనే లోగోస్ అని, రేమా అయితే ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా సంబంధించిన మాటలు అని వివరిస్తోంది. మనుష్యుడు పలుకు వ్యర్థమైన ప్రతి రేమాను గూర్చియు లెక్క అప్పగింపవలెను (మత్తయి 12 : 36); అయితే ఆయన ఒక రేమాకైనను అతనికి ఉత్తరమియ్యలేదు . . . (మత్తయి 27 : 14); అతడు పరదైసులోనికి కొనిపోబడి, వచింపశక్యము కాని రేమా వినెను (2 కొరింథీ 12 : 4). వైన్స్ ఎక్స్పొసిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్ ఎఫెసీ 6 : 17 లో దేవుని రేమా అను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి అని ఉదహరిస్తూ, ఇక్కడ చెప్పబడిన రేమా అనుమాట లేఖనాలంతటిని ఉద్దేశించలేదు గాని ఆయా సందర్భాలలో ఆత్మ వారితో పలికిన మాట అని ఉదహరిస్తోంది.

పైన చెప్పబడిన ప్రకారంగా వీటిని గూర్చి ఆలోచనాత్మకంగా పరిశీలించి క్రొత్త నిబంధనలో రేమా అని చెప్పబడిన మాట దేవుడు నా హృదయంలో పలుకుతున్నాడని నేను రూఢిపరచుకున్నాను. ఆయన స్వరంలో రేమాను నేను కనుగొన్నాను. అప్పటినుండి అనేక దృష్టాంతాలను నేను అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను.

వాటిలో కొన్ని :

ఒకరోజు మా సంఘస్థుడొకాయన నాకు ఫోన్ చేసి వాళ్ళ సూపర్వైజర్‌కు కౌన్సలింగ్ ఇవ్వమని నన్ను కోరాడు. ఆ వచ్చే వ్యక్తిని నేనెప్పుడూ చూడలేదు. గత పదిహేనేళ్ళుగా నేను లోగోస్‌ను చదువుతున్నప్పటికీ, ఆ సారాంశమంతటిని అతనికి రెండు గంటల వ్యవధిలో వివరించలేను. అందుకు నాకు రేమా అవసరమయ్యింది. కనుక నేను ప్రభువు సన్నిధిలో ఆ వ్యక్తిని గూర్చి నాకు సెలవిమ్మని ప్రభువును వేడుకున్నాను. అతని గూర్చి ప్రభువు నాకు మూడు సంగతులు చూపించాడు : "అతడు భారీమనిషి, ఎర్ర గళ్ళ చొక్కా వేసుకున్నాడు, అతనికి నా అపరిమిత ప్రేమను గూర్చిన నిరీక్షణ అవసరం."

అతడు నా వద్దకు వచ్చాడు. ప్రభువు చూపినట్లుగానే భారీగా ఉన్నాడు, ఎర్ర గళ్ళ చొక్కా వేసుకున్నాడు! అతడు తన గోడు నాతో వెళ్ళబోసుకున్నాడు : అనేక సంవత్సరాల క్రితం అతడు ప్రభువును అంగీకరించాడు, కాని అతి త్వరలో విశ్వాసంలో తొట్రిల్లాడు. అతడు మారుమనస్సు పొంది మరలా ప్రభువు నొద్దకు వచ్చాడు గాని మరలా తొట్రిల్లిపోయాడు. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా అతడు మారుమనస్సు పొంది ప్రభువు నొద్దకు రావడం మరలా తొట్రిల్లడం ఈ తంతు ఇలా కొనసాగుతూ వస్తోంది.

అతడు అనేక పాపాలు చేసినందున, దేవుని క్షమాపణలో తన కోటా పూర్తయిపోయిందని తనకిక ఏ నిరీక్షణ లేదని నిరాశకు గురయ్యాడు. అయితే నేను అతనికి దేవుని ఆశ్చర్యకమైన ప్రేమను గూర్చి, అపరిమితంగా అనుగ్రహించే క్షమాపణను గూర్చి వివరించాను. అతడు ఆ మాటలు విన్న తరువాత ఎంతో ఆదరణ పొందాడు.

**యేసు దేవుని వాక్యాన్ని (రేమా) బోధించాడని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పాడు. యేసు ". . తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడు చున్నాననియు . . . నేను నా తండ్రియొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను . . . " అని ప్రకటించాడు (యోహాను 8 : 28, 38). యేసు తన రేమా మాటల ద్వారా మానవుల హృదయాలను స్పృశిస్తున్నాడు. నేను తార్కికంగా మాట్లాడినప్పుడు నా మాటలు ఇతరుల హృదయాలను స్పృశించవచ్చు, లేక స్పృశించలేకపోవచ్చు. అయితే నేను నా అంతరంగంలో పొందిన ప్రకారము మాట్లాడినట్లయితే, నా పరిచర్య ప్రభావవంతంగా ఉంటుంది.**

# అనుబంధము - B

## క్రొత్త నిబంధనలో రేమాను గూర్చి డెబ్బయి సార్లు ప్రస్తావించబడింది
## రేమా 'మాట' అను భావముతో 54 సందర్భాలలో తర్జుమా చేయబడినది.

| | | | |
|---|---|---|---|
| మత్తయి 4 : 4 | యోహాను 3 : 34 | అపొ.కా. 6 : 11 | 2 కొరింథీ 12 : 4 |
| మత్తయి 12 : 36 | యోహాను 5 : 47 | అపొ.కా. 6 : 13 | 2 కొరింథీ 13 : 1 |
| మత్తయి 18 : 16 | యోహాను 6 : 63 | అపొ.కా. 10 : 22 | ఎఫెసీ 5 : 26 |
| మత్తయి 26 : 75 | యోహాను 6 : 68 | అపొ.కా. 10 : 37 | ఎఫెసీ 6 : 17 |
| మత్తయి 27 : 14 | యోహాను 8 : 20 | అపొ.కా. 10 : 44 | హెబ్రీ 1 : 3 |
| మార్కు 14 : 72 | యోహాను 8 : 47 | అపొ.కా. 11 : 14 | హెబ్రీ 6 : 5 |
| లూకా 1 : 38 | యోహాను 10 : 21 | అపొ.కా. 11 : 16 | హెబ్రీ 11 : 3 |
| లూకా 2 : 29 | యోహాను 12 : 47 | అపొ.కా. 13 : 42 | హెబ్రీ 12 : 19 |
| లూకా 3 : 2 | యోహాను 12 : 48 | అపొ.కా. 16 : 38 | 1 పేతురు 1 : 25 (2) |
| లూకా 4 : 4 | యోహాను 14 : 10 | అపొ.కా. 26 : 25 | 1 పేతురు 3 : 2 |
| లూకా 5 : 5 | యోహాను 15 : 7 | అపొ.కా. 28 : | యూదా 17 |
| లూకా 20 : 26 | యోహాను 17 : 8 | రోమా10 : 8 (2) | ప్రకటన 17 : 17 |
| లూకా 24 : 8 | అపొ.కా. 2 : 14 | రోమా10 : 17 | |
| లూకా 24 : 11 | అపొ.కా. 5 : 20 | రోమా10 : 18 | |

**రేమా అను మాట పలుకుట అని 8 సందార్భలలో తర్జుమా చేయబడింది.**

| | | | |
|---|---|---|---|
| మార్కు 9 : 32 | లూకా 2 : 17 | లూకా 2 : 51 | లూకా 7 : 1 |
| లూకా 1 : 65 | లూకా 2 : 50 | లూకా 9 : 45 (2) | లూకా 18 : 34 |

**రేమా అను మాట వస్తువుగా 3 సందర్భాలో తర్జుమా చేయబడింది.**

లూకా 2 : 15
లూకా 2 : 19
అపొ.కా. 5 : 32

**అదనపు వాక్యభాగాలు**

మత్తయి 5 : 11 నీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్లా (చెడ్డ రేమా లెల్లా) పలుకునప్పుడు.
లూకా 1 : 37 దేవుడు చెప్పిన ఏ మాటయైనను నిరర్థకము కానేరదు.

# అనుబంధం C

# "పలుకబడిన మాట" రేమా యొక్క శక్తిని అర్థము చేసుకొనుట

## రేమా యొక్క విధాలు మరియు లేఖనాల్లో ఉదాహరణలు

బహు సమృద్ధికరమైన జీవమివ్వడం : **దేవుడు నా ద్వారా పలికించే మాటలను పలుకుతాను (అంటే నా రేమా దేవుని రేమా నుండి కలుగుతోంది.)**

"నేను మీతో చెప్పు మాటలు నా అంతట నేనే చెప్పుట లేదు. తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు." (యోహాను 14 : 10).

"నీవు నాకు అనుగ్రహించున మాటలు (రేమా) నేను వారికిచ్చి యున్నాను." (యోహాను17 : 8).
(లూకా 1 : 38; 5 : 5; యోహాను 5 : 19; 20, 30; 8 : 26, 28, 38; 3 : 34; 6 : 63; అపొ.కా.10 : 13; 2 కొరింథీ 12 : 4; ఎఫెసీ 6 : 17; హెబ్రీ 11 : 3; 12 : 19 వాక్యభాగములను కూడ చూడగలరు).

**జీవము అనుగ్రహించుట :** దేవుడు వ్రాయించిన మాటలను పలుకుట.

"ఈ జీవమును గూర్చిన మాటలన్నియు (రేమా) ప్రజలతో చెప్పుడని వారితో అనెను"(అపొ.కా.5 :20).

**తటస్థము :** నా అంతట నేనే మాట్లాడడం.

"ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట (రేమా) స్థిరపరచబడునట్లు. . . " (మత్తయి 18 : 16).

**కొంత నాశనము కల్గించడం :** గతంలో నేను విని మాట్లాడిన సాతాను మాటలు.

"మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాట (రేమా)ను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసియుండును." (మత్తయి 12 : 36).

**అత్యంత నాశనము కల్గించడం :** సాతాను నాలో నుండి పలికించు మాటలను నేను పలుకడం.

"వీడు మోషే మీదను దేవుని మీదను దూషణ వాక్యములు (రేమా) పలుకగా మేము వింటిమి" (అపొ.కా. 6 : 11).

"నాలుక అగ్నియే . . . నరకము చేత చిచ్చు పెట్టబడును." (యాకోబు 3 : 6).

**మన గమ్యము**

ఆత్మతో మనకు గల సహవాసము ద్వారా తండ్రియైన దేవుడు మనతో పలికించు మాటలను పలుకుచు సమృద్ధికరమైన జీవము కల్గియుండుట. (యోహాను 14 : 10, 16).

# అనుబంధం D

## ప్రత్యక్షత అనుభవాలను వివరించే గ్రీకు క్రొత్త నిబంధన పదాలు

### *స్వప్నాలు, దర్శనాలను వివరించే క్రొత్త నిబంధన గ్రీకు పదాలు*

**దేవుడు దర్శనాల ద్వారా మానవులను ఎలా సంధిస్తాడో, భక్తులు ఎలా ప్రత్యక్షత అనుభవాలను పొందుతారో వివరించే అనేక పదాలు గ్రీకు క్రొత్త నిబంధనలో వివరించబడ్డాయి. వాటిని గూర్చిన వాక్యాలు:**

ఓనార్ (Onar) నిద్రించేటపుడు వచ్చు స్వప్నం. మత్తయి 1 : 20; 2 : 12, 13, 19, 22; 27 : 19.

ఎనుప్నియం (Enupniom) నిద్రలో ఆశ్చర్యము కలిగించు స్వప్నము. అపొ.కా. 2 : 17; యూదా 8

హోరామా (Horama) ఈ మాట దర్శనము అని తర్జుమా చేయబడింది. ఇటువంటి స్వప్నాలు నిద్రలో, మెలకువగా ఉన్నప్పుడు కలుగుతాయి. ఈ మాట మత్తయి 17 : 9;
అపొ.కా. 7 : 31; 9 : 10, 12; 10 : 3, 17, 19' 11 : 5; 12 : 9; 16 : 9, 10 & 18 : 9.

**ఒపాసిస్ (Opasis)** - ఈ మాట కన్ను అని కూడ వ్యవహరించబడుతుంది. శారీరక ఆత్మీయ భావాల్లో గ్రీకు భాషకు ఈ పదాన్ని గూర్చి ఎటువంటి బేధము లేదు. ఈ మాట అపొ.కా. 2 : 17 & ప్రకటన 9 : 17 లలో వాడబడింది.

**ఒప్టేసియా (Optasia)** - ఈ మాట దర్శనము అని తర్జుమా చేయబడింది. ఈ మాట నాలుగు వాక్యభాగాలలో కనిపిస్తుంది. లూకా 1 : 22; 24 : 23; అపొ.కా. 26 : 19; 2 కొరింథీ 12 : 1.

**ఎక్స్టాసిస్ (Ekstasis)** ఈ మాటను బట్టి ఇంగ్లీషులోని పరవశించుట (Ecstary) అను మాట ఉనికిలోనికి వచ్చింది. ఈ మాట మార్కు 5 : 42; 16 : 8; లూకా 5 : 26; అపొ.కా. 3 : 10; 10 : 10; 11 : 5 & 22 : 17.

**గినమోయ్ ఎన్ న్యుమాటిక్ (Ginomai En Penumatic)** ఈ మాటకు ఆత్మ వశుడగుట అని అర్థము (ప్రకటన 1 : 10) ఈ స్థితిలో ఒక వ్యక్తి ఆత్మతో నేరుగా సంభాషిస్తాడు. మత్తయి 4 : 1; మార్కు 1 : 12; లూకా 1 : 41 & 4 : 1.

**ఎపిస్టమి, పరిస్టమి (Ephistemi, Paristami)** రాత్రిగాని, పగలు గాని జరిగే నిజ సంఘటనను ఇది సూచిస్తుంది. లూకా1 : 11; అపొ.కా. 10 : 30; 16 : 9; 23 : 11; 27 : 23.

ఏంజిలోస్ లేక ఏంజిల్ (Angelos or angel) దేవుని చేత పంపబడిన వ్యక్తులు, పరలోకపు వ్యక్తులు లేక దయ్యము, దురాత్మ, సాతాను అను వాటికి ఈ మాట వాడబడింది. దూతలు సాతాను ఎదుర్కోనడాన్ని గూర్చిన సంఘటనలు ఈ వాక్యభాగాలలో చూడగలం.
అపొ.కా. 10 : 3; యూదా 8.

బ్లెపో మరియు ఐడో (Blepo and eido) అనగా చూచుట, గ్రహించుట అని అర్థం. చూచుట అను భావము ఆత్మీయార్థముతో వాడబడింది. ప్రకటన 1 : 2, 11; మార్కు 9 : 9; లూకా 9 : 36.

అపొకలుప్సిస్ (Apokalupsis) ఈ మాట ప్రత్యక్షత అని తర్జుమ చేయబడింది. ఈ మాట రోమా 16 : 25; 1 కొరింథి 14 : 6, 26; 2 కొరింథి 12 : 1, 7; 2 గలతీ 2 : 2.

భిన్నమైన ఈ వాక్యభాగాలను జాగ్రత్తగా పరిశీలించినప్పుడు క్రైస్తవులు తాము కూడా అలాంటి అనుభవాలను పొందాలని పురికొల్పబడతారు. లేఖనాలను పరిశీలించినప్పుడు ఆనాటి భక్తులవలె మనము కూడా నేడు అలాంటి అనుభవాలను పొందగలమనే విశ్వాసాన్ని పెంపొందించుకుంటున్నాం. దురదృష్టవశాత్తు మనం పశ్చిమ సంస్కృతి నాధారం చేసుకుని వాక్యంలో చెప్పబడిన భావాలను అర్థం చేసుకోలేక దేవునితో సంభాషించే గొప్ప అవకాశాన్ని మనం పోగొట్టుకుంటున్నాం. మనకు కలిగే ఆత్మ అనుభవాలను లేఖనాల ప్రకారం సరిచూసుకుంటే లేఖనాల అనుభవాల స్థాయికి మనం ఎదగగలం.

# అనుబంధం E

## దేవుడు దర్శనాన్ని మరియు రూపాన్ని ఎలా ఉపయోగిస్తాడు

| | |
|---|---|
| **ఆది 3 : 7** | అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను. వారు తాము దిగంబరులమని తెలసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి. |
| **సంఖ్యా 12 : 6** | వారిద్దరు రాగా ఆయన నా మాటలు వినుడి, మీలో ప్రవక్త యుండిన యెడల యెహోవానగు నేను దర్శనమిచ్చి అతడు నన్ను తెలిసికొనునట్లు కలలో అతనితో మాటలాడుదును. నాసేవకుడైన మోషే అట్టివాడు కాడు. |
| **1 సమూయేలు 28 : 6** | యెహోవా యొద్ద విచారణ చేయగా యెహోవా స్వప్నము ద్వారానైనను ఊరీము ద్వారానైనను ప్రవక్తల ద్వారానైనను ఏమియు సెలవియ్యకుండెను. |
| 1 సమూయేలు 28 : 15 | సమూయేలు నన్ను పైకి రమ్మని నీవెందుకు తొందరపెట్టితివని సౌలు నడుగగా సౌలు - నేను బహు శ్రమలో నున్నాను, ఫిలిష్తీయులు నా మీదికి యుద్ధమునకు రాగా దేవుడు నన్ను ఎడబాసి ప్రవక్తల ద్వారానైనను స్వప్నముల ద్వారానైనను నాకేమియు సెలవియ్యక యున్నాడు . కాబట్టి నేను చేయవలసిన దానిని నాతో తెలియజెప్పుటకై నిన్ను పిలిపించితిననెను. |

**కీర్తనలు 89 : 19** అప్పుడు నీవు దర్శనమున నీ భక్తులతో ఇట్లు సెలవిచ్చియుంటివి - నేను ఒక శూరునికి సహాయము చేసియున్నాను. ప్రజలలో నుండి యేర్పరచబడిన యొకని నేను హెచ్చించియున్నాను.

**హోషేయా 12 : 10** నీ పట్టణములలో దేనియందును నీకు సహాయము చేయకుండ నీ రాజు ఏమాయెను? రాజును అధిపతులను నా మీద నియమించుమని నీవు మనవి చేసికొంటివిగదా, నీ అధిపతులు ఏమైరి.

యోవేలు 2 : 28 తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను క్రుమ్మరింతును, మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములను చెప్పుదురు, మీ ముసలివారు కలలు కందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు.

**అపో.కా. 2 : 17** అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు.

**యోహాను 5 : 19** "కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను - తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును."

**యోహాను 5 : 20** **"తండ్రి, కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినినెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్యపడునట్లు వీటికంటె గొప్ప కార్యములను ఆయనకు అగపరచును."**

**యోహాను 8 : 38** **"నేను నా తండ్రియొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను; ఆ ప్రకారమే మీరు మీ తండ్రియొద్ద వినినవాటినే జరిగించుచున్నారని వారితో చెప్పెను."**

తెరువబడిన కన్నులు

| | |
|---|---|
| **ఆది 21 : 19** | **మరియు దేవుడు ఆమె కన్నులు తెరచినందున ఆమె నీళ్ల ఊట చూచి వెళ్లి ఆ తిత్తిని నీళ్లతో నింపి చిన్న వానికి త్రాగనిచ్చెను.** |
| **సంఖ్యా 22 : 31** | అంతలో యెహోవా బిలాము కన్నులు తెరచెను గనుక, దూసిన ఖడ్గము చేతపట్టుకొని త్రోవలో నిలిచియున్న యెహోవా దూతను అతడు చూచి తల వంచి సాష్టాంగ నమస్కారము చేయగా . . . |
| సంఖ్యా 24 : 2 | **బిలాము కన్నులెత్తి ఇశ్రాయేలీయులు తమ తమ గోత్రములచొప్పున దిగియుండుట చూచినప్పుడు దేవుని ఆత్మ అతని మీదికి వచ్చెను.** |
| **సంఖ్యా 24 : 3** | గనుక అతడు ఉపమానరీతిగా ఇట్లనెను - బెయోరు కుమారుడైన బిలామునకు వచ్చిన దేవోక్తి కన్నులు తెరచిన వానికి వచ్చిన దేవోక్తి. |
| సంఖ్యా 24 : 4 | **దేవవాక్కులను వినినవాని వార్త అతడు పరవశుడై కన్నులు తెరచినవాడై సర్వశక్తుని దర్శనము పొందెను.** |
| సంఖ్యా 24 : 15 | **ఉపమానరీతిగా ఇట్లనెను - బెయోరు కుమాయడైన బిలామునకు వచ్చిన దేవోక్తి. కన్నులు తెరచినవానికి వచ్చిన దేవోక్తి.** |
| సంఖ్యా 24 : 16 | **దేవ వాక్కులను వినిన వాని వార్త మహోన్నతుని విద్య నెరిగినవాని వార్త. అతడు పరవశడై కన్నులు తెరచినవాడై సర్వశక్తుని దర్శనము పొందెను.** |
| ద్వితీ 29 : 2 | **మోషే ఇశ్రాయేలీయులనందరిని పిలిపించి వారితో ఇట్లనెను - యెహోవా మీ కన్నులయెదుట ఐగుప్తు దేశమున ఫరోకును అతని సేవకులందరికిని అతని సమస్త జనమునకును చేసినదంతయు, అనగా . . .** |
| ద్వితీ 29 : 3 | **ఆ గొప్ప శోధనలను సూచకక్రియలను మహత్కార్యములను మీరు కన్నులార చూచితిరి.** |
| ద్వితీ 29 : 4 | **అయినను గ్రహించు హృదయమును చూచు కన్నులను, విను చెవులను యెహోవా నేటివరకు మీకిచ్చి యుండలేదు.** |
| 1 సమూ 3 : 1 | **బాలుడైన సమూయేలు ఏలీయెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను. ఆ దినములలో యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదు. ప్రత్యక్షము తరచుగా తటస్థించుటలేదు.** |

| | |
|---|---|
| 1 సమూ 3 : 2 | ఆ కాలమందు ఏలీ కన్నులు మందదృష్టి గలవైనందున అతడు చూడలేక తన స్థలమందు పండుకొనియుండగాను . . . |
| 1 సమూ 3 : 3 | **దీపము ఆరిపోకమునుపు సమూయేలు దేవుని మందసమున్న యెహోవా మందిరములో పండుకొనియుండగాను . . .** |
| 1 సమూ 3 : 4 | **"యెహోవా సమూయేలును పిలిచెను. అతడు-చిత్తమండి నేనున్నానని చెప్పి . . ."** |
| 1 సమూయేలు 3 : 5 | **ఏలీ దగ్గరకు పోయి -నీవు నన్ను పిలిచితివి గదా నేను వచ్చితిననెను. అతడు - నేను పిలువలేదు, పోయి పండుకొమ్మని చెప్పగా అతడు పోయి పండుకొనెను.** |
| 1 సమూయేలు 3 : 6 | **యెహోవా మరల సమూయేలును పిలువగా సమూయేలు లేచి ఏలీ యొద్దకు పోయి - చిత్తము నీవు నన్ను పిలిచితివి గనుక వచ్చితిననెను. అయితే అతడు నా కుమారుడా, నేను నిన్ను పిలువలేదు, పోయి పండుకొమ్మనెను.** |
| 1 సమూయేలు 3 : 7 | **ృఃమూయేలు అప్పటికి యెహోవాను ఎరుగకుండెను, యెహోవా వాక్కు అతనికి ఇంక ప్రత్యక్షము కాలేదు.** |
| 1 సమూయేలు 3 : 8 | **యెహోవా మూడవమారు సమూయేలును పిలువగా అతడు లేచి ఏలీ దగ్గరకు పోయి - చిత్తము నీవు నన్ను పిలిచితివే, యిదిగో వచ్చితిననగా, ఏలీ యెహోవా ఆ బాలుని పిలిచెనని గ్రహించి . . .** |
| 1 సమూయేలు 3 : 9 | **నీవు పోయి పండుకొమ్ము, ఎవరైన నిన్ను పిలిచినయెడల - యెహోవా, నీ దాసుడు ఆలకించుచున్నాడు, ఆజ్ఞనిమ్మని చెప్పుమని సమూయేలుతో అనగా సమూయేలు పోయి తన స్థలమందు పండుకొనెను.** |
| 1 సమూయేలు 3 : 10 | తరువాత యెహోవా ప్రత్యక్షమై నిలిచి ఆ రీతిగా - సమూయేలూ సమూయేలూ, అని పిలువగా సమూయేలు - నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ యిమ్మనెను. |
| 1 సమూయేలు 3 : 15 | తరువాత సమూయేలు ఉదయమగువరకు పండుకొని, లేచి యెహోవా మందిరపు తలుపులను తీసెను గాని, భయపడి తనకు కలిగిన దర్శన సంగతి ఏలీతో చెప్పకపోయెను. |

| | |
|---|---|
| 2 రాజులు 6 : 15 | **దైవజనుడైన అతని పనివాడు పెందలకడ లేచి బయటికి వచ్చినప్పుడు గుఱ్ఱములును రథములను గల సైన్యము పట్టణమును చుట్టుకొని యుండుట కనబడెను. అంతట అతని పనివాడు- అయ్యో, నా యేలినవాడా, మనము ఏమి చేయుదమని ఆ దైవజనునితో అనగా . . .** |
| 2 రాజులు 6 : 16 | అతడు - భయపడవద్దు, మన పక్షమున నున్నవారు వారికంటె అధికులై యున్నారని చెప్పి . . . |
| 2 రాజులు 6 : 17 | యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థన చేయగా యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషా చుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను. |
| యోబు 33 : 15 | మంచము మీద కునుకు సమయమున గాఢనిద్ర పట్టునప్పుడు కలలో రాత్రి కలుగు స్వప్నములలో |
| యోబు 33 : 16 | నరులు గర్విష్ఠులు కాకుండ చేయునట్లు . . . |
| కీర్తనలు 119 : 18 | నేను నీ ధర్మశాస్త్రమునుందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము. |
| యెషయా 42 : 18 | చెవిటివారలారా వినుడి గ్రుడ్డివారలారా, మీరు గ్రహించునట్లు ఆలోచించుడి. |
| యెషయా 42 : 19 | నా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు? నేను పంపు నా దూత తప్ప మరి ఎవడు చెవిటివాడు? నా భక్తుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు? యెహోవా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు? |
| యెషయా 42 : 20 | నీవు అనేక సంగతులను చూచుచున్నావుగాని గ్రహింపకున్నావు. వారు చెవి యొగ్గిరి గాని వినకున్నారు. |
| యెషయా 44 : 18 | వారు వివేచింపరు గ్రహింపరు చూడకుండునట్లు వారి కన్నులు కప్పబడెను, గ్రహింపకుండునట్లు హృదయములు మూయబడెను. |
| యిర్మీయా 5 : 21 | కన్నులుండియు చూడకయు చెవులుండియు వినకయునున్న వివేకములేని మూఢులారా, ఈ మాట వినుడి. |

విలాప 5 : 21 **యెహోవా, నీవు మమ్మును నీ తట్టు త్రిప్పినయెడల మేము తిరిగెదము మా పూర్వస్థితి మరల మాకు కలుగజేయుము.**

మత్తయి 13 : 15 ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులారా విని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు గనుక మీరు వినుటమట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురుగాని యెంతమాత్రమును తెలిసికొనరు.

మత్తయి 13 : 16 **అయితే మీ కన్నులు చూచుచున్నవి గనుక అవి ధన్యములైనవి, మీ చెవులు వినుచున్నవి గనుక అవి ధన్యములైనవి.**

యోహాను 12 : 40 వారు కన్నులతో చూచి హృదయముతో గ్రహించి మనస్సు మార్చుకొని నా వలన స్వస్థపరచబడకుండునట్లు ఆయన వారి కన్నులకు అంధత్వము కలుగజేసి వారి హృదయము కఠినపరచెను.

అపొ.కా. 28 : 27 ఈ ప్రజలు కన్నులార చూచి చెవులార విని మనస్సార గ్రహించి నా వైపు తిరిగి నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వియున్నది. వారు చెవులతో మందముగా విని కన్నులు మూసికొని యున్నారు.

రోమా 11 : 8 ఇందు విషయమై - నేటివరకు దేవుడు వారికి నిద్రమత్తుగల మనస్సును, చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చి యున్నాడని వ్రాయబడియున్నది.

రోమా 11 : 10 **వారు చూడకుండునట్లు వారి కన్నులకు చీకటి కమ్మును. వారి వీపును ఎల్లప్పుడును వంగి పోవునట్లు చేయును.**

2 కొరింథీ 4 : 18 **క్షణమాత్రముండు మా చులకన శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.**

ఆది 18 : 1 **మరియు మమ్రే దగ్గరనున్న సింధూర వనములో అబ్రాహాము ఎండవేళ గుడారపు ద్వారమందు కూర్చుని యున్నపుడు యెహోవా అతనికి కనబడెను.**

ఆది 18 : 2 — అతడు కన్నులెత్తి చూచినప్పుడు ముగ్గురు మనుష్యులు అతని యెదుట నిలునబడి యుండిరి. అతడు వారిని చూచి గుడారపు వాకిటనుండి వారిని ఎదుర్కొనుటకు పరుగెత్తి నేలమట్టుకు వంగి . . .

ఆది 31 : 10 — మందలు చూలు కట్టుకాలమున నేను స్వప్నమందు కన్నులెత్తి చూడగా గొఱ్ఱెలను దాటు పొట్టేళ్ళు చారలైనను పొడలైనను మచ్చలైననుగలవే యుండెను.

# అనుబంధం F

## సంఘ చరిత్రలో స్వప్నాలు మరియు దర్శనాలు

స్వప్నములు, దర్శనములు బైబిల్‌లోని యుగలలోని మాత్రమే గాక సంఘ చరిత్రలో కూడ ప్రాముఖ్యమైన పాత్రను వహించాయి. గహత 2 వేల సం॥లలో సంఘము స్వప్నములు, దర్శనముల అనుభవములు కల్గియుండటాన్ని ఈ క్రింది ఉదా॥లతో స్పష్టంగా వివరించి యున్నాను (ఈ భాగము చారిత్రక అధ్యయనము పట్ల ఆసక్తి గల వారికి ఉద్దేశించబడింది. ఒక వేళ ఇది నీకు సహాయకరంగానూ, క్షేమాభివృద్ధి కరంగానూ, ఉండదని భావించిన యెడల నిరభ్యంతరముగా తరువాతి భాగమునకు కొనసాగవచ్చు.

ఆగస్టీన్ (Augustine): ప్రస్తుత సంఘము నిరాకరించినట్లు స్వప్నములను నిరాకరించక DD Genesi Ad Litteram అను తాను 12 వ పుస్తకములో అగస్టీన్ స్వప్నము గూర్చి, దర్శనము గూర్చి తన ఉద్ధేశ్యమును గూర్చి తెలియజేసెను.

పొలికర్ప్ (Polycarp): Martyrdom of Polycarp అను పుస్తకములో పొలికర్ప్ హతసాక్షి అవుటకు ముందు ప్రార్థిస్తు ఉండగ అతని జీవితములో జరుగబోయే సంఘటన సంకేత దర్శనములో అతనికి కనబడింది. అతని దిండుకు నిప్పు అంటుకొనుట దర్శనములో చూచినాడు. అతను పట్టుబడటాన్ని హతమవ్వటాన్ని అ దర్శనము ముందుగానే తెలియజేసిందని ముందుగానే గ్రహించెడు.

జెస్టిన్ మార్టెర్ (Justin Martyr): మార్టెర్ తన రచనలలో స్వప్నములు ఆత్మల చేత పంపబడతాయని అతను వ్రాశాడు. స్వప్నములో దురాత్మల చేతను దేవుని చేతను పంపబడాతాయని అతడు విశ్వసించేవాడు.

ఇరేనాస్ (Irenaeus): ఇరేనాస్ అధ్యామిక భవిష్యత్తు దృష్టిని తన రచనలలో ఖండించి, స్వప్నములను గూర్చి క్రైస్తవ జీవితమును గూర్చి స్పష్టమైన అభిప్రాయమును తెలియజేసెడు. "Against Heresies" అనే తన పుస్తకములో పేతురు అపో.కా 10 వ అధ్యాయములో పొందిన దర్శనమును గూర్చి ఉన్నతముగా వ్యాఖ్యానించేడు పౌలు యొక్కఅనుభవము అతని అధికారమునుకు సూచన అని అతడు విశ్వాసించెడు. అంతేకాక పౌలు త్రోయలో పొందిన దర్శనమును గూర్చి పౌలు యొక్క అధికారాన్ని నొక్కి చెప్పాడు. మత్తయి సువార్తలో యోేంపు యొక్క దర్శనాన్ని గూర్చి వివరిస్తు అతడు దేవునితో హత్తుకొని యున్నాడని తెలియజేోండు. మరోచోట దేవుడు మన కన్నులకు అదృశ్యుడు కనుక ఆయన తన స్వభావమును మహిమను స్వప్నముల దర్శనముల ద్వారా తెలియజేస్తున్నాడని చెప్పెడు.

Origen: ఇతడు స్వప్నాలను, దర్శనాలను సమర్థిస్తూ తన భావాన్ని వెల్లడించాడు. అనేక మంది స్వప్నంలో పరలోకపు సంగతులను, జరుగబోయే సంఘటనలను చూచినట్లుగా చెబుతున్నారు. ఇది వాటిని విశ్వసించే వారి విశ్వాసానికి సంబంధించిన అంశము కాబట్టి స్వప్నాలను, దర్శనాలను గూర్చిన అనుభవాలను ఋజువు కావాలని కోరడం అసంబద్ధం. కాంట్రా సెల్సస్ అనే తన పుస్తకంలో అనేక మంది అన్యులు స్వప్నాలు, దర్శనాల ద్వారా క్రైస్తవులైనారని తెలియజేశాడు.

(Tertullian)టెర్టూలియన్ : టెర్టూలియన్ స్వప్నాలను గూర్చి తన పుస్తకం 'A treatise on the soul or De Anima' అనే తన పుస్తకంలో 8 అధ్యాయాలను కేటాయించాడు. స్వప్నాలు, దురాత్మలు, దేవుడు సహజమైన కలలు, అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు కలుగుతాయని అతడు విశ్వసించేవాడు. విశ్వాసులను అత్మ వరాలు అనుగ్రహించబడిన రీతిగానే, ప్రవచనాలు స్వప్నాలు సంఘానికి వాగ్ధానము చేయబడ్డాయని అతడు ప్రబోధించాడు.

థాస్సియస్ సిప్రియన్ (thascius cyprian): ఇతడు క్రీ.శ 250 కు చెందిన వాడు, ఇతడు carthage లో Bishop గా వ్యవహరించాడు. ఇతడు Dloretins pupianns కు లేఖ వ్రాస్తు, కొంత మంది కలలను ఎగతాళిగాను, దర్శనాలను వెఱ్ఱితనముగాని భావిస్తున్నప్పటికీ, వారే కొన్ని సందర్భాల్లో బోధకుని భోధకంటే ఎక్కువగా దర్శనాలను విశ్వసిస్తారు అని చెప్పాడు. మరో లేఖలో దేవుడు సంఘాన్ని స్వప్నాల ద్వారా నడిపిస్తాడని వ్రాశాడు. దర్శనం ద్వారా సంఘములోనికి చేర్చబడినందుకు అతడు సెలెరినస్ (celrinus)ను అభినందించాడు.

లాక్టాన్షియస్ (lactantins): కాన్స్టాంటిన్ ది గ్రేట్ తన కుమారునికి అధ్యాపకునిగా ఇతని నియమించాడు. డివైన్ ఇన్స్టిట్యూట్స్ అను తన పుస్తకంలో స్వప్నాల ద్వారా అన్యులు, క్రైస్తవులు కూడ భవిష్యత్తును గూర్చిన జ్ఞానాన్ని కలిగియుంటున్నారని అనేక ఉదాహరణలతో ఎత్తి చూపాడు.

కాన్స్టాంటైన్(constaitine): క్రీ.శ.300 లో ఒక పరలోకపు దర్శనము ద్వారా గొప్ప విజయాన్ని సాధించడాన్ని గూర్చి లాక్టాన్షియస్ (Lanctantius) వివరించాడు. Constantive భారముతో ప్రార్థిస్తూ ఉండగా పరలోకము నుండి ఒక సూచన అతనికి అనుగ్రహించబడింది. ఆ రాత్రి దేవుడు అతనికి ఆ సూచన గూర్చిన గుర్తును తయారుచేయించుమని ఆదేశించాడు. ఉదయాన్నే లేచి పనివారిని పిలిచి వారికి ఆ గుర్తును వివరించి బంగారుతోను, వెలగల రాళ్ళతోను ఆ గుర్తును తయారుచేయుమని పురమాయించాడు. ఈ వివరాలన్నిటిని 'The Life of Constantine I అను పుస్తకములో లాక్టాన్షియస్ వ్రాశాడు.

సోక్రటీస్ (Socrates): అంతియొకయకు చెందిన ఇగ్నేషియస్ (Ignatius) దూతలు గాన ప్రతి గానాలు పాడినట్లు దర్శనాన్ని చూచాడని సోక్రటీస్ పుస్తకంలో వ్రాశాడు.

ఏథనేషస్ (Athanasius): క్రీ.శ 328 నుండి 373 వరకు జీవించిన అలెగ్జాండ్రియాకు చెందిన బిషప్ - Against the Heathen అనే తన పుస్తకంలో శరీరం ప్రశాంతంగా ఉండి నిద్రించేటప్పుడు, ఒకడు దేశాలు పర్యటించడం, నడవడం, సహచరులను కలుసుకోవడం జరుగుతుంది. శరీరము ఇక్కడే ఉన్నప్పుడు పరిశుద్ధులను, దూతలను కలుసుకోవడం, వారితో సంభాషించడం, అమర్త్యమైన జ్ఞానమును దేవుడు అనుగ్రహిస్తున్నాడనడానికి నిదర్శనం కాదా?

గ్రెగరీ ఆఫ్ నైసె (gregory of Nyssa): On the making of Man అనే తన పుస్తకంలో మానవ జీవితాల్లో స్వప్నాలు ప్రాముఖ్యత కలిగియుందని చెప్పాడు. మానవుడు నిద్రించేటపుడు అతని తార్కిక జ్ఞానం నివురుగప్పిన నిప్పులా ఉంటుంది. అనేకులు తమ స్వంత జ్ఞానం చేత నడిపించబడితే కొందరు మాత్రం దైవీక నడిపింపు చేత నడిపింపబడతారు.

స్వప్నాలు రోజు వారి సంఘటనలను జ్ఞాపకం చేయడం, శారీరక స్థితిని, లేక మానసిన స్థితిని తెలియజేస్తుంది. కొన్నిసార్లు స్వప్నాలు శారీరక అనారోగ్యాన్ని తెలుసుకొనే అవకాశాన్ని కలుగజేస్తుంది. గ్రెగరీ ప్రసంగంలో, మరణించిన సైనికుల గౌరవార్థం అతడు పాల్గొన్న సమావేశంలో ఒక స్వప్నాన్ని చూచానని తెలియజేస్తాడు. హతసాక్షులుగా మరణించిన ఆ సైనికులు గ్రెగరీలోని క్రైస్తవ సోమరితనాన్ని ఆ స్వప్నంలో సవాలు చేస్తాయి. ఈ సంఘటన గ్రెగరీ జీవితంలో గొప్ప మార్పును తెచ్చింది. స్వప్నము మానవ ప్రమేయాన్ని మించిన దేవుని ప్రత్యకత అని గ్రెగరీ విశ్వసించాడు.

బాసిల్ ది గ్రేట్ (Basil the great): ఇతడు యెషయా గ్రంధాన్ని గూర్చిన వ్యాఖ్యానంలో ఆ విధంగా యోసేపు, దానియేలు ప్రవచన వరము ద్వారా కలల భావాలు చెప్పి దేవుని చిత్తాన్ని గూర్చిన మర్మాలను తెలియజేశారు. సత్యాన్ని గ్రహించడానికి వివేచన మాత్రమే సరిపోదని ఈ సంగతులు ఋజువు చేస్తున్నాయి. ఒక స్త్రీ తనకు వచ్చిన కలలను వివరిస్తే ఇతడు వాటి భావాన్ని తెలియపరచేవాడు.

గ్రెగరీ ఆఫ్ నజియాజెన్ (Gregory of Nazianzen) : తన రెండవ పద్య పుస్తకంలో ఇతడు 'దేవుడు నా చిన్నతనము నుండి తన చిత్తాన్ని నాకు కలలద్వారా తెలియజేశాడు' అని చెప్పాడు. (S.Cregori thedogi, carminum, liber II, 994-950) కలలు దేవుని పట్ల అతని జీవితాన్ని వెలిగించడానికి ఉపక్రమించాయని పేర్కొన్నాడు. దయ్యాలు కూడ కలల ద్వారా మానవులతో మాట్లాడతాయని అతడు విశ్వాసించేవాడు. హాస్యాస్పదమైన, తాత్కాలిక సుఖానుభూతిని కలిగించే కలలు సాతాను మనలను వలపన్ని పట్టుకోడానికి ఉపయోగించే తంత్రాలు(carmimum, liber I, 608-9,lines 209 - 12)

సెయింట్ జాన్ క్రిసోస్టం: కొందరికి కలల ద్వారా దేవుని కృప అనుగ్రహించబడుతుంది" అని ఇతడు అపొస్తలుల కార్యములు పై వ్రాసిన వాఖ్యాన గ్రంధములో తెలియజేశాడు. నిజానికి ప్రవక్తలు కలల ద్వారా అనే ప్రత్యక్షతలు పొందారు. దేవుని పట్ల విశ్వాసము కలిగియుండి. అవగాహనా లోపంతో వ్యవహరించే వారికి దేవుడు గొప్ప సత్యాలను కలల ద్వారా తెలియజేస్తాడని అతడు విశ్వసించేవాడు. ఉదా॥ యేసు తండ్రియైన యోసేపు, పేతురు, పౌలు (1 tonilies on matthew, iv, t ot v.5).

సినిసియస్ ఒఫ సెరెన్ (Synesius of Cyrene) : ఇతడు కలలపై ఒక పెద్ద పుస్తకాన్ని వ్రాశాడు. ఒకడు మెళకువగా ఉన్నప్పుడు, నిద్రించేటప్పుడు నేర్చుకుంటూ ఉంటాడు. అయితే దేవుడే ఈ రెండు స్థితులను ఫలభరితంగా చేస్తాడు. ఇతడు కలలను గూర్చి ధ్యానించేటప్పుడు అనేక ఆశీర్వాదాలను పొందాడు. భవిష్యత్‌ను గూర్చి అనేక సంగతులను తెలుసుకున్నాడు. శారీరక లోపాలను కలల ద్వారా సరిచేసుకునే అవకాశం కలిగింది. కలల ద్వారా ఆత్మలో అభివృద్ధి చెందడం, దేవుని ప్రేమించడం నేర్చుకున్నాడు. అతని రచనలకు, జీవితంలో అనేక శ్రమలను ఎదుర్కోడానికి కలలు అతనికి సహాయపడ్డాయి. కలలను అభ్యసించేవారు వాటిని గూర్చిన సమాచారం కలిగియుండాలి. అందువలన

వారి జీవితంలో నిద్రించేటపుడు మెళకువగా ఉన్నపుడు జరిగే సంఘటనలు సమోదు చేయబడతాయి. కలలను నిత్య జీవితానికి సంబంధించిన సత్యాలను తెలియజేస్తాయని అతడు పేర్కొన్నాడు. ఒకడు నిద్ర నుండి లేచి, తన పరిసరాలు చూచినట్లుగా మరణము నుండి నిత్యజీవానికి మనము మార్చబడతాము.

ఆంబ్రోస్(Ambrose) : ఆంబ్రోస్ థియోడోసియస్‌కు ఒక లేఖ వ్రాస్తూ, "దేవుడే తనకు పరలోకపు సూచనలతోను, నానా రకాలుగా తన చిత్తాన్ని బోధించాడు. తన ప్రవక్తల ద్వారా మాట్లాడిన దేవుడు నేడును సంఘము బలపడు రీతిగా విశ్వాస సమాధానాలు అనుగ్రహిస్తున్నా" అని తెలియజేశాడు. హతసాక్షులైన ఇద్దరు పరిశుద్ధులను గూర్చి దేవుడు ఆంబ్రోస్‌కు ప్రత్యక్షపరచాడని అగస్టీన్ చెప్పాడు.

అగస్టీన్: ఇతడు కలలకు క్రైస్తవ జీవితంలో గల ప్రాముఖ్యాన్ని గూర్చి వ్రాశాడు. మానవ నేత్రాలు దృశ్యమైన వాటిని చూచినట్లుగా ఆత్మీయ నేత్రాలు అదృశ్యమైన వాటిని కలల ద్వారా చూస్తాయని నమ్మేవాడు. దేవదూతలు మానవులకు దైవ సందేశాన్ని వినిపించినట్లుగా, దురాత్మలు కూడ అనేక విధాలుగా మానవులను ప్రలోభపెట్టి కలల ద్వారా వారిని పతనానికి నడిపిస్తాయి.
(The Divination of Demons, V9; N.Y Fathers of cherch Inc., 1955, vol.27 p.430.)

అగస్టీన్ తన తల్లి చూచిన కలను వివరించాడు. ఆ కలలో తన కుమారుడు క్రీస్తుకు దూరమై జీవిస్తున్నాడని రోదిస్తూ ఉండగా, ఒక యౌవనడు ఆమెను సమీపించి ఆమెను వెనుకకు తిరిగి చూడుమని సంజ్ఞ చేశాడు. ఆమె వెనుదిరిగి చూడగా తన కుమారుడు తనను అనుసరించడాన్ని చూచి ఆదరణ పొందింది. ఈ కల యొక్క భావాన్ని గ్రహించిన ఆమె నిరీక్షణతోను, ఓపికతోను అతని కొరకు ప్రార్థన చేసింది. ఆమె కలలు, దర్శనాలు The Confessions అను పుస్తకంలో వివరించబడ్డాయి. The Consfessions (The Confessions, III 19, V.17; Vi.23; VIII.30)

జెరోము: ఇతడు ఈ క్రింది కలను పొందే వరకు బైబిల్‌ను అనేక పుస్తకాలను పరిశీలించాడు. నేను ఆత్మ చేత ఎత్తబడి దేవుని న్యాయపీఠము నొద్దకు కొనిపోబడ్డాను. నీవెవరవు అని అడిగినప్పుడు నేను క్రైస్తవుణ్ణి అని సమాధానమిచ్చాను. కాని నీవు క్రీస్తును కాక సిసెరోను అనుసరిస్తున్నావని ఆయన చెప్పాడు. ఎందుకంటే నీ ధనమెక్కడ ఉండునో అక్కడనే నీ హృదయం యుండును. అప్పుడు నేను భయభ్రాంతుడనై, "ప్రభువా! నా పట్ల కృప చూపుమని" వేడుకొన్నాను. నాతో కూడ నిలబడియున్న పరలోకవాసులు కూడ నా కొరకు దేవుని వేడుకొన్నారు. నిద్ర నుండి లేచిన నాకు మానవుల పుస్తకాల కంటే దేవుని చిత్తము పట్ల ఆసక్తి కలిగింది.(St Jeroone, Letter XXII, To Ekustochim, 30)"

యిర్మీయా 23:25 ప్రకారము కలలకు, దర్శనాలకు ఎంతో ప్రాముఖ్యమున్నదని, మానవులకు తన చిత్తాన్ని తెలియజేయడానికి దీనినొక సాధనంగా దేవుడు వాడుకొన్నాడని ఇతడు తెలియచెప్పాడు. అయితే స్వప్రయోజనాల నిమిత్తమై వీటిని కోరే వారి వలన అవి కలుషితమౌతాయి. కొన్నిసార్లు దేవుడు అనీతిమంతులైన ఫరో, నెబుకద్నెజరు వంటి వారికి కూడ కలలను అనుగ్రహిస్తాడు. అప్పుడు దేవుని సేవకులు ఆ మర్మాలను తెలియజేయుట ద్వారా దేవుని ఘనతన వారికి తెలియజేస్తారు. (S.Ensebii Hieronymi, Commentariorum in Jermiam, Prophetam, iv 23)

అన్యజనుల మార్గములలో దేవుని కార్యములను మనము చేయరాదు. యెషయా 65 : 4లో ప్రవక్త వారి కార్యములను ఖండిస్తున్నాడు. అపొ.కా. 16వ అధ్యాయములో పౌలుకు కలిగిన దర్శనమును గూర్చి అతడు చర్చించాడు. (Comentarorium in Epistolam ad galatos, 11) జెరోము అభిప్రాయములో స్వప్నాలకు, దర్శనాలకు ఎటువంటి బేధము లేదు. లేవి 19:26, ద్వితీ 18:10లో

వ్రాయబడిన మాటలను కొందరు అపార్థము చేసికొని కలల ప్రాముఖ్యతను శకునములు చెప్పు స్థాయికి దిగజార్చారు. చీకటి యుగమని పిలువబడ్డ 1000 సంవత్సరాల కాలమును గూర్చి ఎక్కువగా తెలియబడలేదు.

థామస్ అక్వినాస్ (Thomas Aquinas) : ఇతనిపై అరిస్టాటిల్ ప్రభావము ఎక్కువగా ఉంది. క్రైస్తవ్యాన్ని ఇతడు అరిస్టాటిల్ దృక్పథంలో చూడడానికి ప్రయత్నించేవాడు. స్వస్థతలు, భాషలతో మాట్లాడడం, అద్భుతాలు అనువాటికి ప్రాధాన్యత నియ్యలేదు. అయితే అవసాన దశలో అతని కలిగిన దర్శనమును బట్టి పశ్చాత్తాపపడ్డాడు. (Great Books of the western world vol.19(Thomas Aqunas) chicago, Encyclopadia, Inc. 1952, p vi) ఈ సంఘటన తరువాత సంఘదృక్పథంలో స్వప్నాలు, దర్శనాల విషయమై మార్పుకలిగింది.

అబ్రాహాం లింకన్ (Abraham Lincoln) : అబ్రాహాం లింకన్ తన హత్యకు కొన్ని రోజులకు ముందే తన మరణాన్ని గూర్చిన కలగన్నాడు. ఇటువంటి ఎన్నో ఉదాహరణాలు ఉన్నవి. కనక నేటి సంఘము స్వప్నాలు, దర్శనాలను గూర్చి లేఖనానుసారమైన భావాన్ని కలిగియుండాలి.